సమావేశము - VIII
వాల్యూము - I
నెం. 3

వెల : రూ. 100.00
01 అక్టోబర్, 2021
శుక్రవారం,
(శక సం. 1943,
భాద్రపద బ. - 10)

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	ప్రశ్నోత్తరాలు	...	1
2.	జీరో అవర్	...	22
3.	వాయిదా ప్రతిపాదనలు	...	33
4.	"తెలంగాణ రాష్ట్రంలో హరితహారం" పై లఘు చర్చ	...	33
5.	ప్రభుత్వ బిల్లులు :	...	65

(a) 2021, తెలంగాణ వస్తువుల మరియు సేవల పన్ను(సవరణ) బిల్లు

(b) 2021, తెలంగాణ రాష్ట్ర పర్యాటకులపై మరియు ప్రయాణికులపై దళారీతనము మరియు దుష్ప్రవర్తనను నివారించు బిల్లు

(c) 2021, తెలంగాణ గృహనిర్మాణ మండలి (సవరణ) బిల్లు(2021 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం.5)

(d) 2021, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు(2021 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం.6)

(e) 2021, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయనముల మరియు పరిశోధనల అకాడమీ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు (2021 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం.7)

(f) 2021, తెలంగాణ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు(2021 సం.పు ఎల్.ఎ.బిల్లు నెం.8)

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శి	:	శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్
ఉప కార్యదర్శులు	:	శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ కె. భాస్కర శ్రీనివాస్

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశము – మూడవ రోజు)

శుక్రవారము, అక్టోబర్ 01, 2021

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

MR.SPEAKER: Please resume your seats.

గౌరవ సభ్యులందరికీ నమస్కారాలు. మరొక్కసారి కోవిడ్ నిబంధనలు పాటించాల్సిందిగా విజ్ఞప్తి.

There is one announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that the following Bills will be taken-up for consideration and passing by the Assembly today, the 1st October, 2021 and the amendments to the Bills will be received upto 11 A.M. today.

(1) The Telangana Housing Board (Amendment) Bill, 2021 (L.A. Bill No.5 of 2021);

(2) Sri Konda Laxman Telangana State Horticultural University (Amendment) Bill, 2021 (L.A. Bill No.6 of 2021);

(3) The National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2021 (L.A. Bill No.7 of 2021);

(4) The Telangana Panchayat Raj (Amendment) Bill, 2021 (L.A.Bill No.8 of 2021).

Now, Question Hour.

Q.No.759(7)

సర్వశ్రీ క్రాంతి కిరణ్ చంటి, మహారెడ్డి భూపాల్ రెడ్డి, కోనింటి మాణిక్ రావు, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) సంగారెడ్డి జిల్లాలో సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల సాగునీటి పథకాలను నిర్మించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఈ ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన ఆయకట్టు ఎంత, నియోజకవర్గం వారీగా, మండలవారీగా ఆ వివరాలేమిటి;

(ఇ) సదరు ప్రాజెక్టుల అంచనా వ్యయమెంత;

(ఈ) ఆ వివరాలేమిటి?

గౌరవ మంత్రి శ్రీ టి. హరీష్‌రావు (గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున) సమాధానం

(అ) అవునండీ

(ఆ) సంగమేశ్వర ఎల్ఐఎస్ – 2.19 లక్షల ఎకరాలు

బసవేశ్వర ఎల్ఐఎస్ – 1.65 లక్షల ఎకరాలు

వివరాలను అనుబంధం-I రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) (i) సంగమేశ్వర ఎత్తిపోతల సాగునీటి పథకం అంచనా వ్యయం రూ.2653.00 కోట్లు.

ఇది 2,19,000 ఎకరాల ఆయకట్టు అవసరాలను తీరుస్తుంది.

(ii) బసవేశ్వర ఎత్తిపోతల సాగునీటి పథకం అంచనా వ్యయం రూ.1,774.00 కోట్లు.

ఇది 1,65,000 ఎకరాల ఆయకట్టు అవసరాలను తీరుస్తుంది.

(ఈ) వివరాలను అనుబంధం-II రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

ప్రశ్న నెం.759 యొక్క అనుబంధం-I

నియోజకవర్గం - వారీగా, మండలం - వారీగా ఆయకట్టు వివరాలు క్రింది విధంగా వున్నాయి.

సంగమేశ్వర ఎల్ఐఎస్:

వరుస సంఖ్య	నియోజకవర్గం పేరు	మండలం పేరు	ఆయకట్టు ఎకరాలలో
1.	జహీరాబాద్	న్యాల్కల్	21,880
		ఝరాసంఘం	24,535
		మొగుడంపల్లి	23,000
		జహీరాబాద్	22,415
		కోహీర్	11,429
	ఉపమొత్తం	**మొత్తం (5)**	**1,03,259**
2.	ఆందోల్	రాయ్కోడ్	29,940
		మునిపల్లి	35,876
	ఉపమొత్తం	**మొత్తం (2)**	**65,816**
3.	సంగారెడ్డి	సదాశివపేట	37,525
		కొండాపూర్	8,730
		సంగారెడ్డి	2,435
		కంది	1,235
	ఉపమొత్తం	**మొత్తం (4)**	**49,925**
	వెరసి మొత్తం	**మొత్తం (11)**	**2,19,000**

బసవేశ్వర ఎల్ఐఎస్:

వరుస సంఖ్య	నియోజకవర్గం పేరు	మండలం పేరు	ఆయకట్టు ఎకరాలలో
1.	నారాయణ్‌ఖేడ్	నారాయణఖేడ్	29,800
		మనూర్	21,000
		నాగల్‌గిద్ద	18,000
		సిర్గాపూర్	19,035
		కల్హేర్	11,200
		కంగ్టి	31,965
	ఉపమొత్తం	**మొత్తం (6)**	**1,31,000**
	ఆంధోల్	రేగోడ్	12,000
		వట్‌పల్లి	22,000
	ఉపమొత్తం	**మొత్తం (2)**	**34,000**
	వెరసి మొత్తం	**మొత్తం (8)**	**1,65,000**

<u>ప్రశ్న నెం.759 యొక్క అనుబంధం-II</u>

సంగమేశ్వర ఎత్తిపోతల సాగునీటి పథకం:

సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్, ఆంథోల్, సంగారెడ్డి నియోజకవర్గాలలోని 11 మండలాలలోని 231 గ్రామాలకు వర్తింపు చేస్తూ 2.19 లక్షల ఎకరాల సాగునీటి సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడానికి సింగూర్ రిజర్వాయర్ కుడి పక్క నుండి 12 టిఎంసిల నీటిని ఎత్తిపోయడానికి సంగమేశ్వర ఎత్తిపోతల సాగునీటి పథకం ఉద్దేశించడమయింది. దీనిలో 3 పంప్‌హౌస్‌లు, 6 ప్రధాన కాలువలు అనగా జహీరాబాద్ కాలువ, రాయ్‌కోడ్ కాలువ, హద్‌నూర్ కాలువ, కంది కాలువ, మునిపల్లి కాలువ, గోవిందాపూర్ కాలువలు వున్నాయి.

బసవేశ్వర ఎత్తిపోతల సాగునీటి పథకం:

సంగారెడ్డి జిల్లా, నారాయణ్‌ఖేడ్, ఆంథోల్ నియోజకవర్గాలలోని 8 మండలాలలోని 166 గ్రామాలకు వర్తింప చేస్తూ 1.65 లక్షల ఎకరాల సాగునీటి సామర్థ్యాన్ని ఏర్పాటు చేయడానికి సింగూర్ రిజర్వాయర్ ఎడమ పక్క నుండి 8 టిఎంసిల నీటిని ఎత్తిపోయడానికి బసవేశ్వర ఎత్తిపోతల సాగునీటి పథకం ఉద్దేశించడమయింది. దీనిలో 2 పంప్ హౌజ్‌లు, 6 ప్రధాన కాలువలు అనగా కరాస్‌గుట్టి కాలువ, కంగ్టి కాలువ, అంతర్గాం కాలువ, రేగోడ్ కాలువ, వట్‌పల్లి కాలువ, నారాయణ్‌ఖేడ్ కాలువ వున్నాయి.

శ్రీ చంటి క్రాంతి కిరణ్:- అధ్యక్షా, మీరు చెప్పినట్లుగానే సమయాన్ని పాటిస్తామని తెలియజేస్తూ, ముందుగా మంత్రి హరీష్‌రావు గారికి మా ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మా ఆంథోల్ నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతం, అలాగే మా జిల్లాలోని నారాయణ్‌ఖేడ్, జహీరాబాదు నియోజకవర్గాలు కూడా వెనుకబడిన ప్రాంతాలు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు చేపట్టడమనేది మరీ ముఖ్యంగా నా నియోజకవర్గ ప్రజలలో ఆశలను రేకెత్తించింది. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు కొన్ని కిలోమీటర్ల దూరం వెళ్లి తాగునీరు తీసుకొచ్చుకునేవారు. కానీ కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత "మిషన్ భగీరథ"పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటింటికి నల్లా ద్వారా నీటినందించడం వలన ఇప్పుడు రాష్ట్రంలో తాగునీటి సమస్య లేదు. దీనితోబాటు సాగునీటి సమస్య కూడా తీరుతుందనే భావనలో మేం ఉన్నాము. మా ప్రాంతంలో వ్యవసాయం కోసం కొన్ని వందల ఫీట్లలో బావులు తవ్వడం, బోర్లు వేసినప్పటికీ నీళ్లు రాని పరిస్థితి ఉండేది. అలాంటి పరిస్థితులలో ఈ ప్రాజెక్టుల రూపకల్పన అనేది మా ప్రాంత రూపురేఖలను మారుస్తుందని మేము ఆశిస్తున్నాము. ఈ ప్రాజెక్టు వల్ల మా నియోజకవర్గానికి ఎన్ని ఎకరాల భూమి సాగవుతుంది? దీనివల్ల ప్రజలకు చేకూరే అదనపు ప్రయోజనాలు ఏముంటాయనేది కూడా మీద్వారా గౌరవ మంత్రిగారిని వివరించాలని కోరుతున్నాను. కాళేశ్వరం, సింగూరు, సంగమేశ్వర, బసవేశ్వరం ప్రాజెక్టుల వల్ల ఎన్ని ఎకరాల భూమి సాగవుతుంది? దానికి సంబంధించిన ప్రిపరేషన్ ఏమైనా జరిగిందా? ఇంకా సాగులోకి రావాల్సిన అంశాల గురించి స్థానిక ప్రజాప్రతినిధులతో ఇంకా ఏమైనా చర్చించాల్సింది ఉన్నదా అనేది చెప్పాలని కోరుతున్నాను. అట్లాగే దీనికి సంబంధించిన టెండర్లు కూడా ఎప్పుడు పిలుస్తారు, పనులు ఎప్పుడు మొదలు పెడతారనేది చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటే ఈ ప్రాజెక్టును ప్రకటించిన తరువాత ఎప్పుడెప్పుడవుతుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు. వచ్చే దసరాకే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వచ్చి ప్రారంభిస్తారని మా ప్రాంత ప్రజలందరూ ఆశతో ఉన్నారు. కాబట్టి దీనిని ఎప్పటిలోగా ప్రారంభిస్తారని అడుగుతున్నాను. అలాగే ఇప్పుడున్న పరిస్థితులలో అంటే కరోనా మహమ్మారితో దేశం మొత్తం విలవిలలాడుతున్న సమయంలో నిజంగా ఈ ప్రాజెక్టును ప్రకటించడమనేది చాలా సాహసోపేతమైనది. ఇరిగేషన్ ప్రాజెక్టుల పట్ల, సాగునీటి ప్రాజెక్టుల పట్ల, వ్యవసాయం పట్ల ముఖ్యమంత్రి గారికి ఉన్న నిబద్ధత అర్థమవుతున్నది. ఇలాంటి సమయంలో కూడా ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతామని ప్రకటించడం ఒకెత్తయితే దీనికి నిధులు ఏ విధంగా సమకూరుస్తారనేది కూడా మంత్రిగారు తెలియజేస్తే బాగుంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారా నా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి, ప్రతి మండలానికి సాగునీరు వస్తున్నందుకు మా అదృష్టంగా భావిస్తూ, నిజంగా పకడ్బంధీగా ప్రతీ ఎకరాకు సాగునీరు అదే విధంగా కార్యాచరణ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీద్వారా ముఖ్యమంత్రి గారికి మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం.భూపాల్ రెడ్డి:- అధ్యక్షా, మా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గానికి ఎంతో మంది ముఖ్యమంత్రులు వచ్చారు, మంత్రులు వచ్చారు కానీ మా నియోజకవర్గంలోని తాగునీరు, సాగునీరు సమస్య మాత్రం తీర్చలేకపోయారు. మా నియోజకవర్గంలోని ప్రజలు సుమారు 40 శాతం మంది హైదరాబాదుకు వలసలు వచ్చి బ్రతుకు సాగిస్తున్నారు. దీనికి కారణమేమంటే వారికి భూములు లేక కాదు కేవలం నీటి సదుపాయం లేక వాళ్లు ఇబ్బంది పడి హైదరాబాదుకు వలస వస్తున్నారు. మా దగ్గర అధిక వర్షాలు కురిసి పంటలు పాడవుతున్నాయి. ఇంకొకవైపు వర్షాలు లేక పంటలు పాడవుతున్నాయి. ఇలాటి సందర్భాలలో పెట్టుబడి పెట్టినా వృథా అనే ఉద్దేశంతో చాలా మంది హైదరాబాదుకు వలసలు వస్తున్నారు. కాబట్టి ఈ సమస్యను దూరం చేసేందుకు గతంలో ఉన్న పాలకులు ఎవరూ పట్టించుకోకపోయినా మన మంత్రి హరీష్‌రావు గారు గానీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గం మీద దయదల్చి బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా మా బీడు భూములకు సాగునీరు

అందించడానికి పూనుకున్నందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

10.10 ఉ. నారాయణ ఖేడ్ నియోజకవర్గంలోని ఎన్ని మండలాలకు, ఎన్ని గ్రామాలకు నీరందిస్తున్నారు మరియు కాలువల వివరాలు కూడా తెలియజేయాలని కోరుతున్నాను. సర్ధార్ తండా అనే ఒక మారుమూల గ్రామం ఉంది, దాని ప్రక్కనే కర్ణాటక రాష్ట్రం ఉంటుంది. ప్రస్తుతం సర్ధార్ తండాకి త్రాగునీటి సమస్య తీరింది, అదేవిధంగా సాగునీటి సమస్యను కూడా పరిష్కరించాలని మనవి చేస్తున్నాను. అలాగే, మా దగ్గర నల్లవాగు అనే మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఉంది. ఈ నల్లవాగు ప్రాజెక్ట్ బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్ట్ కింద కవర్ అవుతుందా? లేదా తెలియజేయాలని కోరుతున్నాను. ఒకవేళ కవర్ కాకపోతే మాత్రం దానికింద పంటలు సాగు చేసుకొనే రైతులకు చాలా ఇబ్బంది అవుతుంది. దాదాపు 6,300 ఎకరాల ఆయకట్టు ఉంటుంది ఇక్కడ. రైతులు ప్రతిసారి నీరు వస్తుందనే ఆశతో పంట వేసుకుంటున్నారు. కానీ, చివరి నిమిషంలో నీరు రాకపోయేసరికి రైతుల పంటలు ఎండిపోయి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవేళ నల్లవాగు మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ భసవేశ్వర ఎత్తిపోతల పథకం కింద కవర్ కాకపోతే ఈ 6,300 గ్యాప్ ఆయకట్టుకు ఏ రకంగా నీరందిస్తారో తెలపాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేమాదిరిగా కలేర్ మండలంలోని పెద్ద చెరువు, నారయణఖేడ్ మండలంలోని నర్సాపూర్ చెరువు, శంకరంపేట మండలంలోని గొట్టిముక్కుల చెరువు ఇలా ఈ మూడు చెరువులకు కూడా ఏరకంగా నీరందిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

అలాగే నాగిల్‌గిద్ద మరియు మనూర్ మండలాల కింద ఉన్నటువంటి 16,000 ఎకరాలకు ఈ బసవేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా నీరందడం లేదని తెలిసింది. కాబట్టి, ఆ 16,000 ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు చర్యలు చేపట్టాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే ఈ బసవేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా మొత్తంగా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఎన్ని టిఎంసిల నీటిని కేటాయిస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. మాణిక్ రావు:- అధ్యక్షా, యావత్ జీవకోటి మనుగడకి గాలి తరువాత నీరే ముఖ్యం. కాబట్టి, నీరు సమృద్ధిగా ఎక్కడైతే ఉంటుందో అక్కడ వ్యవసాయం, అలాగే పరిశ్రమలు కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయి. తెలంగాణ ఆవిర్భావం అనంతరం గౌరవ ముఖ్యమంత్రి వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రాన్ని కోటి ఎకరాల మాగాణిగా అభివృద్ధి చేస్తున్న తరుణంలో సింగూరు జలాశయాన్ని నింపి జహిరాబాద్ ప్రాంతం ఎత్తైన ప్రాంతం కాబట్టి, ఈ ఎత్తైన ప్రాంతానికి లిఫ్ట్ ద్వారా నీరందిస్తున్నారా? గ్రావిటీ ద్వారా నీరందిస్తున్నారా తెలియజేయాలని కోరుతున్నాను. జహిరాబాద్ ప్రాంతంలోని జరాసంగం అనే గ్రామంలో ఉన్నటువంటి సంగమేశ్వర ఆలయం పేరిట సంగమేశ్వర ఎత్తిపోతల పథకం అనే నామకరణం చేసి ఆ ఎత్తైన ప్రదేశానికి కూడా నీరందిస్తున్నారు. కాబట్టి, జహీరాబాద్ నియోజక వర్గానికి ఎన్ని రిజర్వాయర్లు, ఎన్ని కాలువలు, ఎన్ని పంప్‌హౌజ్‌లు, వాటిన్నింటి ద్వారా ఎన్ని టిఎంసిల నీరందిస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే ఈ నియోజకవర్గం కింద ఉన్నటువంటి ఐదు మండలాల్లో ఏ, ఏ మండలానికి ఎంత నీరందిస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే ఈ నియోజకవర్గంలో మొత్తం 159 గ్రామాలున్నాయి. ఆ గ్రామాలన్నింటిలో ఎన్ని ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, ముఖ్యంగా నేను కూడా ఆ జిల్లానుండే ప్రాతినిథ్యం వహిస్తున్నాను. గత 30, 40 సంవత్సరాలుగా గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు కూడా అదే ప్రాంతం నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. మంజీర జలాలు మెదక్ జిల్లా ప్రజల హక్కు అని మా చిన్ననాటి నుండి వినేది. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా రక్తాన్నైనా చిందిస్తాం, మంజీర జలాలను మెదక్ జిల్లా భూముల్లో పారిస్తాం అని వివిధ రాజకీయ పార్టీలు గోడల మీద వ్రాతలు వ్రాసేవారు,

ఎన్నికల్లో నినాదాలు చేసేవారు. కొన్ని పార్టీలు ఎన్నికల ప్రసంగాల్లో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధిపొందినటువంటి సందర్భాలు చాలా చూశాం. అంటే కొన్ని దశాబ్దాల కల ఈరోజు నెరవేరబోతోంది. ఎన్నికల నినాదాలను ఈరోజు నిజం చేసినటువంటి ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కింది.

గౌరవ శాసనసభ్యులు శ్రీ భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, సర్ధార్ తండా గురించి ప్రస్తావించారు. దాని ప్రస్తావనతో నాకు ఒక విషయం చాలా గుర్తుకు వచ్చింది. కొత్తగా తెరాస ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లో ఒక సందర్భంలో ఆ సర్ధార్ తండాకు ఒక కార్యక్రమంపై వెళ్లడం జరిగింది. అక్కడ చిమ్నీభాయ్ అనే ఒక అమ్మ నన్ను పట్టుకొని నాతో మాట్లాడింది. అప్పుడు ఆమె అన్న మాటలు నాకు బాగా గుర్తున్నాయి. మా ప్రాంతంలో గుక్కెడు త్రాగునీటి కొరకు మేము తల్లడిల్లుతుంటం. ఎక్కడో కిలోమీటర్ల దూరం నుండి బిందెల్లో నీళ్లు మోసుకొని వస్తుంటాం. ఆ రెండు, మూడు బిందెలతోనే మేము ఇళ్లు గడుపుకొనే పరిస్థితి ఉండేది. నులక మంచం కింద తాంబాలం పెట్టి, నులక మంచంపై స్నానం చేసి, కింద తాంబాలంలో పడిన నీరు తిరిగి వాడుకునే దుస్థితిలో ఉన్నాం మేము అని ఆమె నాతో మాట్లాడడం జరిగింది. డెబ్బై ఏళ్ల స్వాతంత్ర్యం అనంతరం కూడా నులక మంచం మీద స్నానం చేయగా వచ్చిన నీటిని తాంబాలాల్లో పట్టి వాడుకునే పరిస్థితుల్లో గత ప్రభుత్వాలు ఉంచాయి. అటువంటి సర్ధార్ తండాకు ఆరోజు నేను ఓ కార్యక్రమానికి వెళ్లినప్పుడు అక్కడ రోడ్లు లేవు, విద్యుత్ లేదు, త్రాగునీరు లేదు. కానీ, ఈరోజు రోడ్లు వచ్చాయి, విద్యుత్ వచ్చింది, త్రాగునీరు వచ్చింది అలాగే అక్కడికి సాగునీరు కూడా పోతుంది. అంటే, ఎక్కడి తెలంగాణ ఎక్కడికి పోయింది. డెబ్బై ఏళ్లలో జరగనటువంటి పనులు ఈ ఏడు సంవత్సరాల్లో జరిపినటువంటి ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది, గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిది.

అలాగే గౌరవ సభ్యులు శ్రీ భూపాల్ రెడ్డి గారు, గౌరవనీయులు మాణిక్ రావు గారు, శ్రీ క్రాంతి కుమార్ గార్లు కొన్ని ప్రశ్నలు వేశారు. వాటికి నేను క్లుప్తంగా సమాధానాలిస్తాను. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, ఆంథోల్, సంగారెడ్డి నియోజకవర్గాల్లోని 11 మండలాలకు సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందిస్తాం. దీంట్లో 12 టిఎంసిల నీటిని సింగూర్ ద్వారా ఎత్తిపోయడం ద్వారా 231 గ్రామాల్లోని 2,19,000 ఎకరాలకు సాగునీరు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం. దీంట్లో 3 పంప్ హౌజ్‌లు, 6 ప్రధానమైన కాలువలైన జహీరాబాద్ కాలువ, రాయకోడ్ కాలువ, హద్‌నూరు కాలువ, కంది కాలువ, మునిపల్లి కాలువ మరియు గోవిందాపురి కాలువల ద్వారా ఈ 2,19,000 ఎకరాలకు సాగునీరు అందించబడుతుంది.

బసవేశ్వర ఎత్తిపోతల సాగునీటి పథకం ద్వారా సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్, ఆంథోల్ నియోజకవర్గాల్లోని 8 మండలాలు, 166 గ్రామాల్లో 1,65,000 ఎకరాలకు సాగునీరు అందిస్తారు. దీనికి 8 టిఎంసిల నీటిని సింగూరు బ్యాక్ వాటర్ నుండి ఎత్తిపోయడం జరుగుతుంది. దీంట్లో రెండు పంప్‌హౌజ్‌లు 6 ప్రధానమైనటువంటి కాలువలు ఖరజ్‌గుత్తి కాలువ, కస్తి కాలువ, అంతర్‌గాం కాలువ, రేగోడు కాలువ, వట్‌పల్లి కాలువ, నారాయణఖేడ్ కాలువల ద్వారా ఈ 1,65,000 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుంది. గౌరవ శాసనసభ్యులు క్రాంతి కుమార్ గారు మాట్లాడుతూ, మా నియోజకవర్గానికి ఏ, ఏ ప్రాజెక్ట్ ద్వారా ఎంత నీళ్లు వస్తాయి? మొత్తంగా ఎన్ని వస్తాయి? ఈ ప్రాజెక్ట్ ద్వారా ఎన్ని నీళ్లు వస్తాయని అడిగారు. నిజానికి ఆయన చాలా అదృష్టవంతులు. ఆంథోల్ నియోజకవర్గానికి ఇటు సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా 65,816 ఎకరాలు, బసవేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా 34,000 ఎకరాలు, కాళేశ్వరం ప్రాజెక్ట్-19 కింద 37,229 ఎకరాలకు నీరందించడం జరుగుతోంది. తెరాస ప్రభుత్వం వచ్చిన తొలినాళ్లలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన దృష్టి

సారించి సింగూరు ఎత్తిపోతల పథకాన్ని ఇప్పటికే పూర్తి చేసుకొని ఫలితాన్ని కూడా వారు పొందారు. దానికింద 37,628 ఎకరాలు మొత్తంగా ఆంథోల్ నియోజకవర్గానికి ఇటు సంగమేశ్వర, అటు బసవేశ్వర, సింగూరు మరియు కాళేశ్వరం ఈ నాలుగు ప్రాజెక్టుల ద్వారా కలిపి 1,74,673 ఎకరాలు క్రాంతి కుమార్ గారు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆంథోల్ నియోజకవర్గానికి సాగునీరు అందించడం జరుగుతుందని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

అదే విధంగా నారాయణ్‌ఖేడ్ శాసనసభ్యులు కూడా వారి నియోజకవర్గంలో ఎంత ఆయకట్టుకు నీరందిస్తున్నారని అడిగారు. వారికి నల్లవాగు నుంచి 4,400ఎకరాలు, కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి కొంత శంకరంపేట, నారాయణ్‌ఖేడ్ మండలాల్లో 24,928 ఎకరాలు, బసవేశ్వర ఎత్తిపోతల పథకం ప్రధానంగా నారాయణఖేడ్‌నే ఎక్కువగా క్యాటర్ చేస్తుంది. మొత్తంగా 1,55,928 ఎకరాలు బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందించబోతున్నాం. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే అతి ఎక్కువ సాగునీరు అందుకోబోతున్న నియోజకవర్గం నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గం. ఒకనాడు కొనగొట్టు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటూ, రాష్ట్ర సరిహద్దుల్లో ఉంటూ త్రాగునీటికి నోచుకోలేనటువంటి నారాయణఖేడ్ నియోజకవర్గం ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక సాగునీరు అందుకోబోయే నియోజకవర్గంగా 1,85,264 ఎకరాల సాగునీరు వారి నియోజకవర్గానికి అందబోతోంది. నల్లవాగు నుండి ఇంకేమైనా సప్లిమెంటేషన్ ఉందా అని వారు ఇంకో మాట అడిగారు. అవును, నల్లవాగు సప్లిమెంటేషన్ కూడ ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వారు కొన్ని చెరువుల విషయాన్ని కూడా ప్రస్తావించారు. వాటికి కూడా సాగునీరు అందిస్తారా అని అడిగారు. దానికి కూడా అందించే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అక్కడ ఒకటి, రెండు ఎత్తైన ప్రదేశాలున్నాయి. దానికి నీరు ఎలా అందిస్తారని అడిగారు. దానిపై కూడా ఆలోచన చేయాలని నేను అధికారులను ఆదేశిస్తానని మీద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవనీయులు శ్రీ మాణిక్ రావు గారు కూడా వారి నియోజకవర్గానికి సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వారా 1,03,959 ఎకరాలు. జహీరాబాద్ నియోజకవర్గానికి, అదేవిధంగా సంగారెడ్డి శాసనసభ నియోజకవర్గానికి కూడా 62,781 ఎకరాలకు నీరందించడం జరుగుతుంది.

10.20 ఉ.

గౌరవ సభ్యులు క్రాంతికుమార్ గారు టెండర్లు ఎప్పుడు అవుతాయి, తొందరగా గౌరవ ముఖ్యమంత్రిగారి చేత శంకుస్థాపన చేయించాలి అన్నారు. ఒకటి రెండు మాసాల లోనే టెండరు ప్రక్రియ పూర్తి చేసి, అతి త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రిగారి చేత సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్‌కు శంకుస్థాపన చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులు క్రాంతికుమార్ గారికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా దీనికి ఫైనాన్షియల్ టై అప్ ఏమైనా చేశారా అని గౌరవ సభ్యులు క్రాంతికుమార్ గారు అడిగారు. దానికి సంబంధించి మంజీరా లిఫ్ట్ ఇరిగేషన్ కార్పొరేషన్ ఒకటి ఏర్పాటు చేసి నాబార్డు ద్వారా దీనికి నిధుల సమీకరణ కోసం ఈ మధ్యనే మన క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దాని ప్రక్రియ కూడా అత్యంత వేగంగా కొనసాగుతుంది. నిధులు, డి.పి.ఆర్‌లు అయిపోయాయి, టెండర్ల దశలో ఈ ప్రాజెక్టు ఉంది. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, గౌరవ ముఖ్యమంత్రిగారి చేత శంకుస్థాపన చేయించి పనులు ప్రారంభిస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.848 (8)

సర్వశ్రీ గాదరి కిషోర్ కుమార్, ఎం.ఎల్.ఏ.:- గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) స్థూల దేశీయ ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి వాటా భారీగా పెరిగిందన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అట్టి పురోగతి పరిమాణం ఎంత, అట్టి పురోగతికి తోడ్పడిన రంగాలు ఏమి;

(ఇ) ఆ వివరాలేమిటి?

ఆర్థిక శాఖ మంత్రిగారు (శ్రీ టి. హరీష్‌రావు) :- (అ) అవునండీ.

(ఆ) రాష్ట్రం ఏర్పడిన సంవత్సరంలో అఖిల భారత దేశీయ స్థూల ఉత్పత్తి (జిడిపి)లో స్థూల రాష్ట్రదేశీయ ఉత్పత్తి (జిఎస్‌డిపి) వాటా 4.06 శాతం, అది 2020-21 (పిఇ) ప్రస్తుత ధరలలో 4.97 శాతానికి చేరింది. జిఎస్‌డిపిలో ప్రాథమిక రంగం, పరిశ్రమల రంగంలో తయారీ ఉప-రంగం, వ్యాపార మరమ్మత్తు సేవలు, రియల్ ఎస్టేట్, నివాస యాజమాన్యం, సేవల రంగంలో ప్రొఫెషనల్ సేవలు (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) ఉప-రంగాల మరింత వార్షిక సగటు తోడ్పాటు కారణంగా ప్రతి సంవత్సరం వాటా పెరిగింది.

(ఇ) జిడిపిలో సంవత్సరం వారీ జిఎస్‌డిపి వాటా ప్రస్తుత ధరలలో దిగువ పేర్కొనడమయింది.

సంవత్సరం	2014-15	2015-16	2016-17	2017-18	2018-19	2019-20	2020-21
జిఎస్‌డిపి	5,05,849	5,77,902	6,58,325	7,50,050	8,60,078	9,57,207	9,80,407
జిడిపి	1,24,67,959	1,37,71,874	1,53,91,669	1,70,90,042	1,88,86,957	2,03,51,013	1,97,45,670
వాటా శాతం	4.06	4.20	4.28	4.39	4.55	4.70	4.97

గమనిక వాటా శాతం = జిఎస్‌డిపి * 100/జిడిపి

పురోగతి నిమిత్తం తెలంగాణ జిఎస్‌డిపి తోడ్పాటు అందించిన రంగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

రంగం	2014-15 నుండి 2020-21 (పిఇ) మధ్య ప్రస్తుత ధరలలో వార్షిక సగటు తోడ్పాటు శాతం
ప్రాథమిక రంగం	19.7
తయారీ రంగం	11.9
వ్యాపార మరమ్మత్తు సేవలు	13.8
రియల్‌ఎస్టేట్,నివాసయాజమాన్యం, ప్రొఫెషనల్ సేవలు (ఐటి)	21.1

శ్రీ గాదరి కిశోర్ కుమార్:- అధ్యక్షా, ఆరు దశాబ్దాల పోరాటం తరువాత ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం ఆరు సంవత్సరాల తరువాత ఆర్థిక ప్రగతిలో దేశానికే వెన్నుదన్నుగా నిలిచిన విషయాన్ని స్పష్టం చేసినటువంటి సందర్భం ఇది. ఆ క్రమంలోనే జి.ఎస్.డి.పి వృద్ధి రేటు ఉన్నదని మంత్రిగారు చెప్పడం, దాంట్లో 4.06% నుంచి 4.97% వరకు ఈ ఆరు సంవత్సరాలలో ఆర్థిక ప్రగతి సాధించిందని చెప్పడం చాలా సంతోషం అధ్యక్షా. దానితోపాటుగా 2015-2020 సంవత్సరానికి సంబంధించినటువంటి కేంద్ర ఆర్థిక సంఘం రెవెన్యూ జి.డి.ఎస్.టి గ్రాంటు కానీయండి, లోకల్ గవర్నమెంటు గ్రాంటు కానీయండి, ఎస్.టి.ఆర్.ఎఫ్ కానీయండి స్టేట్ స్పెసిఫిక్ బ్యాక్‌వార్డ్‌కి సంబధించిన గ్రాంటుకు సంబంధించి ఏమేమి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రానికి చెప్పింది. కానీ కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చినటువంటి గ్రాంటు ఎంత? బయట విపరీతమైన ప్రచారం చేస్తున్నారు. భారతదేశ ప్రభుత్వాన్ని పోషిస్తున్నటువంటి నాలుగైదు రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ప్రప్రథమంగా కనిపిస్తున్నది అని కేసీఆర్ పలుమార్లు చెప్పారు. మనమే దేశానికి డబ్బులు ఇచ్చేటువంటి పరిస్థితి ఉంది గానీ, మనకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసినవి సరైన మార్గంలో రావడం లేదు అనే విమర్శ వినిపిస్తున్నది. దేశానికి మనం ఇస్తున్నది ఏమిటి, దేశం నుంచి మనకు వస్తున్నది ఏమిటి అనే దానికి మంత్రిగారు ఒక స్పష్టత ఇస్తారని ఆశిస్తున్నాను. ఎంత శాతం లక్ష్యంతో ఈ ప్రణాళికను రూపొందించుకుని ముందుకు సాగుతున్నాము. మన లక్ష్యం ప్రతి సంవత్సరం ఎంత శాతం పెంచుకోవాలో మంత్రిగారు తెలియజేస్తారని ఆశిస్తున్నాను. కరోనా సమయంలో కూడా భారతదేశంలో ఈ సంవత్సరం సంవత్సరన్నర కాలంలో నిరుద్యోగ పరిస్థితిని కేంద్రంతో పోల్చినపుడు మన రాష్ట్రంలో దాని ప్రభావం ఎంతమేరకు చూపించిందో వారు స్పష్టత ఇస్తారని ఆశిస్తున్నాము. పారిశ్రామిక రంగం, సేవల రంగంలో 2015, 2016 సంవత్సరం నుంచి స్థిరంగా కొద్దిగా తగ్గుతూవుంది అనే విమర్శ వినిపిస్తుంది. దాని మీద కూడా తెలంగాణ రాష్ట్రం లో ఉన్న పరిస్థితిని స్పష్టంగా వివరిస్తారని కోరుతున్నాను. ఎస్.ఎస్.డి.పికి ఎస్.ఎస్.వి.ఎకి సంబంధించి భారతదేశంలో నాలుగవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నప్పటికినీ, 1.76 లక్షల వాటా తోని కేంద్రం ఉంటే దాదాపు

2.37లక్షల వాటా తోని తెలంగాణ రాష్ట్రం కొనసాగుతున్నటువంటి విషయాన్ని తెలియజేస్తున్నారు. దానిపట్ల కూడా వారు స్పష్టత ఇస్తారని ఆశిస్తున్నాము. వీటిమీద స్పష్టతనిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పూర్తి అవగాహన కలిగే విధంగా వారి సమాధానం ఉండాలని ఆశిస్తున్నాము.

శ్రీ టి. హరీష్‌రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు గాదరి కిశోర్ గారు జి.ఎస్.డి.పి పెరుగుదల మన దేశంలో, మన రాష్ట్రంలో ఎట్లా ఉంది అని వారు క్లారిటీ అడుగుతున్నారు. మన రాష్ట్రం ఏర్పడిన నాడు దేశం యొక్క జి.డి.పిలో మన రాష్ట్రం యొక్క జి.ఎస్.డి.పి శాతం 4.06గా ఉండేది. అయితే గత ఏడు సంవత్సరాల వరుస పెరుగుదలతో దేశం యొక్క జి.డి.పిలో మన రాష్ట్రం వాటా 4.97 శాతానికి పెరిగింది. అంటే ఒక శాతం పెరిగింది. ఇది ఎట్లా సాధ్యం అవుతుందంటే, దేశం యొక్క ప్రగతి కంటే మన రాష్ట్ర ప్రగతి రేటు ఎక్కువగా ఉండడం వల్ల మనం ఈరోజు మన దేశానికి చేసే కాంట్రిబ్యూషన్ శాతం పెరుగుతూపోతూ ఉంటుంది. దేశం యొక్క వృద్ధిరేటుకి కూడా తెలంగాణ దోహద పడతావుంది. మన రాష్ట్రం వృద్ధితోపాటూ, దేశ వృద్ధికి కూడా ఈరోజు తెలంగాణ రాష్ట్రం తోడ్పడుతుంది అనడానికి ఇది ఒక బలమైనటువంటి ఉదాహరణ. మన రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్ళలో 4.06 శాతం ఉంటే 2015-16లో 4.20 శాతం, 2016-17లో 4.28, 2017-18లో 4.39, 2018-19లో 4.55, 2019-20లో 4.70, 2020-21లో 4.90 ఉంది. అంటే ఒక కంటిన్యూయస్ గ్రోత్ ను మనం నమోదు చేస్తూ, ఈరోజు దేశ అభివృద్ధిలో, జి.డి.పిలో మన కాంట్రిబ్యూషన్ పెరగడం అనేది ఈ రాష్ట్రప్రజలందరికీ కూడా గర్వకారణం. ఇందులో అతిముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ మూడు రంగాలలో చూసినట్లయితే ప్రాథమిక రంగంలో మన రాష్ట్రంలో అధిక జనాభా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలమీదనే ఆధారపడతారు. ఆ రంగంలో దేశంలోనే అత్యధిక వృద్ధిరేటు నమోదు చేసినటువంటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఈ ఒక్క సంవత్సరమే కాదు అధ్యక్షా. గత ఆరు సంవత్సరలలో కాన్స్టంట్ గ్రోత్ 19.7 శాతం గ్రోత్ రేటును ప్రాథమిక రంగంలో నమోదు చేసి దేశ చరిత్ర లోనే ఒక రికార్డును మనం సృష్టించడం జరిగింది. నీతిఆయోగ్‌లో వ్యవసాయ విభాగాన్ని చూస్తున్నటువంటి సభ్యులు గౌరవనీయులు డా.రమేష్‌చంద్‌గారు ఈ మధ్య ఒక ఉపన్యాసంలో మాట్లాడుతూ తెలంగాణ అత్యద్భుతంగా ప్రాథమిక రంగమైన వ్యవసాయం, దాని అనుబంధ రంగాలలో ఒక గొప్ప పురోగతిని సాధించింది అని చెప్పారు. తన ఉపన్యాసంలో ఈరాష్ట్రం పేరును ప్రస్తావిస్తూ అభినందించడం జరిగింది. ఇది కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ సభ్యులు ఈ రాష్ట్రం యొక్క ప్రగతిని వారు గుర్తించి చెప్పడం జరిగింది. అంటే ఇది ఎలా సాధ్యం అయిందో మీరు ఆలోచించి చెప్పండి. ఇది ఒక రోజులో సాధ్యం అయిందా? గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం అవలంభించినటువంటి విధానాల వల్ల ఇది సాధ్యం అయింది. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో చూసినట్లయితే సాగునీటి రంగం మీద పెద్ద ఎత్తున దృష్టి పెట్టి, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి, మిషన్ కాకతీయ కార్యక్రమంలో చెరువులు మరమ్మత్తు చేసి, పెద్దఎత్తున చెక్‌డ్యాంలు నిర్మాణం చేసి, కాళేశ్వరం లాంటి మెగా ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించడం వల్ల ఈరోజు అద్భుతమైన ఫలితాలు మనం పొందగలుగుతున్నాము.

10.30 ఉ. **ప్రశ్న నెం. 773(9)**

శ్రీ సైదిరెడ్డి శానంపూడి, శ్రీమతి హరిప్రియ బానోత్, శ్రీ రవిశంకర్ సుంకె, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో పనిచేస్తున్న కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల సంఖ్య ఎంత, వాటి జిల్లావారీ వివరాలేమిటి;

(ఆ) రాష్ట్రంలో సదరు పాఠశాలలను మరిన్ని ప్రారంభించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా, అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా స్థాయిని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఈ) మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, సమాన పనికి సమాన వేతనం ప్రాతిపదికన సంస్థలలో సిబ్బందిని నియమించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవ విద్యాశాఖమంత్రి (శ్రీమతి పి. సబిత):- (అ) 475 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు (కెజిబివిలు), 194 ఆదర్శ పాఠశాలలు (జిల్లా వారీ వివరాలను అనుబంధ రూపంలో జత పరిచి సభా సమక్షంలో ఉంచడమయింది)

(ఆ) అవునండీ. కెజిబివీలను ప్రారంభించాలని యోచిస్తున్నది. లేదండీ. ఆదర్శ పాఠశాలలను ప్రారంభించడం లేదు.

(ఇ) అవునండీ, కెజిబివిల స్థాయిని పెంచే ప్రతిపాదన ఉంది. ఆదర్శ పాఠశాలలన్నీ ఇంటర్మీడియట్ వరకు పనిచేస్తున్నాయి.

(ఈ) కెజిబివి మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు అంచనావేసి, కల్పించడమయింది. ఆదర్శ పాఠశాలల్లో సరిపడినన్ని మౌలిక సదుపాయాలు లభ్యంగా ఉన్నాయి.

శాసనసభ ప్రశ్న నెం. 773కి సమాధానంగా అనుబంధం-1

రాష్ట్రంలో జిల్లా వారీ కెజిబివిల సంఖ్య

వరుస సంఖ్య	జిల్లా	పాఠశాలల సంఖ్య
1.	ఆదిలాబాద్	17
2.	భద్రాద్రి కొత్తగూడెం	14
3.	జగిత్యాల	14
4.	జనగాం	12
5.	జైశంకర్ (భూపాలపల్లి)	11
6.	జోగులాంబ గద్వాల	12
7.	కామారెడ్డి	19
8.	కరీంనగర్	12
9.	ఖమ్మం	14
10.	కొమురంభీం	15
11.	మహబూబాబాద్	15
12.	మహబూబ్ నగర్	14
13.	మంచిర్యాల	18
14.	మెదక్	15
15.	ములుగు	9
16.	నాగర్ కర్నూల్	20
17.	నల్గొండ	27
18.	నారాయణ్ పేట్	11
19.	నిర్మల్	18
20.	నిజామాబాద్	25
21.	పెద్దపల్లి	10
22.	రాజన్న సిరిసిల్ల	13
23.	రంగారెడ్డి	20
24.	సంగారెడ్డి	17
25.	సిద్దిపేట్	22
26.	సూర్యపేట్	18
27.	వికారాబాద్	18
28.	వనపర్తి	15
29.	వరంగల్ రూరల్	12
30.	వరంగల్ అర్బన్	7
31.	యాదాద్రి భువనగిరి	11
32.	హైదరాబాద్	-
33.	మేడ్చల్	-
	మొత్తం	475

శ్రీ శానంపూడి సైదిరెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. ఈ కస్తూర్బా బాలికా విద్యాలయాలను కొన్నింటిని ఇటీవల నేను సందర్శించడం జరిగింది. అవి చాలా గొప్పగా నిర్వహింపబడుతున్నాయి. మా దగ్గర కూడా ఒక గురుకుల బాలికల పాఠశాలను ఇంటర్మీడియట్ వరకు పెంచారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 1200 కంటే ఎక్కువగానే ఈ రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించడం జరిగింది. ఈ పాఠశాలలన్నిటిలో అగ్రవర్ణ పేదలకు కూడా కొంచెం పర్సెంటేజి పెంచాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే ఈ కస్తూర్బా విద్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి పిఆర్‌సిని అమలుచేయడం లేదని తెలిసింది. దయచేసి వారికి కూడా పనికి సమాన వేతనంలో భాగంగా వారికి కూడా 30శాతం పిఆర్సీ ఫిట్‌మెంట్ ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటివరకు ఎన్ని కస్తూర్బా పాఠశాలలను స్థాపించారు, ఇంకా మండలానికి ఒకటి పెంచే ఆలోచన ఏమైనా ఉన్నదా? ఎందుకంటే ఇవి బాలికల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన పాఠశాలలు. ఊర్లలో ఆడపిల్లలను ఇంటర్మీడియట్ చదువు కొరకు దూర ప్రాంతాలకు పంపాలంటే కష్టంగా ఉంటున్నది. ఇంతకుముందు ఏ పాఠశాలలనైతే అప్‌గ్రేడ్ చేశారో, అదే విధంగా మిగిలిన అన్ని బాలికల పాఠశాలలను కూడా ఇంటర్మీడియట్ వరకు పెంచే ఆలోచన ఉన్నదా, ఉంటే ఎప్పటివరకు చేస్తారనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ మధ్య

యాభైశాతం సీట్లను స్థానిక విద్యార్థులకు కేటాయించడం చాలా ఉపయోగకరంగా ఉంది. గతంలో ప్రైవేట్ పాఠశాలల్లో సీటు కొరకు పైరవీలు చేసేవారు. కాని నేడు మన రెసిడెన్షియల్ స్కూల్స్‌లో సీటు ఇప్పించాలని ప్రజలు కోరుతున్నారు. మన గవర్నమెంట్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం క్రింద పనిచేస్తున్న వారికి వెయ్యి రూపాయల గౌరవ వేతనం ఇస్తున్నారు. ఆ మొత్తాన్ని కొద్దిగా పెంచాలని కోరుతున్నాను.

శ్రీమతి హరిప్రియ బానోత్:- ధన్యవాదాలు అధ్యక్షా. రాష్ట్రంలో ఉన్న మొత్తం 478 కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో 208 పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి మరియు గౌరవ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజున ఉమెన్ ఎంపవర్‌మెంట్ కావాలంటే బాలికల అక్షరాస్యత విషయంలో శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజు ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రాముఖ్యత కల్పిస్తూ, ఆగిపోయిన చదువులను కొనసాగించే విధంగా, బాలబాలికల అక్షరాస్యత విషయంలో వ్యత్యాసం లేకుండా ఈ కేజీబివిలను ఏర్పాటుచేయడం చాలా సంతోషకరం. అలాగే మంత్రి వర్యులు ఈ కస్తూర్బా పాఠశాలల్లో నైపుణ్యాల అభివృద్ధిలో భాగంగా కరాటే, యోగా, ధ్యానం వంటి వాటిని కూడా నేర్పిస్తున్నామని చెప్పారు. అయితే, యోగాని నేర్పే రాష్ట్రాల్లో మొట్టమొదటి రాష్ట్రంగా మన తెలంగాణ నిలవడమే కాకుండా, స్పోర్ట్స్ కోటాలో దీనిని చేర్చడం చాలా సంతోషకరం అని మనవి చేసుకుంటున్నాను.

మారుమూల ప్రాంతాల్లో బాలికలు ఇంటర్మీడియట్ తరువాత చదువుని ఆపేటటువంటి పరిస్థితి ఉంది కాబట్టి, వాళ్లు చదువు ముగించుకుని బయటకు వచ్చిన తరువాత ఎంపవర్‌మెంట్‌ని సాధించుకునే విషయంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులని ఈ కేజీబివిలలో అవలు చేస్తున్నామా అనేది తెలుపవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. నిన్నటి రోజున ఈ కేజీబివిల్లో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడ్డం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఉద్యోగులకు ముప్పై శాతం ఫిట్‌మెంట్ ప్రకటించిన వెంటనే ఎన్నో సంబరాలు జరిగాయి. మరి ఈ కేజీబివిల్లో పనిచేస్తున్న సిబ్బందికి కూడా ఈ పిఆర్సీ ఎప్పటివరకు ఇస్తారనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ఈ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన అంతా బాగానే ఉన్నప్పటికీ, బాలికల భద్రత మనకు ముఖ్యం కాబట్టి అక్కడ ప్రహరీ గోడల నిర్మాణం కావచ్చు, పాఠశాల భవనాల నిర్మాణం కావచ్చు, వీటిని కూడా పూర్తి చేసుకోవలసిన అవసరం ఉంది కాబట్టి, ఆ పనులు ఎప్పటి వరకు పూర్తవుతాయనేది తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబిత:- అధ్యక్షా, బడుగు వర్గాలలో లింగ అసమానతలు రూపుమాపడానికి, బాలికలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ కేజీబివీలను స్థాపించడం జరిగింది. ఇందులో కేంద్ర, రాష్ట్రాల వాటా ఉంటుంది. ప్రత్యేకంగా పరిశీలించి చూసినట్లయితే ప్రాథమిక పాఠశాలల్లో బాలికల నమోదుకు, ఎలిమెంటరీ పాఠశాలల్లో బాలికల నమోదుకి మధ్య వ్యత్యాసం కనిపిస్తుంది. దీనిని రూపుమాపడానికి ఈ కేజీబివీలను ఏర్పాటుచేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ముందు 391 కేజీబివీలు ఉండగా, రాష్ట్రం వచ్చిన తరువాత మరొక 84 కస్తూర్బా పాఠశాలలను ప్రారంభించడం జరిగింది. ప్రస్తుతం 475 పాఠశాలల్లో 93 ఇంగ్లీషు మీడియం, 379 తెలుగు మీడియం, 3 ఉర్దూ మీడియంలో నిర్వహించబడుతున్నాయి. దాదాపు 1.10 లక్షల మంది బాలికలు వీటిల్లో విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయాలనే ఆలోచనతో 2018-19లో 84 పాఠశాలలను, 2019-20లో 88 పాఠశాలలను, 2020-21లో 26 కస్తూర్బా బాలికా విద్యాలయాలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. దాదాపు 208 కస్తూర్బా పాఠశాలలను నేడు ఇంటర్మీడియట్ కోర్సు వరకు విద్యను అందిస్తున్నాయి. వీటి కొరకు ప్రభుత్వం తరఫున దాదాపు రూ.296కోట్లు ఖర్చు చేస్తున్నాము.

అదే విధంగా ఎంసెట్‌కి 265 మంది పిల్లలు హాజరు కాగా, వారిలో 225 మంది క్వాలిఫై కావడం జరిగింది. ఇది చాలా సంతోషాన్ని కలిగించింది. ఇందులో చదువుతున్న

బాలికలకు విద్యతోపాటు ఉచిత భోజనం, వసతి వారికి కావలసిన బూట్లుగాని, సోప్స్, ఆయిల్ వంటివాటిని ప్రభుత్వం తరఫున అందించడం జరుగుతున్నది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బాలికల ఆరోగ్యం కొరకు వారికి 15 వస్తువులతో హెల్త్ కిట్‌ను కూడా అందించడం జరుగుతున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు పిల్లల మధ్య వ్యత్యాసం ఉండకూడదని గురుకులాలతో పాటు, మోడల్ స్కూల్స్ మరియు ఈ కేజీబీవీల్లో కామన్ మెనూ అమలు చేస్తున్నాము. దేశంలో ఎక్కడా లేని విధంగా, మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లో మరియు తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో విద్యార్థులందరికీ నెలకు ఆరు రోజులు నాన్‌వెజ్ పెడుతున్నాము. రెండు రోజులు మటన్, నాలుగు రోజులు చికెన్‌తోపాటు, సన్న బియ్యంతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నాము.

పదవ తరగతి వరకు బాలికల పాఠశాలల్లో 12 మంది టీచింగ్ మరియు 12 మంది నాన్‌టీచింగ్ సిబ్బంది ఉంటారు. అప్‌గ్రేడ్ చేసిన పాఠశాలల్లో 18 మంది టీచింగ్ మరియు 13 మంది నాన్‌టీచింగ్ సిబ్బందితో పాటు, ఒక ఏఎన్ఎం, పిఇటిలను కూడా నియమించడం జరుగుతుంది. వారికి వేతనాలు కూడా బాగా పెంచడం జరిగింది. గౌరవ శాసన సభ్యులు కోరినట్లు అక్కడ మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాము. భవనాలు కావచ్చు, అడిషనల్ క్లాస్‌రూంలుగాని, టాయ్‌లెట్లుగాని, వాటర్ హీటర్స్ కావచ్చు, ఆర్వోఆర్ ప్లాంట్స్ కావచ్చు. ఇందు కొరకు ఈ ఆరు సంవత్సరాలలో రూ.558 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని త్వరలోనే పూర్తి చేస్తావు. ఈ సంవత్సరంలో మరొక ముప్పై కేజీబీవీల నిర్మాణానికి రూ.105 కోట్లు మంజూరు చేయడం జరిగింది. విద్యతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. మార్షల్ ఆర్ట్స్, యోగా, మెడిటేషన్ వంటి వాటిల్లో కూడా శిక్షణను ఇస్తూ, బాలికల్లో ఆత్మస్థైర్యాని నింపే ప్రయత్నం చేస్తున్నాము. మన రాష్ట్రంలో కొత్త మండలాల ఏర్పాటు జరిగిన తరువాత, ఈ కొత్త మండలాల్లో 26 కొత్త కేజీబీవీలను ఏర్పాటు చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

10.40 ఉ. దానితోబాటు గౌరవ సభ్యులు సైదిరెడ్డిగారు అడిగిన పి.ఆర్.సి.కి సంబంధించిన అంశం పరిశీలనలో ఉంది. ఇ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్ ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర గురుకులాల్లో అమలు చేయడం జరిగింది. రెసిడెన్షియల్ పాఠశాలల్లో వచ్చే సంవత్సరం నుండి అమలు చేయడానికి పరిశీలనలో ఉంది. కే.జి.బి.వి.ల్లో ఇ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్లు అమలు చేయడం జరగదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం .770(10)

సర్వశ్రీ మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పోడెం వీరయ్య, తూర్పు జయప్రకాష్‌రెడ్డి, శ్రీమతి దన్సారి అనసూయ ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గ్రామ పంచాయతీలకు చెల్లించవలసిన గ్రానైట్, ఇసుక, క్వారీలు, క్రషర్‌ల నుండి వచ్చే 25శాతం సీనరేజి నిధులను నిలిపివేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) గ్రామ పంచాయతీలకు పంపవలసిన రవాణాశాఖ నుండి వచ్చే బదిలీ సుంకాన్ని జి.ఓ.నెంబరు 60ను జారీ చేయడం ద్వారా రద్దు చేసిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) గ్రామ పంచాయతీలకి ఉద్దేశించినట్టి ఉపాధి హామీ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.15,738 కోట్ల మొత్తం గల నిధులను మళ్లించిన విషయం వాస్తవమేనా;

(ఈ) అయితే, ఇందుకు సంబంధించి, ప్రభుత్వ వైఖరి, తీసుకున్న చర్యలేమిటి?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు):- (అ) 2018, కొత్త తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలో అటువంటి ఏర్పాటు లేదు.

(ఆ) 2018, కొత్త తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలో అటువంటి ఏర్పాటు లేదు.

(ఇ) లేదండి.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడం కోసం నెల నెలా ప్రభుత్వం ఇస్తున్న గ్రాంటు ఎంత ఉంది? ఈ మధ్య కాలంలో చేసిన పనులకు బిల్లులు రాక, ప్రభుత్వం నుండి వచ్చే గ్రాంటులు నెల నెలా రాక చాలా మంది సర్పంచ్‌లు మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యల వైపు మళ్లుతున్నారు. కలెక్టర్లు, డిపిఓలు సకాలంలో పనులు చేయలేదని వాళ్లను అవమానించడం, వీటన్నింటి ఫలితంగా ఇబ్బంది పడుతున్న క్రమంలో గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుండి నెలకు ఎంత నిధులు ఇస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎంత నిధులు ఇస్తున్నది, చిన్న చిన్న గ్రామ పంచాయతీలకు ఇచ్చే 30, 40వేల రూపాయలు సరిపోతున్నాయా, ట్రాక్టర్ల మెయింటెనెన్స్, జీతాలు, గ్రామ పంచాయతీ సిబ్బందికి సంబంధించి మిగతా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఇచ్చే నిధులు సరిపోతున్నాయా అనే అంశాలను ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను.

గతంలో అక్కడ ఉన్న గ్రానైట్ క్వారీలు, క్రషర్స్ వంటి వాటి విషయంలో జరుగుతున్న పనుల నుండి ప్రతి నెలా 25శాతం సినరేజ్ కింద గ్రామ పంచాయతీలకు ఇచ్చేవారు. ఆ మొత్తం ఇప్పుడు రాకపోవడంతో గ్రామపంచాయతీలను అభివృద్ధి స్థాయిలోకి తీసుకురావడానికి కష్టమవుతుంది. కాబట్టి, వాటిని ఇచ్చే ఆలోచన ఏమైనా ఉన్నదా అని అడుగుతున్నాను. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కింద గ్రామ పంచాయతీలకు ఇచ్చే రూ.15,738 కోట్లు గ్రామ పంచాయతీలకు రాకుండా డైవర్ట్ అయినట్లుగా తెలుస్తున్నది. వాటి మీద ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా, గ్రామ పంచాయతీలకు నిధులు ఇస్తున్నారా, ఆ నిధులను ఇవ్వదలచుకున్నారా లేదా అని అడుగుతున్నాను. ఇప్పుడు ఉన్న పరిస్థితులను చూస్తే, చిన్న చిన్న గ్రామ పంచాయతీలకు చాలా కష్టతరంగా ఉంది. సర్పంచులు నెలల తరబడి వైకుంఠదామాల కోసం, ప్రకృతి వనాల కోసం పనులు చేసినప్పటికీ, బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారు. ఈ బిల్లులను ఏ రకంగా ఇస్తున్నారు.

(కొంతమంది ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

అధ్యక్షా, నేను అడిగేది ప్రశ్నే. నేను రాజకీయాలకు వెళ్లడంలేదు.

మిస్టర్ స్పీకర్:– మీరు డీవియేట్ అవుతున్నారు.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, నేను డీవియేట్ అవడంలేదు. గ్రామపంచాయతీలకు సంబంధించిన ప్రశ్నే అడుగుతున్నాను. ఎందుకు సార్ ఇంత ఉలికిపాటు, నేను గ్రామ పంచాయతీల గురించే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– మీరు ప్రశ్నకు సంబంధించిన అంశం గురించే మాట్లాడండి.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, మాకు తెలియదు కదా. (ట్రెజరీ బెంచీల వైపు చూస్తూ) మేము మీ అంత మేధావులము కాము. మేము కొద్దిగా అటు, ఇటు ఉన్నా లైన్‌లోనే మాట్లాడతాము.

మిస్టర్ స్పీకర్:– అనసూయగారూ, మీరు మాట్లాడే భాష కరెక్ట్ కాదు.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, మేము మాట్లాడినప్పుడు మీకు ఎప్పుడూ అలానే ఉంటుంది. మేము ఎప్పుడు మాట్లాడినా మీరు ఆ విధంగానే అంటారు. ఆ విషయం మాకు తెలుసు. నేను గ్రామ పంచాయతీల ముచ్చటే చెప్తున్నాను. ఈ విషయం రాష్ట్రంలో అందరికీ తెలుసు.

మిస్టర్ స్పీకర్:– అనసూయగారూ, ఇది పద్ధతి కాదు. నేను ఏమంటున్నానంటే, ప్రశ్నకు సంబంధించి మాత్రమే మాట్లాడమని చెప్తున్నాను.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, ఇప్పటి వరకూ శాసనసభలో ప్రశ్నకు సంబంధించే మాట్లాడారా, మిగతావారు ఏమి మాట్లాడలేదా?

మిస్టర్ స్పీకర్:– అనసూయగారూ, మీరు ప్రశ్నకే పరిమితం అవ్వండి.

శ్రీమతి డి. అనసూయ:– అధ్యక్షా, నేను ప్రశ్నకు సంబంధించే మాట్లాడుతున్నాను.

(కొంతమంది ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

ఔను ప్రజా గొంతుకలను కట్ చేసుకుంటూనే వెళ్లండి. ప్రజా గొంతుకలను కట్ చేయడమే మీ లక్ష్యం కదా. ఆహా ఓహో అంటే బాగుంటుంది.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :– అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మేము అడిగిన ప్రతి ప్రశ్నకి తావు లేదని చెప్పారు. జూలై 20,2021 నాడు జి.ఓ.ఎమ్ఎస్.16ను ప్రభుత్వం జారీ చేసింది. అంటే ఇప్పటి వరకు పంచాయతీలకు దక్కాల్సిన ఉపాధి హామీ నిధుల పైన రాష్ట్రసర్కార్ పూర్తి స్థాయిలో పెత్తనం చలాయించే జీఓగా రిఫ్లెక్ట్ కాబోతోంది. దీనికి సంబంధించి మీరు చెబుతున్నట్టు 25 శాతం సీనరేజ్ నిధులను మళ్లింపచేయడంలేదు, మేము ఇస్తున్నామని చెప్తున్న మాట అవాస్తవము, సత్య దూరమని చెప్తున్నాను.

రెండవది, గ్రామ పంచాయతీ భూములు అమ్మితే, రిజిస్ట్రేషన్ల మీద వచ్చే స్టాంప్ డ్యూటీ 6శాతంలో 1.5శాతం గ్రామ పంచాయతీలకు బదలాయించాల్సిన అవసరం ఉంది. ఆ గ్రామ పంచాయతీలకు సంబంధించిన పర్సంటేజ్ నిధులు గ్రామ పంచాయతీలకు వెళ్లడంలేదు. ఇసుక గాని, గ్రానైట్ గాని, ఇతర క్వారీల ద్వారా వచ్చే నిధుల ద్వారా 25శాతం గ్రామ పంచాయతీలకు, 50శాతం మండలానికి, మరో 25శాతం జిల్లా పరిషత్తుకు ఇచ్చే సీనరేజ్ గ్రాంటును ఆయా జిల్లాలకే, ఆయా గ్రామ పంచాయతీలకే కాక ఇతర జిల్లాలకు, అంటే ఈ జిల్లా నుండి వచ్చే సీనరేజ్ రాబడిని ఇతర జిల్లాలకు మళ్లింపచేసే ప్రయత్నం సచివాలయం నుండే జరుగుతున్న మాట వాస్తవమా? ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఇటు మా వద్ద ఉన్న పెద్దపల్లి, భూపాలపల్లికి సంబంధించిన సీనరేజ్ నిధులు ఆ జిల్లాలో ఉంటున్న ఆయా మండలాలకు, ఆయా గ్రామ పంచాయతీలకు, ఆయా నియోజకవర్గాలకే వెచ్చింపు చేయడం లేదు. ఇతర జిల్లాలకు మళ్లింపచేయడం వాస్తవమా అని అడుగుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు శాసనసభలోనే ఉన్నారు. స్థానిక అవసరాలు పెరిగాయి. గ్రామ సిబ్బంది కూడా ఎక్కువ స్థాయిలో అవసరం ఉంది. పారిశుధ్యానికి సంబంధించి ప్రభుత్వం ప్రారంభించిన అనేక కార్యక్రమాలను చేపట్టడానికి అక్కడ ఉన్న సిబ్బంది సరిపోవడం లేదు. అభివృద్ధికి సంబంధించిన అవసరాలు పెరుగుతున్న సందర్భంలో సిబ్బందిని పెంచాలి. వారికి మీరు ఇచ్చే రూ. 8,500 గ్రామ పంచాయతీ సంఖ్యతో ముడి పడకుండా అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ పంచాయతీ సిబ్బంధికి సంబంధించి, కారోబార్‌కి సంబంధించిన జీతభత్యాలు కూడా గ్రామ పంచాయతీకి సంబంధించిన రాబడి నుండి ఖర్చు చేస్తాం కాబట్టి, అవి సరిపోవడంలేదు. సిబ్బంది కొరత అధికంగా ఉండడం వలన గ్రామ స్థాయిలో, పూర్తి స్థాయిలో పని చేయలేకపోతున్నందున సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఉంది. అన్ని డిపార్ట్‌మెంట్ల వారు గ్రామ పంచాయతీలకు సంబంధించి పెత్తనం చలాయిస్తున్నారు. ప్రతి జిల్లాలో వందలాది మందికి నోటీసులు ఇచ్చి సర్పంచులను భయభ్రాంతులకు గురి చేసి వారికి నిధులు, బిల్లులు రావడంలేదు. ఇటువంటి వాస్తవమైన విషయాలను ప్రతి సందర్భంలోనూ చెప్పుకుంటూ వస్తున్నాము. స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, విలేజ్ పార్కులు, రైతు వేదిక నిర్మాణాలకు సంబంధించి తప్పకుండా చేయాల్సిన అవసరం ఉంది. సర్పంచులు వారి సొంత నిధుల నుండి డబ్బులు ఖర్చు చేస్తున్నారు. వెంటనే వారికి నిధులను విడుదల చేయకుంటే అప్పుల పైన మిత్తి పడి ఇబ్బంది పడుతున్న తరుణం అనేక సందర్భాల్లో మనం పేపర్లో చూశాము.

10.50 ఉ.

కొంతమంది ఆత్మహత్యలు చేసుకునే తరుణం వచ్చిందని, మరికొంత మంది గ్రామపంచాయతీలకు ఎందుకు ఎన్నికయ్యామని ఇబ్బందిపడే పరిస్థితులను చూస్తుంటే చాలా బాధ కలుగుతున్నది. ఇంతకుముందు మా సోదరీమణి చెప్పినట్లు ఇజిఎస్ క్రింద కేంద్రం నుంచి వచ్చే నిధులు ఎంత, రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులలో నుంచి ఎంత

ఖర్చు చేస్తుందనే విషయాన్ని మంత్రిగారు చెబితే బాగుంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడిన మాటలు విని చాలా ఆశ్చర్యం కలుగుతున్నది. కొన్ని సందర్భాలలో జాలి కూడా పడవలసివస్తుంది. విషయాలు అవగాహన చేసుకుని మాట్లాడితే బాగుంటుంది కానీ ఏదిపడితే అది మాట్లాడవచ్చని అనుకుంటే అది కరెక్టు కాదు. భారతదేశంలో అత్యంత గర్వంగా మేము సర్పంచులమని తలఎత్తుకొని చెప్పే సర్పంచులు ఎవరైనా ఉన్నారంటే అది మన తెలంగాణ రాష్ట్ర సర్పంచులే అని చెబుతున్నాను.

(అధికారపార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేయసాగారు)

ఈ విషయంలో కేంద్రప్రభుత్వానికి సంబంధించిన మంత్రులు, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రివర్యులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, కొన్ని సందర్భాలలో గౌరవ ప్రధానమంత్రిగారు, నీతిఆయోగ్ మొదలగువారందరూ ప్రశంసలతోపాటు అనేక అవార్డులు కూడా ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా తమరికి తెలియంది కాదు నేషనల్ లెవల్‌లో నెంబర్ వన్ క్యాటగిరిలో వచ్చిన మూడు నాలుగు గ్రామపంచాయతీలలో ముకరా (కె) గ్రామ మహిళా సర్పంచు వెళ్లి చాలా గౌరవంగా అవార్డు తెచ్చుకుని, నాతో కూడా సమయం తీసుకుని సంతోషంగా ఫోటో దిగి వెళ్లారు. తమరి ఆధ్వర్యంలో పాస్ చేయబడిన పంచాయతీ రాజ్ బిల్లు సందర్భంగా దాదాపు రెండు గంటలపాటు నేనే స్వయంగా విషయాన్ని చాలా విశదీకరించి చెప్పడం జరిగింది. ఎంతో గొప్పగా మాట్లాడిన సభ్యులు వాళ్లు కూడా పరిపాలన చేశారు సగటున తలసరి ఒక వ్యక్తి మీద వాళ్లు రిలీజ్ చేసిన గ్రాంట్ కేవలం నాలుగు రూపాయలని, చెప్పే సోకాల్డ్ వీళ్లే కేంద్ర ప్రభుత్వంలో ఉన్నారు. రెండవది రాష్ట్రంలో వాళ్లే ప్రభుత్వంలో ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూ.650ల పైచిలుకు తలసరి ఒక వ్యక్తి గ్రాంట్‌ను రిలీజ్ చేస్తున్నది. This is the difference. మేము మాట్లాడగలుగుతామని చెప్పి గొంతు నొక్కడమే మీ లక్ష్యం కదా అంటున్నారు ఎవరు గొంతు నొక్కుతున్నారండీ, ఎందుకునొక్కుతారు? బ్రహ్మాండంగా, అద్భుతంగా మాట్లాడండి. మీకన్నా అద్భుతంగా మేము చెబుతాము. మన ఇద్దరికన్నా అద్భుతంగా ప్రజలు గమనిస్తారు. అనేక రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు, అనేక రాష్ట్రాల వాళ్లు డెలిగేషన్ల రూపంలో వచ్చి, పార్లమెంటు డెలిగేషన్లు, సర్పంచుల డెలిగేషన్లు, ప్రక్క రాష్ట్రాల నుంచి జిల్లాపరిషత్ అధ్యక్షుల డెలిగేషన్లు వచ్చి తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలను చూసి తన్మయం చెంది పులకించి, ప్రశంసించి పోతున్నారు. అది వీళ్లకు జీర్ణం కావడం లేదు. గతంలో మీ జమానాలో సర్పంచులు బాధపడిన మాట వాస్తవం. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సర్పంచులు బాధపడడం లేదు. చాలా సంతోషంగా గర్వపడుతున్నారు. ఒక మాటను అనేక సందర్భాలలో రాష్ట్రఫైనాన్స్ సెక్రటరీగారికి, పంచాయతీరాజ్ సెక్రటరీగారికి నేను చెప్పాను. కరోనా లాంటి ఇతర సందర్భాలలో నిధులకు ఇబ్బంది వస్తే, అవసరమైతే రాష్ట్ర మంత్రులు, శాసనసభ సభ్యుల జీతాలు ఆపండి కానీ, పంచాయతీ గ్రాంట్ రిలీజ్ ఆపవద్దని చెప్పాను. అనేక సందర్భాలలో శాసనసభలో కూడా చెప్పాను. జి.ఓ.60, జి.ఓ.90 రిలీజ్ చేశారు. జి.ఓ. ఎందుకు, కుండబద్ధలు కొట్టి శాసనసభలో నేనే చెప్పాను. వారియొక్క అవగాహనారాహిత్యం ఉంటే చేయగలిగిందేమి లేదు.

సింగరేణి కాలరీస్, అక్కడక్కడ కొన్ని గ్రామాలలో క్వారీలు ఉంటాయి. కొన్ని చోట్ల ఏమి ఉండవు వారికి ఏమి రాదు. రూపాయి నోటు కూడా రాదు. అక్కడ ఎటువంటి అభివృద్ధి జరగడానికి ఆస్కారం కూడా లేదు. గతంలో ఉన్న పుణ్యాత్ములు రూపాయి కూడా ఇచ్చే వారు కాదు. సభ్యుల యొక్క అవగాహనరాహిత్యం అనుకోవాలో, ఇంకే విధంగా అనాలో అర్థం కావడం లేదు. కేంద్రం ఇచ్చే నిధులు మీరు మళ్లించారా? రూ.15,000 కోట్లు అంటూ ఒకటికాదు రెండు కాదు. అసలు సబ్జెక్ట్ ఏమంటే గౌరవ సీనియర్ శాసనసభ్యులు కూడా సభలో ఉన్నారు కేంద్రం ఇచ్చే నిధులు అనేది ఉండదు. There is nothing like that. Yes రేపో, ఎల్లుండో నేను చెప్పబోతున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి వచ్చిన ఆర్థిక పరిస్థితులు ఏమిటి? రాష్ట్రం యొక్క ఆర్థిక స్థితిగతులేమిటి అనే విషయాన్ని చెబుతాను. ఆరోజు తమరిముందే శాసనసభ అతి ఎక్కువ రోజులు జరపాలి అన్ని

విషయాలు ప్రజలకు ఈ వేదిక నుంచి వెళ్లాలని మేము చెప్పదలచుకున్నాము. తమరిని కూడా మేము ప్రార్థించాము. సభ్యులు ఇచ్చే ఏ విషయమైనా చర్చకు పెట్టండి. గలాటాలు అవసరం లేదు. The Government is ready to discuss anything. అని చెప్పాము. రాష్ట్రం పుట్టక నుంచి ఇప్పటివరకు ఎకనామిక్స్ ట్రెండ్స్ ఏమిటి ? రాష్ట్ర నిధుల గురించి, బడ్జెట్‌ల గురించి జరిగిన ఖర్చు ఏమిటని ప్రతి అణాపైసాతో సహా లెక్క టేబుల్ మీద పెడతాము. తమరి ముందే త్రెడ్‌బేర్ చర్చ చేస్తాము. All the members are most welcome to participate in the debate కేంద్రం ఇవ్వటమనేది ఇక్కడ ఉండదు. దేశాన్ని నడిపే క్రమంలో రాజ్యాంగం సూచించిన ప్రకారంగా రాజ్యాంగ నిర్మాతలు దేశంలో అవలంభించవలసిన వ్యూహాన్ని అందులో పొందుపరచిన విధంగా బాధ్యతలు రెండు మూడు రకాలుగా పంచబడ్డాయి. ఆ బాధ్యతలలో భాగంగా కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతలు, అధికారాలు, చట్టాలు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యతలు, అధికారాలు, చట్టాలు చాలా స్పష్టంగా పేర్కొనబడి ఉన్నాయి. అందులో భాగంగా ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా అని ఉంటుంది. అది స్టాట్యుటరీ బాడీ. ప్రతి ఐదు సంవత్సరాలకు బడ్జెట్ ప్రిపేర్ చేసే ముందు అంటే పంచవర్ష ప్రణాళిక ప్రిపేర్ చేసే ముందు సమావేశమై అది రాష్ట్రప్రభుత్వాలతో చర్చలు జరిపి మంచిచెడ్డలన్నీ బేరీజు వేసుకుని ఒక రెకమెండేషన్‌ను కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరుగుతుంది. ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన రెకమెండేషన్ ప్రకారంగా కేంద్రం దేశంలోని యావత్ రాష్ట్రాలకు ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్ అంటారు అది మామూలుగా గ్రాంట్ కాదు it is a Constitutional obligation on behalf of the Government of India and it is not the mercy of Government of India. కేంద్ర ప్రభుత్వం యొక్క దయాదాక్షిణ్యం కేటాయింపు కాదు. రాష్ట్రాల యొక్క రాజ్యాంగ విహితమైన, రాజ్యాంగబద్ధమైన బాజాప్తాగా రావలసిన హక్కు, అది ఎవరున్నా, ఏ ప్రభుత్వాలున్నా, భిన్నమైనా పార్టీలు అధికారంలో ఉన్నా రావల్సిందే. అది అంతే. 5 సంవత్సరాల కోసం ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా ఏదైతే ఇస్తుందో దానిని ఆటోమెటిక్‌గా కేంద్ర ఆధ్వరంలో ఆ ఫండ్స్ ఉంటాయి కాబట్టి కేంద్రం రిలీజ్ చేస్తుంది. అవి కేంద్ర నిధులు కూడా కావు. ఆటోమెటిక్‌గా అన్ని రాష్ట్రాలకు యధావిధిగా ప్రతి సంవత్సరం వచ్చే నిధులు కాబట్టి కేంద్రం ఇవ్వటం అనే ప్రసక్తి ఉత్పన్నమే కాదు. మంత్రిగారు మీకు చాలా స్పష్టమైన సమాధానం చెప్పారు. ప్రశ్నలకు తావులేదు. ఈ ప్రశ్న ఉత్పన్నమే కాదని వారు he has answered very rightly. It is the most irrelevant question. ఏమి జరుగుతుందంటే, కొన్ని చోట్ల వనరులు ఉంటాయి మరికొన్ని చోట్ల వనరులు ఉండవు. కొన్ని అర్బన్ ప్రదేశాలలో భూములు అమ్మకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఆ గ్రామపంచాయతీలకు రిజిస్ట్రేషన్స్‌లో బాగా డబ్బులు వస్తాయి. మారుమూల గిరిజన ప్రాంతాలలో, అతి తక్కువ భూముల ధరలు ఉండే ప్రాంతాలలో ట్రాన్‌జాక్షన్స్ కావు. ప్రశ్న అడిగింది కూడా గిరిజన సభ్యురాలే. ఏజెన్సీ ఏరియాలలో భూముల అమ్మకాలు జరగవు.

11.00 ఉ. ఆ గ్రామ పంచాయతీకి రూపాయి కూడా రాదు. వాళ్లంతా బిత్తరపోయి ఉంటారు. ఈ అసమానతలు పోవాలంటే అన్ని గ్రామ పంచాయతీలకు సమాన న్యాయం జరగాలంటే, ఏం జరగాలి అని మేము తలకాయలను బద్దలు కొట్టుకున్నాం. ఏదో ఆశామాషీగా తమాషాకు చేసింది కాదు. రెండు గంటల పాటు ఇదే శాసనసభలో మేమంతా ఆలోచించి, మేధావులతో చర్చించిన తర్వాత, మంత్రివర్గం ఆమోదం పొందిన తర్వాత సభలో పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకువచ్చి, తమరి ఆమోదం కోసం ఇక్కడ పెట్టాం అధ్యక్షా. ఆ సందర్భంలో చాలా విపులీకరించి, విశదీకరించి అన్ని విషయాలు కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాం. నేనే రెండు గంటలు చెప్పాను. దానిమీద మాకు క్వశ్చన్ అడిగే అధికారం ఉంది కాబట్టి తిమ్మిని బమ్మి చేస్తామంటే కుదరదు. వారికి చాలా అవగాహన ఉండవచ్చు. దేవుని దయవల్ల కొద్దోగొప్పో మేము కూడా చదువుకున్నాం. మాకు కూడా కొద్దిగా అవగాహన ఉంది కదా అధ్యక్షా. అవగాహన లేకనే ఈ రాష్ట్రాన్ని నడుపుతున్నామా? నిధుల దారి మళ్లింపు అనేది పూర్తి సత్యదూరమైన విషయం.

రెండవది కేంద్రం దయా దాక్షిణ్యంగా ఇచ్చేదేమి లేదు. మన హక్కుగా మన రాష్ట్రానికి రావలసిన ఫైనాన్స్ కమిషన్ నుంచి వచ్చే డబ్బులు ఆటోమేటిగ్గా అన్ని రాష్ట్రాలకు వస్తే, మన రాష్ట్రానికి కూడా వస్తుంది. గిరిజన, మారుమూల ప్రాంతాలలో ఆదాయం లేని పంచాయతీలకు కూడా ఆదాయం రావాలి కాబట్టి అందరికీ సమాన న్యాయం జరగాలని మేము ఒక పాలసీ తీసుకువచ్చాం. ఆ పాలసీ తీసుకురావాలంటే రిజిస్ట్రేషన్ నుంచి పోయే వాటా గాని, సీనరేజ్ పేరిట పోయే వాటా గాని కొన్నింటికే పోతుంది, అన్నింటికి పోవడం లేదు. అది మొత్తం రాష్ట్ర ఖజానాకు రావాలి. స్థానిక సంస్థలకు పోయే అవసరం లేదు. ఆ సంస్థలు మనవే కాబట్టి, అక్కడ అభివృద్ధి జరగవలసిన అవసరముంది. గతంలో అక్కడ అభివృద్ధి జరగలేదు. విస్మరించబడింది. పల్లెలన్ని మురికి కూపాలుగా తయారయి, ఎక్కడికక్కడ పిచ్చి చెట్లు పెరిగి భీభత్సంగా తయారైనాయి. ఒక్క మంచి నీళ్ల కోసం 10, 15, 20 బోర్లు ఉన్న గ్రామాలు కూడా దర్శనమిచ్చి వారి హయాంలో సర్పంచ్‌లు ఆ కరెంటు బిల్లులు కట్టలేక, కాలిపోయిన మీటర్లు బాగు చేయలేక, వారి సొంత డబ్బులు ఖర్చు పెట్టి దివాలా తీసిన మాట వాస్తవం. వారి జమాన లెక్క ఇప్పుడు ఉన్నదని అనుకుంటున్నారు. వీళ్ల హయాంలోనే రూ.2 వేల కోట్లు గ్రామ పంచాయతీల కరెంటు బిల్లుల బకాయిలు ఉన్నాయి. Even today the power bills are pending towards PWS charges relating to Congress regime.

అవి ఈరోజుకి కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఇక్కడ మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలి. ఇది శాసనసభ. ఏది పడితే అది మాట్లాడటానికి ఇదేమైనా బయట ప్లాట్‌ఫామా? కాదు కదా? సభలో మాట్లాడేటప్పుడు లెక్క, ఆచారం, జరిగే వాస్తవాలు, ఫిగర్స్ చూసుకొని మాట్లాడాలి. వారు మాట్లాడకుండా, మంత్రిగారు సమాధానం చెబుతుంటే మా గొంతు నొక్కుతున్నారని అంటున్నారు. గొంతెందుకు నొక్కుతారండి? గొంతు ఇంకా బాగు చేసుకొని మాట్లాడండి. గొప్పగా మాట్లాడండి. We are welcoming. మిమ్ములను ఆహ్వానిస్తున్నాం. అన్ని మాట్లాడుదాం. We are ready. అసెంబ్లీ సమావేశాలు ఇంకో 20, 30 రోజులు బ్రహ్మాండంగా నడుపుదాం. ఎందుకు నడపకూడదండి? ప్రజలకు వాస్తవాలు తెలియాలి. అన్ని విషయాలు చెబుదాం.

నిధుల మళ్లింపు అనేది అవాస్తవం, ఆ ప్రశ్న ఉత్పన్నమే కాదు. That question does not arise. ప్రభుత్వం వివిధ రకాల జి.ఓ.లు ఇష్యూ చేసిన మాట వాస్తవం. అది ఉద్దేశపూర్వకంగా పంచాయతీరాజ్ యాక్టులో భాగంగా ఇష్యూ చేసిన జి.ఓలు. ఏదో అలవోకగా, తమాషాగా చేసినవి కాదు. ఈ రాష్ట్రంలో ఒక సమగ్రమైన అభివృద్ధి ఆవిష్కరించబడాలనే ఒక మంచి దృక్పథంతో తీసుకున్న చర్య. వచ్చినకాడికి నిధుల వరద వస్తూ ఉంటుంది, వాళ్లకు ఆదాయం ఎక్కువగా ఉంటుంది, లేని దగ్గర ఏమి రాదు.

అధ్యక్షా, తమరికి మనవి చేస్తున్నాను. పల్లె ప్రగతి – పట్టణ ప్రగతి మీద ఈ శాసనసభ చర్చించాలి. మేము చాలా గర్వపడుతున్నాం. కేంద్ర మంత్రిగారు స్వయంగా లోక్‌సభలో, రాజ్యసభలో లేచి నిలబడి మొత్తం భారతదేశంలో ప్రతి ఇంటికి పాటబుల్ వాటర్ సప్లై చేసే ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని చెప్పారు. It is a fact. అది మాకు జీర్ణం కాదంటే, ఎవరు చెప్పాలి? ఇవ్వాళ సర్పంచులకు బిల్లు లేదు. This Government is giving free drinking water. వారి జీవితంలో ఎప్పుడైనా ఈ విధంగా ఇచ్చారా? కనీసం ఆలోచించారా? ఇవ్వాళ ప్రజలకు భారం లేదు, నల్లా బిల్లు లేదు. సర్పంచులకు భారం లేదు. ఆనాడు సర్పంచులు ఆ కరెంటు బిల్లులు కట్టలేక, కాలిపోయిన మోటార్లు బాగు చేయలేక చనిపోయే వారు. బోర్లు వేయలేక వాళ్లు పడ్డ బాధలు మనం చూడలేదా? ఆనాడు వాళ్లతో మనం కూడా బాధలు పడలేదా, తమరు కూడా ఆనాడు శాసన సభ్యులుగా పని చేశారు.

Constituency Development Fund వస్తే ఎమ్మెల్యేలు బోర్లు తీస్తానికే ఆ డబ్బులు సరిపోయేది కాదు. ఇవ్వాళ మిషన్ భగీరథ ద్వారా నీళ్లు వస్తున్నాయి. వారి హయాంలో మనుషులు చనిపోతే, ఎక్కడ కాల పెట్టుకోవాలో జాగ చూపించలేదు. మీ అతి గొప్ప పరిపాలనలో మనిషి చనిపోతే అంత్యక్రియలు నిర్వహించుకునే స్థలాన్ని కూడా

చూపించలేదు. ఎస్, ఈరోజు నేను గర్వంగా చెబుతున్నాను. తెలంగాణలో ప్రతి గ్రామంలో ఈరోజు నర్సరి ఉంది. ప్రతి గ్రామపంచాయతీలో ఈరోజు వైకుంఠదామం ఉంది. Let us go to any village. తమరి ఆధ్వర్యంలో ఒక కమిటీని తీసుకుని వెళదాం. రేపు అంటే రేపే వెళదాం. The Government will arrange everything. All-party delegation వెళదాం. సభ్యులు ఏ జిల్లా సూచిస్తారో ఆ జిల్లాకే వెళదాం. వారి నియోజకవర్గానికే వెళదాం. ఈరోజు పచ్చని చెట్లతో గ్రామాలన్నీ కళ కళలాడుతున్నాయి. ఇది వాస్తవం. ఇక్కడ ఎవరికీ కూడా అసత్యమైన మాటలు మాట్లాడానికి ఆస్కారం లేదు. తమరి ద్వారా హరితహారం సందర్భంలో అందరికీ కూడా నేను మనవి చేస్తున్నాను. ఇంకా చాలా విషయాలున్నాయి. ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లాలని గిరిజన సోదరులు, లంబాడ హక్కుల పోరాట సమితి వాళ్లు, ఆదివాసి గిరిజనులు, కోయ, గోండు గిరిజనులు మా తండాలో మా రాజ్యం, మా గూడెంలో మా రాజ్యం ఉండాలని 30, 40 ఏళ్లు కొట్లాడారు. ఈ పుణ్యాత్ములు పట్టించుకోలేదు. మ్యానిఫెస్టోలో పెట్టి కూడా ఇంప్లిమెంట్ చేయలేదు. 3వేల పైచిలుకు గిరిజన ఆవాసాలలో ఈరోజు గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసిన ఘనత మా టిఆర్ఎస్ ప్రభుత్వానిది.

ఆదిలాబాద్ అడవులలో కొండల మీద ఉండే గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడ నీళ్లు వచ్చాయా, లేదా అని Government of India నుంచి RWS వాళ్లు చెకప్ చేయడం జరిగింది. నిన్ననే వచ్చి వాళ్లు మమ్ములను ప్రశంసించి పోయారు. ఆ వార్తలన్నీ సోషల్ మీడియాలో కూడా వచ్చాయి. వాస్తవాలు ఈ విధంగా ఉంటే, ఇవ్వాళ గిరిజన తండాలు గ్రామ పంచాయతీలుగా మారి వారు పండుగలు జరుపుకుంటుంటే ఏ గూడానికి ఆ గూడెం బాగుపడుతుంటే, ప్రతి గ్రామ పంచాయతీలో భూముల అమ్మకాలు ఉన్న చోట, అమ్మకాలు లేని చోట సమాన న్యాయం జరుగుతున్నది. మేము ఒక పాలసీ డెసిషన్ తీసుకున్నాం. ఒక్క గ్రామ పంచాయతీలే కాదు, మున్సిపాలిటీలు కావచ్చు, మున్సిపల్ కార్పొరేషన్స్ కావచ్చు. వాటిన్నింటికీ కూడా ఫైనాన్స్ కమీషన్ రికమెండ్ చేయడం ద్వారా రాజ్యాంగబద్ధంగా, ఎన్ని నిధులైతే మనకు రాష్ట్రానికి రావలసి ఉందో, దానికి సమానమైన డబ్బులు ప్రతి నెలా రాష్ట్ర బడ్జెట్‌లో పెట్టి ఇవ్వాలని నిర్ణయం చేశాం.

అధ్యక్షా, నేను చెప్పాలంటే ఇంకో గంట చెప్పగలుగుతాను. ఇవ్వాళ గ్రామాలలో ఏర్పాట్లు, పల్లె ప్రగతి – పట్టణ ప్రగతి కార్యక్రమాలు అద్భుతాలు ఆవిష్కరించాయో, ఏ ఊరికి వెళ్లినా సిసి రోడ్లు గాని, ఇంకోటి గాని చాలా అద్భుతంగా కనబడుతున్నాయో, ఎంత స్వచ్ఛత ఉందో వాటిన్నింటి గురించి చాలా సేపు చెప్పవలసిన అవసరముంది. మాకు ధైర్యముంది. మేము అబద్ధాలు చెప్పం. చెప్పాల్సిన అవసరం మాకు లేదు. ఏమి చేసినా ట్రాన్స్‌పరెంట్‌గా, శాసనసభలో పెట్టి, చర్చ చేసి, తమ ఆమోదంతో చట్టాలు చేసి, ఇంప్లిమెంట్ చేస్తున్నాం.

11.10 ఉ. గ్రామ సెక్రటరీలుగా మహిళలు కూడా ఉంటారు. వారు ప్రసూతి సెలవుల్లో ఉంటే సదరు గ్రామపంచాయతీ పోస్టు ఖాళీగా ఉంచకుండా సంబంధిత జిల్లా నిరుద్యోగిని నియమించమని చెప్పాము. స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. దానిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు. These are the steps we are taking. దేశంలో ఎక్కడా జరగని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిజమైన వికాసం జరుగుతోంది. మన సమీప రాష్ట్రాలలో కూడా జరగడం లేదు. మంచిని మంచిగా చెబితే క్రింది వారికి ధైర్యం వస్తుంది. కానీ వాస్తవాన్ని వక్రీకరించి మాట్లాడడమనేది సమంజసం కాదు. గౌరవ మంత్రిగారు సమగ్రమైన సమాధానం ఇచ్చారు. అంతకన్న ఎక్కువ చెప్పాల్సిన అవసరం ఇప్పుడు లేదు. ఇంకా వారికి ఏమైన సందేహం ఉంటే..... తమరికి నేను విజ్ఞప్తి చేస్తున్నా, ప్రజల మధ్య చర్చ జరగాలి, గ్రామగ్రామాన, ప్రతి గ్రామ పంచాయతీలో చర్చ జరగాలి, వాస్తవాలు కుండబద్ధలు కొట్టినట్లు ప్రజలకు తెలియాలి. కాబట్టి తమరు ఈ అంశాన్ని అజెండాలో పల్లె ప్రగతి –పట్టణ ప్రగతి పై చర్చ పెట్టండి. చాలా విస్తృతంగా అన్ని విషయాల గురించి చర్చించవచ్చు. సభ్యులకు ఇంకేమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు.

వారి హయాంలో ఏం జరిగిందో, మా హయాంలో ఏం జరిగిందో, ఎన్ని వేల కోట్లు మా ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ నుంచి పెట్టామో, గ్రామాలు–పట్టణాలు ఆనాటి పరిస్థితి, ఈనాటి పరిస్థితుల గురించి చర్చ చేద్దాం, తమరు దయచేసి ఈ చర్చకు ఆస్కారం ఇవ్వాలని కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు చాలా ప్రశ్నలకి ఉత్పన్నం కాదనే చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సుదీర్ఘంగా మాట్లాడారు. మాపార్టీ సభ్యులు శ్రీమతి సీతక్క గారు కానీ, శ్రీధర్‌బాబు గారు కానీ పార్లమెంటరీ లాంగ్వేజ్‌నే వాడారు. వారి భాష తప్పుగా ఉన్నట్లు నేను అనుకోవడం లేదు. ప్రత్యేకంగా సీతక్కగారిది. సీతక్కగారిని ఉద్దేశించి మీ భాష సరిగా లేదమ్మా! అని చెప్పినప్పుడు బాధ అనిపించింది. పొరపాటు మాట్లాడామని మేమ అనుకోవడం లేదు. నాకు తెలిసినంత వరకు వారు పార్లమెంటరీ లాంగ్వేజ్‌నే వాడారు.

ఆనాడు యుపీఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme (MGNREGS) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నిధుల్లో మెటీరియల్ కాంపోనెంట్ కోసం ఆయా గ్రామాల్లో జరిగిన పనుల్లో 60:40 వంతు మెటీరియల్ కాంపోనెంట్‌ని ఆ గ్రామాలు లేదా మండల స్థాయి వరకు వాడుకోవడానికి అవకాశం ఉంది. భారత ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం - please correct me, if I am wrong. గత ఏడు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నుంచి దాదాపు 15,738కోట్ల రూపాయలు ఉపాధి హామి పథకం కింద వచ్చాయి. అందులో దాదాపు 1,500 కోట్ల రూపాయలు ఆయా గ్రామాల్లో మెటీరియల్ కాంపోనెంట్ కింద ఆ గ్రామ పంచాయతీలు అక్కడ జరిగిన లేబర్ కాంపోనెంట్ లెక్క వేసుకుని చేసుకునే పనుల్ని రాష్ట్ర ప్రభుత్వం అక్కడ చేయనీయకుండ, ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో వేసుకుని, అక్కడి నుంచి వారు కావాల్సిన గ్రామాలకు వెచ్చిస్తున్న మాట వాస్తవమా, కాదా? అని అడగాలనేది మా ఉద్దేశ్యం. ఇది వాస్తవమా, కాదా? దయచేసి గౌరవ మంత్రిగారు తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

అలాగే పల్లె ప్రగతి, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డులు, రైతు సమన్వయ వేదికలు కూడా MGNREGS నుంచి వచ్చే నిధులతోనే ఎక్కువ మొత్తంలో వాడుతున్నాం. వాటి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు పంపిస్తున్నాం అని చెప్పే దానిలో MGNREGS నిధులు కూడా ఉన్నాయి. మిగిలిన కాంపోనెంట్‌కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సిన నిధులు కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి మ్యాచింగ్ గ్రాంట్స్‌కి ఇవ్వాల్సిన నిధులు, బిల్లులు పెండింగ్‌లో ఉండి చాలా మంది సర్పంచ్‌లు బిల్లులు రాక, కొంత మంది బలహీన వర్గాలకి సంబంధించిన సర్పంచులు కూడా ఉన్నారు. వారు అప్పులు తీసుకువచ్చి ఆయా పనులు కోసం ఖర్చు చేశారు. వారు బిల్లులు రాక, వడ్డీలు పెరిగి, ఒకరిద్దరు సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నట్లు వార్తల్లో చూశాము. దయచేసి అటువంటి బిల్లులను సత్వరమే క్లియర్ చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అలాగే ఇసుక, కోల్‌మైన్స్, గ్రానైట్ మరియు ఇతర మినరల్స్‌కి సంబధించి సీనరేజ్ ఆయా గ్రామాల్లో లేక ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న యాక్టీవిటిని బట్టి ఆ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు కేటాయించే విధంగా గతంలో ఉన్నటువంటి విధానాన్ని అనుసరించకుండా రాష్ట్రప్రభుత్వమే నేరుగా తెప్పించుకుని వారికి ఇష్టమైన గ్రామాలకే కేటాయిస్తున్నారు. ఉదాహరణకు కొన్ని గ్రామాలు చెప్పమన్నారు. నా నియోజకవర్గంలోని ముదిగొండ గ్రామ పంచాయతీకి సంబంధించి అక్కడ వచ్చే సీనరేజ్‌ని సూడా పేరు మీద తీసుకుని, ఆ గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్, బిల్ కలెక్టర్ ఇతరత్ర సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచింది. పెరిగిన జీతాలు వారికి రాష్ట్రప్రభుత్వ నిధుల నుంచి ఇస్తున్నామా? లేదా ఫైనాన్స్ కమిషన్ లేదా ఇతరత్రా వాటి ద్వారా ఇస్తుందా? వారికి వచ్చిన నిధులు వారి అడ్మినిస్ట్రేషన్‌కే సరిపోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వారికి జీతాలు పెంచిందని మనం ఏమైనా ఇచ్చి ఉంటే కొంత గ్రామ పంచాయతీలకు

వెసులుబాటు ఉండేది. కాబట్టి దయచేసి ఆ విధంగా ఇస్తున్నారా, లేదా? ఇవ్వకపోతే ఇస్తారా, లేదా? తెలియజేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అలాగే రాష్ట్రంలోని 12750 గ్రామ పంచాయతీలలో 12680 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగితే 1,935 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. ఏకగ్రీవం అయిన గ్రామ పంచాయతీలకి రాష్ట్రప్రభుత్వం నుంచి గతంలో ప్రోత్సాహకంగా ఇచ్చే నిధులు కొన్ని పెండింగ్‌లో దాదాపు 193 కోట్ల రూపాయలు ఉన్నాయని సమాచారం ఉంది. ఒకవేళ అవి పెండింగ్ లేకపోతే మేము క్లియర్ చేశామని చెప్పండి, పెండింగ్ ఉంటే ఎప్పుడిస్తారో చెప్పండి లేదా మేము ఇవ్వడం లేదనే విషయాలను చెప్పాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు:– అధ్యక్ష, గౌరవ సభ్యులు సత్యదూరమైన విషయాలను మాట్లాడారు. వారు మాట్లాడిన విషయాలను చూసిన తరువాత తమరిని నేను ప్రార్థించేదేమంటే స్వల్పకాలిక చర్చ కాకుండా సదరు అంశంపై దీర్ఘకాలిక చర్చ పెట్టాలని కోరుతున్నాను. బిఏసీ మీటింగ్‌లో కూడా తమరిని కోరినాను. మనం పేరు 'స్వల్పకాలిక చర్చ' అని పెట్టి గంటల తరబడి చర్చిస్తున్నాం, ఇది సరైనది కాదు. అది సభ హుందాతనానికి మంచిది కాదని చెప్పాము. సభ్యులు భట్టి విక్రమార్క గారు కూడా బిఏసి మీటింగ్‌లో ఉన్నారు. ప్రభుత్వానికి ఒక పాలసీ ఉంది. ఏ పని చేసినా ధైర్యంగా చేస్తాము, ఆశామాషిగా అలవోకగ చేయము. చెప్పిన పనిని తప్పకుండా చేస్తాము. మేము మాట్లాడేది ప్రజలు కూడా చూస్తున్నారు. ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకాలు ఇస్తామని ఎక్కడా చెప్పలేదు, ఆ విషయం మా పాలసీలోనే లేదు. తెలంగాణ రాష్ట్రంలో తీసుకువచ్చిన నూతన పంచాయతీ రాజ్ చట్టం, పంచాయతీలకు సంబంధించిన విషయాలను సమగ్రంగా చర్చించిన తరువాతనే చట్టాన్ని రూపకల్పన చేయడం జరిగింది. దానికి అనుగుణంగానే నిధుల పంపిణీ జరుగుతోంది. గతంలో వారి హయాంలో ఉన్న అలవాట్లను డిపివోలు, డిఎల్పీవోలు, యంపీడివోలు మధ్యలో కొంత చెలాయించే ప్రయత్నం చేశారు.

11.20 ఉ. ఇన్ని లక్షల వరకే మీకు పరిమితి, దానికి మించి లేదనే మాట.. ఇక్కడి నుంచి ఇన్‌స్ట్రక్షన్స్ లేకపోయినా, మధ్యలో సృష్టించినపుడు నేను దబాయించి, నేనే మాట్లాడి, నేను, సిఎస్ గారు ఆ శాఖ సెక్రటరీగారిని పిలిపించి మళ్లీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం. గతంలో గ్రామ పంచాయతీలలో ట్యాక్స్ కలెక్షన్ చాలా unruly గా ఉండేది. ఈరోజు పూర్తి స్థాయిలో ట్యాక్స్ కలెక్షన్ చేయిస్తున్నాం. అది 90 నుంచి 100 శాతం మధ్యలో ఉంటుంది. ఆ ఆదాయం వాళ్లకే ఉంటుంది. ప్రభుత్వం నుంచి ప్రతినెలా నిధులు ఇస్తుంటాం. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏదైతే ఉందో - it is a fact that it was brought by UPA Government. దీనికి సంబంధించి మొత్తం భారతదేశంలో చాలా వరకు గ్రామ పంచాయతీలు సర్పంచులకే అధికారాలు ఇచ్చాయి. గ్రామ పంచాయతీలే నిర్వహించుకుంటాయి. కానీ మన దగ్గర వీళ్ల ప్రభుత్వం ఉన్నపుడు మధ్యలో ఒక వ్యవస్థను క్రియేట్ చేశారు. వాళ్ల పీరియడ్‌లో ఆ వ్యవస్థలో ఉన్నటువంటి అనేక అనామలీస్ వల్ల చాలా అవినీతి జరిగింది. అడ్డగోలు వ్యవహారం జరిగింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చెప్పిన ప్రకారం అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ ఎంతైతే ఉండాలో అది దాటిపోయింది. కొన్ని విపరీతమైన ధోరణులు వచ్చాయి. వాటన్నింటినీ మేము సమీక్ష చేసిన తర్వాత ఒక స్పష్టమైన పాలసీ తీసుకొని ముందుకెళ్లాం. వాళ్ల కాలంలో పంచాయతీలు కోల్పోయిన అధికారాన్ని, మండల్ పరిషత్‌లు, జిల్లా పరిషత్‌ల అధికారాలను తిరిగి ఇచ్చాం. వాళ్లహయాంలో దాన్ని డిటాచ్ చేశారు. క్రింది నుంచి పైవరకు ప్రాజెక్టు ఆఫీసరని, ఫీల్డ్ ఆఫీసరని, ఫీల్డ్ అసిస్టెంట్లని, ఆఫీసర్ క్రింద మరో నలుగురు, కథా కార్ఖానాతో ఒక ప్రత్యామ్నాయ వ్యవస్థని ఏర్పాటు చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలోని సంస్థల అధికారాలను లాగేసి, టాప్ టు బాటమ్ ఒక ప్రత్యామ్నాయ వ్యవస్థని సృష్టించారు. దాంట్లో అనేక అవకతవకలు జరిగాయి. సభలో కూడా దాని మీద చర్చ జరిగింది. దాని తర్వాతే మేము చర్యలు తీసుకున్నాం. మొత్తం గ్రామీణ ప్రాంతాలలో ఉన్నది ఉన్నట్లుగా నిర్దేశించిన లక్ష్యాలు సాధించేలాఅభివృద్ధి సాధించేలా, పరిశుభ్రమైన, పచ్చనైన వాతావరణం పల్లెల్లో ఉండాలని, మంచినీళ్లు రావాలని, ప్రజల ఆరోగ్యం

బాగుండాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలని గట్టి చర్యలు తీసుకున్నాం. అంతకు ముందు ఎప్పుడు చూసినా ఆదిలాబాదులో వర్షాకాలం వచ్చిందంటే మరణాలు నమోదు అయ్యేవి. గిరిజన ప్రాంతాలలో కలుషితమైన నీరు త్రాగి ప్రజలు మరణించేది. అందరమూ అక్కడికి పరిగెత్తేది. ఉద్యమకారుడిగా నేను కూడా ఆదిలాబాదుకు వెళ్లాను. ఇప్పుడు అవి ఎందుకు మాయం అయ్యాయి? ఇప్పుడు లేవే. ఈ రాష్ట్రంలో డెంగ్యూ లాంటి విషజ్వరాల తీవ్రత తగ్గిపోయింది. Even today, Joint Secretary of Rural Department, Government of India మన రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. నిన్న ఆయన ఆదిలాబాదు జిల్లాలో తిరిగారు, ఈరోజు కామారెడ్డి జిల్లాలో తిరుగుతున్నారు. Yes, right now they are here. నేను చేసే స్టేటుమెంటు రేపు వారి దృష్టికి వస్తుంది, because, as a Chief Minister, I am making this statement in this House. ఏదో ఆశామాషీగా చెప్పం. కొంత మంది వ్యక్తులకు ఇబ్బంది కలిగినా, చట్టం కాబట్టి, బాధ్యతతో, ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి వ్యక్తులను దృష్టిలో పెట్టుకోకుండా, వ్యవస్థ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటాం. గత పాలకులు సృష్టించినటువంటి ప్రత్యామ్నాయ వ్యవస్థలో ఉన్న అనామలీస్‌ని మేము తీసి అవతల పడేశాం. ఫీల్డ్ అసిస్టెంట్లు అధిక చేష్టలు చేస్తే చర్యలు తీసుకున్నాం. వాళ్లకు వేతనాలు ఉండవు, వాళ్లు కూడా దినసరి కూలీలే. కానీ వాళ్లు ఎక్కువ ఊహించుకొని, మేము సమ్మె చేస్తామని మొత్తం ప్రతిష్టంభన చేస్తే ఆ సమయంలో నేను .. what it is exactly అని రెవ్యూ చేశాను. ఇండియా మొత్తం పరిశీలిస్తే, గ్రామ పంచాయతీలే చేస్తున్నాయి, మన దగ్గర మాత్రం గ్రామ పంచాయతీలు చేయడం లేదు. వాళ్లను దూరం పెట్టారు, ప్రక్కన పెట్టారు. కానీ మేము గ్రామ పంచాయతీలు, మండల్ పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లను ఇన్వాల్వ్ చేసి, రాష్ట్రప్రభుత్వం నుంచి నిధులిచ్చి అన్నీ కూడా చేశాం. నరేగాలో రూరల్ డెవలప్‌మెంటు మినిస్ట్రీ క్రింద వాళ్లు ఇచ్చే నిధులకు మనం ఇచ్చే మ్యాచింగ్ గ్రాంటు పది శాతం ఉంటుంది, కొన్ని సందర్భాలలో 25 శాతం ఉంటుంది. అదంతా కూడా లెక్కలు వేసి సరైన పద్ధతిలో ఎప్పటికప్పుడు రిలీజ్ చేస్తుంటాం. రిలీజెస్ ఒక పది రోజులు అటూ ఇటూ అవుతుంటాయి. ఠంఛన్‌గా మొన్న సెప్టెంబర్ 24 వరకు మొత్తం ఇచ్చాం. బకాయిలేమీ లేవు. వాళ్లు భ్రమలో ఉండి ఊహించుకున్నట్లుగా లేదు. కొన్ని పత్రికలలో వార్తలు చదివి వాళ్లు కన్ఫ్యూజ్ కావచ్చు. తమరితో నా రిక్వెస్ట్ ఏమంటే, ఇంకా దీన్ని పొడిగించి సమయం వృధా చేయకుండా, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, implementation of NAREGA in the State, ఏదైనా వాళ్లు కోరితే ఆ అంశాన్ని కూడా యాడ్ చేసి వీటిపై ఒక సుధీర్ఘమైన చర్చకి ఆస్కారం ఇవ్వండి, so that facts బయటికి పోతాయి. ఎందుకంటే నాకొక భయం ఉంది. ఇప్పుడు ప్రతిపక్ష సభ్యులు చేసే ప్రకటనలు చూసి ఎవరైనా సర్పంచులు లేని భయోత్పాతాలకు గురవుతారేమోనని భయపడుతున్నాను. పాపం సర్పంచులందరూ ఇప్పుడు బాగా ఉన్నారు, ధైర్యంగా పని చేసుకుంటున్నారు. They are very happy. మంచిగా, చక్కగా పని జరుగుతున్నపుడు ప్రతిపక్షాలు చేసే ప్రకటనల వల్ల ప్రగతి కుంటుపడే ఆస్కారం ఉంటుంది. వాళ్లు చాలా ధైర్యంగా పనులు చేసుకుంటున్నారు. పనుల్లో మంచి పురోగతి వచ్చింది. మేము కూడా అవన్నీ చెప్పాలి, ప్రజలకు తెలియాలి. ఇంతకు ముందు చెప్పినట్లు, మాకు ధైర్యం ఉంది. 2796 గ్రామ పంచాయతీలకు ఈరోజు వరకు ఎంత డబ్బు రిలీజ్ చేశామో ప్రతి పైసా అకౌంట్ గౌరవ సభ్యులకు ఇస్తాం. గతంలో కూడా కొన్ని స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. మొత్తం ఎస్సీ కార్పోరేషన్ నిధులు మళ్లించారని అన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి సమాచారంతో కూడిన ప్రింట్ అండ్ పెన్ డ్రైవ్ గౌరవ సభ్యులందరికీ ఇస్తున్నాం. మీ నియోజకవర్గానికి ఎంత ఖర్చు అయిందో చూసుకోండి. పైసా, అణాతో సహా లెక్కలు ఇస్తున్నాం. దానికి ఫైనాన్స్ డిపార్టుమెంటులో స్పెషల్ ఆఫీసర్‌ని పెట్టాం. For every paisa, we are giving account to all the Hon'ble Members. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు చాలా పటిష్టంగా అమలు జరిగి, ఆశించిన ప్రగతి ఫలాలు ప్రజలకు అందాలి కాబట్టి ప్రశ్న అడిగిన గౌరవ సభ్యులే కాకుండా, మాకు కూడా కన్సర్న్

ఉంది, మేము దానికి ఆద్యులం, నూతన పంచాయతీరాజ్ చట్టానికి శ్రీకారం చుట్టిన వాళ్లం కాబట్టి, నూతన మున్సిపల్ యాక్ట్ తెచ్చిన వాళ్లం కాబట్టి, ఈ రెండు కూడా బాగా జరగాలని కోరుకునే వాళ్లం కాబట్టి తమరు దీనిపై సుధీర్ఘమైన చర్చకు ఒక రోజు కేటాయించినట్లయితే ఈ సబ్జెక్టుకి న్యాయం జరుగుతుంది. అందరూ పాల్గొంటారు, మాకు కూడా చాలా మంది ఎమ్మెల్యేలున్నారు. వారి అనుభవాలు చెబుతారు. ఏమి జరుగుతున్నదో ప్రజలకు తెలియాలి. ప్రజల ముందుకు సమాచారం వెళ్లాలి. ఆవిధంగా ముందుకు పోదాం. ప్రతి అణా, ప్రతి పైసా లెక్క ఇస్తాం. నరేగా ఏమిటి, దాని కథ ఏమిటి, ఏవిధంగా దాన్ని వాడుతున్నాం, ఎంత ఎఫెక్టివ్‌గా యూజ్ చేస్తున్నాం, ఎంత గొప్పగా ఉపయోగిస్తున్నాం, మీ కాలంలో ఎంత గొప్పగా ఉపయోగించారో చర్చకి తెద్దాం. అప్పుడు ఏమి జరిగిందో ప్రజలకు తెలియాలి, చర్చకు పెట్టండి. ఒక దినమంతా దీనిపై చర్చ జరిగితే న్యాయం జరుగుతుంది. స్పష్టంగా, తేటతెల్లంగా, స్ఫటిక సదృశంగా ఈ అంశం ప్రజల ముందుకు పోవలసిన అక్కర ఉందని మేము కోరుకుంటున్నాం. గౌరవ సభ్యులు మంచి ప్రశ్న అడిగారు. సమయానికి నేను కూడా ఈరోజు సభకి వచ్చాను. ఈ అంశంపై చర్చలో పాల్గొనడానికి తమరు నాకు అవకాశం ఇచ్చారు. కాబట్టి దీన్ని ఇంతటితో ముగించి, తమరు ఈ అంశాన్ని ఏ డేట్ నాడు ఎజెండాలో పెట్టి చర్చకు అనుమతిస్తారో చెప్పండి. We will also come prepared. వాళ్లను కూడా రమ్మనండి. సభ్యులందరూ కూడా చర్చలో పాల్గొంటారు. సబ్జెక్టుకు చాలా న్యాయం జరిగే ఆస్కారం ఉంటుంది. ధన్యవాదాలు అధ్యక్షా.

MR.SPEAKER:- Now the time is 11.27a.m. All the remaining Questions are postponed. Now, Zero Hour. జీరో అవర్ ప్రారంభించే కంటే ముందు గౌరవ సభ్యులందరికీ నేను చేసే మనవి ఏమంటే .. జీరో అవర్‌లో ఏదైనా ఒక అంశాన్ని మాత్రమే ప్రస్తావించండి, కానీ ఒకేసారి నాలుగు అంశాలు ప్రస్తావిస్తే అది కరెక్టు కాదు. క్లుప్తంగా ఒక అంశాన్ని మాత్రమే ప్రస్తావించడానికి మీకు అవకాశం ఇస్తున్నాను.

జీరో అవర్

శ్రీమతి అజ్మీరా రేఖ:- అధ్యక్షా ధన్యవాదాలు. నా నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాలైన ఉట్నూరు, ఇంద్రవల్లి, సిరికొండ మండలాలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పహాణీ దొరకక, లోన్లు రాక నాన్ ట్రైబల్స్ ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి మా నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంత నాన్ ట్రైబల్స్‌కి న్యాయం చేయాలి. ఎస్సీలకు మూడు సంవత్సరాల క్రింద పహాణీలో మనం మాన్యువల్ ఇచ్చాం. రెన్యువల్ కాక, లోన్లు మంజూరు కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఎస్సీలు కావచ్చు, బిసిలు కావచ్చు, మైనారిటీలు కావచ్చు, నాన్ ట్రైబల్స్ అందరికీ రెన్యువల్ చేసి, వాళ్లకు మ్యాన్యువల్ ఇవ్వాలని కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులందరికీ సవినయంగా మనవి చేయడమేమనగా, జీరో అవర్లో సభ్యులు ప్రస్తావించిన అంశాలను మంత్రులు రాసుకోవలసి ఉంటుంది. కానీ కొంత మంది సభ్యులు ఆ సమయంలో మంత్రుల దగ్గరికి వెళ్లి డిస్టర్బ్ చేస్తున్నారు. జీరో అవర్లో సభ్యులు ప్రస్తావించిన అంశాలను మంత్రులు నోట్ చేసుకోకపోతే సమాధానం రాదు కాబట్టి, దయచేసి వారిని డిస్టర్బ్ చేయకండి. దయచేసి గౌరవ సభ్యులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు రేఖా నాయక్‌గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాం.

11.30 ఉ. **శ్రీ బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి:-** అధ్యక్షా, దేశంలోనే ఎక్కడా లేని విధంగా 40 శాతం పత్తి సీడ్‌ను పండించే రైతులు గద్వాల నియోజకవర్గంలో ఉన్నారు. గడచిన 35 సంవత్సరాల నుంచి మూడు కోట్ల సీడ్ ప్యాకెట్లను తయారుచేసి అందించడం జరుగుతున్నది. కానీ గడచిన రెండు, మూడు సంవత్సరాల నుంచి అక్కడ ఉండే అధికారులు రైతుల మీద కేసులు పెట్టడం మూలంగా పత్తి సీడ్‌ను పండించే పరిశ్రమను కర్నాటక, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కాబట్టి ఈ పరిశ్రమను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నది. ఎందుకంటే పత్తి సీడ్‌ను

పండించే విషయంలో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రం నిలిచినందున దయచేసి ఈ పరిశ్రమను ఇతర రాష్ట్రాలకు తరలించకుండా చూడాలి. ఎందుకంటే మా దగ్గర 40వేల ఎకరాలకు అందించే సీడ్ ఇప్పుడు 20వేల ఎకరాలకే పడిపోయింది. కాబట్టి దయచేసి సదరు పరిశ్రమ ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా చూడాలని మీద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్.నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు క్రిష్ణమోహన్ రెడ్డి గారు ప్రస్తావించిన అంశం ఇప్పటికే ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో పత్తి సీడ్ పంటకు సంబంధించి ఆ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని పూనుకున్నారు. అందులో కల్తీని నివారించడానికి మాత్రమే కొన్ని కఠినమైనటువంటి చర్యలకు ప్రభుత్వం గత సీజన్‌లో పూనుకున్నది. న్యాయబద్ధంగా జరిగే ప్రక్రియలో ఎక్కడా ఏ రకమైన అవాంతరం ప్రభుత్వం వైపు నుంచి ఉండదు. అయినా సరే, రైతులు, రైతుల ప్రతినిధులు, కంపెనీలు, యాజమాన్యాలందరితో వ్యవసాయశాఖ అధికారులు సమావేశమై ఆ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాము.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ۔ میرا آج کا جو مسئلہ ہے، چونکہ سی ایم صاحب بھی یہاں تشریف لائے ہیں، میں کوتہ پیٹ فروٹ مارکٹ کے بارے میں کچھ کہنا چاہتا ہوں۔ یہ مارکٹ عرصہ دراز سے یعنی 1886ء سے چل رہی ہے۔ کابینہ میں یہ فیصلہ کیا گیا کہ وہاں پر ایک سوپر اسپشیالٹی ہاسپٹل قائم کیا جائے۔ ہم اس کا خیر مقدم کرتے ہیں۔ سی ایم صاحب جب چاہیں وہاں پر آسانی سے سنگ بنیاد رکھ سکتے ہیں۔ اس کا بھی ہم آپ کو یقین دیتے ہیں۔ اس مارکٹ کو کوہیڈہ میں منتقل کیا جائے کیونکہ اس سے پہلے بھی وہ مارکٹ کوہیڈہ میں منتقل کی گئی تھی۔ لیکن برسات میں تیز ہوا چلنے کی وجہ سے وہاں پر شیڈ اکھڑ گیا تھا۔ اب اس مارکٹ کو کوتہ پیٹ سے منتقل کرکے باٹا سنگارام میں لے جایا جا رہا ہے۔ تو میں یہ کہنا چاہتا ہوں کہ آپ اس مارکٹ کو کوہیڈہ منتقل کیجئے۔ آپ صرف چھ ہفتے کا وقت دیجئے۔ اس میں یہ مسئلہ پیش آ رہا ہے کہ پچھلے پانچ دن سے لاریوں کو اس مارکٹ میں داخلہ کی اجازت نہیں دی جارہی ہے اور کل رات سے کسی بھی شخص کو اندر جانے کی اجازت نہیں دی جارہی ہے۔ وہاں پر 96 شیڈس ہیں جس میں کولڈ اسٹوریج بھی ہے۔ تاجروں کے میوے خراب ہو رہے ہیں۔ وہاں پر کسان وغیرہ بھی پریشان ہیں۔ وہاں پر 342 لائسنس ہولڈرس ہیں۔ میری آپ سے درخواست ہے کہ صرف چھ ہفتے کا وقت دیا جائے۔ سی ایم صاحب بھی میری بات کو سن رہے ہیں۔ سی ایم صاحب سے میں کہنا چاہتا ہوں کہ وہاں پر تقریباً غریب لوگ مر رہے ہیں یہاں تک کہ چھوٹے تاجر جو بیکل پر میوے لے کر جاتے ہیں، وہ بھی پریشان ہیں۔ کوہیڈہ کوتہ پیٹ مارکٹ سے 14 کلومیٹر کے فاصلہ پر ہے جبکہ باٹا سنگارام وہاں سے 28 کلومیٹر کے فاصلہ پر ہے جہاں پر کوئی سہولیات نہیں ہیں۔ کوتہ پیٹ مارکٹ میں تقریباً 22 ایکڑ زمین ہے، جبکہ باٹا سنگارام مارکٹ کی زمین صرف 8 ایکڑ ہے جو نا کافی ہے۔ وہاں پر تقریباً مسلمان اور دلت مر رہے ہیں۔ آپ سے ادباً درخواست ہے کہ آپ صرف چھ ہفتے کا وقت دے دیجئے، کوتہ پیٹ مارکٹ کو کوہیڈہ منتقل کروا دیجئے۔ اگر آپ طویل لیز پر دے دیں گے تو وہاں پر تاجر اپنی جانب سے شیڈ ڈال لیں گے۔ یہ بہت ضروری ہے۔ کل رات سے تو وہاں پر بہت ہی برا حال ہے۔ میں آپ کے ذریعہ چیف منسٹر صاحب سے ادباً درخواست کر رہا ہوں کہ آپ ایک مرتبہ ان غریب لوگوں کو موقع دے دیجئے۔ بہت بہت شکریہ۔

శ్రీ ఎస్.నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, ప్రస్తుతం గడ్డి అన్నారంలో ఉండే పండ్ల మార్కెట్ భౌగోళికంగా పెరుగుతున్నటువంటి హైదరాబాదు మహానగరంలో అసౌకర్యంగా ఉన్నందున మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నది తప్ప అక్కడ ఉండే వ్యాపారులకు గానీ, ప్రజలకు గానీ, మరింత మెరుగైన సేవలు అందించాలనే ఆలోచనతోనే ప్రభుత్వం ఉన్నది. గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. రెండు, మూడు రోజుల్లో దానిమీద ఒక పరిష్కారం ఇవ్వడం జరుగుతుంది.

డా ఎం. సంజయ్:- అధ్యక్షా, గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వలన మా జగిత్యాల నియోజకవర్గంలో రోడ్లన్నీ పాడయ్యాయి. గత ఆరేడు సంవత్సరాల నుంచి రోడ్ల మరమ్మత్తులకు పంచాయతీరాజ్ నిధులు చాలా తక్కువ వచ్చాయి. ఇందాక చెప్పినట్లుగా గ్రామాలన్నీ పచ్చదనంతో మంచిగా బాగుపడ్డాయి గానీ రోడ్లు మాత్రం బాగా డ్యామేజ్ అయ్యాయి. కాబట్టి మా జగిత్యాల నియోజకవర్గానికి సంబంధించిన రోడ్లకు ఎక్కువ నిధులు కేటాయించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సంజయ్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ ఆత్రం సక్కు:- అధ్యక్షా, గత రెండు నెలల నుంచి మా కొమరంభీం జిల్లాలో మరీ ముఖ్యంగా మా ఆసిఫాబాద్

నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలతోబాటు గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల కూడా పంట నష్టం జరిగింది. కాబట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవడంతోబాటు మా ప్రాంతం మెట్ట ప్రాంతం అయినందున చాలాచోట్ల అకాల వర్షాలకు కల్వర్టులు కొట్టుకుపోయినందున నష్టపోయిన రైతులను ఆదుకోవడంతోబాటు కొట్టుకుపోయిన కల్వర్టుల మరమ్మత్తులకు నిధులు కేటాయించి గిరిజన ప్రాంతంలోని అనుసంధాన లింకు రోడ్లను పూర్తి చేయాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.నిరంజన్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఆత్రం సక్కుగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, మధిర నియోజకవర్గానికి సంబంధించి మధిర హెడ్‌క్వార్టర్ మునిసిపాలిటీ అయినప్పటికీ అక్కడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన విపరీతమైన దోమలొచ్చి ప్రజలు డెంగ్యూతోబాటు ఇంకా రకరకాల సీజనల్ వ్యాధులకు బలవుతూ చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో కూడా ఈ సభలో రెండు, మూడు సార్లు ఇదే అంశం గురించి మునిసిపల్ శాఖ మంత్రిగారిని కోరగా వారు ఇస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు అది అమలు జరగలేదు. కాబట్టి దయచేసి మధిర మునిసిపాలిటీకి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మంజూరుచేసి వెంటనే పనులు చేపట్టాల్సిందిగా మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు భట్టి విక్రమార్కగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ కె. మహేష్ రెడ్డి:– అధ్యక్షా, 2014లో గౌరవ ముఖ్యమంత్రి గారు మండల కేంద్రాల నుంచి నియోజకవర్గ కేంద్రాలకు డబల్ రోడ్లు మంజూరు చేశారు. కానీ నా నియోజకవర్గానికి సంబంధించి దోమ నుంచి పరిగి రోడ్డు మంజూరయినప్పటికీ మధ్యలో రెండు కిలోమీటర్లు ఫారెస్టు ఉన్నందున పర్మిషన్ రాక పనులు ఆగిపోయాయి. ఇంకొక విషయం కొత్తగా చోడాపూర్ మండలాన్ని ఏర్పాటు చేశారు. దాంట్లో కూడా రెండు కిలోమీటర్ల ఫారెస్టు ప్రాంతం ఉన్నది. ఈ అంశాన్ని గతంలో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కానందున గౌరవ మంత్రిగారు దీనిపైన ప్రత్యేక దృష్టిపెట్టి సమస్య పరిష్కరించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు మహేశ్వర్ రెడ్డి చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ కాలె యాదయ్య:– అధ్యక్షా, ఈ మధ్య కురిసిన అకాల వర్షాలకు మా నియోజకవర్గంలో ఇద్దరు వ్యక్తులు కొట్టుకుపోయారు. వికారాబాద్ ప్రాంతంలో కూడా భారీ వర్షాల కారణంగా అక్కడ ఉన్న అసంపూర్ణమైన బ్రిడ్జీల వల్ల మనుషులు చనిపోయారు. ఆ చనిపోయిన కుటుంబాలకు ఎలాంటి ఆధారం లేదు. కాబట్టి వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రణాళిక ఉన్నదా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు కాలె యాదయ్య గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

11.40 ఉ. **శ్రీ ఎ. వెంకటేశ్వర రెడ్డి:–** నా నియోజకవర్గమైన దేవరకద్ర నియోజకవర్గంలో డిగ్రీ కళాశాలలు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ అంశాన్ని గత మూడు సంవత్సరాలుగా మేము ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నాం. అక్కడున్నటువంటి వేలమంది విద్యార్థులు మహబూబ్‌నగర్ జిల్లా హెడ్‌క్వార్టర్‌కు గానీ, వనపర్తి జిల్లా హెడ్‌క్వార్టర్‌కు గానీ వెళ్లి చదువుకోవాల్సి వస్తుంది. ప్రత్యేకంగా ఆడపిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి, నియోజకవర్గానికి డిగ్రీ కళాశాల మరియు సిసి కుంట మండలంలో జూనియర్ కళాశాల లేక చాలామంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దయచేసి డిగ్రీ కళాశాల మరియు జూనియర్ కళాశాల రెండు కూడా ఈ సంవత్సరం మంజూరు చేయాల్సిందిగా గౌరవ విద్యా శాఖ మంత్రివర్యులను మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా కొత్తగా ఏర్పాటైన అడ్డగల్ మండలంలో కెజిబివి పాఠశాల లేదు. కొత్తగా మంజూరైన కెజిబివి

పాఠశాలల్లో ఒక దానిని అడ్డగల్ మండలానికి మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను. ఈ అడ్డగల్ మండలంలో ఇప్పటికే భూమిని కూడా సేకరించడం జరిగింది. దయచేసి పై వాటిని మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీవంతి పి.సబిత:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

جناب ممتاز احمد خاں(JANAB MUMTAZ AHMED KHAN): جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ ہیلتھ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ پرانے شہر میں نظامیہ ہاسپٹل بالکل خستہ حالت میں ہے۔ اس سے قبل ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب چار کروڑ روپئے منظور کروائے تھے، لیکن تھوڑا سا کام ہوا اور حکومت کی جانب سے بل ادا نہ کرنے کی وجہ سے کنٹراکٹر اس کام کو چھوڑ کر چلا گیا۔ وہ ہاسپٹل اتنی بری حالت میں ہے وہاں پر نہ کوئی اٹنڈر ہے اور نہ واچ مین۔ میری حکومت سے گزارش ہے کہ متعلقہ منسٹر صاحب اس دواخانہ کا معائنہ کریں۔ میری سی ایم صاحب سے گزارش ہے کہ اس دواخانہ کے لئے کم از کم دس کروڑ روپئے منظور کریں تا کہ وہاں پر مرمت کے کاموں کو صحیح طریقہ پر انجام دیا جا سکے۔

اس کے علاوہ میری ایک اور گزارش ہے۔ ہمارے وزیر داخلہ بھی آج ہاؤز میں موجود ہیں۔ لاک ڈاؤن کے زمانے میں پولیس کی جانب سے بے شمار چالانات کئے گئے۔ اگر ساری ریاست میں ان چالانات کو معاف کر دیا جائے تو بڑی مہربانی ہوگی۔ شکریہ صاحب۔

جناب محمد محمود علی (JANAB MOHAMMED MAHMOOD ALI): اسپیکر صاحب! معزز رکن اسمبلی ممتاز احمد خاں صاحب نے جو کہا ہے اس کو نوٹ کر لیا گیا۔ چالانات کے معاملہ میں ضرور غور کیا جائے گا اور اس دواخانہ کی مرمت کے بارے میں بھی ضروری ایم صاحب سے نمائندگی کرتے ہوئے آپ کے ہمراہ اس دواخانہ کا ضرور معائنہ کیا جائے گا۔

శ్రీ నోముల భగత్:- అధ్యక్షా, పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభ్యున్నతి చెందుతోంది. దానికి అనుగుణంగానే ఈరోజు మాదగ్గర ఉన్నటువంటి బుద్ధవనానికి అంతర్జాతీయంగా ఎంతో పేరుంది. దానికి సంబంధించి జాతీయ రహదారి అయిన 565లో హాలియా నుండి నందికొండ మున్సిపాలిటీ వరకు జరుగుతున్న రహదారి పనులు కొద్దిగా నెమ్మదిగా నడుస్తున్నాయి. కావున ఆ పనులు వేగంగా పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా మీద్వారా గౌరవ రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. వాటిని త్వరగానే చేపడతాము.

శ్రీ రమావత్ రవీంద్ర కుమార్:- అధ్యక్షా, దేవరకొండ నియోజకవర్గంలోని డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా అనేక రిజర్వాయర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అందులో ప్రధానంగా సింగరాజపల్లి గానీ, గొట్టిముక్కల అదే విధంగా ఎస్ఎల్‌బిసిలోని నక్కలగండికి సంబంధించిన రిజర్వాయర్లు దాదాపుగా తొంభై శాతం పనులు పూర్తయ్యాయి. కానీ, ఈమధ్య కాలంలో కురిసిన వర్షాల కారణంగా ఆ లోకల్ స్ట్రీమ్‌తో ఆ వాగులు, వంకలు నింపుకోవడానికి అవకాశం ఉన్నా ఆ రిజర్వాయర్ల పనుల్లో మిగిలిపోయిన 10 శాతం పనుల కారణంగా కానీ, ఆర్ అండ్ ఆర్ కారణంగా కానీ ఆ రిజర్వాయర్లలో నీళ్లు నింపుకోలేకపోయాం. ఇంతకుముందే మా జిల్లా మంత్రి వర్యులు శ్రీ జి. జగదీశ్ రెడ్డి గారు వాటిమీద రెవ్యూ కూడా చేశారు. ప్రభుత్వం వద్ద కూడా ప్రతిపాదన ఉన్నది. ఆర్ అండ్ ఆర్‌కు గానీ, మిగిలిపోయిన పనులకు గానీ వెంటనే నిధులు విడుదల చేసి ఆ రిజర్వాయర్లను పూర్తి చేసి స్థానికంగా వచ్చే నీళ్లను నింపుకోవడం ద్వారా అక్కడున్నటువంటి రైతులను ఆదుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు డిండి లిఫ్ట్ ఇరిగేషన్‌లో మిగిలిపోయిన పనులు, ఆర్ అండ్ ఆర్ అంశాలను ప్రస్తావించారు. వాటిని నోట్ చేసుకోవడం జరిగింది పరిశీలించి తగు చర్యలు తీసుకోబడుతుంది.

శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి:- అధ్యక్షా, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అంశాలను గత ఏడు సంవత్సరాల నుండి గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ప్రక్షాళన చేసి ఎంతో ఆలోచనతో ధరణీ పోర్టల్‌ను తీసుకురావడం అనేది బ్రహ్మాండమైనటువంటి కార్యక్రమం. దీనిని ప్రజలు కూడా ఎంతో హర్షిస్తున్నారు. దీని ద్వారా అమ్మకం, కొనుగోలులు దాదాపు ఐదు, పది నిమిషాల్లోనే జరగడం వల్ల ప్రజలు ఎంతో

సంతోషిస్తున్నారు. కానీ, ఇంకా కొన్నింటిలో ఉదాహరణకు భూదాన్ భూములు గానీ, ఈనాం భూములు గానీ, సీలింగ్ భూములు గానీ, 22ఎ కింద ఉన్నటువంటి భూముల విషయంలో గానీ, అస్సైన్డ్ భూములు గానీ, సక్సెషన్ కొరకు పెట్టుకున్న భూముల విషయంలో గానీ ఒక 20 ఎకరాలు ఒక సర్వే నెంబర్‌లో ఉంటే ఒకరి పేరిటి ఒక ఎకరం విషయంలో పంచాయితీ జరిగితే ఆ 20 ఎకరాలకి మొత్తంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు కనబడుతున్నాయి.

ఈ అంశంపై సబ్‌కమిటీ కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది, చాలా సంతోషం. కాబట్టి, అతి త్వరలోనే ఇలాంటి జాగిర్దార్, నవాబ్ భూముల అంశాలు పరిష్కరించడానికి కొంత ఇబ్బందులున్నాయి. దయచేసి ఈ సబ్ కమిటీని వెంటనే సమావేశపరిచి అతి త్వరలో ఈ అంశాలను పరిష్కరించాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ధరణి పోర్టల్‌లో ఉన్నటువంటి కొన్ని సమస్యల గురించి ప్రస్తావించారు, నోట్ చేసుకోవడం జరిగింది.

جناب محمد معظم خاں(JANAB MOHD. MOAZAM KHAN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ بلدیہ کے منسٹر صاحب سے کہنا چاہ رہا ہوں کہ شہر حیدرآباد اور خاص طور سے پرانے شہر کے لئے ہم نے حکومت سے ماسٹر پلان کی گزارش کی تھی۔ چندرائن گٹہ، بہادر پورہ، یاقوت پورہ، چارمینار، کاروان، نامپلی، ملک پیٹ، ان سارے حلقوں کے لئے ہمارے ایم ایل ایز جی ایچ ایم سی کو تجویز دے چکے ہیں کہ ہمیں سڑکوں کی توسیع کی ضرورت ہے۔ پرانے شہر میں جتنی تنگ گلیاں ہیں، ان کی توسیع کرنے کی ضرورت ہے۔ آر ڈی پی ہر حلقہ اسمبلی میں بن چکا ہے۔ خاص طور سے حلقہ اسمبلی بہادر پورہ میں انجن باؤلی سے دٹے پلی اور دٹے پلی سے شاستری پورم ایک روٹ کی تجویز دی گئی ہے۔ اسی طریقہ سے حلقہ اسمبلی بہادر پورہ میں مختلف مقامات پر سڑکوں کی توسیع کے لئے تجاویز دی گئی ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ پرسوں منسٹر صاحب نے مختصر بحث میں ہمارے اکبرالدین اویسی صاحب سے کہا ہے کہ ہم ایس آر ڈی پی کے دوسرے مرحلہ میں اس کو فوری طور پر لے رہے ہیں۔ میں آپ کے ذریعہ منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ اگر آپ ان ساری سڑکوں کی توسیع کے کاموں کو کریں تو نہ صرف آپ کی حکومت بلکہ ہمارے حلقوں میں ہمارا بھی نام ہوتا ہے اور وہاں پر ترقی ہوتی ہے۔ مثال کے طور پر آج ان تنگ گلیوں میں آر ٹی سی بس تک نہیں جا سکتی۔ ہمارے وہاں کے مقامی رہائشی اور تاجر لوگ بھی مطمئن ہیں کہ ہاں ان سڑکوں کی توسیع کی جانی چاہئے تاکہ ہمارے علاقوں میں بھی ترقی آئے۔ جب عوام ساتھ دے رہی ہے تو حکومت کا فرض بنتا ہے۔ اس لئے آپ کو ان ساری تجاویز کو قبول کرتے ہوئے میں نے پرانے شہر کے جن جن حلقوں کے نام لئے ہیں، ان تمام حلقوں میں سڑکوں کی توسیع کے کاموں کا آغاز کیا جانا چاہئے۔ شکریہ۔

جناب محمد محمود علی(JANAB MOHAMMED MAHMOOD ALI): اسپیکر صاحب! معزز رکن اسمبلی محمد معظم خاں صاحب نے جو کہا، اس کو نوٹ کر لیا گیا ہے۔ بلدیہ کے منسٹر صاحب کو سڑکوں کی توسیع کے سلسلہ میں جن جن حلقوں کی آپ نے نشاندہی کی ہے، توجہ دی جائے گی۔

శ్రీ బేతి సుభాష్ రెడ్డి:– అధ్యక్షా, ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్‌లో ట్రంక్‌లైన్ ఉంది. రామంతపూర్‌లోని రాంరెడ్డి నగర్ నుండి ఉప్పల్ నల్ల చెరువు వరకు ట్రంక్‌లైన్ ఉంది. ఆ ట్రంక్‌లైన్ క్లియర్ లేకపోవడం వల్ల ఎప్పుడు వర్షాలు వచ్చినా కూడా ఆ ట్రంక్‌లైన్‌లో నీరు సరిగ్గా ప్రవహించకుండా డ్రెయిన్ వాటర్ నిలిచిపోయి, డ్రెయిన్ వాటరంతా కూడా ఇండ్లల్లోకి వస్తుంది. కాబట్టి, దయచేసి వెంటనే ఆ ట్రంక్‌లైన్ క్లియర్ చేయాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

అదే విధంగా ఏఎస్ రావు నగర్‌లో కమలా నగర్ ఉంది. ఆ కమలానగర్‌లో గతంలో రెండు ఇండ్ల మధ్య డ్రైనేజీ పైప్‌లైన్ వేయడం జరిగింది. దానిని రోడ్డు మీదకు మార్చాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు వారి నియోజకవర్గంలోని పనుల గురించి ప్రస్తావించడం జరిగింది. నోట్ చేసుకోవడం జరిగింది.

11.50 ఉ. **డా. మెతుకు ఆనంద్:–** ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రిగారి దయవల్ల మా వికారాబాద్ జిల్లా కేంద్రం కావడం జరిగింది. దానితో వికారాబాద్‌కు చాలా ట్రాఫిక్ రద్దీ పెరిగింది. ప్రజలు రాకపోకలు చాలా ఎక్కువగా సాగిస్తున్నారు. గతంలో మంజూరు అయిన రింగురోడ్డు వేరే నియోజక వర్గానికి తరలిపోయినట్టుగా వార్తలు వినపడుతున్నాయి. కాబట్టి, జిల్లా కేంద్రం అయిన వికారాబాద్ పట్టణానికి లోపల ఒక రింగురోడ్డు ఉంటే బాగుంటుందని నేను ఆర్ అండ్ బి మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు ఆనంద్ గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము అధ్యక్షా.

శ్రీ వై. అంజయ్య:- ధన్యవాదాలు అధ్యక్షా. నేను రైతుగా, రైతుల పక్షాన ఈ సభలో వ్యవసాయ శాఖ మంత్రిగారు, విద్యుత్తు శాఖ మంత్రిగారు ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తున్నారు. రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. కానీ వ్యవసాయానికి అనుబంధ రంగాలైన పశువులు ఉంటేనే వ్యవసాయానికి పేడ వస్తుంది, పాడి వస్తుంది. ఈ మధ్యన పశువుల కొట్టానికి కూడా కరెంటు చార్జీలు వసూలు చేస్తున్నారు. ఫైన్ వేస్తున్నారు. అదే విధంగా షార్ప్ కట్టర్స్ ద్వారా మేతను కోసి పశువులకు వేయాలంటే, విజిలెన్సు వారు, ఎలక్ట్రిసిటీ వారు చాలా ఫైన్ వేస్తున్నారు. ఈ మధ్య మా పెండ్యాల గ్రామంలో 15 మంది మీద దాదాపు రూ.28 వేలు జరిమానా వేశారు. అదే విధంగా జనార్ధన్ రెడ్డి అనే ఒక రైతును ఆయనకు పశువులు గానీ, షార్ప్ కట్టర్స్ గానీ ఏమీ లేవు అయినా గానీ ఆయనకు కూడా జరిమానా వేశారు. పోలీసులు సతాయిస్తున్నారు. షార్ప్ కట్టర్స్‌తో మేతను కోసి పశువులకు అందిస్తాము. కాబట్టి ఆ సౌకర్యం కల్పించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాము.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశం నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీమతి డి.అనసూయ:- ధన్యవాదాలు అధ్యక్షా. ప్రజల పరిపాలనా సౌలభ్యం కోసమనే ఈ మధ్య కాలంలో పెద్దఎత్తున జిల్లాలని, మండలాలని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా మా ములుగు ప్రాంతాన్ని కూడా జిల్లాగా ఏర్పాటు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ములుగు జిల్లాతోపాటూ మల్లంపల్లిని కూడ మండలంగా మారుస్తానని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చి ఉన్నారు కాబట్టి ఆ ప్రాంత ప్రజలు గత ఏడు సంవత్సరాలుగా నూతన మండలం కోసం పోరాడుతున్నారు. ఆ ప్రాంతం నేషనల్ హై వే మీద ఉంటుంది. చుట్టుపక్కల 30 వేల జనాభా కూడా ఉంది. దాదాపు 10 గ్రామ పంచాయితీలు మల్లంపల్లిని మండలంగా చేయాలని ఆర్.డి.ఓ. గారి ద్వారా తీర్మానాలు కూడా చేసి ఇవ్వడం జరిగింది. వెంటనే మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతూ అదే విధంగా మంగపేట మండలంలో ఉన్నటువంటి రాజుపేటని మండల కేంద్రంగా మార్చాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అనసూయ గారు కొత్త మండలాలు ఏర్పాటు విషయం ప్రస్తావించారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ విషయం చేరవేస్తాము. నోట్ చేసుకున్నాను.

శ్రీ సి. రామ్మోహన్ రెడ్డి:- అధ్యక్షా, మాది మక్తల్ నియోజకవర్గం నారాయణపేట జిల్లా. ఈ రోజు రెండు నేషనల్ హైవేలు మక్తల్ నియోజకవర్గం గుండా పోతున్నాయి. దానిలో భాగంగా మక్తల్ నుంచి నారాయణపేట వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు ఇంతవరకు పూర్తి కాలేదు. ఈ మధ్య పడిన వర్షాలకు ఇంకా దారుణంగా తయారు అయింది. దానికి టెండరు కూడా పూర్తి అయింది. కానీ కాంట్రాక్టరు డబ్బులు ఇవ్వలేదని పనిచేయడం లేదు. కాబట్టి వెంటనే చొరవ తీసుకుని ఆ పనులు తొందరగా పూర్తి చేయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశం నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

శ్రీ హనువంత్ షిండే:- అధ్యక్షా, జుక్కల్ నియోజకవర్గంలో అధికంగా పప్పుధాన్యాలు పండిస్తాము. పెసర, మినుము, సోయా పంటలకు ఈ అధిక వర్షాల వల్ల కొంత నష్టం జరిగింది. ఈ నష్టాన్ని అంచనా వేయించి రైతులను ఆదుకోవాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి.నిరంజన్ రెడ్డి:- గౌరవ సభ్యులు శ్రీ షిండే గారు ప్రస్తావించిన అంశాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి.రోహిత్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మా తాండూరు కందిపప్పు ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచింది. ప్రతీ ఏటా తాండూరు ప్రాంతంలో కందిసాగు పెరుగుతూ ఉంది. ప్రభుత్వం కూడా కందిసాగు విస్తరణను పెంచడానికి పూర్తిగా చర్యలు చేపట్టింది. ఈసారి వర్షాకాలంలో ఖరీఫ్‌లో దాదాపుగా 1,50,000 ఎకరాలలో కందిని సాగు చేస్తూ

ఉన్నారు. ఈ కంది పంటను ప్రోత్సహించడానికి, రైతులకు గిట్టుబాటు ధర రావడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులను అమలు చేయడానికి, రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యమైన కందిని అందించడానికి ఒక కంది బోర్డును ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించవలసిందిగా వ్యవసాయ శాఖ మాత్యులను, గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాకుండా పలు సందర్భాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు తాండూరు కందిపప్పును ప్రోత్సహించాలి అని ప్రస్తావించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ సి.నిరంజన్ రెడ్డి:– గౌరవ సభ్యులు శ్రీ రోహిత్ రెడ్డి గారు ప్రస్తావించిన అంశాన్ని పరిశీలిస్తాము అధ్యక్షా.

శ్రీ బాపూరావ్ రాథోడ్:– అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లాలో మా బోథ్ నియోజకవర్గంలో తొమ్మిది మండలాలు ఉంటాయి. అక్కడ డిగ్రీ కళాశాల లేదు. గత నాలుగు సంవత్సరాల నుంచీ డిగ్రీ కళాశాల కోసం ప్రయత్నం చేస్తున్నాము. దానికి సంబంధించిన స్థలాన్ని కూడా బోథ్ మండలం పరిధిలోనే ఇవ్వడం జరిగింది. అక్కడ ఎస్.సి., ఎస్.టి, బి.సి, మైనారిటీ పిల్లలు చాలా మంది చదువుకోవడానికి కళాశాల లేకపోవడం వల్ల తల్లితండ్రులు ఆ పిల్లలకు తొందరగా పెళ్ళిళ్ళు చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత:– అధ్యక్షా, గౌరవ సభ్యులు బాపూరావ్ రాథోడ్ గారు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

శ్రీ జి.విఠల్ రెడ్డి:– ధన్యవాదాలు అధ్యక్షా, మీ ద్వారా గౌరవ వ్యవసాయశాఖ మంత్రిగారికి విన్నవిస్తున్నాము. గత 30 సంవత్సరాలలో ఎప్పుడూ పడని వర్షం ఈ సంవత్సరం మూడు సార్లు అతి భారీగా పడటం వల్ల మొత్తం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా, ముఖ్యంగా మా నిర్మల్ జిల్లాలోని ముత్తూర్ నియోజకవర్గంలో వర్షం పడటం వల్ల చేతికి వచ్చిన పత్తి, మినుప, సోయా పంటలు మొత్తం కూడా దెబ్బతిన్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు, రైతుబీమా, రుణమాఫీలాంటి పథకాలతో రైతులను ఎన్నో విధాలుగా ఆదుకుంటున్నారు. ఈ వర్షాల వల్ల ఎంతో నష్టం జరిగింది. రైతులకు ఇచ్చే సబ్సిడీ విషయంలో కేంద్ర ప్రభుత్వం మనకు సహకరించడం లేదు కాబట్టి మన ముఖ్యమంత్రిగారే ఏదో విధంగా సహాయం చేయాలని కోరుతున్నాము. వ్యవసాయ పంటలతోపాటూ, రోడ్లు, కల్వర్టుల ఏర్పాటుకు కూడా నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. నిరంజన్ రెడ్డి:– గౌరవ సభ్యులు శ్రీ విఠల్ రెడ్డి గారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, పరిశీలిస్తాము అధ్యక్షా.

శ్రీ ఎం.రఘునందన్ రావు:– అధ్యక్షా, పోరాటాల ఫలితంగా వచ్చినటువంటి తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి 30 శాతం పిఆర్‌సి జూలై 1వ తేదీ, 2018 తరువాత వివిధ శాఖల్లో ఉద్యోగాలలో చేరిన సుమారు 50 వేల మంది ఉద్యోగస్తులకి ఈ కొత్త పిఆర్‌సి, ఫిట్‌మెంటు అమలులోకి రావడం లేదు కాబట్టి నూతనంగా ఉద్యోగాలలోకి వచ్చిన ఉద్యోగస్తులంతా ఇబ్బంది పడుతున్నారు. అందుకని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే 01.07.2018 ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించబడిన తెలంగాణ యువకులకు ఇటీవల ప్రకటించిన పిఆర్‌సి 30 శాతం అమలు చేయాలని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ అదేరకంగా హోంగార్డులకు కూడా ఈ 30 శాతం పిఆర్‌సి అమలుపరిచే విషయంలో కొంత అనుమానాలు ఉన్నాయి, ఆ 30 శాతం ఇస్తున్నారో ఇవ్వడం లేదో రాష్ట్ర ప్రభుత్వం తెలియ జేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

శ్రీ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి:– ధన్యవాదాలు అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పరిపాలనా సౌలభ్యం కొరకు మండలాలు, కొత్త గ్రామపంచాయతీలు, జిల్లాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మధ్య వర్షాలు అధికంగా పడి కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు కార్యాలయాలు లేకపోవడం, ఆ గ్రామ పంచాయతీలకు రోడ్లు పూర్తిగా ధ్వంసం అయిపోయి ఇబ్బందికరంగా ఉంది. కొత్త గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తూ ఆ రోడ్ల నిర్మాణం చేయాలని నేను సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిగారు వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్ల విషయాన్ని ప్రస్తావించారు. సంబంధిత మంత్రిగారికి విషయాన్ని తెలియజేస్తాము. నోట్ చేసుకున్నాను.

12.00 మ. **శ్రీ డి. శ్రీధర్‌బాబు:-** అధ్యక్షా, ఇది వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశం. మా మంథని నియోజక వర్గంలో గత నెల రోజుల నుండి భారీ వర్షాలు కురవడం వలన దాదాపు పది వేల ఎకరాలు మంథని, ముత్తారం, మహదేవ్‌పూర్, కాటారం మండలాల్లో వరి, మిర్చి, పత్తి పంటలకు పెద్ద ఎత్తున పంట నష్టం వాటిల్లింది. అధిక వర్షాలతో పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యాక్‌వాటర్ వల్ల అనేక పొలాలు ముంపుకి గురైనాయి. ఈ విధంగా ముంపుకి గురవుతున్న పొలాలకు సంబంధించిన అంశంలో మా ప్రాంతం అంతా ఇటు గోదావరి, అటు మానేరు, దిగువన ప్రాణహిత పరివాహక ప్రాంతం ఉంటుంది. ఈ ప్రాంతాలలో అధిక వర్షాలు కురిసినప్పుడల్లా ప్రధానమైన ప్రాజెక్టులు నీటిని వదిలినప్పుడు, సాంకేతికపరంగా సరిగా చూసుకోనప్పుడు మా ప్రాంతానికి సంబంధించిన రైతు సోదరుల పరిస్థితి అయోమయంగా ఉంది.

మేము గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారిని, రెవెన్యూ మంత్రిగారిని మరియు ఇరిగేషన్ శాఖ మంత్రిగారిని కోరేది ఏమిటంటే నెల రోజుల నుండి భారీ వర్షాలు మరియు బ్యాక్ వాటర్ వలన ముంపుకి గురైన వ్యవసాయ భూములకు సంబంధించి ఎన్యూమరేషన్ జరగలేదు. పరిహారం ఇస్తారో, లేదో అది వేరే మాట. కనీసం ఎన్యూమరేషన్ జరగలేదు. ఈ రోజు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రావడం లేదు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సోదరులను ఆదుకునే విధంగా పంటలకు ఎంతవరకు నష్టం వాటిల్లింది, దానిని ఏ విధంగా పూరిద్దాము అనే దిశగా ఎన్యూమరేషన్ ఇప్పటివరకు చేపట్టలేదు. మా ప్రాంత రైతు సోదరుల బోర్‌వెల్స్, మోటర్లు అన్నీ కూడా మునిగిపోయాయి. మేము ముఖ్యమంత్రిగారిని మరియు వ్యవసాయ శాఖ మంత్రిగారిని కోరుతున్నాము. పంట నష్టం జరిగిన రైతు సోదరులందరికీ కనీసం ఒక్కొక్కరికి ముప్పై వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించి, వారిని ఆదుకోవాలని కోరుతున్నాము.

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించినటువంటి అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి, వెంటనే తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి బానోత్ హరిప్రియ:- అధ్యక్షా, సింగరేణి సంస్థ ద్వారా దాదాపు 545 భూ నిర్వాసిత కుటుంబాలలో వెలుగులు నింపి, వారి కుటుంబాలకి ఉద్యోగాన్ని కల్పించిన ముఖ్యమంత్రిగారికి మరియు పరిశ్రమల శాఖ మంత్రిగారికి, అలాగే ఇందుకు కృషి చేసిన గిరిజన శాఖ మంత్రిగారికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సింగరేణి సంస్థలో గిరిజనులకు ఆరు శాతం రిజర్వేషన్ ప్రకారం వారికి రావలసిన 665 పోస్టులకు గతంలోనే సింగరేణి సంస్థ నోటిఫికేషన్ ఇవ్వగా, దాదాపుగా 21వేల మంది అభ్యర్థులు ఈ పరీక్షలో పాల్గొనడం జరిగింది. కాని ఈరోజు వరకు ఆ పరీక్షా ఫలితాలు రాకపోవడం వలన ఎస్టీ యువతీ, యువకులు ఎంతో నష్టపోతున్నారు. కాబట్టి వెంటనే ఆ ఫలితాలను ప్రకటించి, పోస్టులను భర్తీ చేయవలసిందిగా తమరి ద్వారా పరిశ్రమల శాఖ మంత్రివర్యులను మరియు గిరిజన శాఖామాత్యులను కోరుతున్నాను. అందులో పనిచేస్తున్న ఉద్యోగస్తులు సమాన పనికి సమాన వేతనం కోరుతున్నారు కాబట్టి, ఈ అంశాన్ని కూడా పరిశీలించవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఈ అంశాన్ని పరిశీలించి, తప్పకుండా పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ దుర్గం చిన్నయ్య:- అధ్యక్షా, మా బెల్లంపల్లి నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉన్నాయి. అవి పూర్తిగా ఇంటీరియర్ మండలాలు. ఈ ఏడు మండలాల్లో ఒకటే జూనియర్ కాలేజీ ఉంది. ఆరు మండలాల్లో జూనియర్ కాలేజీ లేదు. మహారాష్ట్రకి సరిహద్దులో ఉన్న మా నియోజకవర్గంలో జూనియర్ కళాశాలల ఏర్పాటు గురించి గతంలో విద్యాశాఖ మంత్రిగారికి విన్నవించడం జరిగింది. కాబట్టి తమరి ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే మారుమూల ప్రాంతాలైన వేమనపల్లె, కన్నేపల్లి, బీమిని వంటి మారుమూల ప్రాంతాల్లో

జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయవలసిందిగా కోరుకుంటున్నాను. అలాగే ఈ కస్తూర్బా పాఠశాలల్లో కొన్ని సబ్జెక్టులను బోధించడానికి గెస్ట్ ఫ్యాకల్టీలు, కంప్యూటర్ ఆపరేటర్లు లేకపోవడం వల్ల కొంత ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు. గతంలో జిల్లా అధికారులకు ఈ పోస్టులను భర్తీచేసే అధికారం ఇచ్చారు, కాని ఇటీవల పై అధికారుల నుండి మేము ఫర్దర్ ఆర్డర్స్ ఇచ్చేవరకు ఎవరినీ నియమించవద్దని చెప్పినట్లుగా అంటున్నారు. కాబట్టి మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి అవసరమున్న చోట్ల నియమించు కోవలసిందిగా ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించినటువంటి అంశాన్ని నోట్ చేసుకున్నాము. పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ గంప గోవర్ధన్:- అధ్యక్షా, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలకు సాగు నీరు అందించే ప్యాకేజి నెం.22లో భాగంగా కొంత పని జరిగి, తరువాత మధ్యలో ఆపివేయడం జరిగింది. మా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాల పరిస్థితి గురించి తమకు తెలుసు. రైతులు కేవలం బోరు బావుల మీద ఆధారపడి, బతికే పరిస్థితి. ఈసారి భగవంతుడి దయవల్ల వర్షాలు బాగాపడి, చెరువులు నిండాయి. నిన్ననే బీబీపేట, చెన్నంపల్లి చెరువులు 26 సంవత్సరాల తరువాత అలుగు పారింది. ఏడు మండలాలు ఉన్న మా కామారెడ్డి నియోజక వర్గంలో ప్యాకేజీ నెంబర్ 22 పనులు జరిగితేనే మాకు సాగునీరు వస్తుంది. అంతటా కాలువల ద్వారా నీరు వచ్చి, పంటలు పండుతుంటే ఆనందంగా చూస్తున్నాము. కాని మా కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులు కూడా ఎదురుచూస్తున్నారు కాబట్టి త్వరలోనే భూసేకరణ పనులు పూర్తి చేసి, 22 ప్యాకేజీ పనులు కంప్లీట్ చేసి, మా ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

12.10 మ. **డా. టి.రాజయ్య:-** అధ్యక్షా, ఇది ఐటి శాఖామాత్యులు కె.టి.రామారావుగారి శాఖకు సంబంధించిన సమస్య. ఘన్‌పూర్‌లో మెగా లెథర్ పార్కును నెలకొల్పడం గురించి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న తొమ్మిది మినీ లెథర్ పార్కులను అనుసంధానం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి ఇచ్చే ఇంటర్‌నేషనల్ మెగా లెథర్ పార్కు ఘన్‌పూర్‌లో కావాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి భూసేకరణ గురించి మాట్లాడడం జరిగింది. ఘన్‌పూర్ నియోజకవర్గం 1978సంవత్సరం అంటే, దాదాపు 43 సంవత్సరాల నుండి ఎస్సీ రిజర్వ్‌డ్ ప్రాంతం. మా ప్రాంతంలో అత్యధికంగా మాదిగ మరియు మోచి కులస్తులు ఎక్కువగా ఉన్నారు. ఇప్పటికే భూసేకరణ చేయడం జరిగింది. దానికి సంబంధించిన నిధులను కేటాయిస్తే, ఇంటర్‌నేషనల్ మెగా లెథర్ పార్కు ఘన్‌పూర్‌లో మంజూరు అవడానికి అవకాశం ఉంటుంది.

అదే విధంగా, తెలంగాణ ప్రాంతంలో అన్ని కుల వృత్తుల వారికి 57 సంవత్సరాలకు పెన్షన్ అనే అంశాన్ని ప్రకటించడానికి ముందే 'డప్పు, చెప్పుకు' పెన్షన్ ఇవ్వాలని మాదిగ మరియు మోచి కులస్తుల నుండి డిమాండ్ ఉంది. దయచేసి దానిని కూడా పరిగణనలోకి తీసుకుని మంజూరు చేయాలని కోరుతున్నాను. లెథర్ పార్కు ఏర్పాటుకు సంబధించిన భూమి, డబ్బులు కేటాయించి మినీ లెథర్ పార్కులన్నింటినీ కలిపి ఇంటర్‌నేషనల్ మెగా లెథర్ పార్కు ఘన్‌పూర్ నియోజకవర్గానికి వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు డా.టి.రాజయ్యగారు ప్రస్తావించిన అన్ని అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ మర్రి జనార్ధన్‌రెడ్డి :- అధ్యక్షా, మా నియోజకవర్గంలో "వట్టెం" గ్రామం ఉంది. అక్కడ "ఆర్ అండ్ బి" కి సంబంధించిన 5 ఎకరాల స్థలం ఉంది. ఆ స్థలం హైవేకు దగ్గరగా ఉండడంతో ఆ స్థలానికి విపరీతమైన విలువ రావడం వలన కబ్జాకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ స్థలాన్ని సర్వే చేయించి, దాని హద్దులు నిర్ణయించి కాంపౌండ్ వాల్ మంజూరు చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రమైంది. 60 నుండి 70 సంవత్సరాల కింద ఆర్ అండ్ బి. గెస్ట్‌హౌస్ నిర్మించడం వలన సదరు గెస్ట్‌హౌస్ శిథిలావస్థకు చేరుకుంది. కొత్త కలెక్టరేట్

నిర్మాణం కోసం 5 ఎకరాల భూమిని కేటాయించాము. నాగర్‌కర్నూలు మీద అభిమానం, ప్రేమతో ఒక గెస్ట్‌హౌస్‌ను కలెక్టరేట్ ప్రాంగణంలో మంజూరు చేయాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :– అధ్యక్షా, గౌరవ సభ్యులు మర్రి జనార్ధన్‌రెడ్డిగారు "వట్టెం రిజర్వాయర్" వద్ద ఉన్న స్థల సంరక్షణ గురించిన కాంపౌండ్ వాల్ మరియు వారి పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్ గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ గువ్వల బాలరాజు:– అధ్యక్షా, నా నియోజకవర్గంలో "డిండి లిఫ్ట్ ఇరిగేషన్" మరియు "కెఎల్ఐ ప్రాజెక్టు" కింద భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చే విషయంలో కొంత ఆలస్యం జరుగుతున్నది. గత 5, 6 సంవత్సరాల కింద భూములు కోల్పోయిన పేద రైతులకు ప్రభుత్వం వారు అప్పుడే నష్టపరిహారం చెల్లించినట్లైతే కొంత మేలు జరిగేది. ఒకవేళ ఇప్పుడు అదే స్థాయిలో రూ.5లక్షల నష్టపరిహారం ఇచ్చినట్లైతే, ఆ డబ్బులతో ఇప్పుడు భూములు కొనుక్కోవాలంటే పావు ఎకరం భూమి కూడా కొనుక్కోలేని పరిస్థితులు ఉన్నాయి. ఏ మాత్రం అవకాశం ఉన్నా రైతుల నష్ట పరిహారాన్ని కొంత పెంచి చెల్లించినట్లైతే మా రైతులకు మేలు జరుగుతుంది. దానితో రైతులకు ధైర్యం పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఇరిగేషన్ శాఖామాత్యులు ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :– అధ్యక్షా, గౌరవ సభ్యులు గువ్వల బాలరాజుగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. ఇరిగేషన్ శాఖా మాత్యులకు విషయాన్ని చేరవేస్తాము.

جناب اکبرالدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! میں آپ کے ذریعہ ایک انتہائی اہم مسئلہ اٹھا رہا ہوں جو برسہا برس سے میری جانب سے اور میری پارٹی کی جانب سے مسلسل اٹھایا جا رہا ہے، اور یہ مسئلہ ہے اوقافی جائیدادوں کے تعلق سے۔ تلنگانہ کی تشکیل کے بعد ریاست تلنگانہ میں پہلے سروے کے مطابق 33,929 اوقافی ادارے ہیں۔ اس کی جو مکمل زمینات ہیں، وہ 77,538 ایکڑ ہیں، لیکن افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ 74% زمین یعنی 57,424 ایکڑ تمام پر قبضہ ہو چکا ہے۔ اگر ہم سابقہ اضلاع کے لحاظ سے دیکھتے ہیں تو سابقہ ضلع میدک میں 99% اوقافی اراضی پر قبضہ ہو چکا ہے، عادل آباد میں 91%، رنگاریڈی میں 82%، ضلع حیدرآباد میں 68%، محبوب نگر میں 27%، کھمم، نلگنڈہ وغیرہ میں 25% زمینات پر قبضے ہو چکے ہیں۔ میں نے پہلے بھی کہا تھا اور آج بھی کہہ رہا ہوں کہ میں حکومت سے یہ مطالبہ کرتا ہوں کہ آپ سی بی۔سی آئی ڈی انکوائری کروائیے یا وائٹ پیپر جاری کروائیے یا ایک انکوائری کمیشن بٹھا کر انکوائری کروائیے کہ آخر یہ اوقافی زمینات کہاں گئیں۔ افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ جو قبضے ہیں، ان میں 50% سے زائد قبضہ کرنے والے اگر کوئی ہیں تو وہ سرکاری ادارے ہیں جو قبضہ کئے ہوئے ہیں۔ پہلے سروے کے بعد دوسرا سروے بھی ہوا۔ دوسرے سروے میں بھی کئی اوقافی جائیدادوں کی نشاندہی کی گئی ہے، لیکن آج تک بھی ان کا Notification جاری نہیں کیا گیا۔ وہ چاہے حسین شاہ ولیؒ کی درگاہ ہو یا بابا شرف الدین صاحبؒ کی درگاہ ہو، میر مومن چک کی درگاہ کا ہو یا آلیر کی اوقافی زمین ہو، کئی زمینات ہیں جن کی ایک بڑی فہرست ہے، اتنی بڑی فہرست ہے کہ آج ہر کوئی اپنے ذاتی مقاصد کے لئے اوقافی جائیدادوں پر قبضہ کر رہا ہے۔ اس میں بڑے بڑے لوگ ملوث ہیں۔ اور آج ہم یہاں کھڑے ہو کر مطالبہ کرتے ہیں کہ آپ اقلیتوں اور مسلمانوں کو فلاں چیز دیجئے، فلاں چیز دیجئے، میں کہوں گا کہ ان ساری چیزوں کے ساتھ اگر آپ ہم کو ہماری زمینات دے دیں گے تو کافی ہے۔ میں 25 برس سے اوقافی جائیدادوں کے بارے میں چلا رہا ہوں، چیخ رہا ہوں اور کہہ رہا ہوں، لیکن حکومت پر کوئی جوں نہیں رینگتی ہے۔ اس مسئلہ پر سنجیدگی کے ساتھ غور نہیں کیا جاتا ہے۔ وقف بورڈ کو لاک کیا گیا، بند کیا گیا، لیکن اس کا کیا ہوا آپ بتائیے۔ آج بڑی بڑی multi national companies اور ایر پورٹس آ گئے ہیں، لیکن مسلمان وہیں پر کھڑا ہے۔ اسپیکر صاحب! میں آپ سے پُرزور مطالبہ کرتا ہوں کہ آپ سی بی سی آئی ڈی انکوائری کروائیے یا نہیں تو میں یہ بھی کہوں گا کہ آپ سی بی آئی انکوائری کروائیے یا پھر sitting judge کے ذریعہ انکوائری کروائیے کہ کتنی اوقافی زمینات ہیں، کون قبضہ دار ہیں اور کتنی اوقافی زمین بچی ہوئی ہے۔ جتنی زمین بچی ہوئی ہے اس کو تو بچائیے۔ یہ اتنا اہم مسئلہ ہے کہ بار بار چیخنے اور چلانے کے بعد کوئی بھی حکومت اوقافی جائیدادوں اور مسلمانوں کے اس سنگین مسئلہ پر سنجیدگی کے ساتھ کوئی فیصلہ نہیں کرتی۔ اسپیکر صاحب! میں امید کرتا ہوں کہ آپ اس پر ضرور احکامات جاری کریں گے یہ کہتے ہوئے کہ ہاں، میں خود بھی اکبر صاحب کو یہ بولتے ہوئے سن رہا ہوں، ضرور انکوائری بٹھانی چاہئے، انکوائری کمیشن بٹھانا چاہئے، سی بی سی آئی ڈی کے ذریعہ انکوائری ہونی چاہئے، سی بی آئی کے ذریعہ انکوائری ہونی چاہئے یا سٹنگ جج کے ذریعہ انکوائری ہونی چاہئے اور اوقافی جائیدادوں کا تحفظ ہونا چاہئے اور منظر عام پر آنا چاہئے کہ وہ کون شریف لوگ ہیں جو اوقافی جائیدادوں پر قبضہ کر کے اپنے گھروں کو چلا رہے ہیں۔ اگر اوقافی جائیدادوں کا تحفظ ہوگا تو میں سمجھوں گا کہ مسلمانوں کی کئی پریشانیاں دور ہو جائیں گی، مسلمان کو روزی و روٹی ملے گی، بیواؤں کی مدد ہوگی، یتیموں کی مدد ہوگی اور سب کچھ ہوگا۔ تو میں پھر سے آپ سے مطالبہ کرتا ہوں کہ آپ اس مسئلہ کی سنگینی کو محسوس کرتے ہوئے انکوائری کے احکامات جاری کیجئے اسپیکر صاحب۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు, ఎమ్.ఐ.ఎమ్. ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ గారు వక్ఫ్ ల్యాండ్ ఆక్రమణల విషయాలను చాలా బాధతో చెప్పారు. వారు చెప్పిన విషయాలన్నింటినీ నోట్ చేసుకున్నాను. తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోబడతాయని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

جناب اکبرالدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): اسپیکر صاحب! آپ خود اپنی جانب سے انکوائری کروانے کے لئے بولئے۔ یہ مسئلہ ہم 25 برس سے اٹھا رہے ہیں، اس مسئلہ کو حل ہی نہیں کیا جاتا۔ اوقافی جائیدادوں پر قبضہ ہوتا جا رہا ہے۔ کچھ بھی نہیں بچ رہا ہے۔ انکوائری کروانے میں کیا حرج ہے؟ کیا آپ انکوائری بھی نہیں کروا سکتے؟ ہم مسلسل بول رہے ہیں۔ وقف بورڈ پورا ہڑپ ہو گیا ہے، پوری اوقافی زمینات جا رہی ہیں، کوئی ان کا پرسانِ حال نہیں ہے۔ اگر سڑک کی توسیع میں اوقافی زمین چلی جائے تو اس کا معاوضہ تک نہیں دیا جاتا۔ یہ مسلمانوں کا ایک بہت بڑا مسئلہ ہے۔ اسپیکر صاحب! آپ اس میں انکوائری کروانے کے لئے حکم دیجئے۔ کیا ہم صرف اس میں ایسے ہی بولتے رہنا؟ آپ قبضے رکوانے کے لئے بولئے۔ اسپیکر صاحب! آپ انکوائری کروانے کا حکم دے سکتے ہیں۔ صاحب! نظام آباد میں بڑے پہاڑ کی درگاہ ہے، آپ کو معلوم ہے کہ وہ وقف کی زمین ہے، وہاں پر مسافر خانہ اور سرائے ہے، لیکن ان کا بھی کوئی پرسانِ حال نہیں ہے۔ اوقافی جائیدادوں پر کوئی بھی سنجیدہ نہیں ہے، بڑے بڑے لوگ قبضہ کر کے بیٹھے ہوئے ہیں۔ اسپیکر صاحب! آپ اسپیکر کی حیثیت سے بول سکتے ہیں اور رولنگ دے سکتے ہیں کہ Consider the request made by the Hon'ble Member. اسپیکر صاحب! آپ صرف اتنا بول دیجئے۔ میں آپ سے یہی گزارش کر رہا ہوں، آپ اس میں رولنگ دے سکتے ہیں کہ The request made by the Hon'ble Member can be considered.

12.20 మ. **శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బర్‌గారు సంబంధిత విషయం జీరో అవర్‌లో ప్రస్తావించారు కాబట్టి దానిని నోట్ చేసుకుని తగు చర్యలు తీసుకోబడుతాయి. ముఖ్యమంత్రిగారికి కూడా విషయం తెలియజేస్తామని చెప్పాము. తప్పకుండా సంబంధిత విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్:- రాజగోపాల్‌రెడ్డిగారు, మీరు మాట్లాడండీ.

جناب اسپیکر (HON'BLE SPEAKER): اکبر صاحب! آپ جو مطالبہ کر رہے ہیں، میں سی ایم صاحب سے اس سلسلہ میں بات کروں گا۔ سی ایم صاحب سے بات کر کے ہم اس مسئلہ کو حل کریں گے۔

శ్రీ డి.యస్. రెడ్యా నాయక్ :- అధ్యక్షా, ఈ ప్రశ్న గౌరవ ముఖ్యమంత్రిగారికి సంబంధించినది. డోర్నకల్ నియోజకవర్గంలో "సిరోలు" గ్రామ కేంద్రంగా నూతన మండలం కొరకు ప్రతిపాదించాము. 18 గ్రామ పంచాయతీలు, 8 ఎమ్.పి.టి.సి.ల ప్రాంతాలను కలుపుకుని ప్రభుత్వానికి ప్రతిపాదన ఇచ్చాము. ఈ వేదిక ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తమరి ద్వారా విన్నవిస్తున్నాను. తప్పనిసరిగా "సిరోలు" గ్రామ కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఆ ప్రాంతంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీలు అదే విధంగా ప్రజలందరూ మండలాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నందున తప్పనిసరిగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రెడ్యా నాయక్ గారు కొత్త మండలం ఏర్పాటు గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాను. ముఖ్యమంత్రిగారికి ఈ విషయాన్ని తెలియజేస్తాము.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి:- అధ్యక్షా, మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీలు కొత్తగా ఏర్పడ్డాయి. గతంలో నేను ఈ రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన నిధుల గురించి ఇదే సభలో గౌరవ మంత్రిగారికి, ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. గత ఎన్నికల ముందే చౌటుప్పల్ మున్సిపాలిటీకి రూ.20కోట్లు, చండూరు మున్సిపాలిటీకి రూ.10కోట్లు నిధులు విడుదలవుతాయని అన్ని ఎస్టిమేషన్స్ కూడా ప్రిపేర్ చేసిన తర్వాత ఏదో కారణం వల్ల అవి క్యాన్సిల్ అయిపోయాయి. నేను మళ్లీ మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్‌గారు సభలో లేరు. చౌటుప్పల్ మున్సిపాలిటీ నేషనల్ హైవే మీద ఉన్నది. ఔటర్‌రింగ్ రోడ్‌కు ఆనుకుని అక్కడ ఇండస్ట్రియల్ పార్కు ఉన్నది. ఇది చాలా ప్రధానమైన సమస్య. వర్షాలు వచ్చినప్పుడు చౌటుప్పల్ టౌన్‌లో చెరువు కట్ట తెగి మొత్తం జలమయమయిపోతున్నది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కానీ, వర్షం నీరు ఎక్కువ రావడం వంటి అనేక సమస్యలు ఉన్నాయి. కాబట్టి వెంటనే ప్రభుత్వాన్ని మీద్వారా చౌటుప్పల్, చండూరు మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేయాలని కోరుతున్నాను. ఈ విషయం గురించి

గతంలో కూడా చెప్పాను, నేను ఎమ్మెల్యేగా ఎన్నికయి దాదాపు మూడు సంవత్సరాలైంది ఇప్పటివరకు ఒక్కసారి కూడా రెండు కొత్త మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వలేదు. కాబట్టి వెంటనే నిధులు విడుదల చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:– అధ్యక్షా, రాజగోపాల్‌రెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత అధికారులకు విషయం తెలియజేస్తాము.

MR.SPEAKER:- Zero Hour is over.

వాయిదాప్రతిపాదనలు

మిస్టర్ స్పీకర్:– శ్రీ మల్లు భట్టి విక్రమార్కగారు మరియు ఇతరులు రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల అధికంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడం గురించి చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. శ్రీ టి.రాజాసింగ్‌గారు హైదరాబాద్‌లో వర్షాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now, the House is adjourned for Tea Break.

(The House then adjourned for Tea Break at 12.23 PM)

1.10 మ. (టీ విరామం అనంతరం సభ మధ్యాహ్నం 1.13 నిమిషాలకు పునః ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR SPEAKER:- Now, I will take up Short Discussion on "Haritha Haram in Telangana State". గౌరవ సభ్యులకు ఒక విజ్ఞప్తి, క్లుప్తంగా వారి యొక్క సందేశాన్ని ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట):– ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మానసపుత్రిక అయినటువంటి హరితహారం కార్యక్రమం గురించి మాట్లాడే అవకాశమిచ్చిన మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం గత 7 సంవత్సరాల నుండి ఒక గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని 24 శాతంగా ఉన్న గ్రీనరిని పెంచే దాంట్లో భాగంగా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రయత్నంలో ప్రతి ఒక్కరితోపాటు మేము కూడా భాగస్వాములు కావడమనేది అదృష్టంగా భావిస్తున్నాం. ముఖ్యంగా ముఖ్యమంత్రి గారు గొప్ప లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానికి కావలసిన ప్రణాళికలు రూపొందించుకుని ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయడంలో విజయం సాధించారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ఈ ఏడున్నర సంవత్సరాల నుంచి 3.67 శాతం ఈ గ్రీనరి పెరిగిందంటే ఆ ఘనత ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి దక్కుతుంది. చైనా, బ్రెజిల్ తర్వాత భారతదేశానికే పేరు తీసుకురావడం కోసం ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం ప్రయత్నం చేసిందంటే తప్పకుండా మనందరికీ గర్వకారణం అధ్యక్షా. ఈ సందర్భంగా రాష్ట్రప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వారి ప్రయత్నంలో చాలా వరకు విజయం సాధిస్తూ వస్తున్నారు.

ఈరోజు కందకాలు తవ్వడం విషయంలో గాని, అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా వారు చేస్తున్న ప్రయత్నంలో గాని చాలా వరకు విజయం సాధించడం జరిగింది. అందుకు నేను మనస్ఫూర్తిగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు records purification అని రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో తీసుకు వచ్చిన గొప్ప ప్రయత్నం, వారి ఆలోచన విధానం ఏదైతే ఉందో, 96, 97 శాతం వరకు విజయం సాధించినట్లుగా ప్రజలు చర్చించుకుంటున్నారు. అదే మాదిరిగా ఈ అడవి ప్రాంతంలో ఉండే సమస్యల పరిష్కారం విషయంలో గ్రీనరీని పెంచే ప్రయత్నంలో భాగంగా వారు చేస్తున్న ప్రయత్నాల్లో అక్షాంశాలు, రేఖాంశాలకు సంబంధించిన వారి ఆలోచన ఏదైతే ఉందో, ఒకసారి గనుక దాన్ని పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకునివస్తే రెవెన్యూ అధికారులకు గాని, సామాన్య రైతులకు గాని ఎటు ఇబ్బందులు, కొట్లాటలు లేకుండా ఉండటానికి ఆస్కారముంటుంది. దయచేసి ప్రభుత్వం దానిపైన దృష్టి కేంద్రీకరించాలి.

ఈ సందర్భంగా అటవీ శాఖ మంత్రి గారిని నేను కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఇచ్చిన నినాదం ఏదైనా గాని ప్రపంచ వ్యాప్తమవుతుంది అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈరోజు చాలా ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ ప్రభుత్వానికి సంబంధించి ఉన్నాయి. అందులో హరితహారం కూడా ఒకటి. ఈ హరితహారం కార్యక్రమాన్ని భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సెలబ్రిటీస్, ప్రఖ్యాతి గాంచిన చాలా మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు. స్వయంగా మన దేశ ప్రధాన మంత్రి గారు కూడా ఎంపి సంతోష్‌కుమార్ గారు చేపట్టిన Green India Challegeను స్వీకరించి మొక్కలను నాటడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారిని స్ఫూర్తిగా తీసుకుని, సంతోష్‌కుమార్ ఈ సంస్థను స్థాపించి, ఈ సంస్థ ద్వారా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు పోతున్నారు. ఈరోజు కూడా ఒక ప్రధానమైన పత్రికలో గ్రీనరిని పెంచే విషయంలో వివిధ రంగాలకు సంబంధించి, ఉదాహరణకు ఒక స్పోర్ట్స్‌కి సంబంధించిన హనుమ విహారి అనే ఒక క్రికెటర్ ఈరోజు మొక్కలు నాటి, దీనికి ఉన్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటి చెప్పే ప్రయత్నం చేయడం జరిగింది. రవీనా టాండన్ అనే సినీ నటి కూడా ఈ కార్యక్రమాన్ని ట్వీట్‌లో ప్రశంసించిన వార్త ఈరోజు మనం చూడటం జరిగింది. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, ఈ కార్యక్రమాన్ని గత ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోకపోగా ఒక పనికి రాని కార్యక్రమం క్రింద వర్ణించారు. ఈ మొక్కలు నాటుతున్న సందర్భంలో భాగస్వాములై దీనిని విజయవంతం చేయవలసిన కొన్ని పక్షాల వారు ఈ మొక్కలు నాటుతారు, ఇవి బ్రతుకుతాయా అని వెటకారంగా మాట్లాడారు. కాని ఈరోజు వర్షాలు పడే విధానం చూస్తే, వాతావరణంలో వచ్చిన మార్పులను కూడా గమనించినట్లయితే ముఖ్యమంత్రి గారి ఆశయం ఎంతో కొంత నెరవేరిందని నేను భావిస్తున్నాను. ఈ ప్రయత్నంలో దయచేసి ప్రతి ఒక్కరు భాగస్వాములైనట్లయితే ఖచ్చితంగా ముఖ్యమంత్రి గారి లక్ష్యం నెరవేరుతుంది. ఇప్పటికే ప్రభుత్వం 230 కోట్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని టార్గెట్‌గా పెట్టుకున్నది. ఆ లక్ష్యాన్ని ఇప్పటికే ప్రభుత్వం చేధించినట్లుగా వార్తా పత్రికల్లో, మీడియాల్లో మేము చూస్తున్నాం. ఇంకా టార్గెట్ కంటే 9 కోట్ల మొక్కలను ఎక్కువగానే నాటినట్లుగా ప్రశంసలు ఈరోజు ప్రభుత్వానికి వస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యం నిజంగా మంచిదై ఉంటే ప్రజల నుంచి applause వస్తుంది. కానీ విపక్షాల నుంచి కూడా రావాలి. ఒక కార్యక్రమం సమాజాన్ని దృష్టిలో పెట్టుకుని చేస్తున్నప్పుడు అది భవిష్యత్తు తరాలకు ఉపయోగపడుతుందని భావించినప్పుడు అందరి చేయూత, మద్దతు ఉండవలసిన అవసరముంది. ఈ వ్యవస్థలో ప్రతి అంశాన్ని రాజకీయాలతో ముడిపెట్టిన కారణంగా ప్రజల లోపల అయోమయం, కొన్ని అనుమానాలు వస్తుంటాయి. ఈ అనుమానాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే బాధ్యతాయుతంగా వ్యవహరించినట్లయితే ఇది సాధ్యమవుతుంది. ఈరోజు భారత ప్రధాని గాని, వివిధ స్థాయిలో ఉన్న మంత్రులు, వ్యక్తులు, శక్తులు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కారణమేంది? వానలు వాపసు రావాలి, కోతులు అడవులకు వెళ్లాలనే ఒక నినాదం. ఇలా చాలా నినాదాలు ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. తెలంగాణ నినాదం ఇచ్చినప్పుడు తెలంగాణ వచ్చేదా, చచ్చేదా అని కొన్ని మాటలు వారు మాట్లాడారు. కాని అంతిమంగా ముఖ్యమంత్రి గారి లక్ష్యం నెరవేరింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరింది. అదే విధంగా ముఖ్యమంత్రి గారు ఏ నినాదాన్ని ఇచ్చినా ప్రజలు దాన్ని స్వీకరిస్తున్నారు.

1.20 మ. ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని తీసుకున్నా కాని అవి విజయవంతం అవుతున్నాయి. అందులో భాగంగా హరితహార కార్యక్రమం ప్రజా ఉద్యమంగా మారింది అనడంలో ఏటువంటి అనుమానం లేదు. జంగల్ బచావో, జంగల్ బడావో అనే నినాదాన్ని కొన్ని ప్రభుత్వాలు, కొంత మంది నాయకులు ఇచ్చారు. కానీ కేవలం నినాదాలకే పరిమితమైనాయి. వానలు వాపస్ రావాలని, వలసలు వాపస్ రావాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా మా మహబూబ్‌నగర్ జిల్లాను దృష్టిలో పెట్టుకుని ఇచ్చారు. ప్రజలు

ఈ కార్యక్రమాన్ని ఉపయోగకరంగా వాడుకుని, ప్రజలు ఏ ప్రాంతాల్లో ఉన్నా, ప్రత్యేకమైన రోజున లేదా ప్రత్యేకసందర్భాన్ని పురస్కరించుకుని అందరూ కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములైనారు కాబట్టి, గతంలో వలసలకు కేంద్రంగా ఉన్న మహబూబ్‌నగర్ జిల్లా ఈ రోజు వలసలు వాపస్ వస్తున్నాయి. ఈరోజు మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలేకాకుండా ఇతర రాష్ట్రాల నుంచి మా జిల్లాలోని పంట పొలాల్లో పనిచేయడానికి వస్తున్నారంటే గౌరవ ముఖ్యమంత్రిగారి బృహత్ ప్రణాళిక ద్వారానే అని చెప్పక తప్పదు. మొక్కలు నాటడం వల్ల వాతావరణంలో ఏర్పడిన సమతుల్యతకు కూడా ఈ మార్పు కారణమైనదని నేను తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని ఐక్యరాజ్య సమితి ప్రశంసించింది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ అనే సంస్థ హైదరాబాద్ ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా వారు మనకు ఒక గుర్తింపును ఇవ్వడం జరిగింది. ఇది తెలంగాణ దూరదృష్టికి నిదర్శనం అని తెలియజేస్తున్నాను. 230కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుని, వందకోట్ల మొక్కలు ఫారెస్టు అవుట్‌సైడ్, 120 కోట్ల మొక్కలు జిహెచ్‌యంసి, హెచ్‌యండిఏ పరిధిలో నాడటం జరిగింది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పట్టణాల్లో గానీ, టౌన్‌లో చుట్టుపక్కల ఉన్నభూములను సేకరించి లంగ్ స్పేసెస్‌గా వాటిని తీర్చిదిద్దిన కారణంగా ప్రజలకు అవి ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తున్నాయి. ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం వల్ల ప్రజలకు పచ్చదనానికి ఉన్న ప్రత్యేకత స్పష్టంగా అర్థమైపోయింది. అందుకే గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన ఏ కార్యక్రమమైనా వంద శాతం విజయం సాధిస్తుందని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ఫారెస్టు అధికారులకు ప్రభుత్వం సలహాలు, సూచనలు ఇచ్చి ప్రజలకు సమన్వయం కల్పించినట్లైతే గౌరవ ముఖ్యమంత్రిగారి లక్ష్యం త్వరితగతిన నెరవేరడానికి ఆస్కారం ఉంటుంది.

పోడు భూములకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం గౌరవ ముఖ్యమంత్రిగారు చూపిస్తారని తెలియజేస్తున్నాను. అక్షాంశాలు, రేఖాంశాల అంశాన్ని వారు ప్రస్తావించారు కాబట్టి, ఈ ప్రత్యేక కార్యక్రమంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించినట్లైతే ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావడానికి ఆస్కారం ఉంటుంది. లేదంటే దానిని కొంత మంది ఆసరాగా తీసుకుని దానితో కూడా రాజకీయం చేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. హరితహార కార్యక్రమం గురించి ఈ సభ గంటల కొద్ది చర్చించింది. కాబట్టి నేను పెద్దగా మాట్లాడే అవసరం లేదని భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారి మానసపుత్రిక అయినటువంటి ఈ కార్యక్రమం పట్ల మాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు చాలా గర్వంగా ఉంది.

గౌరవ ముఖ్యమంత్రిగారి లక్ష్యం నెరవేరడం కోసం గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు రాష్ట్రప్రధాన కార్యదర్శి గారి నాయకత్వంలో వారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్లు వివిధ డిపార్టుమెంట్లకు సంబంధించిన అధికారులు ఈ కార్యక్రమంపై దృష్టి కేంద్రీకరించి విధులు నిర్వహిస్తున్నారు. నోడల్ డిపార్టుమెంట్‌గా ఫారెస్టు డిపార్టుమెంట్‌ని పెట్టిన కారణంగా అడవులకు ఉన్న ప్రత్యేకత ప్రజలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యింది. గౌరవ ముఖ్యమంత్రిగారి లక్ష్యం నెరవేరడం కోసం ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తాం. గ్రామ స్థాయిలోనే కాక మండల స్థాయిలో పది ఎకరాలు సేకరించి, ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని కూడా ప్రజల ఆహ్లాదం, ఆరోగ్యం కోసం పచ్చదనాన్ని పెంచడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురి కాకుండా ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని మండలానికో బృహత్ ప్రకృతి వనాలను ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నాము.

హరితహారం కార్యక్రమం వల్ల చైనా, బ్రెజిల్ తరువాత తెలంగాణ, తెలంగాణ అంటే భారతదేశంలో ఒక రాష్ట్రం అనే విధంగా భారతదేశానికే పేరు తీసుకువచ్చేటటువంటి ఈ కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు గత ఏడు సంవత్సరాల నుంచి ప్రత్యేక దృష్టి సారించి ముందుకు

తీసుకునిపోతున్నారు కాబట్టి విజయవంతం అవుతోంది. ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా మేమందరం ప్రతిష్టాత్మకంగా తీసుకుని 33 శాతమే కాకుండా పచ్చదనాన్ని ఇంకా పెంచడం కోసం కృషి చేస్తామని తెలియజేస్తున్నాను. గత ఏడు సంవత్సరాల నుండి 3.67 శాతం పచ్చదనం పెంచడంలో గౌరవ ముఖ్యమంత్రిగారి పాత్ర చాలా అమోఘంగా ఉంది. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని, అటవీ శాఖామాత్యులను, అటవీశాఖాధికారులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری(JANAB SYED AHMED PASHA QUADRI): جناب اسپیکر صاحب! آج جس موضوع پر مختصر بحث کا اعلان کیا گیا ہے وہ ہریتا ہارم کا پروگرام ہے۔ ہماری ریاست میں 2015-16 سے اس تحریک کا آغاز ہوا اور اس پر عمل آوری جاری ہے اور ہر سال اس میں اضافہ ہوتا جارہا ہے۔ ہم نے فی الحال تقریباً greenery 30% پر اپنی ریاستی حکومت کی جانب سے کام کیا ہے۔ میں یہ عرض کرنا چاہتا ہوں کہ تمام عوامی نمائندوں کے لئے لازمی ہے کہ وہ اس پروگرام میں حصہ لے کر اس کام کو بڑھاوا دیں اور اس میں حصہ لے کر اپنے علاقوں کو پودوں کے ذریعہ ہرا بھرا بنائیں۔ اس میں شہری علاقوں کے علاوہ جنگلاتی علاقے بھی شامل ہیں۔ بیرونی جنگلات میں جی ایچ ایم سی اور ایچ ایم ڈی اے کے علاقے ہیں جہاں پر فضائی آلودگی کو روکنے کے لئے شہر میں جہاں ایر پولیوشن، واٹر پولیوشن وغیرہ کی شکایتیں عوام کی جانب سے کی جاتی ہیں اور ان کی زندگیوں کے لئے خرابی لاحق ہے، یہاں پر اس ہریتا ہارم پروگرام کے ذریعہ پودوں کو نصب کرنا، ان کی آبیاری کرنا اور ان کی نگہداشت کرنا بے حد ضروری ہے۔ جنگلاتی علاقوں کی آب وہوا میں اور شہری علاقوں کی آب وہوا میں بڑا فرق ہے اور اس کے لئے جہاں پر زیادہ آبادی والے علاقے ہوتے ہیں جیسے شہروں میں، وہاں پر ان پودوں کو نصب کرنا بے حد ضروری ہے۔ ہزاروں کی تعداد میں پودوں کو نصب کیا گیا ہے، لیکن بعض مقامات پر یہ دیکھنے میں آتا ہے کہ چھوٹے سے پودے نصب کئے جاتے ہیں اور ان کی حفاظت کے لئے پہلے لوہے کی جالیوں سے ان کو گھیرا جاتا ہے اور ان کی حفاظت کی جاتی ہے۔ ایک دو سال کے بعد جب وہ پودے بڑے ہو جاتے ہیں تو ان جالیوں کو نکال لیا جاتا ہے اور پابندی سے پانی دیا جاتا ہے۔ اب ہوتا یہ ہے کہ وہ پودے بڑے ہوتے ہیں اور اوپر سے برقی تاروں اور ہائی ٹنشن لائینس کو چھو جاتے ہیں۔ بلا ناغہ خصوصاً شہر حیدرآباد میں ہر سال موسم برسات سے پہلے تاروں کو چھونے والے جو درخت ہوتے ہیں، ان کی شاخوں کو کاٹنے کا باضابطہ کام کیا جاتا ہے۔ اس کے لئے ایک بہتر تجویز یہ ہے کہ زیر زمین کیبلنگ کے بعد یہ پودے نصب کئے جائیں تو وہ درخت نہ کسی تار کو چھونے کے موقف میں آئیں گے اور نہ کسی تار کو چھونے کی وجہ سے الکٹرک شاک سے نقصان کا اندیشہ ہوگا۔ زیر زمین کیبلنگ کے بعد ان پودوں کو نصب کرنے سے ان پودوں کی دیکھ بھال بھی ہوگی اور ان کی نگہداشت میں بھی اگر محنت کی جائے تو یقیناً وہ فائدہ مند ہوگا۔ اس پروگرام سے شہری آب وہوا میں بہتری پیدا ہوتی ہے اور جو فضائی آلودگی کا مسئلہ ہے اس کا خاتمہ ان پودوں کے ذریعہ ممکن ہو سکتا ہے۔ بڑی خوشی کی بات ہے کہ ہماری ریاستی حکومت نے اس میں کروڑہا روپے خرچ کئے ہیں اور اس کے ذریعہ ہر طریقہ کی کامیابی بھی حاصل کی گئی ہے اور مزید اس کے ٹارگٹ کو بڑھانے کی کوشش کی جارہی ہے۔ یقیناً عوام اس پروگرام میں حکومت کے ساتھ ہے اور تعاون کرنے کے لئے تیار ہے۔ اس پروگرام کو تمام تعلیمی اداروں اور دفاتر میں جاری رکھنا چاہئے۔ شہر کے دیگر علاقوں میں اس کے ذریعہ اچھی آب وہوا سے لوگ استفادہ کریں گے اور اپنی زندگی کا تحفظ کریں گے۔ اس سے شہر کی خوبصورتی میں بھی اضافہ ہوگا۔ حکومت کی جانب سے کئے گئے اقدامات کی جو رپورٹ ہم کو وصول ہوئی ہے، وہ پڑھ کر کافی مسرت ہوئی کہ بڑے اچھے انداز سے یہ کام کیا جارہا ہے۔ لیکن اس میں تھوڑی سی محنت درکار ہے۔ تمام مجالسِ مقامی کے نمائندے، کونسلرس، ایم ایل ایز اور زیڈ پی ٹی سی وغیرہ کے جتنے بھی عوامی نمائندے ہوتے ہیں، ان کا اس میں حصہ لینا لازمی ہے۔ اگر وہ صحیح طریقہ سے ہفتہ یا پندرہ دن کا خصوصی پروگرام بنا کر اس میں حصہ لیں تو یقیناً ہزاروں کی تعداد میں مزید پودوں کا اضافہ ہو سکتا ہے۔ فضائی آلودگی کو روکنے کے لئے، شہر کی پاکیزگی میں اضافہ کے لئے اور انسانوں کی زندگی کے تحفظ کے لئے اس پروگرام کے ذریعہ فائدہ ہو سکتا ہے۔ حکومت کی جانب سے کئے گئے اقدامات مناسب ہیں۔ میں اس سلسلہ میں صرف اتنا عرض کروں گا کہ اس میں اور بڑھاوا دے کر اس پروگرام کو اور وسعت دی جانی چاہئے۔ ہمیں شہری علاقوں پر زیادہ توجہ دینے کی ضرورت ہے جہاں بھرپور آبادی کے علاقے واقع ہیں۔ میں امید کرتا ہوں اس سے تمام لوگ استفادہ کریں گے۔ مجھے توقع ہے کہ حکومت اس تحریک کو اور آگے بڑھاتے ہوئے وسیع پیمانہ پر اقدامات کرے گی۔ شکریہ۔

2.30 మ. **శ్రీమతి డి.అనసూయ (ములుగు)**: – ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు రాష్ట్రంలో హరిత హారం పేరుతో ప్రభుత్వం అడవులను పెంచాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నది. గత ఆరు విడతలుగా చేస్తున్న ఈ కార్యక్రమాన్ని మేము కూడా తప్పకుండా స్వాగతిస్తున్నాం. రోజు రోజుకి పట్టణీకరణ పెరిగి చెట్లను నరికేసి కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న వాటి మీద నూటికి నూరు శాతం దృష్టి పెట్టి ఇటువంటి చోట్ల హరిత హారం కార్యక్రమాన్ని అత్యధికంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి. ఆదివాసీలకు 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఇప్పటి వరకు ఆ భూములకు పట్టాలు రాకుండా ఇబ్బంది పడుతున్నారు. ఆ భూముల్లోనే వందలాది ఎకరాలలో ఫారెస్టులు అధికారులు మొక్కలు నాటుతున్న సందర్భాలున్నాయి. ఇప్పటికైనా ఆ చట్టాన్ని గౌరవించి, ఆ

భూములను వదలేసి మిగతా చోట్ల, చెట్లు లేని చోట్ల, అడవులు లేని చోట్ల, కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయిన చోట్ల హరిత హారం కార్యక్రమాన్ని అమలు చేస్తే మేము కూడా సమర్థిస్తాం.

గతంలో ప్రభుత్వమే పేదవారికి భూములు ఇచ్చింది. ఉన్నత స్థాయిలో ధనికులుగా ఉండి ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వాళ్ల దగ్గర నుంచి ఆ భూములను లాగేసుకుందాం. పేద వాళ్లకి చాలా చోట్ల గతంలోనే అసైన్డ్ భూములు, ఇతరత్రా భూములు ప్రభుత్వం ఇచ్చింది. పేదలకు చెందిన అలాంటి భూములలో ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, మంకీ ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నారు. ఆ పేదల భూములు పోతున్నాయి. ఆ పేద వాళ్లలో బిసిలు, దళితులు, ఆదివాసీ గిరిజనులు ఉన్నారు కాబట్టి అలాంటి వాటి గురించి ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. వందల సంవత్సరాలుగా అడవులను నమ్ముకొని బతుకుతున్న ప్రజల దగ్గర హరిత హారం పథకం అమలు చేయడం మూలంగా వాళ్లు ఉన్న జీవనాధారం కూడా కోల్పోతున్నారు. ఈరోజు మీరిచ్చిన నివేదిక చూస్తే, ఆదిలాబాదు నుంచి అచ్చంపేట వరకు .. ఈ ప్రాంతాలలోనే ఎక్కువ అడవులున్నాయి. ఉదాహరణకు మా ములుగు నియోజకవర్గం 76 శాతం అడవులతో కూడుకున్నటువంటి ప్రాంతం. తర్వాత పినపాక, ఆ తర్వాత ఖానాపూర్, అటు పివ్వుట అచ్చంపేట నియోజకవర్గం. పేదలు, ఆదివాసీలు, గిరిజనులు, కూలీ కుటుంబాలు అక్కడే బతుకుతున్నాయి. అవి ఇప్పుడు వచ్చిన కుటుంబాలు కాదు, మొదటి నుంచి ఉన్నవే. వాళ్లస్వాధీనంలో ఉన్న భూములకు సాగునీటి వసతి కల్పించి కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఏదైనా ప్రాజెక్టు కోసం లేదా డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌లో అడవులు పోతే, ఆ అటవీ నష్టాన్ని పూర్తి చేయడానికి గిరిజన గ్రామాలలో చెట్లు నాటే కార్యక్రమం తీసుకుంటున్నారు. అందులో యూకలిప్టస్ వంటి చెట్లు పెట్టడం వల్ల చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతోంది. మనకు కంపా నిధులు వస్తున్నాయి. ఎక్కడైతే అడవులుంటాయో అక్కడ లోపలికి వెళ్లి పెద్ద పెద్ద గుంతలు త్రవ్వుతున్నారు. దాని వల్ల అక్కడ నేచురల్‌గా పెరిగే చెట్లు కూడా చచ్చిపోతున్నాయి. ఈ సంవత్సరం ఆ గుంత తవ్వుతారు, తర్వాత వచ్చే సంవత్సరానికి ఆ గుంత మొత్తం మట్టి, నీళ్లతో నిండిపోతుంది. పరిస్థితి మళ్లీ యథావిధిగా ఉంటుంది. ఆల్‌రెడీ అక్కడ అడవి ఉంటుంది, ట్రెంచులు కాకుండా అడవి మధ్యలో పెద్ద పెద్ద గుంతలు త్రవ్వుతున్నారు కంపా నిధులనుపయోగించి. ఆ నిధులు ఉపయోగం లేకుండా పోతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను, ఒక కమిటీ వేసి genuineగా ఉండే వారికి న్యాయం చేయండి. మొన్న కూడా మహబూబాబాద్‌లో చూశాం. అక్కడ ప్రభుత్వం పేదలకు భూములిచ్చింది. ప్రభుత్వం తన అవసరాల కోసం ఆ భూములను తీసుకుంటే, వారి పేదరికాన్ని మానవత్వంతో అర్థం చేసుకొని ఎంతో కొంత నష్ట పరిహారం ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

హరిత హారం అంటే దారులు వద్దు, తాగునీరు వద్దు, బోరు బావులు వద్దు, ఏమీ వద్దనే విధంగా మరీ దారుణంగా అటవీ విధానాలున్నాయి. వాటన్నింటినీ కూడా సమీక్షించవలసిందిగా కోరుతున్నాను. అటవీ అభివృద్ధి కోసం కంపా నిధులు రూ.6వేల కోట్లు వచ్చాయని మాకున్న సమాచారం. కానీ ఈ నాలుగు సంవత్సరాలలో 0.8 శాతం అటవీ ప్రాంతం తగ్గిందని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సహకారంతో వచ్చిన సర్వే కూడా చెబుతోంది. రాష్ట్రంలో 155 కిలోమీటర్ల అటవీ ప్రాంతం పెరిగిందని చెబుతున్నారు. వాస్తవానికి చాలా రోజుల నుంచి మాలాంటి గ్రామాలలో పూర్తిగా నిర్బంధంగా ఉంది. కొత్తగా చెట్టు కొట్టేది లేదు, భూములు వదలకూడదనే విధానంతో అక్కడ ఉన్నారు కాబట్టి ఇప్పటికైనా దీనికి ఒక పరిష్కారం చూపండి. స్వచ్ఛమైన గాలి లేకుండా ఇబ్బంది పడుతున్న గ్రామాలు, పట్టణాల మీద దృష్టిపెట్టండి. పట్టణాల చుట్టూ చాలా పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములున్నాయి. వాటిల్లో కూడా చెట్లు పెంచండి. కానీ అడవులు ఉన్న చోట హరిత హారం అమలు చేస్తే, గిరిజనులు, ఆదివాసీలు బతకలేని పరిస్థితులు క్రియేట్ చేస్తే సమాజం

పేదరికంలోకి పోతుంది. ఏ వర్గాలైతే పైకి రావాలని అనుకుంటున్నామో అటువంటి వాళ్ళు ఆత్మగౌరవంగా ఉండే భూమి కూడా లేకుండా చేస్తే వాళ్లకు అక్కడ కూలీ కూడా దొరకదు. ఎందుకంటే అక్కడ ఏ ఊరికి పోవాలన్నా 30, 40 కిలోమీటర్ల దూరం ఉండే పరిస్థితి ఉంది. ఇవన్నీ ఈరోజు వచ్చిన గ్రామాలు కావు. మొదటి నుంచి ఉన్న గ్రామాల పరిస్థితి కూడా అలాగే ఉంది. దయచేసి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆలోచన చేసి, ప్రభుత్వ భూములు పేదల చేతుల్లో ఉంటే, ప్రభుత్వ అవసరాల కోసం వాటిని తీసుకోదలుచుకుంటే, ఖచ్చితంగా వాళ్లకి ఒక జీవనాధారం చూపించిన తర్వాత అటువైపు దృష్టిపెట్టాలని, అటవీ హక్కుల చట్టం ప్రకారం భూములకు పట్టాలు ఇవ్వాలని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్(కోదాడ):– అధ్యక్షా, ప్రకృతి ప్రసాదించిన పంచభూతాలలో ఒకటైన గాలి చెట్ల ద్వారా సాధ్యమవుతోంది. జీవ కోటికి ప్రాణ వాయువును ఇచ్చే హరిత హారం గురించి మాట్లాడే అవకాశం ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, అలాగే మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేటి బాలురే రేపటి పౌరులని అంటున్నాం. అలాగే ఈరోజు నాటిన మొక్కలు రేపటికి వటవృక్షాలుగా తీర్చిదిద్ద వలసిన అవసరం ఉంది. అశోకుడు చెట్లు నాటించాడని మేము చిన్నతనంలో చదువుకున్నాం. మొన్నటి వరకు చెట్లను వ్యవసాయ పనిముట్ల కోసం, ఇళ్ల కోసం కలప క్రింద వాడుకున్నారు. పట్టణాలు పెరిగిపోవడం వల్ల అడవులు అన్యాక్రాంతమయ్యాయి. ఆ తర్వాత చెట్ల గురించి మాట్లాడిన నాయకులు కానీ, ప్రభుత్వాలు కానీ లేవు. గత పది సంవత్సరాల క్రితం తెలంగాణ ఎలా ఉండేదంటే .. ఎడారిగా, ఎక్కడ చూసిన రాళ్లు రప్పలతో, ఎండిపోయిన చెట్లతో, మోడుబారిన వృక్షాలతో కనిపించేది. కానీ ఈరోజు ఎక్కడ చూసినా పచ్చని పరిసరాలతో, చెట్లతో నిండిపోయి ఆహ్లాదకరమైన వాతావరణం తెలంగాణలో ఉంది. అశోకుడు గతంలో చెట్లు నాటించాడు. మరి ఈ కాలంలో ఎవరు చెట్లు నాటిస్తున్నారంటే .. కెసిఆర్ గారి ప్రభుత్వంలో, కెసిఆర్ గారి సారధ్యంలో, హరిత హారం పేరు మీద భవిష్యత్ తరాలకు ఉపయోగపడే పునాదులు వేసే విధంగా కొన్ని కోట్ల మొక్కలతో తెలంగాణ ప్రత్యక్షం అవుతోంది.

1.40 మ. యుగ యుగాలకు సరిపోయే విధంగా భవిష్యత్తు తరాలు కాదు యుగాలకు సరిపోయే విధంగా వటవృక్షాలను తీర్చిదిద్దుతున్న పరిస్థితులు తెలంగాణలో ఉన్నాయి. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది. అదే రకంగా వనాలు బాగుంటే జనాలు కూడా బాగుంటారనే విషయాన్ని ఈరోజు తెలంగాణ ప్రజలందరూ ఆలోచిస్తున్నారు. గుక్కెడు మంచినీళ్ల కోసం, బక్కెట్టు నీళ్ల కోసం వెయ్యి, పదిహేను వందల మీటర్ల లోతు బోర్లు వేసినా నీళ్లు రాని పరిస్థితులను మనం గతంలో చూశాము. వర్షాలు పడక కాలుష్యం ఎక్కువై ప్రకృతి వైపరీత్యాల వల్ల కనీసం నీళ్లు కూడా దొరకని ఈ తెలంగాణలో ఇప్పుడు హరితహారం ద్వారా మొక్కలు నాటిన తరువాత సకాలంలో వర్షాలు పడి ఇక వర్షాలు మాకొద్దనే విధంగా ఉన్నది. ఒకప్పుడు కప్పలతో పెళ్లిళ్లు చేసి వర్షాలు పడాలని పూజలు చేసుకున్న మనం ఈరోజు పూజలు చేసి వర్షాలు ఆపండి వరుణ దేవుడా అని కోరుకునే పరిస్థితికొచ్చిందంటే ఈ హరితహారం అనే ఒక విప్లవం ద్వారా తెలంగాణలో ఎక్కడ చూసినా పచ్చదనం ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరూ సంతోషంగా ఉండగల్గుతున్నారు.

ఒకవైపు యువ నాయకులు సంతోష్‌కుమార్‌గారు గ్రీన్ ఛాలెంజ్ పేరు మీద పారిశ్రామిక రంగాన్ని, సినిమారంగ ప్రముఖులను అందరినీ దాంట్లో క్రోఢీకరించి దేశవ్యాప్తంగా గ్రీన్ ఛాలెంజ్ ద్వారా అనేక రకాల మొక్కలను నాటడం వలన కొన్ని మొక్కలు వైద్యానికి కూడా ఉపయోగపడుతున్నాయి. కరోనా సమయంలో ఆక్సిజన్ కోసం గంటకు రెండు వేలు, మూడు వేల రూపాయల చొప్పున ఆసుపత్రులలో చేరి అప్పులుచేసి ఆస్తులనమ్మి ప్రాణాలను రక్షించుకున్న పరిస్థితులు చూశాము. కానీ వైద్య ప్రదాయిని అయిన వేప, రావి చెట్టు వల్ల వచ్చే గాలి వలన మనకు సంపూర్ణ ఆరోగ్యం దొరుకుతుంటే అటువంటి చెట్లు లేక ఎసిలకు, ఫ్యాన్‌లకు

పరిమితమై చెట్ల ప్రభావం, దాని ఫలితాలు తెలియక చెట్లను నరుక్కోని ఈరోజు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నాము. ఒకప్పుడు మనకు ఆయుర్వేదమే ప్రధానం. ఆయుర్వేదం ద్వారా కాలు విరిగినా, చేయి విరిగినా, పాము కరిచినా, తేలు కరిచినా, పురుగు కరిచినా ఏదైనా సరే పసరుతో నయం చేసుకున్న పరిస్థితులు, అనుభవాలు ఉన్నాయి. అన్ని రకాల ఔషధ లక్షణాలున్న వృక్షాలను మనం మానేసి ఏదో మామూలుగా నాగరికత పేరు మీద ప్రపంచం వేరేవైపు పోతున్నప్పుడు మనం ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలంటే దేవుడు ప్రసాదించిన నిండు నూరేళ్లు జీవుడు ఉండాలంటే దానికి ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన గాలి ఉండాలని ముఖ్యమంత్రి గారు సుధీర్ఘమైన ఆలోచనతో ఈ హరితహార విప్లవం ఇంకా ముందుకు సాగి రేపటి తరాలకు ఉపయోగపడాలని కోరుకుంటున్నాను.

అదే రకంగా పాఠశాల విద్యార్థులందరూ వారు క్యారీ చేస్తున్న వాటర్ బాటిల్‌తో ఒక్కొక్క చెట్టును దత్తత తీసుకొని నీరుపోసి, ఎరువేసి పెంచి పెద్ద చేస్తే వాళ్లు ఏ రకంగానైతే ప్రయోజకులవుతున్నారో ఆ తరువాత వారి జీవిత కాలంలో నువ్వు ఏం సాధించావంటే నా చిన్నప్పుడు అంటే విద్యార్థి దశలోనే నా గ్రామంలోని పాఠశాలలో ఒక చెట్టును దత్తత తీసుకొని పెంచడం మూలంగా ఇవ్వాళ ఒక వటవృక్షంగా తీర్చిదిద్దడంతోబాటు పది మందికి నీడనిస్తున్నాను, పది మందికి కాయలిస్తున్నాను, పది మందికి పండ్లనిస్తున్నాను, పది మందికి కొమ్మలిస్తున్నానని చెప్పుకునే ఒక సంతృప్తికరమైన వాతావరణం విద్యార్థులకు కూడా దక్కుతుంది. కాబట్టి భవిష్యత్తులో పాఠశాల విద్యార్థులందరికీ సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రజాప్రతినిధులను ఏ రకంగానైతే బాధ్యతగా గుర్తించి తప్పకుండా ఈ హరితహారాన్ని కాపాడటానికి నిధులు కేటాయించడంతోబాటు బాధ్యులను చేశారో అదే రకంగా తీసుకొని వటవృక్షాలుగా తీర్చిదిద్దడానికి చిరస్థాయిగా జీవితంలో నువ్వు ఏం సాధించావంటే ఏదో సాధించినదానికంటే పది మందికి నీడనిచ్చే ఆ చెట్టును నేను నాటాను, అది నా కృషిఅని తృప్తిగా మాట్లాడుకునే అవకాశం రేపటి భావితరాలకు ఉంటుంది. కాబట్టి అటువంటి హరితహార విప్లవాన్ని ఇంకా బాధ్యతగా ముందుకు తీసుకెళ్లి సస్యశ్యామలమైన ఈ తెలంగాణ ఈరోజు ఆవిష్కరించిందంటే అదొక బృహత్తరమైన ప్రణాళిక అని చెప్పి రేపటి తరాలతోబాటు ఇంకా ముందు తరాలు కూడా చెప్పుకునే విధంగా శాశ్వతంగా మిగిలిపోయే విధంగా అశోకుడు తరువాత మరో అశోకుడు లాంటి చంద్రశేఖర్‌రావు గారు తీసుకున్న ఈ హరితహార విప్లవం యుగయుగాలకు చిరస్థాయిగా మిగిలిపోవాలని కోరుకుంటూ, జీవిత కాలం అన్ని రకాల ఆరోగ్య ప్రదాయిని అయిన చెట్టును కూడా మనం మనిషిని ఏరకంగానైతే కాపాడుకుంటున్నామో చెట్టును కూడా ఆ రకంగా కాపాడుకోవాలని అందరికీ విన్నవించుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ ఎం.రఘునందన్ రావు (దుబ్బాక):- అధ్యక్షా, హరితహారంపై జరుగుతున్న చర్చలో నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎకలాజికల్ ఇంబ్యాలెన్స్ జరగకుండా భావితరాలను కాపాడేందుకు ఈ హరితహారం ఉపయోగపడుతుందని, ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. నా జీవిత కాలంలో 1990 నుంచి ఆసియా ఖండంలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడైన పటాన్‌చెరువు ప్రాంతంలో నివసిస్తున్నాను. కాలుష్యం అంటే ఏమిటి, కాలుష్యం వల్ల కలిగే దుష్పరిణామేమిటి అనేది ప్రత్యక్షంగా అనుభవించి సుప్రీం కోర్టు వరకు వెళ్లి అనేక న్యాయపోరాటాలు చేసి ప్రకృతిని కాపాడాలని చేసిన అనేక పోరాటాలలో భాగస్వామినైన నేను మొక్కలు నాటే కార్యక్రమాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ భావి తరాలకు మంచి గాలిని, మంచి నీటిని అందించాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను పుట్టినటువంటి పటాన్‌చెరువులో చాలా సందర్భాలలో మేం ఉద్యమాలు చేశాము. గ్రామీణ ప్రాంతాలలోని రైతులు అక్కడున్నటువంటి మహిళలు పడుతున్న అవస్థలను చూసినప్పుడు వందేమాతర గీతం యొక్క అర్థమే మారిపోయిందని పలు సందర్భాలలో

బాధపడ్డాము. అనేక మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తులు కూడా పటాన్‌చెరువు ప్రాంతానికి వచ్చినప్పుడు అందులో జస్టిస్ జీవన్‌రెడ్డి గారు ఒక మాట అన్నారు. ఇది మరో చర్నోబిల్‌లాగ మారుతున్నది, పర్యావరణం చాలా ఇబ్బందిగా మారుతున్నది. అభివృద్ధి పేరిట వచ్చిన ఈ పరిశ్రమలు పర్యావరణాన్ని, ప్రకృతిని బాగా ఇబ్బంది పెడుతున్నాయని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా పూర్వ మెదక్ జిల్లాకు సంబంధించిన వారే. వారు మంత్రిగా ఉన్న సందర్భంలో కూడా అనేక సందర్భాలలో పటాన్‌చెరువుకు రావడం జరిగింది. అయితే జరుగుతున్న ప్రకృతి విధ్వంసాన్ని ఊహించి భావితరాలను కాపాడటానికి ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఉపయోగపడాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటూ మేం కూడా అనేక సందర్భాలలో అనేక కార్యక్రమాలలో ప్రభుత్వపరంగా, ప్రభుత్వేతరంగా జరుగుతున్నటువంటి కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ వందేమాతర గీతంలో ఉన్నటువంటి మూడు అక్షరాలు మా పటాన్‌చెరువులో మారిపోయాయని చాలా మందిమి బాధపడ్డాము. "సుజలాం, సుఫలాం మలయజ సీతలాం" అనే మూడు అక్షరాలు దాదాపు తెలంగాణలోనే కాదు దేశంలోని అనేక ప్రాంతాలలో ఉన్నది. మనం మంచినీళ్లు తాగాలంటే బాటిల్ గురించి పరుగెత్తాల్సిన పరిస్థితి వచ్చింది.

పటాన్‌చెరువులో నక్కవాగు అని ఉండేది. మేం మొదట్లో పటాన్‌చెరువుకు వెళ్లినప్పుడు ఆ వాగు దగ్గర ఉండే చెలిమల నుంచి నీళ్లు తాగే పరిస్థితి నుంచి పిల్లలను పాఠశాలలకు పంపిస్తే తప్పనిసరిగా నీళ్ల బాటిల్ కొనివ్వాల్సిన పరిస్థితి వచ్చింది. నాకంటే ముందు మాట్లాడిన గౌరవ శాసనసభ్యులందరు కూడా అదే ఆవేదన వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో నీళ్లతోబాటు ఆక్సీజన్ సిలిండర్లు పట్టుకెళ్లే దుస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరం బాధ్యతగా ఈ మొక్కలు పెంచే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటూ నాతరపున ఒకటి, రెండు సూచనలు చేస్తాను.

ఇందాక ఆవేదన వ్యక్తం చేసినట్లు అటవీ ప్రాంతాలలో పోడు భూములు ఉన్నచోట ఎక్కడైతే రైతులు పూర్తిగా "జల్ జంగల్ జమీన్" మీదనే ఆధారపడి నివసిస్తున్నటువంటి ప్రాంతాలలో మామూలుగా సాదా సీదా మొక్కలు పెట్టకుండా అక్కడ సుగంధ ద్రవ్యాలకు సంబంధించిన మొక్కలు, పొగాకు, తేయాకు వంటి ప్లాంటేషన్‌లు పెట్టాలి. ఎందుకంటే వారు అదే భూమి మీద ఆధారపడి బ్రతుకుతున్నందున అక్కడ జరుగుతున్న ప్లాంటేషన్‌కు సంబంధించి వారు బ్రతికినంత కాలం ఆ భూమి వారికి ఆదాయాన్నిచ్చే రీతిలో పండ్లు, ఫలాలు, సుగంధ ద్రవ్యాలను ఇచ్చే మొక్కలను నాటాలి. ఎందుకంటే సదరు ప్రాంతాలలో గిరిజనులు ఎక్కువగా సాగు చేసుకుంటారు. కాబట్టి ఇలాంటి ప్రాంతాలలో ఇలాంటి మొక్కలను ప్రోత్సహించే విధంగా అటవీ శాఖామాత్యులు మరియు ముఖ్యమంత్రి వర్యులు ఆ దిశగా ఆలోచిస్తే బాగుంటుందనేది నా విజ్ఞప్తి.

అదే రకంగా పాఠశాలలు, కళాశాలలు, మోడల్ స్కూల్స్‌కు సంబంధించి ఎక్కడైతే ఎకరాలకొద్ది విస్తీర్ణం ఉండి కాంపౌండ్ వాల్ ఉండి మండల కేంద్రాలలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పాఠశాలలు, మోడల్ స్కూల్స్‌లో కూడా ఆయా పాఠశాలలకు వచ్చే విద్యార్థినీ, విద్యార్థులకు వీలైనంత వరకు కూరగాయలతోబాటు పండ్లకు సంబంధించిన మొక్కలనిచ్చి వాటిని పెంపుదల చేసేటట్లు చేయాలి. ఇందాక గౌరవ సభ్యులు ప్రస్తావించినట్లుగా అశోకుడి కాలంలో నాటించిన చెట్ల మాదిరిగా భావి తరాలకు మంచి పండ్లనిచ్చి ఆ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పండ్లను అందించే రీతిలో అవి ఉపయోగపడే విధంగా చూడాలని కోరుతూ, కేంద్ర ప్రభుత్వం "కంపా" కింద ఇప్పటివరకు అడవుల పెంపుదల కోసం రూ.4వేలా 573 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం వాటిని అధికారికంగా ఖర్చు పెట్టి దాదాపు 203 కోట్ల మొక్కలను నాటినట్లు అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. నాటిన మొక్కల సంఖ్య చెబుతున్న ప్రభుత్వం దయుంచి నాటిన మొక్కల్లోంచి ఎన్ని మొక్కలను సర్వైవ్ చేయగలిగామనే విషయం తెలియజేస్తే బాగుంటుంది.

గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ చేస్తామని చెప్పారు. ఏ పంచాయతీ పరిధిలోనైనా, ఏ ఆవాసం పరిధిలోనైనా నాటిన మొక్కల్లో 85 శాతం మొక్కల కంటే తక్కువ బ్రతికితే అంటే 85 శాతం మొక్కలు లేనట్లైతే ఆ సంబంధిత పంచాయతీ సెక్రటరీకి లేదంటే సర్పంచిని బాధ్యుడిని చేసి వారి మీద చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఆ రకంగా నాటిన మొక్కలు 203 కోట్ల మొక్కలని చెప్పి గణాంకాలు సూచిస్తున్నాయి. ఇందులో బతికిన మొక్కలెన్ని, అందులో నష్టపోయిన మొక్కలేమైనా ఉంటే వాటిని తిరిగి కాంపెన్సేట్ చెయ్యడానికి మనం తీసుకుంటున్న చర్యలేమిటో చెప్పాలని మీద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

దేశ యావరేజ్ 21.5 శాతముంటే మన రాష్ట్రం 24 శాతం మొక్కలతో ఉన్నది. కానీ భారతదేశంలో ఉన్నటువంటి ఫారెస్ట్ డిపార్ట్మెంటు, ఎన్విరాన్మెంటల్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం ఈ ఫారెస్ట్ డివిజన్స్ అన్నీ మనుషులు మంచి గాలి దొరికి పరిశుభ్రమైన వాతావరణంలో జీవించాలంటే అటవీ ప్రాంతాన్ని 33 శాతానికి పెంచాలని భారత ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నది. అదే రకంగా నిధుల కేటాయింపులు కూడా చేస్తున్నది. "కాంపా" కింద తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు 3వేలా 110 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంత అభివృద్ధి కోసం కేటాయించినట్లు భారత ప్రభుత్వం ఇచ్చిన గణాంకాలు తెలియజేస్తున్నాయి. వీటితోబాటు రాష్ట్రప్రభుత్వం కొంత మంది దాతలను కూడా ఈ హరితహారం కార్యక్రమంలో భాగస్వాములను చేసి హరితహారంలో మొక్కలు నాటడానికి చేయూతనందించమని కోరితే కొంత మంది దాతలు ముందుకొచ్చి మొక్కలు నాటే కార్యక్రమానికి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 26.76 కోట్ల రూపాయలు వచ్చినట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. దీనిని మరింత విస్తృతంగా ప్రచారంలోకి తీసుకొచ్చి భవిష్యత్తు మొత్తం గాలి కోసం, నీళ్ల కోసం జరిగే పోరాటాలే ఉంటాయి కాబట్టి విధిగా ప్రకృతి పర్యావరణ ప్రేమికులందరిని దీంట్లో ఇన్వాల్వ్ చేయాలి. గతంలో బెంగళూరులో ఉన్న చట్టం ప్రకారంగా మన HMDA పరిధిలో కట్టే ప్రతి ఇంట్లో ఆరు మొక్కలు విధిగా నాటి పరిరక్షించాలనే నిబంధన పెట్టాలి.

1.50 మ. అధ్యక్షా, ఈమధ్య ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ గచ్చిబౌలి ప్రాంతాల్లో చూసినట్లయితే అన్ని ఆకాశ హర్మ్యాలు వస్తున్నాయి. అక్కడ భవనాలు పెరుగుతున్నాయి గానీ, మొక్కలు మాత్రం కనిపించడం లేదు. కాబట్టి, అక్కడ హెచ్ఎండిఏ అధికారులు నూటికి నూరు శాతం మొక్కలు నాటించాలి. ఒక్కో ప్రాంతంలో మూడువేలు, నాలుగు వేలుగా టౌన్షిప్ అపార్ట్మెంట్స్ లాగా వస్తున్నాయి. వారందరికి అందాల్సిన ఆక్సిజన్ ఎక్కడినుండి అందాలి, వారు పెంచాల్సినంత మొక్కలు పెంచకపోతే వారిమీద ఏరకంగా చర్యలు తీసుకోవాలనే విషయంలో కూడా చట్టాన్ని మరింతగా కఠినంగా అమలుచేయాలని కోరుతున్నాను. హరితహారాన్ని ఇంప్లిమెంట్ చేసేటువంటి అధికారులు కంపా నిధుల విషయంలో గానీ, హెచ్ఎండిఏ నిబంధనల విషయంలో గాని గట్టిగా పనిచేయాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి శాసనసభ్యులుగా మమ్మల్ని ఏ సంస్థ ఎక్కడికి ఆహ్వానించినా గానీ ఇతోధికంగా సహాయం చేస్తామని తెలియజేస్తున్నాను. పర్యావరణ ఇబ్బందులు తెలిసినవాడిగా సామాన్య శాస్త్ర ఉపాధ్యాయునిగా, డార్వినిజాన్ని పిల్లలకి బోధించిన వ్యక్తిగా "Struggle for existence and survival of the fittest" మంచి వాతావరణం లేకపోతే పిల్లలు బ్రతకడం కష్టం అవుతుంది. కాబట్టి, పర్యావరణ ప్రేమికులందరు కూడా హరితహారం కార్యక్రమాన్ని ప్రోత్సహించాలని కోరుతున్నాను. ఎక్కడైనా దీంట్లో లోటుపాట్లు ఉంటే, నిధుల దుర్వినియోగం జరుగుతున్నట్లు అయితే, మొక్కలు నాటకున్నా నాటినట్లు చూపించిన గణాంకాల్ని రాష్ట్ర ప్రభుత్వానికి సబ్మిట్ చేస్తున్నట్లయితే వారందరిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ఇప్పుడున్నటువంటి 24 శాతం అటవీ భూముల్ని 33 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలుసు, పూర్వ మెదక్ జిల్లాలో చేగుంట, నార్సింగి, మాసాయిపేట ప్రాంతాల్లో దాదాపు కొన్ని దశాబ్దాలుగా రైతులు కొన్ని గ్రామాల్లో అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉన్నటువంటి భూమిలో వ్యవసాయం చేస్తున్నారు. ఆ భూములకు పట్టాలు రాక రైతులు అనేకరకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటవీ అధికారులు మనకు ఒక ఎకరం ఇస్తే మనం రెండు ఎకరాల్లో అటవీ అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సి వస్తుంది. పూర్వ మెదక్ జిల్లాలోని చేగుంట, నార్సింగి, మాసాయిపేట ప్రాంతాల్లో ఉన్నటువంటి అటవీ భూముల్సి సాగు చేసుకుంటున్న రైతన్నలకు పట్టాలిస్తూ దానికి ప్రత్యామ్నాయంగా రెట్టింపు భూమిని అటవీ శాఖకు అప్పగించాలని కోరుతున్నాను. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మా స్వంత జిల్లాకు చెందినవారు కాబట్టి, ఆ రైతన్నలకు పట్టాలు ఇచ్చి, దాదాపుగా మూడు, నాలుగు దశాబ్దాలుగా సాగుతున్న ఆ రైతన్నల పోరాటానికి ఫుల్‌స్టాఫ్ పెట్టాలని తెలియజేస్తున్నాను. హరితహారం కార్యక్రమంలో పాలుపంచుకునేటువంటి చర్చలో భాగస్వామ్యం అయ్యేటువంటి అవకాశం ఇచ్చినటువంటి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. జై హింద్, జై భారత్.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్):– అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమంపై లఘు చర్చలో పాల్గొన్నటువంటి గౌరవ శాసనసభ్యులు శ్రీ గువ్వల బాలరాజు, శ్రీ పాషా ఖాద్రీ, శ్రీమతి అనసూయ, శ్రీ బి.మల్లయ్య యాదవ్, శ్రీ ఎం.రఘునందన్ రావు గారులు మాట్లాడుతూ వారి వారి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. హరితహారం కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామ, గ్రామాన తిరిగిన సందర్భంలో వారికి వచ్చిన స్పూర్తితో ఒక విధాన రూపకల్పన చేయడం జరిగింది. వారి ఆలోచనలతో ఉద్భవించినటువంటి మరో మానస పుత్రికే ఈ తెలంగాణ హరితహారం కార్యక్రమం. 230కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యంతో 3 జూలై, 2015న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం అంచెలంచెలుగా 239 కోట్లను అధిగమించి తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే ప్రతి ఒక్కరు ప్రశంసించే విధంగా పేరొందుతోంది. గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లు కొని ఇచ్చిన తరువాత గ్రామాల్లో పచ్చదనం మరింత కనిపిస్తోంది. పరిశుభ్రత, పచ్చదనంలో భాగంగా పట్టణాలు, గ్రామాలు ఎక్కడ చూసినా, విదేశాలనుండి మిత్రులు, బంధువులు ఎవరైనా ఏ గ్రామానికైనా వస్తే ఈ తెలంగాణలో ఇంత పెద్దఎత్తున గ్రీనరీ కార్యక్రమం జరుగుతుందా అని ఆశ్చర్యపోయే పరిస్థితి ఉంది. అటవీ శాఖ మంత్రిగా రాష్ట్రంలోని ఏ గ్రామానికి వెళ్లినా కూడా గ్రామాలన్ని పచ్చగా కనబడుతున్నాయి.

అదేవిధంగా అటవీ ప్రాంతాలను కూడా 24 శాతం నుండి 33 శాతానికి తీసుకుని వెళ్లే విషయంలో ఇప్పటికే అటవీ అధికారులు పూర్తిగా ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటివరకు వచ్చిన సర్వే రిపోర్ట్ ప్రకారం 3.67 శాతం అటవీ విస్తీర్ణం విస్తరించడం జరిగింది. ఇదే ప్రకారం ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోతే 33 శాతం అటవీ విస్తీర్ణానికి చేరే అవకాశం ఉంటుంది. 33 శాతం అటవి విస్తరిస్తే సమతుల్య వాతావరణం ఉంటుంది. దానివల్ల సకాలంలో వర్షాలు పడడం, ఎండల ఉధృతి తగ్గడం జరుగుతుంది. కరోన వైరస్ వచ్చినప్పుడు పట్టణాల్లో ఉన్నటువంటి వారంతా గ్రామాల వైపు చూసిన వైనం మనం చూశాం. దాంతో చెట్లు పెంచాలన్న ఆలోచన కూడా ప్రతి ఒక్కరిలో రావడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికే రూ.6,555కోట్లు ఈ హరితహారం కార్యక్రమంపై ఖర్చు పెట్టడం జరిగింది. బ్లాక్ ప్లాంటేషన్ గానీ, అర్బన్ పార్కులు గానీ తీసుకొని లంగ్‌స్పేస్ కల్పించడానికి ప్రయత్నం జరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఎక్కడైతే ఫెన్సింగ్ పెట్టి పార్కులను అప్పజెబుతున్నామో అక్కడ లోకల్‌గా ఉన్నటువంటి వారంతా ఒక కమిటీగా రూపొంది అందులో ఒక్క చెట్టు కూడా నరికి వేయకుండా వాటిని బ్రహ్మాండంగా కాపాడుకోవడం జరుగుతోంది. కాబట్టే ఈ అర్బన్ పార్కులు లంగ్‌స్పేస్ ప్రతి

ఒక్క పట్టణంలో ప్రారంభించడం జరుగుతోంది. అందులో భాగంగా ఇప్పటికే దాదాపు 53 పూర్తి చేయడం జరిగింది. మిగతా వాటి పనులు కూడా జరుగుతున్నాయి. కాబట్టి, భవిష్యత్తులో అవి కూడా పూర్తి చేసే అవకాశం ఉంది. అదేవిధంగా కొన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు జరిగే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి గారి స్ఫూర్తితో ఎంపి, జోగినపల్లి సంతోష్ కుమార్ గారు కూడా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఎందరో సెలబ్రిటీలను ఈ కార్యక్రమంలో భాగం చేసి వారియొక్క జన్మదిన సందర్భంగా గానీ, ఇతరత్రా జ్ఞాపకం ఉండేటువంటి గొప్ప రోజుల్లో గానీ మొక్కలు నాటే ప్రచారం చేయడం జరుగుతోంది.

ఈవిధంగా విద్యార్థుల నుండి మొదలుపెడితే ఉన్నత స్థాయి వరకు ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా మొక్కలు పెంచి ఇంకా ప్రకృతిని కాపాడుకోవడానికి మనందరం కూడా ప్రయాణం చేయాలని చెప్పి మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. శ్రీ పాషా ఖాద్రీ ప్రస్తావించిన అంశాల్లో భాగంగా కొన్ని చెట్లు విద్యుత్ తీగలకు తగులుతున్నాయని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారు పెరుగుతున్న మొక్కల్ని నరికి వేస్తున్నారని అన్నారు. ఎక్కడైతే విద్యుత్ తీగలు ఉంటాయో, అక్కడ అటవీ శాఖ అధికారుల సలహాతో విద్యుత్ తీగలు ఉన్న ప్రాంతాల్లో తక్కువగా పెరిగే మొక్కలను నాటుకొని విద్యుత్ తీగలు లేనటువంటి ప్రాంతాల్లో ఏపుగా పెరిగేటువంటి మొక్కల్ని నాటుకుంటే బాగుంటుంది. ఇలాంటి అంశాల్లో మా అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలివ్వడం జరిగింది. ఈ ఆరు విడుతల కార్యక్రమంలో భాగంగా అడవులతోపాటు, గ్రామాలు, పట్టణాలు హరితహారం కార్యక్రమం ఏవిధంగా అభివృద్ధి చెందిందో కొన్ని ఫొటోగ్రాఫ్స్‌ని ఇక్కడ చూపించడం జరుగుతుంది.

(హరితహారం కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చెందిన కొన్ని ప్రాంతాల ఫొటోగ్రాఫ్స్‌ని సభలో చూపించి సభాపతి గారికి పంపించడం జరిగింది)

ఇంత అడవులు ఏవిధంగా అభివృద్ధి చెందాయని అందరూ ఆశ్చర్యపోతున్నారు. నర్సాపూర్ అర్బన్ అటవీ ప్రాంతం, అలాగే నిర్మల్ అటవీ ప్రాంతం, అలాగే గజ్వేల్‌లో కూడా హరితహారంలో భాగంగా చెట్ల పెంపకం ఫోటో ఇది. కెసిఆర్ ఎకో పార్క్ మహబూబ్‌నగర్, సంగాపూర్ అర్బన్ అటవీ పార్క్, గజ్వేల్ సిద్దిపేటలో కూడా బ్రహ్మాండంగా ఉంది. రాజీవ్ రహదారి రోడ్డు చూసినట్లయితే మంచి పూల మొక్కలతోని బ్రహ్మాండంగా చూసేవారికి కూడా ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. అదేవిధంగా హైదరాబాద్ దగ్గర ఉన్నటువంటి కండ్లకోయలో ఆక్సిజన్ పార్క్ ఉంది. కరోన సమయంలో కొన్ని రోజులు పార్క్ మూసివేసి ఉంది. కానీ, దానిని ఈమధ్యనే ఓపెన్ చేయడం జరిగింది. ఆ పార్కుని ఇప్పుడు అందరూ బ్రహ్మాండంగా సందర్శిస్తున్నారు. అలాగే నిర్మల్ జిల్లాలోని తానూరి మండలంలోని ఉమ్రికె గ్రామంలో ప్రకృతి వనం ఉంది. ఇప్పుడు ఏదైతే గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారో ఇచ్చోడ మండలంలో కూడా బ్రహ్మాండంగా ఈ కార్యక్రమం జరుగుతోంది. నిర్మల్ జిల్లాలోని సించోరి గ్రామంలో గాంధారి వనం ఉంది. ఇలా ఇవన్నీ కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో, వారియొక్క చేతుల మీదుగా ఇంకా బాగా అభివృద్ధి చేయాలనే తపనతో వారు ఉన్నారు. కాబట్టి, ఈ హరితహారం కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయడానికి అందరి సహకారం అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

2.00 మ.

శ్రీ కె. చంద్రశేఖర రావు (గజ్వేల్):– అధ్యక్షా, మంత్రిగారు, నాయకులు కొన్ని విషయాలు చెప్పారు. నాది ఒక అప్పీలు ఉంది. మనదేశంలో అత్యంత నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన రంగం అటవీ రంగం. తీవ్రంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం, టెంపరేచర్లు విపరీతంగా పెరిగిపోవడం, వర్షాలు కూడా తగ్గిపోవడం. మన రాష్ట్రంలో గతంలో భయంకరమైన కరువులు రావడం లాంటి అనేక రకాల ఇబ్బందులు జరిగినాయి. దీనిని మానిటర్ చేయడానికి అంతర్జాతీయ స్థాయిలో యు.ఎన్.ఒ లెవల్లో, స్ట్రాటజిక్ డెవలప్‌మెంట్ ప్లాన్ చూసే సంస్థలు అందరూ ఈ విషయాలను పరిశీలిస్తూ ఉంటారు. ఈ పర్యావరణ వాతావరణ సమతుల్యానికి సంబంధించి గ్లోబల్ వార్మింగ్

భూమి చుట్టూ ఉండే వాతావరణ వలయం మరియు పర్యావరణ వలయం కూడా వేడెక్కి రాబోయే కాలంలో జరగబోయేటువంటి విపరీత పరిణామాలను కూడా శాస్త్రవేత్తలు ఇతర విశ్లేషకులు ఎప్పటికప్పుడు యావత్ ప్రపంచానికి హెచ్చరికలు చేస్తూ ఉన్నారు. ఆ భవిష్యత్తు ప్రమాదం రాకుండా భవిష్యత్తు తరాలకు నష్టం జరగకుండ ఉండటానికి అవసరమైన చర్యల విషయంలో కూడా వారు తగు సూచనలు చేస్తూ ఉన్నారు. ఈ స్ట్రాటజిక్ డెవలప్‌మెంట్ గోల్స్‌లో ఈ పర్యావరణ సమతుల్యం, పచ్చదనాన్ని పెంచడం, కాలుష్యాన్ని, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం వగైరా చర్యలు సూచిస్తున్నారు. దానిలోనే భాగంగా అంతర్జాతీయ సంస్థలు రూపొందించినటువంటి స్టాటిస్టిక్స్ ఉంటాయి అధ్యక్షా. ఆ స్టాటిస్టిక్స్‌లో ఒక మనిషికి తలసరి ఎన్ని చెట్లు ఉన్నాయి అని లెక్కలు ఉంటాయి. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి గారు ఆ మధ్య న్యూజీలాండ్ వెళ్ళి వచ్చారు. మేము ఈ చర్చ చేసే సందర్భంలో వారు చెప్పారు. న్యూజీలాండ్‌లో ఒక పార్టీ పేరే 'గ్రీన్‌పార్టీ' అని నిరంజన్ రెడ్డిగారు చెప్పారు. ఆ పార్టీలోని ఎం.పిలు ఎప్పుడూ గెలుస్తూనే ఉంటారు. ఈ గ్రీనరీ ప్రమోషన్ మీదనే ఆ పార్టీ మొత్తం కేంద్రీకృతమై ఉంటుంది. ఆ పార్టీని పెద్ద సంఖ్యలో ప్రజలు ఆదరిస్తూ ఉంటారు. అక్కడ ఆ పార్టీ సృష్టించినటువంటి అవేర్‌నెస్ వల్ల ఆ దేశం వన్ ఆఫ్ ద బెస్ట్ పర్యావరణ వాతావరణం పరిస్థితులు ఉన్న దేశంగా పేరుప్రతిష్టలు కూడా పొందుతూ ఉంది. ఈ అంతర్జాతీయ సంస్థలు సేకరించిన లెక్కల ప్రకారంగా చెట్లను కూడా పర్ క్యాపిటా పాపులేషన్‌గా చూపించారు. ఇందులో కొన్ని హైలెట్లు ఏమిటంటే అందరికన్నా ఎక్కువగా పర్ క్యాపిటా చెట్లు ఉన్న దేశంగా కెనడా దేశం ఉంది. కెనడా దేశంలో ఒక వ్యక్తికి 10163 చెట్లు ఉన్నాయి. వాళ్ళ పాపులేషన్‌కు వాళ్ళ దేశంలో ఉన్న మొక్కలకు ఉన్న లెక్క అది. గ్రీన్‌ల్యాండ్ దేశంలో ఒక వ్యక్తికి 4964 చెట్లు, ఆస్ట్రేలియాలో ఒక వ్యక్తికి 3266 చెట్లు, ఆ తరువాత అమెరికాలో ఒక వ్యక్తికి 699 చెట్లు, ఫ్రాన్స్ దేశంలో ఒక వ్యక్తికి 203 చెట్లు, ఇథియోపియా దేశంలో ఒక వ్యక్తికి 143 చెట్లు, చైనాలో ఒక వ్యక్తికి 130 చెట్లు యూకెలో ఒక వ్యక్తికి 47 చెట్లు ఉన్నాయి. మన భారతదేశంలో చూసినట్లయితే ఒక వ్యక్తికి 28 చెట్లు మాత్రమే ఉన్నాయి. సువిశాలమైనటువంటి కోట్లాది ఎకరాల అటవీ భూములు ఉన్నప్పటికీ వాటిని ధ్వంసం చేయడం వల్ల విచక్షణారహితంగా జరిగినటువంటి విధ్వంసం వల్ల ఈ భయంకరమైన పరిణామాలు సంభవించినాయి. దేశం మొత్తం కూడా ఈ విషయాన్ని గ్రహించవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా తీవ్రంగా తీసుకోవలసిన అవసరం ఉంది. నేను ఇప్పుడు ఉన్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి ఒక వంద పిటీషన్లు ఇచ్చి ఉంటాను. మీరు చేయకపోతే ఎట్లా సార్ అని ఒకసారి కొంచెం పంచాయతీ కూడా పెట్టుకున్నాను. దీనిని ఒక ప్రజా ఉద్యమంగా మార్చి మీరే దీనికి నాయకత్వం వహించాలి అని కూడా నేను అప్పీలు చేశాను. ఆ స్థాయిలో ఇది జరగాల్సిన అక్కర ఉంది. మన దేశంలో ఇంతకంటే ఘోరమైన పరిస్థితులు వస్తే బాగుండదు అని కూడా చెప్పడం జరిగింది. అధ్యక్షా జి.డి.పి, జి.ఎస్.డి.పిలు పెంచినా లేదా వ్యక్తులు తమ తమ ఆస్తులు పెంచినా, పిల్లలకు వందల వేల కోట్ల రూపాయల ఆస్తులు ఇచ్చినా జీవించలేని పరిస్థితులు ఉన్న వాతావరణాన్ని ఇస్తే మాత్రం దానికన్నా మించిన శాపం ఇంకొకటి ఉండదు. ప్రతి ఒక్కరూ కూడా గ్రహించవలసిన విషయం ఇది. కాబట్టి దీనిలో ఉన్నటువంటి ప్రాధాన్యతను గుర్తించకపోవడం మూలాన గతంలో చాలా విధ్వంసం జరిగింది. దేశ వ్యాప్తంగా జరిగింది, మన రాష్ట్రంలో కూడా జరిగింది. దాని పునరుద్ధరణ కోసం కొంత ప్రయత్నం చేద్దామని అనేక విషయాలు చర్చ చేయడం జరిగింది. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక మూడవ రోజే ఇదే సబ్జెక్టు తీసుకుని పరిశీలించి దీనిని సంబంధించిన మేధావులతోని, అటవీ శాఖ అధికారులతోని చర్చలు జరపడమే కాకుండా దీని ప్రాధాన్యతను గుర్తించి సిఎంవో కార్యాలయంలో ప్రప్రథమంగా ఇద్దరు ఐ.ఎఫ్.ఎస్ ఆఫీసర్లను ఒకరు భూపాల్ రెడ్డిగారు, చాలా సీనియర్ రిటైర్ట్ ఐ.ఎఫ్.ఎస్ అధికారి. ఆయన పాత మెదక్ జిల్లా వాసి. అలాగే సర్వీసులో

ఉన్న ఇంకొక అధికారి శ్రీమతి ప్రియాంక వర్గీస్ గారిని, ఇద్దరినీ కూడా సెక్రటరీలుగా పెట్టుకుని వారి ద్వారా ఎప్పటికప్పుడు ఈ ఇన్ఫర్మేషన్ తీసుకుంటూ ప్రయత్నం చేస్తూ ఉన్నాను. దీనిలో ప్రపంచ వ్యాప్తంగా రకరకాల ప్రయత్నాలు, పరిస్థితులు కనిపిస్తాయి. పచ్చదనం తగ్గిపోవడం, పరిస్థితులు మారిపోవడం, వాతావరణ పరిస్థితులు ప్రతికూలించడం దాని పునరుద్ధరణ కోసం జరిగే ప్రయత్నాలు ఒకవైపు ఉంటాయి. అనేక రకాల ప్రకృతి వైపరీత్యాలను తట్టుకోవడానికి కూడా చెట్లను ఆశ్రయించి చెట్లను నాటడం అనే పద్ధతులు కూడా ప్రపంచవ్యాప్తంగా అవలంభించ బడ్డాయి. 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ చైనా' అని మనం నెట్‌లో కొడితే వస్తుంది అధ్యక్షా. వాళ్ళు ఏమి చేశారో, ఏమి చేస్తున్నారో అని మొత్తం వచ్చేస్తుంది. 1978 సంవత్సరం నుంచి 2050 సంవత్సరం వరకు అంత దూరదృష్టితో ఒక కార్యక్రమం పెట్టుకుని 'గోబీ' అనేటు వంటి ఎడారి వారి దేశంలో విస్తరించి ప్రతి సంవత్సరం కొన్ని లక్షల ఎకరాలు ఇసుక మేటలు పెట్టి వ్యవసాయానికి ఆ నేల నిరుపయోగంగా మారి ప్రజాజీవితానికి ఆటంకంగా మారుతుంటే దానిని అడ్డుకోవడానికి జరిగినటువంటి ఒక బృహత్ ప్రయత్నం, ప్రపంచం మొత్తం హర్షించదగ్గ ప్రయత్నం ఈ 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ చైనా'. 5000 కిలోమీటర్లు పొడుగు వుండి కోట్లాది మొక్కలు నాటేటువంటి ఒక ప్రయత్నం జరుగుతూ ఉంది. అది మనకు ఆదర్శప్రాయం. దాని తరువాత రెండవ పెద్ద ప్రయత్నం బ్రెజిల్ దేశంలో జరిగింది. అక్కడ అమెజాన్ అడవులు, దానిని పరిరక్షించుకోవడం అందులో వర్షం ద్వారా వచ్చే ఇబ్బందులను అధిగమించడం కోసం వాళ్ళు కూడా ఒక చొరవ తీసుకున్నారు. యు.ఎన్.ఒ వారు ఇవన్నీ పరిశీలించిన తరువాత మన తెలంగాణ హరితహారం కార్యక్రమాన్ని గుర్తించి మూడవ పెద్ద ప్రయత్నం అని మనకి కితాబు ఇచ్చారు. అది మనందరం సంతోషించదగ్గ విషయం అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా దీనిలో గౌరవ సభ్యులు చెప్పిన రెండు, మూడు విషయాలను కూడా ప్రస్తావన చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుంది. ఇక్కడ ఒక విషయం గౌరవ సభ్యుల దృష్టికి తేవడం నాయొక్క బాధ్యత. కొత్తగా సభలోకి వచ్చిన గౌరవ సభ్యులు కూడా ఉన్నారు కాబట్టి విషయం అందరికీ తెలియజేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉంటుంది. నిధుల విషయం నేను మళ్ళీ ప్రస్తావిస్తాను. అధ్యక్షా ఒక ఇనీషియేటివ్‌ని తీసుకున్నాము. దాంట్లో 2015వ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం వచ్చిన కొత్తలోనే ఒక నిర్దిష్ట మైన కార్యాచరణ ప్రణాళికతో మనం ముందుకు సాగాలి అనే ఆలోచన చేసి రాబోయే సంవత్సరాలలో రెండు రకాలుగా అంటే మల్టీ ప్రాంగ్‌డ్ స్ట్రాటజీ. ఈ సబ్జెక్టు నాకు కూడా అప్పట్లో తెలిసేది కాదు. నిపుణులు చెపుతున్న కొద్దీ అర్థం చేసుకుంటూ ముందుకు పోతూ ఉంటాము. దీని సిస్టం ఏంటంటే అధ్యక్షా మనం సోషల్ ఫారెస్ట్ ఎంత పెట్టినా, ఎంత పెంచినా ఒక 10 నుంచి 20 ఎకరాల అడవికి సమానం కాదు. ఫారెస్టు అంటే దానిలో ఉండే ఎకో సిస్టం, దానిలో ఉండే బయో డైవర్సిటీ దాని ద్వారా సంక్రమించే అనేక రకాల అద్భుతాలు మనకు రావు. మనందరికీ గుర్తు ఉండే ఉంటుంది. చిన్నప్పుడు ఊరినుంచి ఎవరైనా వచ్చి హైదరాబాదులో ఒక 20 రోజులు ఉంటే మనిషి తెల్లగా అయ్యేవారు. వీడికి గండిపేట నీళ్ళు పడ్డాయి అనేవాళ్ళు. ఆ గండిపేట నీళ్ళు మన వికారాబాద్ అనంతగిరి అడవుల్లో ఉండే ఔషధాలు ఆ వనాల ద్వారా ప్రవహించి ఈ రెండు ప్రాజెక్టులల్లో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్‌లోకి వచ్చేవి. అంత శ్రేష్ఠమైన నీళ్ళు మనకి లభించేవి. అంటే వనాలలో ప్రకృతి సిద్ధంగా పెరిగేటువంటి ఔషధాల కుండేటువంటి గొప్ప గుణాలు ఆ విధంగా ఉంటాయి. మనం కూడా చెట్లను ఎట్లా పెట్టాలి, దీనికి అవలంభించాల్సిన పద్ధతి ఏంటి అని ఆలోచించినపుడు మన అదృష్టం కొద్దీ మనకు గతంలో తెలంగాణ వారసత్వంలో సంక్రమించిన ఆస్తి 2 కోట్ల 75 లక్షల ఎకరాలు మన తెలంగాణ భూభాగం. దాదాపు 3100 కిలోమీటర్ల చుట్టుకొలతతోని మన తెలంగాణ ల్యాండ్ మాస్ కొంచెం పెద్దగా ఉండేది. ఆంధ్ర వాళ్ళు పోలవరం కోసమని ఏడు మండలాలను తీసుకున్నారు. ఆ తరువాత మిగిలినటువంటి 1లక్షా12 వేల చదరపు కిలోమీటర్ల పై చిలుకు మనం పరిగణలోనికి తీసుకుంటే, ఈ రోజు తెలంగాణ యొక్క భూ విస్తీర్ణం 2కోట్ల75 లక్షల ఎకరాలు.

2.10 మ. ఈ రెండుకోట్ల డెబ్బై ఐదు లక్షల ఎకరాల భూభాగంలో అరవై ఆరు లక్షల, ఇరవై ఐదు వేల ఎకరాల పై చిలుకు అటవీ భూములు ఉన్నట్లు రికార్డులు ఉన్నాయి. ఒక రకంగా ఇంత పెద్ద అటవీ భూమి ఉండడం మన అదృష్టం. కాని నేడు మొత్తం అడవులు మాయమైపోయాయి. తమరు కూడా అటవీ ప్రాంత వాసే. బాన్సువాడ కావచ్చు, ఎల్లారెడ్డి కావచ్చు, తమ జిల్లా నిజామాబాద్‌లోగాని, బాజిరెడ్డి గోవర్ధన్‌గారి నియోజకవర్గంలో ఉన్న ఇందల్‌వాయి కావచ్చు, సిరికొండ కావచ్చు, అలాగే ఆర్ అండ్ బి మినిస్టర్‌గారి నియోజకవర్గం బీంగల్ కావచ్చు, మరొకటి కావచ్చు, ఎటువంటి అద్భుతమైన అడవులు అధ్యక్షా? ఒకప్పుడు ఇందల్‌వాయి దగ్గర పోలీసులు ఇరవై, ఇరవై వాహనాలు ఆపి, ఒకేసారి పంపించేవారు, దొంగలు దోచుకుంటారని. అంత డెన్స్ ఫారెస్టులు ఉండేవి. అటువంటి ప్రాంతాలు మాయమైపోయాయి. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో మన తెలుగు సినిమాలుగాని, హిందీ సినిమాలు గాని అటవీ దృశ్యాలు కావాలంటే అక్కడికి వెళ్లి, చిత్రీకరణ చేసేవారు. అది కూడా మాయమైపోయింది. ఇట్లా అనేక రకాలుగా మన కళ్లముందే ఈ అడవుల ధ్వంసం జరిగింది. మరి దీనిని ఏ విధంగా పునరుజ్జీవింపచేయాలి? తెలంగాణకు గ్రీనరీ తిరిగి రావాలంటే ఏం చేయాలనేదానికి ఆరోజు నిపుణులు ఇచ్చిన సూచన ఏమిటంటే సోషల్ ఫారెస్ట్రీని గొప్పగా చైతన్యపరుస్తూ, ముందుకు పోతూనే, మనకు రిచ్చెస్ట్ అటవీ ప్రాంతాలు ఉన్నాయి కాబట్టి, అక్కడ ఫారెస్ట్ రెజువనేషన్ కచ్చితంగా చేయాలి. అంటే అడవులను పునరుజ్జీవింపచేయాలి. అది చాలా పెద్ద లాభం చేస్తుందని వాళ్లు మనకు సూచనలు ఇచ్చారు.

ఫారెస్ట్‌లో చెట్ల వేర్లు భూమిలో నిక్షిప్తమయి ఉంటాయి. వాటికి గొప్ప శక్తి ఉండడం వల్ల, చాలా సంవత్సరాలపాటు బతికి ఉంటాయి. ఒక సైంటిఫిక్ పద్ధతిలో దానిని రెజువనైట్ చేయాలి. వాటికి నీళ్లు దొరకడానికి కొన్ని టెక్నిక్స్ పాటించాలి. ఆ విధంగా వాటర్ పెడ్డింగ్ చేసినట్లయితే, ఆ రూట్ స్టాక్స్ ద్వారా తిరిగి అడవులను పునరుజ్జీవింపచేయవచ్చు. వాటన్నిటిని కూడా పరిగణనలోకి తీసుకుని, మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని సంకల్పం చేసి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము. గతంలో ఇది నిర్లక్ష్యం చేయబడింది. నేను ఇది విమర్శకు చెప్పడం లేదు. ఒక ఉదాహరణ చెప్పుకుంటే తమాషాగా అనిపిస్తుంది. నేను 1987లో సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సిద్దిపేట పట్టణంలో పదివేల మొక్కలు ఒకే రోజున పెడదామని ఒక ప్రయత్నం చేశాను. ఆ పదివేల మొక్కలను సమీకరించుకోవడానికి నేను పడిన కష్టం గుర్తుచేసుకుంటే చాలా బాధ కలుగుతుంది. అప్పట్లో మిత్రులు భూపాల్‌రెడ్డిగారు హుడాలో గ్రీన్ ఇన్‌చార్జి సెక్షన్‌లో డిఎఫ్ఓగా పనిచేసేవారు. వారిని నేను రిక్వెస్ట్ చేస్తే, వారు ఇక్కడి నుండి రెండు,మూడు వేల మొక్కలు పంపించారు. కొన్ని కడియం నుండి కొనుక్కోవలసి వచ్చింది. అనేక ఇబ్బందులు పడితేగాని మాకు ఆ పదివేల మొక్కలు సమకూరలేదు. ఆ నిర్లక్ష్య వైఖరి వల్లనే చాలా ఘోరమైన పరిస్థితులు వచ్చాయి. కాబట్టి వాటన్నిటినీ సమగ్రంగా అవగాహన చేసుకుని మొదలుపెట్టినప్పుడు అడవులలో ఒక ఇరవై కోట్ల మొక్కలు పెట్టాలని, అమూల్యమైన వేర్ల సంపద, రూట్ స్టాక్ ద్వారా మరొక 80 కోట్ల మొక్కలు పెట్టాలని, వెరసి వంద కోట్ల మొక్కలు ఎగ్జిస్టింగ్ ఫారెస్ట్‌లో బతికేటట్లు చర్య తీసుకోవాలని మేము ప్రయాణం మొదలుపెట్టాము. ఇరవై కోట్ల మొక్కలను నాటాలని టార్గెట్‌గా పెట్టుకుంటే, ఇప్పటికే 20.64 కోట్ల మొక్కలను చాలా విజయవంతంగా నాటగలిగాము. అవన్నీ కూడా బాగా పెరుగుతున్నాయి. నేను తమరికి, తమరి ద్వారా గౌరవ సభ్యులందరికీ, irrespective of Party, నేను అప్పీల్ చేస్తున్నాను. నేను ఇప్పటికే జిల్లా కలెక్టర్లను, ఎస్పీలను, చీఫ్ సెక్రటరీగారితో సహా, అందరినీ తీసుకువెళ్లి, వారందరికి చూపించడం జరిగింది. నేను ఎమ్మెల్యేగా ఉన్న గజ్వేల్ నియోజకవర్గంలో 35 వేల ఎకరాల అటవీ భూములు ఉండేవి. నేడు ఒక్క చెట్టు కూడా లేకుండా అయిపోయింది. మెదక్ డిఎఫ్‌వోగా ఒక మహిళా అధికారి ఉన్నారు. నేను ఒక సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, ఒక ముఖ్యమంత్రిగా నేను ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను కాబట్టి ఈ

ప్రోగ్రాంని విజయవంతం చేయాలని నేను కోరితే వారు అద్భుతంగా టేకప్ చేశారు. అలాగే పీసీసీఎఫ్‌గా శ్రీమతి శోభగారు వచ్చారు. వారు సిన్సియర్‌గా, డెడికేషన్‌తో పనిచేసే అధికారిణి. వారి నేతృత్వంలో ముప్పై ఐదు వేల ఎకరాల్లో ప్లాంటేషన్ కార్యక్రమం పూర్తి చేశారు. అక్కడ అడవి చూడ చక్కగా పెరిగింది. అక్కడ బయో డైవర్సిటీ కూడా బాగా పెరిగింది. వందల, వేల సంఖ్యలో నెమళ్లు, అడవి పందులు, కుందేళ్లు ఇలా రకరకాల జంతువుల సంఖ్య పెరిగింది. ఈ సందర్భంగా తమరిని నేను ఆహ్వానిస్తున్నాను. అలాగే నిర్మల్‌లో మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, బ్లాక్స్ పెంచారు.

ఇతర రాష్ట్రం నుండి వచ్చిన ఒక మిత్రుడు ఇక్కడి వాతావరణాన్ని చూసి, ముచ్చటపడి, నేను మూడు రోజుల దాకా ఇక్కడే ఉంటాను అని చెప్పి, గెస్ట్ హౌస్ తీసుకుని, అక్కడే ఉన్నాడు. అక్కడ కూడా ఈ అడవుల పునరుజ్జీవన కార్యక్రమం చాలా బాగా జరిగింది. 2016లో అప్పుడు జోగు రామన్నగారు ఆదిలాబాద్ జిల్లాలో చాలా అద్భుతంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇలా అనేక చోట్ల ఈ రెజువనేషన్ కార్యక్రమం జరుగుతున్నది. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులకు నేను అభినందనలు తెలియజేస్తున్నాను. వారు చాలా విశేషమైన కృషిచేస్తున్నారు. ఉన్నంతలో నిధుల లభ్యతను దృష్టిలో పెట్టుకుని, వారు కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ రకంగా వంద కోట్ల మొక్కల లక్ష్యంలో భాగంగా, ఎనభైకోట్ల మొక్కలను రూట్ స్టాక్ ద్వారా చేయాలనుకున్నారో ఆ లక్ష్యం కొద్దిగా ఆలస్యం కావచ్చు. మొక్క పెట్టినంత ఈజీ కాదు. రూట్స్‌ని ఐడెంటిఫై చేయాలి, దానికి మాయిశ్చర్ ఎలా ఉందో చూడాలి, వాలుగా కాకుండా, అడ్డంగా దున్నాలి, వర్షాలు పడితే మాయిశ్చర్ దెబ్బతినకుండా చూడాలి, ఇలా చాలా టెక్నిక్స్ ఉంటాయి. సైంటిఫిక్ అప్రోచ్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఇందుకు కొంత సమయం పడుతుంది. ఇప్పటికి అటవీ శాఖ వారు సాధించిన విజయం ఏమిటంటే వేర్ల ద్వారా రెజువనైట్ చేయాలనుకున్న 80 కోట్ల మొక్కలలో, 42.42 కోట్ల వృక్షాలు చాలా బ్రహ్మాండంగా పెరిగినాయి. మిగతా కార్యక్రమం అంతా కూడా చాలా గొప్పగా జరుగుతున్నది. ఇందాక మిత్రుడు గువ్వల బాలరాజు అన్నట్లు ఫారెస్ట్ మరియు రెవెన్యూ డిస్‌ప్యూట్ లేని ప్రాంతాలను ముందు కంప్లీట్ చెయ్యండి, డిస్‌ప్యూట్ ఉన్న చోట్ల నెక్స్ట్ ఫేజ్‌లో చూసుకుందామని చెబితే, మొత్తం రాష్ట్రవ్యాప్తంగా నాన్ డిస్‌ప్యూట్ ప్రాంతాల్లో చాలా ఉధృతంగా ఈ కార్యక్రమం జరుగుతున్నది. ఇందులో నిధులకు కూడా ఇబ్బంది లేదు. ఈ వంద కోట్ల మొక్కలలో దాదాపు 60.06 కోట్ల మొక్కలను, ఎగ్జిస్టింగ్ ఫారెస్ట్ ప్రాంతంలో చాలా విజయవంతంగా పూర్తి చేశారు.

2.20 మ. మిగతా పనులు జరుగుతున్నాయి. అడవుల బయట జి.హెచ్.ఎమ్.సి. కాంక్రీట్ జంగల్ లాగా అయిందని ఇంతకుముందు మిత్రులు చెప్పారు. కాంక్రీట్ జంగల్‌లో పర్యావరణం చాలా ఎక్కువగా దెబ్బ తింటుంది. కాబట్టి, హెచ్.ఎమ్.డి.ఏ., జి.హెచ్.ఎమ్.సి. ప్రాంతాలను చాలా గొప్పగా తీర్చిదిద్దాలని నిర్ణయించి టార్గెట్ పెట్టుకున్నాము. హెచ్.ఎమ్.డి.ఏ. మరియు జి.హెచ్.ఎమ్.సి. ప్రాంతాల్లో 10 కోట్ల మొక్కలు నాటాలని టార్గెట్‌గా పెట్టుకుంటే, ఇప్పటివరకు 14.5 కోట్ల మొక్కలు నాటాము. దీనిని ఇంకా నిరంతరాయంగా కొనసాగిస్తున్నాము. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా సోషల్ ఫారెస్ట్రీ కింద, ఎవెన్యూ ప్లాంటేషన్ కింద రకరకాల ప్రక్రియల ద్వారా చేయాలనుకునే దానిలో 120 కోట్లు టార్గెట్ పెట్టుకుంటే, 162.77 కోట్ల మొక్కలు నాటాము. అంటే, అక్కడ లక్ష్యాన్ని మించి విజయాన్ని సాధించడం జరిగింది. తమరు శాసనసభ్యులతో పర్యటిస్తామంటే అన్ని ఏర్పాట్లు అటవీశాఖ వారు చేస్తారు. కొన్ని చోట్ల మంచి మంచి ప్లాంటేషన్ జరిగింది. సింగిల్ లేయర్, డబుల్ లేయర్, మల్టీ లేయర్ వంటి ప్రయత్నాలు చాలా ముమ్మరంగా చేశారు. ఆయా పనులు చాలా బ్రహ్మాండంగా జరిగాయి. అటవీ ప్రాంతాల బయట 130 కోట్లు టార్గెట్‌గా పెట్టుకుంటే, టార్గెట్‌కి మించి 176.88 కోట్ల మొక్కలు ఇప్పటికే నాటడం జరిగింది. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. కాబట్టి, ఈ కార్యక్రమం ముందుకు కొనసాగుతున్నది. నిధుల విషయం తరువాత చెప్తాను. ఒక

ఫిగర్ ఇక్కడ చెప్పి తరువాత "కాంపా నిధుల" గురించి గౌరవ సభ్యులకు తెలియాలి కాబట్టి, తరువాత చెప్తాను. హరితహారం కార్యక్రమం చేపట్టిన రోజు నుండి ఇప్పటివరకు హరితహారం కార్యక్రమానికి చేసిన మొత్తం ఖర్చు రూ.6,556కోట్లు. ఆ వివరాలను మున్ముందు సభకు వివరిస్తాను. ప్రతి గ్రామ పంచాయతీలో ఒక నర్సరీ ఉండి తీరాలని తమరి ఆధ్వర్యంలోనే పంచాయతీరాజ్ చట్టాన్ని పాస్ చేసుకున్నాము. Today, I am submitting to the august House with pride. ప్రతి గ్రామ పంచాయతీలో మనకు నర్సరీలు ఉన్నాయి. There are well-maintained nurseries in each and every Gram Panchayat. అక్కడ కూడా మన అటవీ అధికారుల కృషి విశేషంగా ఉంది. ఎందుకంటే ఇది టెక్నికల్, సైంటిఫిక్ సబ్జెక్టు కాబట్టి, అటవీ అధికారుల సహకారంతోనే పంచాయతీ రాజ్ సిబ్బంది అటు గ్రామ పంచాయతి సర్పంచులు, మిగతా సిబ్బంది పని చేస్తున్నారు. ఆ విధంగా మొక్కలను విజయవంతంగా నాటడం జరిగింది. మరో సంతోషకరమైన వార్త ఏమిటంటే, పల్లె ప్రకృతి వనాల విషయంలో చెట్టు కొట్టడం తప్ప పెట్టడం మరచిపోయిన జనాలకు వనాల ప్రాధాన్యత తెలియజేసి ప్రజల ప్రమేయం కల్పించాలని చెప్పి ఉన్నంతలో జాగాలు సంపాదించి ఇప్పటికి దాదాపు గ్రామ పంచాయతీలు కాకుండా తండాలు, చిన్న చిన్న గ్రామాలు, హ్యాబిటేషన్ల వద్దకు కూడా వెళ్లాలని భావించి ప్రయత్నం చేయడం జరిగింది. అందులో గ్రామ పంచాయతీ, పంచాయతీయేతర ఆవాసాలు కలిపి మొత్తం 19,472 ఆవాసాల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయబడ్డాయి. వీటి రికార్డు కూడా ఉంది. దీనికి సంబంధించిన పుస్తకాన్ని డిపార్ట్‌మెంటు ద్వారా గౌరవ సభ్యులకు సరఫరా చేశాము. దాని వివరాలు కూడా మున్ముందు చెప్తాను. ఏ కొద్ది నియోజకవర్గాలనో మినహాయిస్తే, అన్ని నియోజకవర్గాల్లో అటవీ భూములు ఉన్నాయి.

గౌరవ శాసనసభ్యులకు కూడా తమ తమ పరిధిలో ప్రజల పక్షాన, నా పక్షాన తమరి ద్వారా అప్పీలు చేస్తున్నాను. దయచేసి వెంటనే మీ యొక్క రీజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌గారితోబాటు డి.ఎఫ్.ఓ గారిని కూడా పిలిచి వెంటనే సమీక్ష నిర్వహించి, అడవి పునరుద్ధరణ ఎంత అయింది, అటవీ ప్రాంతం ఎంత ఉంది, మిగిలిన ప్లాంటేషన్ ఎంత అవుతూ ఉంది అనే విషయాలపై సభ్యులు దృష్టి కేంద్రీకరిస్తే ఇంకా బాగా ఈ కార్యక్రమం ఫలవంతం అయ్యే ఆస్కారం ఉంటుంది. మీ, మీ నియోజకవర్గాల్లో ఎంత అటవీ ప్రాంతం ఉందనే వివరాలను సభ్యులకు ఇవ్వడం జరిగింది. That is for the benefit of the Members only. దయచేసి ఆ పుస్తకాన్ని తీసుకుని మీ, మీ నియోజకవర్గాల్లో వెంటనే ఈ కార్యక్రమాన్ని చేస్తారని ఆశిస్తున్నాను. ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరగాల్సిన కార్యక్రమం. పల్లె ప్రకృతి వనాలు గతంలో ఒక్కటి కూడా ఉండేది కాదు.

గౌరవ సర్పంచులను నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజాప్రతినిధులు ఎంత చేసినా గ్రామంలో వికాసం రావాలంటే గ్రామ సర్పంచులే చేయాలి. వాళ్లే కష్టపడాలి. కాబట్టి, నేను వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వాళ్లు బాగా పని చేసి చాలా మంది ఉత్సాహవంతులు మేము చెప్పిన దానికంటే ఒక అడుగు ముందుకేసి అద్భుతంగా మొక్కలు నాటారు. ఇంతకు ముందు మంత్రిగారు ఫోటోలు చూపించారు. పల్లె ప్రకృతి వనాల ఫోటోలు తమరి వద్దకు వచ్చాయి. ఎంత బాగా చేశారంటే, నడవడానికి అవసరమయ్యే బాటలు, విశ్రాంతి తీసుకోడానికి అవసరమైన బెంచీలు, కుర్చీలు, పిల్లలు ఆడుకోవడానికి అవసరమయ్యే ఆట వస్తువులు అనేక వందల వేల గ్రామాల్లో ఏర్పాటు చేశారు. ఇది మనకు చాలా సంతోషాన్ని కలిగించే మాట, గర్వపడే మాట. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలకు పార్కు అంటే ఏమిటో తెలియదు. గతంలో టౌన్ లేదా సిటీలోనే పార్కులు ఉండేవి. ఈరోజు ప్రతి గ్రామంలో పార్కు ఉంది. కాబట్టి, బీపి, షుగర్ కలిగిన పెద్దలు కావచ్చు, ఉదయాన్నే వాకింగ్ చేసే వారు, వ్యాయామం చేసేవారు రాష్ట్రం మొత్తం మీద లక్షల సంఖ్యలో ప్రజలు ఆనందిస్తున్నారు, ఆహ్లాదిస్తూ ఆయా పార్కుల్లో పర్యటిస్తున్నారు. మొత్తం వెరసి పల్లె ప్రకృతి వనాలు 13,657

ఎకరాల్లో పెరుగుతున్నాయి. కొన్ని చిన్న స్థాయిలో, కొన్ని మధ్యస్తంగా వనాలు పెరిగిపోయాయి. ఈ రకంగా రకరకాల స్థాయిలో ఉన్నాయి. ప్రమోషన్ ఆఫ్ గ్రీనరీ, పచ్చదనం ఎంత పెరిగితే అంత మంచిది. కాబట్టి, మండలానికి ఒకటి చొప్పున బృహత్ ప్రకృతివనాలు అని చెప్పి చీఫ్ సెక్రటరీ గారు చేపట్టి, ఇప్పటికే 526 మండలాల్లో స్థలాలు గుర్తించి, హ్యాండోవర్ చేయడం జరిగింది. అందులో 7,178 ఎకరాల్లో ప్లాంటేషన్ పనులు చాలా విస్తృతంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం వర్షాలు బాగా కురుస్తున్నాయి. కాబట్టి, అవి త్వరగా పెరిగి మనకు సంతోషాన్ని కలిగిస్తాయని మనవి చేస్తున్నాను.

పట్టణాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఇంతకు ముందు శ్రీమతి అనసూయగారు సూచించారు. వారు సరైన సలహా ఇచ్చారు. అడవి ఉన్న ప్రాంతాలే కాకుండా అర్బన్ ఫారెస్ట్‌లు కూడా 109 ప్రాంతాలు 75,745 ఎకరాల్లో అర్బన్ పార్కులు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ రెండు మూడు సంవత్సరాల నుండి చాలా మొక్కలు పెరిగాయి. కొన్ని మొక్కలు నాటే దశలో ఉన్నాయి. 53 అర్బన్ పార్కుల్లో పని బాగా జరిగింది. ఇంకా కొన్ని చోట్ల పనులు జరుగుతున్నాయి. మిగిలిన చోట్ల భూముల గుర్తింపు కార్యక్రమం జరుగుతున్నది. హైదరాబాదు నగరం భారతదేశం మొత్తం మీద the best loveable and livable city కాబట్టి, మంచి కాస్మోపాలిటన్ సిటి అయినందున మన నగరం చాలా పెద్ద ఆకర్షణ కలిగి ఉన్నది. ఔటర్ రింగు రోడ్డే కాకుండా రీజినల్ రింగు రోడ్డు కూడా వస్తున్నది. కాబట్టి, ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం విపరీతంగా పుంజుకుని అద్భుతంగా పురోగమిస్తున్నది. ప్రతి సంవత్సరం అనేక లక్షల చదరపు అడుగుల భవనాలు వస్తున్నాయి. ఆఫీస్ స్పేస్ వస్తున్నది. చాలా పెద్ద పెద్ద ఐటి కంపెనీలు వచ్చాయి. ఇంకా తరలి రాబోతున్నాయి. మొత్తం వెరసి అద్భుతమైన ప్రోగ్రెస్‌లో హైదరాబాదు నగరం పురోగమిస్తున్నది. ఈ విషయాన్ని నేను చాలా సార్లు మంత్రిగారికి, హెచ్.ఎమ్.డి.ఏ. అధికారులకు సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. ఎవరు ఏమనుకున్నా కఠినంగా వ్యవహరిస్తున్నాము. నిన్న శ్రీమతి సబిత గారితో ఏదో సందర్భంలో మాట్లాడాము. రంగారెడ్డి జిల్లాలో ఒక దగ్గర చెట్లు నరికేస్తే వారికి నాలుగు లక్షల రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇంతకుముందు లేఔట్ చేసే వారు ఓపెన్ స్పేస్ అని, లంగ్‌స్పేస్ అని డి-మార్క్ చేయడం, ఫైనల్‌గా దానిని కూడా అమ్మేసుకుని పోవడం వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉండేవి. అది జరగకుండా ఉండడానికి వెంటనే అక్కడ ప్లాంటేషన్ చేసే విధంగా చీఫ్ సెక్రటరీగారు రెవ్యూ చేస్తున్నారు. ఈ విషయంలో చాలా కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

హైదరాబాదు ఎకో సిస్టం మెయింటెయిన్ చేయడానికి ఇంటర్నల్ సిటీలో పెట్టడమే కాకుండా హైదరాబాదు చుట్టూ ఉండే ప్రాంతం చాలా ముఖ్యం కాబట్టి, ఏవైతే రిజర్వ్‌డ్ ఫారెస్ట్ బ్లాకులు ఉన్నాయో అవి 188 ఫారెస్ట్ బ్లాకులు హైదరాబాదు చుట్టూత ఉన్నాయి. రేపటి హైదరాబాదు భవిష్యత్తు కోసం అదే చాలా ముఖ్యమైన ప్యాచ్. అందులో 1,60,661 ఎకరాల భూమి కూడా ఉంది. అదృష్టవశాత్తు అవి అన్యాక్రాంతం కాకుండా ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు చేతుల్లోనే ఉన్నాయి. వాటికి చాలా పకడ్బంధీగా ఫెన్సింగ్ వేయడం గాని, కందకాలు త్వవ్వడం గాని, కొన్ని పట్టణాల్లో గోడలు కట్టడం వంటి కార్యక్రమాలు జరిగాయి. తమరు శాసనసభ్యులతో పర్యటనకు వచ్చినప్పుడు సిటీకి సమీపంలో ఉండే ఒక ట్రెండు అర్బన్ పార్కులను చూస్తే తమరికి సంతోషంగా ఉండటమే కాకుండా డిపార్ట్‌మెంటు వారికి కూడా ప్రోత్సాహకరంగా ఉంటుంది. కాబట్టి, దానిని తప్పకుండా సందర్శించాలని తమరిని ప్రార్థిస్తున్నాను.

హైదరాబాదు నగరంలో కూడా హెచ్.ఎమ్.డి.ఏ. ద్వారా కొన్ని వందల కోట్ల నిధులు ఖర్చు చేసి ప్రత్యేకంగా పనులు చేస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ అద్భుతమైన ప్లాంటేషన్ వచ్చింది. ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా ప్రయాణిస్తే చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆ రకంగా కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో మొత్తం రోడ్డు నెట్‌వర్క్ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి మరియు నేషనల్

హైవేలుగా ఉన్నాయి. పంచాయతీరాజ్ కింద 67,276 కిలో మీటర్ల రోడ్ల నిడివి మన రాష్ట్రంలో ఉంది. 28,080 కిలో మీటర్ల ఆర్ అండ్ బి మీద ఆధారపడి ఉన్నవి. 4,800 కిలో మీటర్ల జాతీయ రహదారులు మన రాష్ట్రంలో ఉన్నాయి.

2.30 మ. అందులో పంచాయతీరాజ్ కింద 59,000 కిలోమీటర్లు కవర్ చేశారు. ఎన్‌హెచ్, ఆర్ అండ్ బి, పి.ఆర్ కింద మూడు కాంపోనెంట్స్ కలిపి మొత్తం రోడ్డు పొడవు ఒక లక్షా ఒక వంద యాభై ఆరు కిలోమీటర్లు ఉన్నది. ఇందులో ఇప్పటికి 82,491కిలోమీటర్లు అవెన్యూ ప్లాంటేషన్ చేశారు. చాలావరకు అందులో సర్వైవల్ ఉన్నది. అదేవిధంగా అందులో పంచాయతీరాజ్ క్రింద 59,000 కిలోమీటర్లు చేశారు. అర్ అండ్ బి కింద వాళ్లుగా చేసింది 8,652 కిలోమీటరు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు ప్రత్యేకంగా తీసుకుని నేషనల్ హైవేలను వంద శాతం చేశారు. స్థలం అవైలబుల్‌గా ఉన్న చోట మూడు, నాలుగు వరుసలు, తక్కువ ఉన్న చోట రెండు వరుసలు మల్టీ లేయర్ ప్లాంటేషన్ చేశారు. మొత్తంగా 82,491 కిలోమీటర్ల అవెన్యూ ప్లాంటేషన్ చేసి వాటికి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగింది. అది చాలా విజయవంతంగా ముందుకుపోతున్నదనే విషయాన్ని తమరికి మనవి చేస్తున్నాను. ఈ విధంగా గ్రామీణ నర్సరీలు, మున్సిపల్ నర్సరీలు, అవెన్యూ ప్లాంటేషన్ వంటి వాటినన్నింటిని కేంద్రీకృతం చేసి బాగా చర్యలు తీసుకుని అటవీశాఖ యొక్క సైంటిఫిక్ అప్రోచ్‌తో, వాళ్ల యొక్క టెక్నికల్ అసిస్టెన్స్‌తో ఇవన్నీ చేయడం జరుగుతున్నది.

అటవీ పునరుజ్జీవం గురించి ఇందాక నేను మనవి చేసినట్లుగా ముందుకు సాగుతున్నది. దీనికి సంబంధించి మరో రెండు విషయాలు మనవి చేయాల్సిన అవసరం ఉన్నది. దీని కింద "కంపా" అనే నిధి ఉంటుంది. "కంపా" నిధిని కేంద్రప్రభుత్వం ఇస్తుందని చాలా మందికి అపోహలు కూడా ఉన్నాయి. ఇవి కేంద్రప్రభుత్వ నిధులు కావు. వంద శాతం రాష్ట్రాల నిధులు. ఇందులో జరిగిందేమంటే మన రాష్ట్రంలో అనేక ప్రయోజనాల కోసం మనం భూసేకరణ చేస్తుంటాము. అందులో నీటి ప్రాజెక్టులు, రోడ్ల మరియు ఇతర అవసరాలకు అత్యవసరమైన సందర్భంలో కొంత అటవీ భూమిని కూడా సేకరిస్తాము. దానికి చాలా కఠినతరమైన నిబంధనలు ఉంటాయి. మనం డబ్బు డిపాజిట్ చేస్తే తప్ప వాళ్లు పొసెషన్ ఇవ్వరు. అడ్వాన్స్ పేమెంట్ మనం ఇవ్వాలి. దానికింద తప్పకుండా అఫారెస్టేషన్ కింద రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించిన డబ్బు, ఎవరి డబ్బు వాళ్లకే ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.4,675 కోట్లు కేంద్ర ప్రభుత్వం వద్ద జమచేసిన విషయం తెలియజేస్తున్నాను. ఇందులో ప్రతిపైసా మన రాష్ట్రానికి సంబంధించిన డబ్బులే ఉన్నాయి. ఇందులో కేంద్రానికి సంబంధించి నయా పైసా ఉండదు. అయితే ఈ డబ్బు గత యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు వారెందుకో వాళ్లు నిర్లక్ష్యం వహించారు. ఆ విధంగా భారతదేశం మొత్తానికి చెందిన రూ.35,000 కోట్లకు సంబంధించి సుప్రీమ్‌కోర్టు "స్టే" ఇచ్చి ఆపింది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నేను గౌరవ ప్రధానమంత్రిగారిని కలిసి వంద రెప్రజెంటేషన్లు ఇచ్చి ఉంటాను. ఈ దేశంలో పర్యావరణ వాతావరణం ధ్వంసం అవుతున్న తరుణంలో రూ.36,000 కోట్లు "కాంపా" నిధుల కింద పెట్టి సుప్రీమ్ కోర్టులో పెట్టడం కరెక్ట్ కాదు, దయచేసి రిలీజ్ చేయమని చెప్పాము. దానికి సుప్రీమ్ కోర్టుతో సంప్రదించి ప్రత్యేకమైన చట్టం తెచ్చి అందులో ఇద్దరు మంత్రుల పదవులు కూడా మారిపోయాయి. రకరకాల కారణాల వల్ల నాలుగు సంవత్సరాల తర్వాత వాళ్లు రిలీజ్ చేశారు. నేనే అప్పుడు సూచన ఇచ్చాను. ఈ "కాంపా" నిధులను రాష్ట్రాలు వాడుకుంటూ ఉంటే ఇబ్బందవుతుంది. ఏ ప్రయోజనం కోసం అవి రిజర్వ్ చేయబడ్డాయో దాని కోసమే వాడుకోవాలి, గ్రీనరీ పెరగాలి కాబట్టి ఒకటేసారి డబ్బులు ఇవ్వకండి విడుతల వారీగా ఇవ్వండి, దీనికి పకడ్బందీ సిస్టమ్ పెట్టండని చెప్పాను. దాని ప్రకారం వాళ్లు ఏమి చేస్తారంటే మన రాష్ట్రానికి సంబంధించిన డబ్బులు మనకే ఇచ్చినా అక్కడ యాన్యువల్ ప్లాన్‌ను సమర్పించాల్సి ఉంటుంది. అటవీ శాఖ వాళ్లు ఆ డబ్బులు రిలీజ్ చేసినా మనం వాడుకోవడానికి వీలులేదు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంటుకు వచ్చినా అక్కడ పి.డి. అకౌంట్‌లో పెట్టాలి. ఏ మూమెంట్‌లోనైనా వాళ్లు చెక్ చేస్తే అందులో

అమౌంట్ ఉండాలి. ఆ డబ్బు దుర్వినియోగం కావద్దనే ఉద్దేశంతో అంత కఠినంగా నిబంధనలు నేనే పెట్టించాను. ఆ విధంగా వాళ్ల డబ్బులు సమయానుసారం విడుదల చేస్తుంటారు. రాష్ట్రానికి సంబంధించిన యాన్యువల్ ప్లాన్స్ కేంద్ర ప్రభుత్వం అమోదించిన తర్వాత ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తుంటారు. ఆ రకంగా మొత్తం మన తెలంగాణ రాష్ట్రానికి రావల్సిన డబ్బు అంటే మనం డిపాజిట్ చేసిన డబ్బు రూ.4,675 కోట్లు. కేంద్ర మంత్రిగారితో కొంత గొడవ కూడా పడ్డాము. నేను ప్రధానమంత్రి గారికి కూడా రెప్రజెంట్ చేశాను. ఇందులో పదిశాతం నిధులను కేంద్రం కట్ చేస్తున్నది. పదిశాతం నిధులు కలిపి ఇవ్వాల్సిందిపోయి, పదిశాతం కట్ చేస్తున్నారు, అది కరెక్ట్ కాదు. మీరు మొత్తం డబ్బులు ఇవ్వమని అడిగినందున పరిశీలిస్తామని అన్నారు. కానీ, ఇంకా అదే పద్ధతి కొనసాగుతున్నది. మిగతా డబ్బులు విడుతల వారీగా విడుదల చేస్తున్నారు. అందులో ఇప్పటివరకు మన రాష్ట్రానికి విడుదల అయిన నిధులు మిత్రులు రఘునందన్‌రావుగారు చెప్పినట్లు రూ.3109 కోట్లు. వందకు వంద శాతం మన రాష్ట్రబడ్జెట్ నుంచి మన రాష్ట్రనిధుల నుంచి "కాంపా" కింద జమచేసిన డబ్బు. "కాంపా" అనేది కేంద్ర నిధి కాదు మరేదీ కాదు ఇదంతా వట్టిదే. ఇది రాష్ట్రం జమ చేసిన డబ్బు. ఈ విధంగా ఒక్క రాష్ట్రం కాదు అన్ని రాష్ట్రాలు చేశాయి. ఇండియాలో ఏ రాష్ట్రం వాళ్లు అటవీ భూమి సేకరించినా సుప్రీమ్‌కోర్టు ఆదేశాల ప్రకారం "కాంపా" కింద డబ్బులు కట్టాలి. మన డబ్బులు మనకు ఇవ్వడానికి పది శాతం కలిపి ఇవ్వమని అడిగితే పది శాతం కట్ చేస్తున్నారు. దాని మీద పోరాడుతున్నాము కాబట్టి మన డబ్బులు మనకు వస్తాయని ఆశిద్దాము. ఆ విధంగా ఇప్పటివరకు రూ.3,109 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. ఇందాక నేను మనవి చేసిన మొత్తం వ్యయం రూ.6,555 కోట్లలో మనం దేని మీద ఖర్చు చేశామంటే రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నుంచి ఈ కార్యక్రమం మొదలైనప్పటి నుంచి రిలీజ్ చేసిన డబ్బు రూ.1,112కోట్లు కాగా "కాంపా" నుంచి మన డబ్బులు మనకే కేంద్రం రిలీజ్ చేయడం ద్వారా వచ్చిన డబ్బులు రూ.3,109కోట్లల్లో ఇప్పటివరకు రూ.1,320కోట్లు మనం ఖర్చు పెట్టడం జరిగింది.

అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో దానిని వాడుకునే అవకాశం ఉంది కాబట్టి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వాడుకొని రూ.3673కోట్లు దాని ద్వారా ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా హెచ్ఎమ్‌డిఏ ద్వారా ఇప్పటికే రూ.367కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. జిహెచ్ఎంసి ద్వారా రూ.83కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇందులో నర్సరీల పెంపకం, నర్సరీల ఏర్పాటు, నర్సరీలలో కూలీలను ఎంగేజ్ చేయడం, పెట్టిన మొక్కలకు నీళ్లు పోయడం, మొక్కల రవాణా, మొక్కలకు సంబంధించిన విత్తనాలను కొని నర్సరీలలో పెట్టడం వంటివన్నీ కలిపి వాటి సమాహారంగా జరిగే ఖర్చు. ఇందులో ఎక్కడా డీవియేషన్ కానీ, నిధుల దుర్వినియోగం కానీ లేదు. శోభగారు వచ్చినప్పటినుంచి వారు విజిలెన్స్ పెట్టి చాలా కఠినంగా అమలుచేస్తున్నారు. కొంతమంది దుర్మార్గులైన అధికారులు ఉంటే వాళ్లను నిర్ధాక్షిణ్యంగా తీసివేసి ముందుకు వెళ్లడం జరుగుతున్నది. వెరసి ఇప్పటివరకు రూ.6,055 కోట్లు మనం ఖర్చు పెట్టడం జరిగింది. నేను ఇందాక మనవి చేసిన విధంగా 200 కోట్ల మొక్కలు పెట్టడం జరిగింది. ఒక చిన్నపాటి రిజువనేషన్‌లో 40 కోట్ల మొక్కలు పెట్టాల్సి ఉన్నందున ఆ కార్యక్రమం జరుగుతూ ఉన్నది. అందులో కూడా విజయం సాధిస్తాము.

అదేవిధంగా తమరి ఆధ్వర్యంలో శాసనసభలో పాస్ చేసిన పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలలో పది శాతం గ్రీన్ బడ్జెట్ అని పెట్టడం జరిగింది. ఆ విధంగా పెడితే తప్పు చేయరనే ఉద్దేశంతో పెట్టడం జరిగింది. పంచాయతీరాజ్ సెక్రటరీలకు రూ.15,000 కన్సాలిడేటెడ్ " పే" పెట్టి మీరు చేయకపోతే మీకు ఉద్యోగం పోతుందని భయపెట్టి వారికి ప్రొబేషన్ పీరియడ్ కూడా ఫిక్స్ చేయడం జరిగింది. ఆ తర్వాత పంచాయతీ రాజ్ మంత్రిగారు మిగతా వారందరూ సార్ మీరందరికి ఇస్తున్నారు ఔట్‌సోర్సింగ్ వారికి కూడా ఇస్తున్నారు వాళ్లు పేదవాళ్లు కాబట్టి ప్రొబేషన్ పీరియడ్ ఉన్నా పర్వాలేదు కానీ జీతం పూర్తిగా ఇవ్వండని అంటే ఇప్పుడు ఫుల్ స్కేల్ జీతం ఇస్తున్నాము.

2.40 మ. ఇప్పుడు పార్షియల్ శాలరీ తీసేసి కన్సాలిడేటెడ్ శాలరీ ఇస్తున్నాం. కాని ప్రొహిబిషన్ మాత్రం కంటిన్యూ అవుతున్నది. ఈరోజు దాని ద్వారానే మొక్కలు బతుకుతున్నాయి. సర్పంచులకు కూడా disqualification పెట్టాం. ఇలా ఇవ్వగానే అలా మంత్రిగారి దగ్గరకు వెళ్లి జనరల్‌గా ఒత్తిడి తెస్తారు కదా అధ్యక్షా. ఎవరినైన సస్పెండ్ చేస్తే వారి జిల్లా ఎమ్మెల్యే గారిని పట్టుకునో పంచాయతీ రాజ్ మంత్రిగారి దగ్గరికి వచ్చి స్టే తీసుకుంటారు. ఆ విధంగా ఉండకూడదని, కొద్దిగా భయం ఉండాలని, స్వచ్ఛత, పచ్చదనం పెరగాలనే ఉద్దేశ్యంతో మంత్రి గారికి ఉన్న అధికారాలను తీసేయడం జరిగింది. జనరల్‌గా ప్రభుత్వం అధికారాలను పెంచుకుంటుంది. మేము ప్రభుత్వానికి ఉన్న అధికారాన్ని తీసేసి పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్‌కి ఇచ్చాం. ట్రిబ్యునల్ ఏర్పాటు చేశాం. నేరుగా హైకోర్టుకి వెళ్లి స్టే తీసుకురావడం కూడా లేకుండా ఏదైనా కారణం చేత ఎవరైన సర్పంచ్‌ని తొలగించినట్లయితే, ఆయన ముందు ట్రిబ్యునల్‌కు పోవలసి ఉంటుంది. ఆ ట్రిబ్యునల్ పరిధి ఎగ్జాస్ట్ అయిపోయిన తర్వాతనే హైకోర్టుకి వెళ్లవలసి ఉంటుంది. అటువంటి నిబంధన ఉంది కాబట్టి సర్‌వైవల్ బాగుంది. 85 శాతం అనుకున్నాం. చాలా గ్రామాలలో ఉన్న సర్పంచులను నేను అభినందిస్తున్నాను. 95 శాతం సర్‌వైవల్ ఉంది. 90 శాతం, 85 శాతం కూడా ఉంది.

గ్రామ నర్సరి ఎందుకు పెట్టామంటే, దాని ప్రధాన ఉద్దేశం ఏమిటంటే, అనేక కారణాల చేత మొక్కలు చనిపోతాయి. నాటిన ప్రతి మొక్క బతకదు. అందుకు అనేక కారణాలుంటాయి. నిర్లక్ష్య వైఖరే కాదు కొన్ని సందర్భాలలో వ్యాధులు వస్తాయి, కొన్ని సందర్భాలలో వేరు పురుగులు వచ్చి రకరకాలుగా చనిపోతాయి. ఇమ్మీడియెట్‌గా మళ్లీ మొక్క రీప్లేస్ కావాలి కాబట్టి ఈ 85 శాతం సర్‌వైవల్ రావాలని, నర్సరి ఉన్నట్లయితే వాళ్ల ఊరిలోనే, ఆయన ఆధ్వర్యంలోనే మొక్కలు అందుబాటులో ఉంటాయి కాబట్టి, వెంటనే మొక్కలు పెట్టగలుగుతారు. అందువల్ల ఆ నర్సరీల వెంబడి పడి ఏర్పాటు చేయించాం. చాలా వరకు by and large 99% I can say. నా దగ్గర ఉన్న సమాచారం మేరకు సర్‌వైవల్ రేటు ఉంది. దయచేసి గౌరవ శాసన సభ్యులను కోరుతున్నాను. మీ మీ నియోజక వర్గాలలో పర్యటించేటప్పుడు ఒక పది నిమిషాలు కేటాయించి ఏదైనా ఒక గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ చేయండి. మాట్లాడండి. గ్రామాలను విజిట్ చేసి మొక్కలు బతికి ఉన్నాయా, లేదా అక్కడ ఏమైనా తప్పు జరుగుతున్నదా అని తెలుసుకోండి. ఒకవేళ తప్పు జరిగినట్లయితే మీరు నా దృష్టికి తీసుకు వస్తే, వాళ్లు ఎవరైనా సరే, ఏ పార్టీ వారైనా సరే నిర్దాక్షిణ్యంగా మేము చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇక్కడ కాంప్రమైజ్ అయ్యే పరిస్థితి లేదు. ఇది అత్యంత ముఖ్యమైనది. భవిష్యత్తు తరాలకు సంబంధించింది కాబట్టి గౌరవ శాసన సభ్యులు తిరిగి మాకు ఆ సమాచారం కూడా ఇవ్వమని నేను కోరుతున్నాను.

అలాగే గ్రీన్ బడ్జెట్ ఏదైతే ప్రవేశపెట్టామో దీనిలో పంచాయతీ రాజ్ బాడీస్ ఉన్నాయి. అందులో ఇప్పుడు రూ.415.47 కోట్లు బడ్జెట్‌లో ప్రపోజ్ చేసి ఉంది. అప్రూవైంది. ఆ ప్రోగ్రామ్ జరుగుతోంది. అర్బన్ బాడీస్‌లో మున్సిపాలిటీస్, ప్లస్ హెచ్ఎండిఎ, ప్లస్ జిహెచ్ఎంసి, ప్లస్ మున్సిపల్ కార్పొరేషన్స్. తర్వాత వివిధ పట్టణాభివృద్ధి సంస్థలు. వీటన్నింటి పొత్తుల కలిసి మనం విధించిన నిబంధనల ప్రకారంగా వాళ్ల బడ్జెట్‌లలో రూ.841 కోట్లు కేటాయించబడినవి. నేను చెప్పేది రూ.6,555 కోట్లకు అదనం ఇది. ఈ సంవత్సరం ఖర్చు చేయడానికి ఉన్నాయి. అంటే రూ.1260 కోట్లు వచ్చే సంవత్సరం మార్చి నెల వరకు ఖర్చవుతూ ఉంటాయి. వాళ్లవాళ్ల అర్బన్ పార్కులు కావచ్చు, అవెన్యూ ప్లాంటేషన్ కావచ్చు, ఇంట్రాస్టేట్ ప్లాన్‌టేషన్ కావచ్చు. వాటి అమౌంట్ కూడా అందుబాటులో ఉంది. It is under implementation with the guidance of the Forest Department. So that also will be very safely very perfectly implemented అని చెప్పి, గౌరవ సభ్యులకు తమరి ద్వారా నేను హామీ ఇస్తున్నాను. ఈ రకంగా సక్సెస్‌ఫుల్‌గా ముందుకు పోతున్నది. Avenue plantation,

single layer, multi layer plantation, urban parks, పల్లె ప్రకృతి వనాలు లేదా బృహత్ ప్రకృతి వనాలు కావచ్చు. లేదా ఫారెస్ట్ రెజువనేషన్ కావచ్చు. అన్ని కూడా దేవుని దయవల్ల ఇప్పటి వరకు విజయవంతంగా జరుగుతున్నాయి. గత 3, 4 సంవత్సరాల నుంచి చక్కటి వర్షాలు కురుస్తున్నాయి. ప్రకృతి కూడా మనకు సాయం చేస్తున్నది. ఆ రకంగా సర్వైవల్ రేటు బాగుందని నేను నా సంతృప్తిని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో నా బాధ్యత కాబట్టి ప్రజలందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మన పిల్లల భవిష్యత్తుకు సంబంధించింది కాబట్టి అందరు ఇప్పటికే దీని మీద శ్రద్ధ తీసుకుంటున్నారు. దాంట్లో ఏం లోపం లేదు. అదే విధంగా ఆ స్ఫూర్తిని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు కొనసాగించాలి. అందరూ కూడా కొనసాగించాలని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంతకుముందు మిత్రులు నాలుగైదు పాయింట్లు చెప్పినప్పుడు నేను కూడా నోట్ చేసుకున్నాను. సభ్యులు శ్రీ గువ్వల బాలరాజు మాట్లాడుతూ, రెవెన్యూ అండ్ ఫారెస్ట్ బార్డర్ ఇష్యూస్ ఎంత తొందరగా సెటిలయితే అంత మంచిదని చెప్పారు. మిత్రులు రఘునందన్ గారు కూడా వారి నియోజకవర్గంలో కొంత సమస్య ఉందని చెప్పారు. తమరికి, గౌరవ సభ్యులందరికీ కూడా తెలుసు. మనం ధరణి పోర్టల్‌ని తీసుకువచ్చిన తర్వాత చాలా సమస్యలు పరిష్కారమయ్యాయి. కాని కంప్లీట్ టైటిల్ ప్రభుత్వాలు ఇవ్వవు. భయపడతాయి. ఎందుకంటే, కోర్టులో గనుక ఆ పార్టీ ఓడిపోతే నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించవలసి వస్తుంది. ఈ భూమి ఈయనదే అని కంప్లీట్ టైటిల్ ప్రభుత్వం ఇచ్చిన తర్వాత రేపు కోర్టులో ఆయనది కాదని తేలితే నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి. ఎందుకంటే టైటిల్ ఇచ్చాం కాబట్టి ప్రభుత్వం భరించాల్సి వస్తుంది. ఆ కంప్లీట్ టైటిల్ ఇవ్వాలంటే దానికి భూమిక ఏర్పడాలి. నెంబర్ వన్, ల్యాండ్ రికార్డ్స్ అన్ని డిజిటలైజ్ కావాలి. నెంబర్ టూ, total survey of land కూడా కావాలి. దానికోసం గతంలోనే నేను శాసన సభలో ప్రకటించి ఉన్నాను. టోటల్ సర్వే కోసం వాళ్లందరిని పిలిచి మాట్లాడాం, దానికి బడ్జెట్ కూడా కేటాయించాం. దురదృష్టవశాత్తు సెకండ్ వేవ్ కరోన రావడంతో అది ఆగిపోయింది. షార్ట్ పీరియడ్‌లో ఆ కార్యక్రమాన్ని టేకప్ చేస్తాం. Telangana total lands will be surveyed. దానితో జరిగే బెనిఫిట్ ఏమిటంటే, కో–ఆర్డినెట్స్ ఇస్తారు. ఎవ్వరూ కూడా దాన్ని ట్యాంపర్ చేయలేరు. హద్దులు జరపలేరు. మన ప్రజలకు సంపూర్ణ రక్షణ వస్తుంది. అది నాకు బాగా తెలిసినటువంటి సబ్జెక్ట్ కాబట్టి total lands survey of Telangana will be taken-up very shortly and that will be completed Sir. అధునాతనమైన టెక్నాలజి ఉంది. అనుకున్న దానికంటే తొందరగా వచ్చే ఆస్కారముంటుంది. ఆ రకంగా సర్వే అయిపోతే, దాంట్లో ఈ బౌండరీల పంచాయతీలు కూడా చాలా వరకు సమసి పోయే అవకాశముంటుంది. దానితో ఎవరికి భూమి వస్తే, వారికి ఇచ్చేస్తారు కాబట్టి ఆ గొడవలు తేలిపోతాయి. ఇంకో ముఖ్యమైన విషయం ఖాద్రీ గారు ఒక మాట చెప్పారు. ఈ యొక్క పట్టణాలలో చెట్లు పెట్టడం, పెట్టిన చెట్లు పెరగడం, అక్కడ కరెంట్ వైర్లు ఉండటం, కట్ చేయడం జరుగుతున్నది. అందువల్ల దానిమీద కూడా సమీక్ష జరిగింది. ఇప్పుడే సంబంధిత మంత్రిగారు కూడా చెప్పారు. ఆ ప్లాంటేషన్ మోడ్ మార్చే విధంగా, లేదా కచ్చితంగా అక్కడ స్థలం లేదనుకుంటే అండర్ గ్రౌండ్ కేబుల్ వేసే విధంగా చర్య తీసుకుంటాం. ఖర్చుతో కూడుకున్నది. అయినా కచ్చితంగా చేయాలనే ప్రయత్నం కూడా జరుగుతున్నది.

దానికి మించి ప్రధానమైన సమస్య గురించి శ్రీమతి అనసూయ గారు మెన్షన్ చేశారు. వారు చెప్పింది చాలా వరకు కరెక్ట్. అందుకు నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే ఈ కార్యక్రమంలో భాగంగా అడవులను అభివృద్ధి చేయడంలో భాగంగా అక్కడక్కడ అధికారులు అత్యుత్సాహంగా అడవి మీద ఆధారపడి జీవించే గిరిజనులను డిస్టర్బ్ చేస్తుంటారు. కొన్ని సందర్భాలలో ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. అది వాంఛనీయం కాదు. మంచిది కాదు. దీనిమీద చర్చోపచర్చలు చాలా జరిగాయి. రాష్ట్రాలలో జరిగాయి, కేంద్రంలో జరిగింది. చివరికి యుపిఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో

ఒక రిలీఫ్ రావాలని వాళ్లు ఒక చట్టాన్ని తీసుకువచ్చి కొన్ని పరిమితులు పెట్టారు. ఎంతమంది అయితే పోడు భూములను దున్నుకుంటూ ఉన్నారో, వాళ్లకు ఒక రకమైన రక్షణ కలిపిద్దామని చెప్పారు. ఇక్కడ మనందరికీ కూడా తెలియవలసిన అంశం ఏమిటంటే, సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌లు ఉన్నాయి. దానిని మనం ఎవరం ఏమి చేయలేము. ఏమని ఉన్నాయి, ఎట్టి పరిస్థితులలో ఫారెస్ట్ క్రింద నోటిఫై అయిన ల్యాండ్ ఓనర్‌షిప్ మారదు అధ్యక్షా. అది సెంట్రల్ యాక్ట్. మన చేతుల్లో కూడా లేదు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌ల మేరకు రూపొందించబడ్డ యాక్టు. The ownership of forest land will not change at any cost. కాకపోతే ఏమి చేస్తారు, గిరిజనులు అనాదిగా అక్కడ బతుకుతున్నారు. వాళ్లని తరిమి వేయలేము కాబట్టి మానవతా దృక్పథంతో వాళ్లకు ఆశ్రయం కలిపించాలని ఆనాటి యుపిఏ ప్రభుత్వం ఒక యాక్టు తీసుకువచ్చి, 2005వ సంవత్సరం వరకు ఎవరైతే ఉన్నారో సర్వే చేయమని కటాఫ్ పెట్టారు. మన దగ్గర సర్వే కొంతమేరకు జరిగింది. ఆ మేరకు పట్టాలకు కూడా సర్టిఫికెట్స్ ఇచ్చారు. 96,676 మంది గిరిజనులకు 3.8 లక్షల ఎకరాలు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు ఇవ్వడం జరిగింది. మనం రైతుబంధు కార్యక్రమాన్ని మొదలుపెట్టినప్పుడు వీళ్లకు రైతు బంధు వచ్చేది కాదు. ఒకసందర్భంలో మన ట్రైబల్ ఎమ్మెల్యేలు నన్ను రిక్వెస్ట్ చేస్తే, నేను దాన్ని కన్సిడర్ చేసి, వాళ్లు కూడా వ్యవసాయం చేసుకుంటారు కాబట్టి వారికి ఇవ్వాలని రైతుబంధు సహకారం అందిస్తున్నాం. తమరు కూడా నిజామాబాద్ జిల్లాలో రిప్రజెంట్ చేశారు. అక్కడ కూడా వాళ్లందరికీ ఇవ్వడం జరుగుతోంది. ఈ సర్వేలో ఉన్న పోడు భూముల వ్యవహారాన్ని తేలుస్తామని ప్రజలకు మేము కూడా హామీ ఇచ్చి ఉన్నాం. అది తేలవలసిన అవసరముంది.

ఇక అటవీ అధికారులు, గిరిజనుల మధ్య గొడవలు ఉండటం, సుహృద్భావ వాతావరణం చెడిపోవడమనేది ఏ రకంగా మంచిది కాదు. కాబట్టి అది సమసి పోవాలి, ఏదో ఒక పద్ధతిలో ఆ సమస్య పరిష్కారం కావాలి. శ్రీమతి సత్యవతి రాథోడ్ గారి ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం. ఇప్పటికీ పలు దఫాలుగా వాళ్లు చర్చలు చేశారు. మొత్తంగా ఇచ్చిన 3,08,000 ఎకరాల ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు కాకుండా ఎంత భూమి పోడు వ్యవసాయం చేస్తున్నారో, ఒకసారి లెక్క తేలిస్తే అక్కడికి స్టాప్ చేసి, వాళ్లకు కూడా రైతుబంధు, ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు, వగైరా ఇస్తే ఆ సమస్య సమసి పోతుంది. వీళ్లమధ్య ఘర్షణ కూడా తప్పిపోయే పరిస్థితి ఉంటుంది. అది కావాలంటే ఈ యాక్టు యొక్క తేదీని ఎక్స్‌టెండ్ చేయమని కేంద్ర ప్రభుత్వానికి మనం విజ్ఞప్తి చేయవలసిన అవసరముంటుంది. షార్ట్ పీరియడ్‌లో ఆ సబ్ కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాత 3,08,000 ఎకరాలకు అదనంగా ఎంత భూమి ఇప్పుడు పోడు వ్యవసాయంలో ఉందో తెలుసుకుని, శాసనసభలో ఒక యునానిమస్ రిజల్యూషన్ పాస్ చేసి, కేంద్రానికి పంపిద్దాం. అవసరమైతే ఆల్–పార్టీ డెలిగేషన్ వెళ్లి ప్రధాన మంత్రి గారిని కలిసి, మన రాష్ట్ర గిరిజనుల తరపున కేంద్ర ప్రభుత్వానికి చెబుదాం. దయచేసి వెంటనే మాకు పరిష్కారం కావాలి, దీనికి కొద్దిగా డేట్ ఇవ్వమని చెబుదాం. ఆ రకంగా ముందుకు పోదాం.

2.50 మ. RoFR పట్టా ఇచ్చినంత మాత్రాన వారు ఓనర్స్ కారు. అటవీ భూములకు ఓనర్ మాత్రం ఫారెస్టే ఉంటుంది. వీరికి కొన్ని సదుపాయాలు వస్తాయి. ఫారెస్ట్ లైక్ కల్టివేషన్ అంటారు. గౌరవ సభ్యులు రఘునందన్ రావు గారు చెప్పినట్లు కొన్ని విలువైన పండ్ల వృక్షాలను వారికి ఆదాయం వచ్చేటట్లుగా పెంచుకోవడానికి మాత్రమే ఈ చట్టం దోహద పడుతుంది. జీవన భృతికోసం మాత్రమే అటవీ భూములకు పట్టాలు ఇస్తారు తప్ప వారు పట్టాదారులు కాలేరు. వీలైనంత త్వరలోనే క్యాబినేట్ సబ్ కమిటీ నివేదిక వస్తుందని నేను భావిస్తున్నాను. అటవీ అధికారులకు వారిపై దాడులు మరియు గందరగోళం చేయడకూడదని స్పష్టంగా చెప్పాము. అదేవిధంగా మన రాష్ట్ర గిరిజనులపై రెండు రకాలుగా దాడులు జరుగుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లినప్పుడు వారితో మాట్లాడాను, తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా వారితో మాట్లాడాను. మహారాష్ట్ర లంబాడిలు వచ్చి కొన్నిరోజులు అక్కడ ఉండి నివాస ధృవీకరణ

పత్రం తీసుకుని, క్రింది స్థాయి అధికారులకు లంచం ఇచ్చి అక్కడ రేషన్ కార్డులు పొందుతున్నారు. దాని వల్ల మన లంబాడి ప్రజలు విద్యా, ఉద్యోగ ఇతరత్రా హక్కులు కోల్పోయే ప్రమాదం ఉంది. ఆ విషయం గురించి రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారితో మాట్లాడాను. అదే విధంగా ఇన్‌ఫిల్ట్రేషన్ ఎలా ఆపు చేయాలి, ఏ విధంగా మన గిరిజనులను రక్షించుకోవాలో చర్చించాము.

రెండవ సమస్య వరంగల్, ఖమ్మం జిల్లా ములుగు తదితర ప్రాంతాలలో ఛత్తీస్‌ఘడ్ బార్డర్ నుంచి గుత్తికోయ వారు వస్తున్నారు. వారు మన రాష్ట్ర కోయజాతి వారిలానే ఉంటారు కానీ, కొద్దిగా ఫెరోసియస్‌గా ఉంటారు. వారు రాత్రికి రాత్రే అడవి మధ్యలో వెళ్లి అడవిని కొట్టేసి క్యాంపులు పెట్టేస్తారు. వీరి ఇన్‌ఫిల్ట్రేషన్ కూడా సమస్యగానే ఉంది. గౌరవ సభ్యులు అనసూయగారు చెప్పినట్లుగా చాలా మంది తాతల కాలం నుంచి అటవీ భూములను సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గతంలో కొద్దిగా ఉపశమనం వచ్చింది. భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండ ఉండడానికి కేంద్రంతో పోరాడి వారికి ఆ హక్కులు కల్పించాల్సిందే. శాసనసభలో ఏకగ్రీవంగా అమోదించుకుని పోతే కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తుందని నేను అనుకోవడం లేదు. చట్టం అల్రెడీ పాస్ చేసి ఉన్నారు. కటాఫ్ డేట్ పెంచి మనకు అవకాశం ఇస్తే సరిపోతుంది. నేను ఆ మధ్యన గౌరవ కేంద్ర గిరిజన శాఖమాత్యులతో మాట్లాడడం జరిగింది. తీర్మానం తీసుకుని వస్తే నేను గౌరవ ప్రధాన మంత్రిగారితో మాట్లాడి క్లియర్ చేయిస్తానని చెప్పారు. కాబట్టి వీలైతే ఈ శాసనసభ ముగిసేలోపే తీర్మానం చేసే ప్రయత్నం చేద్దామని గౌరవ సభ్యులకు తెలయజేస్తున్నాను. క్యాబినెట్ సబ్ కమిటీ చాలా సమావేశాలు నిర్వహించారు, ఫారెస్టు శాఖ వారు కూడా వారికి నివేదికలు సమర్పించి ఉన్నారు. వారు ఆరు, ఏడు లక్షల ఎకరాలలో ఉన్నట్లుగా నాకు సమాచారం వస్తోంది. అనాదిగా అడవులలో ఉన్న వాళ్లను అక్కడి నుంచి తీసివేయడం కూడా సరైనది కాదు. వారి జీవనోపాధి మీద దెబ్బకొట్టడం సరైనది కాదు. అదేసమయంలో గుత్తి కోయ వారు, ఇతరులు వేరే రాష్ట్రాల నుంచి అడవులను ధ్వంసం చేస్తే మనం తిరిగి మొదటికే వస్తాం. కాబట్టి మన గిరిజనలు మూడు లక్షలే కాకుండా ఆరు, ఏడు లక్షలు ఉన్నట్లుగా సమాచారం వస్తోంది. అటవీశాఖ వారికి మీరు ఫాల్స్ ప్రెస్టేజీ పోతే కాదు ఈ విషయాన్ని బాధ్యతాయుతంగా ఆలోచించాలని తెలిపాను. మొత్తం దాదాపు 10 లక్షల ఎకరాలకు గాను ఆర్వోఎఫ్ఆర్ పట్టాలిచ్చి, అక్కడితో స్టాప్ చేసి, తదుపరి ఆక్రమణలు చేయవద్దని చెబుదాం అనే మాట చెప్పాను. ఈ ప్రతిపాదనను తీసుకుని కేంద్రం వద్దకు వెళ్లినట్లైతే వారు కూడా అంగీకరించే అవకాశం ఉంటుంది కాబట్టి, వీలైతే ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపే తీర్మానం పాస్ చేసుకుని మనం ముందుకు పోదామని తెలియజేస్తున్నాను. తప్పకుండా ఆ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించుకుందామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కొన్ని జిల్లాలలో కొంత మంది కలెక్టర్లతో శాంపుల్ సర్వే కూడా నేను చేయించాను. ఉదాహరణకు నాగార్జునసాగర్‌లో ఎంత ఉందనే సమాచారాన్ని సదరు జిల్లా కలెక్టరు కొంత సమాచారాన్ని ఇచ్చారు. మొత్తానికి ఆ సమస్యకు పరిష్కారం కావాలి.

దానితోపాటు గౌరవ సభ్యులు అక్బరుద్దీన్, రాజా సింగ్, మల్లు భట్టి విక్రమార్క గార్లతో పొద్దున మాట్లాడడం జరిగింది. అదే పద్ధతిలో మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో కూడా మాట్లాడడం జరిగింది. దీనిని కొంత చేసి మధ్యలో వదిలేస్తే మరలా మొదటికే వచ్చే ప్రమాదం ఉంది. ఇది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగాలి. హరిత ఉద్యమానికి ప్రపంచ వ్యాప్తంగా పెట్టిన స్థిరమైన లక్ష్యాల దృష్ట్యా చూసినా, వాతావరణం, పర్యావరణం వల్ల కలుగుతున్న ముప్పు దృష్ట్యా చూసినా, మనకు వర్షాలు మంచిగా కురవాల్సిన దృష్ట్యా చూసినా, కాలుష్యం నుంచి జనాభాను రక్షించుకునే దృష్ట్యా చూసినా దీనిని నిరంతర ప్రక్రియగ కొనసాగిస్తేనే బాగుంటుంది.

ఇలాంటి చొరవ ప్రపంచంలో ఒకే ఒక చోట తీసుకున్నట్లు నేను విన్నాను. దానికి ముఖ్యమైన టూల్‌గా నేను భావిస్తున్నా, ఇప్పటివరకైతే చాలా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇది కూడా విజయవంతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను. దీనికి నిరంతరం నిధుల లభ్యత కలుగజేయాల్సిన అవసరం ఉంది. కొన్ని ప్రభుత్వాల ప్రాధాన్యతల మీద అధారపడి ఉంటుంది. కొన్ని ప్రభుత్వాలు ఎక్కువ నిధులు కేటాయించవచ్చు, కొన్ని ప్రభుత్వాలు కేటాయించకనే పోవచ్చు. నేను శాసనసభ సభ్యునిగా ఉన్నప్పుడు ఒక్కొక్క సంవత్సరం వందకోట్లు , యాభైకోట్ల రూపాయలు కూడా దొరికేవి కాదు. కొన్ని సంవత్సరాలైతే 150 కోట్ల రూపాయలు ఫారెస్టు శాఖ నుంచి వస్తే 150 రూపాయలు కూడా బడ్జెటులో పెట్టలేదు అలాంటి సంవత్సరాలు కూడా చూశాను. వాటి వల్లనే ఈ పరిస్థితి మనకు సంభవించింది.

అలా కాకూడదంటే నిరంతర ప్రక్రియగా కొనసాగాల్సిన ఆవశ్యకత ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉంది. గౌరవ సభ్యులు పాషాఖాద్రి గారు విద్యార్థులను, ఉపాధ్యాయులను, కమ్యూనిటీని, ఎన్జీవోలను భాగస్వాములను చేయాలని మంచి సలహా ఇచ్చారు. ఇప్పటికే చేస్తున్నారు. కాబట్టి Sense of participation by one and all రావాలంటే ప్రత్యేకమైన పంథా అవలంబిస్తే బాగుంటుందని నేను భావించాను. దానికి అనుగుణంగా ఒక ప్రతిపాదన సభ ముందుకు తీసుకువస్తున్నాను. నిన్న మన రాష్ట్రంలో పనిచేసే ఆల్ ఇండియా అధికారులతో మొదలుపెట్టాను. మన రాష్ట్ర ఐఏయస్ ఆఫీసర్లతో మాట్లాడాను, మన రాష్ట్ర ఐఏయస్ ఆఫీసర్ల సంఘానికి వారు అధ్యక్షులు, వారు కమిటీ సభ్యులతో మాట్లాడి నిరంతరం ప్రతినెలా వారి జీతంలో నుంచి వంద రూపాయలు హరిత నిధికి ఇవ్వడానికి ఐఏయస్ అధికారులు ఒప్పుకున్నారు, నేను వారందరికీ మనందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఐపియస్ అధికారుల సంఘానికి మన డిజీపీగారు అధ్యక్షులుగా ఉన్నారు. వారితో కూడా నేను మాట్లాడాను, వారు కూడా అంగీకరించారు. ప్రతి మాసం వారి శాలరీ నుంచి తెలంగాణ గ్రీన్ ఫండ్‌కు వంద రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించారు. వారికి కూడా సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఐయఫ్ఎస్ వారిని కూడా సంప్రదించాం. పిసిసియఫ్ గారి అధ్వర్యంలో వారు కూడా అంగీకరించారు. ప్రతి మాసం వారి శాలరీ నుంచి తెలంగాణ గ్రీన్ ఫండ్‌కు వంద రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించారు. మన రాష్ట్రంలో పనిచేసే ఆల్ ఇండియా సర్వీస్ ఆఫీసర్స్ నిరంతరంగా ఈ హరిత ఉద్యమానికి కొనసాగించడానికి వారి వంతు కాంట్రిబ్యూషన్‌గా టోకెన్‌గా ప్రతినెలా వంద రూపాయలు వారి శాలరీ నుంచి ఇవ్వడానికి ముందుకు వచ్చారు. వారందరికీ ఈ సభ తరపున ధన్యవాదాలు తెలయజేస్తున్నాను.

అదేవిధంగా కొన్ని నిధులు ఎప్పటికప్పుడు రావాలంటే National Academy of Construction (NAC) అనే సంస్థను ఏర్పాటు చేసుకున్నాము. దానిని ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో దానిని కొనసాగిస్తుంటాము. దాని ద్వారా కూడా గతంలో పెట్టిన నిబంధనల ప్రకారం 0.1శాతం రాష్ట్రంలో చేపట్టబడే అన్ని రకాల కాంట్రాక్టులు కార్పోరేషన్, ప్రభుత్వం కావచ్చు ఇతరత్రా కావచ్చు 0.1 కాంట్రిబ్యూషన్ సంస్థకు వస్తుంది. మనకున్న సమాచారం మేరకు ప్రతి సంవత్సరం 25 నుంచి 35 కోట్ల రూపాయల వరకు NAC సంస్థకి ఆదాయం వస్తోంది. దాని ద్వారా శిక్షణా కార్యక్రమాలు వివిధ జిల్లాల్లో, హైదరాబాదులో పెట్టావు చక్కగా నిర్వహించబడుతున్నాయి. Skill Development Training Programme వల్ల చాలా మంది లబ్ధి పొందుతున్నారు. ఆ విధంగా NAC విజయవంతంగా కొనసాగుతోంది.

3.00 మ. ఈ హరిత నిధికి నిరంతరం నిధుల కూర్పు జరగాలంటే అనేక స్ట్రేటజీస్ అవలంబించాలి కాబట్టి దాంట్లో భాగంగా న్యాక్ నుంచి హరిత నిధికి 0.1శాతం వచ్చేలా ప్రపోజ్ చేస్తున్నాం. దాని క్రింద రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్లు వచ్చే పరిస్థితి ఉంటుంది. డబ్బులే కాదు,

డబ్బు విలువ ఎంతన్నది కాదు, everyone should feel. మొక్కలు వేస్తే అందులో నా కంట్రిబ్యూషన్ కూడా ఉందనే ఫీలింగ్ రావాలి.

మన రాష్ట్రంలో పని చేసే అధికారులు, ఉద్యోగులు లక్షల సంఖ్యలో ఉంటారు. వాళ్లను కూడా కన్సల్ట్ చేయడం జరిగింది. గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు శ్రీమతి మమత గారిని కన్సల్ట్ చేశాం. మిత్రులు మామిళ్ల రాజేందర్ గారు టిఎన్‌జీఓ అసోసియేషన్‌కి అధ్యక్షులుగా ఉన్నారు. వారిని కూడా కన్సల్ట్ చేశాం. రాష్ట్రంలో వివిధ రకాల ఉపాధ్యాయ సంఘాలున్నాయి. పిఆర్‌టియు-టిఎస్, టిటియు, పిఆర్‌టియు, ఆర్‌యుపిపి, టిఆర్‌టిఎఫ్, ఎస్‌టియు, టిఎస్‌యుటిఎఫ్ వంటి ఉపాధ్యాయ సంఘాలున్నాయి. ఈ సంఘాల వారందరితో చీఫ్ సెక్రటరీ గారు స్వయంగా మాట్లాడారు. వీళ్ల మీద ఎక్కువ భారం పెట్టడం లేదు. మన ప్రభుత్వోద్యోగులు, టీచర్ల సంఘాలు, టిఎన్‌జీఓ సంఘాలు, గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘాలు కూడా టోకెన్ పార్టిసిపేషన్ క్రింద ప్రతి నెలా ఇరవైఐదు రూపాయలను వాళ్ల శాలరీ నుంచి ఇవ్వమన్నాం, వాళ్లందరూ కూడా కన్సెంట్ ఇచ్చారు. మన ఉద్యోగ సంఘ నాయకులకు, ఉద్యోగు లందరూ కూడా తెలంగాణ హరిత నిధికి కంట్రిబ్యూట్ చేయడానికి ముందుకు వచ్చినందుకు నా తరఫున, రాష్ట్ర ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను.

The charity should begin at home అన్నట్లుగా, మనం పెద్ద వాళ్లం, పెద్ద బాధ్యతల్లో ఉన్నాం కాబట్టి, మనం కూడా ముందుకు రావాలి, మన పార్లమెంటు సభ్యులు, మన శాసనసభ్యుల విషయం గురించి కూడా నేను ఆలోచించడం జరిగింది. మన రాష్ట్రానికి చెందిన గౌరవ పార్లమెంటు సభ్యులు, గౌరవ శాసన పరిషత్ సభ్యులు, గౌరవ శాసనసభ సభ్యులున్నారు. నామినేటెడ్ ఎమ్మెల్యేతో కలుపుకొని మన ఎమ్మెల్యేలు 120 మంది ఉన్నారు. అలాగే శాసన పరిషత్తులో 40 మంది ఎమ్మెల్సీలున్నారు. లోక్‌సభ మరియు రాజ్యసభ కలుపుకొని మన ఎంపీల సంఖ్య 24 వరకుంది. 160 ప్లస్ 24 కలిపితే మొత్తం 184 మంది ప్రజాప్రతినిధులు ఉన్నత స్థాయిలో ఎన్నికైన వారున్నారు. నేను ప్రతిపాదన చేసిందేమంటే, గౌరవ పార్లమెంటు సభ్యులు, శాసన పరిషత్తు సభ్యులు, శాసనసభ్యులు ప్రతినెలా ఒక రూ.500/- హరిత నిధి క్రింద మన శాలరీ నుంచి ఇద్దామని చెప్పడం జరిగింది. మా పార్టీ శాసనసభ్యులు అందరూ ఒప్పుకున్నారు. మా పార్టీ పార్లమెంటు సభ్యులు ఇప్పుడు 16 మంది ఉన్నారు. 24 మంది పార్లమెంటు సభ్యులలో మా టిఆర్‌ఎస్ పార్టీకి చెందిన సభ్యులు 16 మంది (ఏడుగురు రాజ్యసభ సభ్యులు, తొమ్మిది మంది పార్లమెంటు సభ్యులు) ఉన్నారు. వాళ్లు కూడా అంగీకరించారు. అదే విధంగా మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా అంగీకరించారు. మిగతా పక్షాల సభ్యులకు నా వైపు నుంచి అప్పీల్ చేస్తున్నాను. గౌరవనీయులు అక్బరుద్దీన్ ఓవైసీ గారితో ఫోనులో మాట్లాడాను. మిత్రులు భట్టి విక్రమార్క గారితో మాట్లాడాను, రాజాసింగ్ గారితో మాట్లాడాను. క్లారిఫికేషన్స్ సందర్భంగా ఆ పార్టీల వాళ్లు కూడా ముందుకొచ్చి ప్రకటన చేస్తారని నేను ఆశిస్తున్నాను.

తెలంగాణ హరిత నిధికి నిధులు సమకూర్చాలంటే రకరకాల స్ట్రేటజీస్ అవసరం ఉంటుంది. ఈ నిధికి కంట్రిబ్యూషన్ కేవలం ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల నుండే కాకుండా ఇతర మార్గాల ద్వారా సమకూర్చాలని ఇంకా కొన్ని ప్రతిపాదనలు కూడా వచ్చాయి. ఈ అంశంపై చర్చిస్తుంటే చాలా మంది చెప్పారు. మనం పలు రకాల లైసెన్సులు రెన్యువల్ చేస్తుంటాం. మెడికల్ షాప్స్, ఫెర్టిలైజర్ షాప్స్, వైన్ అండ్ బార్ షాప్స్ కావచ్చు, రకరకాల వ్యాపార సంస్థలుంటాయి. వాటిని సంవత్సరానికి లేదా రెండు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేస్తుంటాం. Per annum or by yearly renewalకి వచ్చినపుడు ఒక రూ.1000/- వాళ్లు హరిత నిధి క్రింద జమ చేయమని ఒక నిబంధన పెట్టుకుంటే కొంత డబ్బు వచ్చే ఆస్కారం ఉంటుంది. వాళ్లకు అదొక పెద్ద విషయం కూడా కాదు. But sense of participation develop చేయాలనే ఉద్దేశంతో దాన్ని కూడా ఆలోచన చేయడం జరిగింది.

అదే విధంగా రాష్ట్రంలో భూముల క్రయ విక్రయాలు జరుగుతుంటాయి. లక్షల రూపాయలు పెట్టి రిజిస్ట్రేషన్స్ చేయించుకుంటుంటారు. పెద్ద పెద్ద ప్రాపర్టీస్ రిజిస్ట్రేషన్స్ జరుగుతుంటాయి. ప్రతి రిజిస్ట్రేషన్ మీద హరిత నిధి క్రింద ఒక యాభై రూపాయలు వసూలు చేయాలని ఒక ప్రతిపాదన చేయడం జరిగింది. మన రాష్ట్రంలో సుమారు 7800 నుండి 8000 వేల పైచిలుకు ప్రతిరోజూ రిజిస్ట్రేషన్స్ అవుతుంటాయి. Rs.50/- per registration is not a costly thing. కానీ అది కూడా వస్తే నిధికి ఎక్కువ మొత్తం వచ్చే ఆస్కారం ఉంటుంది. ఆవిధంగా తెలంగాణ హరిత నిధి చాలా అద్భుతంగా ఉంటుందనే ఆలోచన చేయడం జరిగింది. దాన్ని కూడా నేను ప్రతిపాదిస్తున్నాను.

అదే విధంగా విద్యార్థుల నుండి very little money collect చేయాలని ప్రతిపాదించాం. పిల్లలకు ఆ సోయి రావాలి కాబట్టి, దీంట్లో మా పాత్ర కూడా ఉందనే అభిప్రాయం వాళ్లకి కలగాలి కాబట్టి కేవలం అడ్మిషన్ టైములోనే కలెక్ట్ చేయడం జరుగుతుంది. స్కూల్ విద్యార్థులైతే అడ్మిషన్ టైములో రూ.5/-, హైస్కూల్ విద్యార్థులు రూ.15/-, ఇంటర్మీడియట్ విద్యార్థులు రూ.25లు, డిగ్రీ విద్యార్థులు రూ.50/-, మెడిసిన్, ఇంజినీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులు రూ.100/- . ఈవిధంగా అడ్మిషన్ టైములో వాళ్ల నుంచి కలెక్ట్ చేసినట్లయితే ఆ sense of participation లక్షలాదిగా ఉండే స్టూడెంట్ కమ్యూనిటిలో వస్తుందని భావిస్తున్నాం. కొంత మంది మిత్రులు ఇప్పటికే కొన్ని సూచనలు చేశారు. ఈవిధంగా చేస్తే ఈ పథకం చాలా అద్భుతంగా ముందుకు పోయే ఆస్కారం ఉంటుంది. ఈ గ్రీన్ ఫండ్ ఇనీషియేటివ్ మన రాష్ట్రానికి చాలా గొప్ప పేరు తెస్తుంది. ఇప్పటికే తెలంగాణ హరిత హారం పథకానికి యుఎన్ఓ గుర్తింపు వచ్చింది. చాలా అద్భుతంగా జరుగుతోంది, అనేక మంది దీన్ని హర్షిస్తున్నారు. Forest rejuvenation ఆనందాన్ని కలిగిస్తోంది. Initiative of this Green Fund తప్పకుండా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారుతుంది. ఒక మంచి precedent తయారవుతుంది. దీన్ని గౌరవ సభ్యులందరూ యునానిమస్‌గా ఆమోదిస్తారని నేను అనుకుంటున్నాను. మా పార్టీ సభ్యులందరూ ఆమోదించారు. తెలంగాణ హరిత నిధి లేదా తెలంగాణ గ్రీన్ ఫండ్ ఒకటి క్రియేట్ చేసి దానికి నిరంతరం నిధుల కూర్పు జరుగుతుంటే, ఆ sense of participation ప్రజల్లో వస్తే చాలా అద్భుతంగా ఉంటుంది కాబట్టి ఆ రకంగా ఆమోదించి ముందుకు పోదామని తెలియజేస్తున్నాను.

ఈ పోడు భూముల సమస్యకు సంబంధించి వీలైతే ఈ శాసనసభ సమావేశాలు ముగిసే లోపే అన్ని పార్టీల వాళ్లం కలిసి యునానిమస్‌గా రెజల్యూషన్ పాస్ చేసి దాన్ని కేంద్రానికి తీసుకొని పోదామని, ఆ ప్రయత్నం చేస్తామని నేను హామీ ఇస్తూ, చర్చలో పాల్గొన్న సభ్యులకు, అమూల్యమైన సూచనలు చేసిన సభ్యులకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, తమరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోడెం వీరయ్య (భద్రాచలం):– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు హరిత హారం గురించి అన్ని విషయాలు కూలంకషంగా చెప్పడం జరిగింది. మేము కూడా వినడం జరిగింది. మేము ఈ కార్యక్రమానికి వ్యతిరేకం కాదు. మేము దాన్ని స్వాగతిస్తున్నాం కానీ మేము చెప్పే ఒక విషయాన్ని గుర్తు పెట్టుకొని చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎందుకంటే గిరిజనులకు సంబంధించి పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని సభలో చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప పరిష్కరించడం లేదు. దయచేసి కాలయాపన చేయకుండా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే నేను అటవీ ప్రాంతంలో ఉండే వ్యక్తిని. అడవులు తెలుసు, అడవి జీవితాలు తెలుసు, జంతువులు, పక్షులు తెలుసు. కానీ నేడు ఏమీ లేకుండా అడవులన్నీ ధ్వంసం అయిపోతున్నాయి. గిరిజన ప్రాంతాలలో అధ్వాన్నమైన పరిస్థితులున్న ఈ తరుణంలో ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకొని గిరిజన ప్రాంతాలలో పోడు భూములు సమస్యపై దృష్టి సారించి గిరిజనులకు న్యాయం జరిగేలా చూడవలసిన అవసరం ఉందని గుర్తు చేస్తున్నాను.

నా నియోజకవర్గానికి సంబంధించిన ప్రత్యేక అంశాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. ఏడు మండలాలు ఆంధ్రాలో కలిసిపోయాయి. దాంతో మా భద్రాచలాన్ని ఐల్యాండ్ చేశారు. ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను, ఈ శాసనసభలో ప్రత్యేకంగా ఒక తీర్మానం చేసి సెంట్రల్ గవర్నమెంటుకి పంపుతారా లేక మన ప్రక్క రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారితో మాట్లాడి మాకు తిరిగి ఐదు గ్రామ పంచాయతీలు ఇప్పించకపోతే అక్కడ ఉన్న ప్రజానీకానికి డంపింగ్ యార్డులు, గ్రేవ్‌యార్డులకు ఇబ్బంది కలుగుతుంది. చెప్పక తప్పదు కాబట్టి చెబుతున్నాను.

పర్యావరణాన్ని పరిరక్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది. గిరిజన ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఫారెస్టు అధికారులు, ఉన్నతాధికారులు, డిపార్టుమెంటు మొత్తం ఫారెస్టు డెవలప్‌మెంటు మీద ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఒక చిన్న మొక్కను కూడా నరకకుండా, అడవి నుంచి ఏమీ బయటకు పోకుండా పర్యవేక్షణ చేసినపుడే అడవులు రక్షించబడతాయి తప్ప ఇక్కడ ఎన్ని ప్రసంగాలు చేసిన, ఈ పథకం గురించి ఎంత చెప్పినా లాభం లేదని ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. అడవులన్నవి మానవ జీవనానికి, ప్రకృతికి మూలమనే విషయం మనందరికీ తెలుసు.

3.10 మ. నా చిన్నప్పుడు నా ప్రాంతం పెద్ద పెద్ద మానులు, సెలయేరులతో కూడిన మంచి వాతావరణంలో ఉండేది. అలాంటి వాతావరణం రాను రాను దిగజారిపోతూ ఆ ప్రాంతమంతా అంధకారమయ్యే పరిస్థితి వచ్చింది. మన మిత్రుడు రఘునందన్‌రావు గారు చెప్పిన విధంగా మా ప్రాంతం అవుతుందనే భయం కూడా నాకు ఉన్నది. ముఖ్యమంత్రిగారు మాట చెబుతున్నారు గానీ అమలు చేయడం లేదు. గిరిజన ప్రాంతాల పట్ల దయచూపి తప్పనిసరిగా చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే హరితహారానికి మేం వ్యతిరేకం కాదు. హరితహారం అనేది గిరిజన ప్రాంతాలలో ప్రత్యేకంగా గిరిజనుల భూములు లాక్కోవడం, అటవీ హక్కుల చట్టం కింద ఉన్న కొన్ని భూములను లాక్కోవడం, కొన్ని భూములకు సంబంధించి 25, 30 సంవత్సరాల నుంచి గిరిజనులు కాస్తులో ఉన్నటువంటి భూములను కూడా లాక్కోవడం జరుగుతున్నది. కాబట్టి వీటన్నింటిని ప్రత్యేకంగా పర్యవేక్షించే బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని తమరి ద్వారా తెలియజేసుకుంటూ దీనికి సరైన సమాధానం చెప్పాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు:– అధ్యక్షా, వీరయ్య గారు చెప్పిన విషయాలను ఇందాక సభ్యురాలు అనసూయగారు కూడా చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేసే క్రమంలో ప్రభుత్వ భూములను అక్వైర్ చేస్తారు. కొన్ని సందర్భాలలో అంటే ఇరిగేషన్ ప్రాజెక్టులు వంటి వాటి గురించి భూసేకరణ చేసిన సందర్భంలో అక్కడ ఎవరున్నా వారి భూమి పోతుంది. ఇటువంటి పరిస్థితులలో దాని వాల్యూ గురించి అంచనా వేయడానికి టెక్నికల్ సెక్షన్ ఉంటుంది. టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం వీలైనంత వరకు అసైన్డ్ భూములు అంటే పేదల భూములు, అవి వారి బ్రతుకుదెరువు కోసమే ఇచ్చినవి కాబట్టి వాళ్లకు ఉపాధి పోకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకు అసైన్డ్ భూములను అవాయిడ్ చేయమని చెప్పడం జరిగింది. ఒకవేళ ఎక్కడైనా గత్యంతరం లేదన్నప్పుడు అసైన్డ్ భూములను తీసుకుంటే గనుక మా ప్రభుత్వం పెట్టిన నిబంధన ప్రకారం ఇతరులకు ఏ రకమైన నష్టపరిహారం చెల్లిస్తున్నారో అదే మాదిరిగా వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలని నిర్ణయించడం జరిగింది. గతంలో అయితే వాళ్లకు పదో పరకో ఇచ్చి పంపించేవారు. కొన్ని సందర్భాలలో అయితే ఏం ఇచ్చేవారు కాదు. అటువంటి పరిస్థితి ఇప్పుడు లేకుండా వందకు వంద శాతం ప్రైవేటు భూములను భూసేకరణ చేస్తే ఎంత నష్టపరిహారం చెల్లిస్తున్నామో అంత అసైండ్ భూములకు కూడా చెల్లించాలని నిర్ణయించాము. వీలైనంత వరకు అసైన్డ్ భూములను అక్వైర్ చేయొద్దని చెప్పాము. ఒకవేళ తప్పనిసరై, అనివార్యమై తీసుకుంటే ఇతరులతోబాటు వారికి కూడా సమానంగా నష్టపరిహారం చెల్లించమని నేను ఆదేశించిన విధంగా అది అమలులో కూడా

జరుగుతున్నది. కొన్ని సందర్భాలలో నేను మా అధికారుల మీద కోపం కూడా చేశాను. పేద ప్రజల పట్ల మాకు కూడా సమాన బాధ్యత మరియు కన్‌సర్న్ ఉన్నది. భూములు లాక్కోవడమనేది మా ప్రభుత్వ లక్ష్యం కాదు. ఎక్కడైనా అనివార్యంగా అభివృద్ధి కార్యక్రమాల కోసం తీసుకోవాల్సిన అవసరం ఏర్పడితే ఇతరులతోబాటు సమాన నష్టపరిహారం ఇప్పించే బాధ్యత మాదేనని హామీ ఇస్తున్నాను.

రెండవది ఎక్కడైనా అసైన్డ్ భూములను అనవసరంగా తీసుకున్నట్లు సభ్యుల దృష్టిలో ఉంటే చెప్పండి. అవి తీసుకోవాల్సిన అవసరం లేకుండా ఎక్కడైనా అధికారులు అతిగా వెళ్లి తీసుకుంటే గనుక అలాంటి వాటిని తప్పనిసరిగా అవాయిడ్ చేయిస్తాము.

మూడవది భద్రాచలం నియోజకవర్గంలోని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదరాబాదరాగా మన దగ్గరి నుంచి సీలేరు పవర్ ప్లాంటుతోబాటు ఏడు మండలాలను కూడా ఆంధ్రప్రదేశ్ వారు లాగేసుకున్నారు. దీని గురించి నేను ప్రధానమంత్రి గారితో కూడా ఘర్షణ పడ్డాను. ప్రధానమంత్రి గారు పదవి చేపట్టిన కొత్తలో వారిని చాలా ఘాటుగా విమర్శించిన వారిలో నేనొకడిని. నేను వారిని సదరు విషయంలో చాలా స్ట్రాంగ్‌గా విమర్శించాను. కారణమేమంటే ఏడు మండలాలను తీసుకోవాల్సిన పద్ధతి అది కాదు. వాళ్లు ఏం చేశారంటే వారికి ఇష్టం ఉన్న పద్ధతిలో గీత గీసేసి ఆ ఏడు మండలాలకు రెవెన్యూ లేదని తీసుకున్నారు. దానివల్ల వచ్చిన పరిణామమేమంటే వీరయ్య గారు చెప్పినట్లుగా భద్రాచలం టౌన్‌లో కూడా కొంత భాగం ఆంధ్రప్రదేశ్‌కు పోయింది. ఆ తరువాత తెలంగాణ వాళ్లు తెలంగాణకు వెళ్లడానికి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు సంక్రమించిన మండలాలను దాటుకుంటూ వెళ్లాల్సి వస్తున్నందున చాలా ఇబ్బందికరంగా ఉన్నది. గతంలో వెంకయ్యనాయుడు గారు మంత్రిగా ఉన్నప్పుడు వారికి, చంద్రబాబునాయుడు గారికి కూడా నేను చెప్పిందేమంటే మీరు పోలవరం ప్రాజెక్టు గురించి మా ఏడు మండలాలను తీసుకున్నారు, కానీ భద్రాచలం పట్టణానికి ఇదొక ఇబ్బందికరంగా తయారైంది. ఇది పద్ధతి కాదు కాబట్టి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కలిసి ఒక నిర్ణయం తీసుకుంటే కేంద్రం కూడా ఆమోదిస్తుందని చెప్పాను కానీ వారు చెయ్యలేదు. ఆ తరువాత అప్పటి ప్రభుత్వం మారిపోయి వేరే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇప్పుడున్న ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి జగన్ గారితో కూడా సదరు విషయమై నేను మాట్లాడితే వారు నోటి మాటకేమో ఒప్పుకుంటున్నారు కానీ కాగితం మీద పెట్టమంటే వెనకా ముందు అవుతున్నారు. తప్పకుండా మరొక్కసారి సీరియస్‌గా వారితో ప్రయత్నం చేస్తాము. ఒకవేళ వారు నిరాకరిస్తే ప్రధానమంత్రి గారిని కూడా అడుగుదాం, ఎలాగూ పోడు భూముల విషయంలో మనం ఆల్ పార్టీ బృందం ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి గారిని కలవక తప్పదు. ఆ సందర్భంలో ఆ ఫోటోలు, ఆ వీడియోలను కూడా ప్రధానమంత్రి గారికి ఇచ్చి ప్రభుత్వంగా ఆ బాధను అధిగమించే ప్రయత్నం తప్పనిసరిగా మేం చేస్తామని సభ్యులు వీరయ్య గారికి తెలియజేస్తున్నాను.

جناب اکبرالدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! متعلقہ منسٹر جناب اندرا کرن ریڈی صاحب اور پھر ان کے بعد قائدِ مقننہ سی ایم جناب کے۔ چندرا شیکھر راؤ صاحب نے بھی اس اہم موضوع پر تفصیلی بیان دیا۔ سی ایم صاحب نے جس قرارداد کی بات کی ہے، ہم اپنی پارٹی کی جانب سے اس کی بھرپور تائید کرتے ہیں۔ اس کے بعد سی ایم صاحب نے اراکینِ اسمبلی کی جانب سے اس پروگرام کے لئے جس contribution کی تجویز پیش کی ہے، اس میں بھی ہمارے ایم ایل ایز اپنی تنخواہ میں سے contribute کریں گے۔ اس کی ہم تائید کرتے ہیں اور اپنی جانب سے بھی اس میں تعاون کا اعلان کرتے ہیں۔ میں اس میں دو clarifications حاصل کرنا چاہتا ہوں۔ سب سے پہلے تو یہ clarification جاننا چاہوں گا کہ یہ جو نوٹ دیا گیا ہے، اس نوٹ کے صفحہ نمبر 3 پر پوری تفصیلات دی گئی ہیں کہ کتنا پیسہ صرف ہوا، 2014-15, 2015-16, 2016-17, 2017-18, 2018-19, 2019-20, 2020-21, اور پھر 2021-22، 24 ستمبر 2021 تک۔ اس میں مکمل figure دیا گیا ہے یعنی 6,555.975 کروڑ روپے صرف ہوئے۔ اس کے لئے بھی میں مبارکباد دیتا ہوں کہ اتنا کام ہوا۔ پھر صفحہ نمبر 4 پر Major achievements بیان کئے گئے ہیں، جس میں کتنے لاکھ ایکڑ جنگلات ہیں ان کی بھی تفصیلات دی گئی ہیں۔ میں اس میں جانا نہیں چاہتا کیونکہ اس نوٹ میں تمام تفصیلات موجود ہیں۔ لیکن Major achievements کے بعد Point No.7 میں یہ کہا گیا کہ

As per the Forest Survey of India report, the forest cover in the State has increased by 3.67% between 2014 and 2017. I was listening to the speech of the concerned Hon'ble Minister and also Hon'ble Chief Minister because. As I am not well versed and do not really completely follow Telugu language, it was being translated. I might have not heard it. If I have not heard it, I would like to be corrected. At the same time, my question through you, is that it has been said that forest cover has increased by 3.67% between 2014 and 2017. So I want to know what is the increase of forest cover from 2017 to 2021.

3.20 మ. I want one more small clarification Sir. If the forest cover is 3.67% from 2014-17 and the amount spent from 2014-17 is Rs.1396 crores. What I assume and understand is that after spending Rs.1396 crores we were able to achieve 3.67% of green cover area. If we minus Rs.1396 crores from Rs.6555 crores, the remaining amount is Rs.5159 crores. When we have achieved 3.67% additional green cover by spending Rs.1,396 Crores, we would have achieved more than 6% green cover by spending Rs.5,159 Crore. I may be right or wrong. Why I am saying this is that we have spent across Rs.6000 crores and survival rate, as per the reply given by the Hon'ble Minister Saheb, is 80 to 95%. If the survival rate is 95% or 80%, in the note it has been stated that our target is to achieve 33% green cover as against the existing 24%. I think by the amount of money that has been spent from 2014-17 and then from 2017-21 we should have achieved at least 6% to 7% additional green cover. Why have we not achieved that? I think we have forgotten to mention something somewhere because I am not very learned or very much educated so I might be wrong.

Hon'ble Speaker Sir, I want second clarification. A book has been tabled, which gives details of forest area Assembly Constituency wise in Telangana State. All the details of all the constituencies have been given. Sir, I would like to ask the Hon'ble Minister for Forest that in Hyderabad there is one constituency by name Bahadurpura, where my colleague and my party represents in this august House. Here it is written that there is no forest area in Bahadurpura Constituency. Sir, again I would say that I am not well read or well learned person, I might be wrong. But, I would like to bring to the notice of this House and also to you that we have a Zoo Park in Bahadurpura constituency. The extent of the zoo park is Ac.380. There are almost 1500 species of birds; mammals, and reptiles, Tigers, lions are also there. 200 years old Mir Alam Tank is also there. In this book it is mentioned that this constituency has zero forest area. I want to be corrected. Does the Zoo Park come under forest cover area or not? Is it managed by Forest Department or not? Is the Forest Department responsible for Zoo Park or not? If yes, then why has it not been mentioned here? Probably, there might be some reason, which I am not aware. But I would like to know the reason why it has not been mentioned in the Book. Lastly, I would request the Hon'ble Chief Minister that we need to create green cover -

Green cover کے ساتھ ساتھ میری آپ سے درخواست یہ ہے کہ اگر ہم پارکس کو بھی ترقی دیں تو بہت ہی اچھا ہوگا۔ آپ نے یہاں پر جی ایچ ایم سی اور ایچ ایم ڈی اے کے بارے میں ساری تفصیلات رکھی ہیں۔ میں آپ کے ذریعہ سی ایم صاحب سے درخواست کروں گا کہ پرانے شہر میں بھی آپ پارکس کو ترقی دیجئے۔ جو نئے علاقے ترقی کر رہے ہیں جیسے فارما سٹی، الکٹرانک سٹی وغیرہ، وہاں پر جو بھی expansion plans آرہے ہیں، ان علاقوں میں آپ پارکس کے لئے جگہ مختص کیجئے تاکہ وہاں پر پارکس کو ترقی دی جاسکے۔ جب وہاں پر آبادی آئے گی، industrialization ہوگا، یا فلاٹس وغیرہ آئیں گے تو وہاں پر ایک green cover بھی ہونا چاہئے۔ شکریہ۔

جناب کے۔چندر شیکھر راؤ(SRI K.CHANDRASHEKAR RAO): سب سے پہلے میں جناب اکبرالدین اویسی صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے میری تجویز کا خیر مقدم کیا اور اپنی پارٹی کی جانب سے تعاون کا اعلان بھی کیا۔ دوسری بات یہ ہے کہ فاریسٹ منسٹر صاحب کا یہ جو نوٹ ہے، اس نوٹ کو ہم ضرور تیار کرتے ہیں، آپ کو جو figures دئے گئے ہیں، 2014-17 کی جو رپورٹ ہے، حکومت ہند کی ایک فاریسٹ ایجنسی ہے، وہ لوگ notify اور declare کرتے ہیں کہ کس ریاست میں کتنے جنگلات بڑھے اور کس ریاست میں کتنے جنگلات گھٹے۔ وہ لوگ اس کو certify کرتے ہیں، ہم نہیں کرتے۔ تو 2014-17 تک جو حالات تھے حکومت ہند نے اس کو 2020-25 میں notify کیا۔ اس کے بعد یہاں پر جو حالات ہوئے اور جو اضافہ ہوا، اس کے رپورٹس حکومت ہند تیار کر رہی ہے جو 2022ء میں آنے کی امید ہے۔ اس وقت وہ تفصیلی رپورٹ ہمارے سامنے آئے گی۔ وہ جو بھی رپورٹ آئے گی، ہم اس کو اس ایوان میں پیش کریں گے۔

دوسری بات یہ ہے کہ زو پارک حلقہ اسمبلی بہادر پورہ میں واقع ہے۔ میں بھی یہ بات ضرور جانتا ہوں، لیکن زو Notified Reserve Forest نہیں ہے، وہاں پر زو قائم کیا گیا ہے اور فاریسٹ ڈپارٹمنٹ ہی اس کو چلاتا ہے۔ فاریسٹ ڈپارٹمنٹ میں ایک Wildlife Wing بھی ہوتا ہے اور وائلڈ لائف کا ایک الگ آفیسر بھی ہوتا ہے۔ فاریسٹ ڈپارٹمنٹ کے تحت جو Wildlife Protection Wing ہوتا ہے، اس آفیسر کی ذمہ داری میں زو ہوتا ہے۔

But Zoo as such is not notified forest area. It is not officially notified.

زو وہاں پر قائم کیا گیا ہے اور وہاں پر چلایا جا رہا ہے، لیکن وہ notified forest area نہیں ہے۔ میں آپ کو اس میں ایک بات بتانا چاہوں گا۔ جس سے سارے ہی ممبران کو فائدہ ہوگا۔ جب نہرو صاحب وزیر اعظم تھے، اس وقت کے یہ سارے notifications ہیں۔ اس میں بھی confusion ہے کہ وہ notifications مکمل نہیں ہیں۔ محکمہ ریونیو اور محکمہ فاریسٹ کا جھگڑا چلتا رہتا ہے۔ اسی طرح ٹرائبل اور فاریسٹ کا جھگڑا چلتا رہتا ہے۔ اس طرح سے یہ ایک compound issue ہے جس میں کئی سرکاری محکمے شامل ہیں۔ جیسے اگر وقف کی زمین ہو، اس میں بھی محکمہ فاریسٹ کے لوگ اچانک آکر اپنا جھنڈا لگا دیتے ہیں۔ 100-150 سال سے اوقافی جائیداد ہوتی ہے، وہاں پر اچانک آکر سروے کر کے بولتے ہیں کہ یہاں تک کی زمین فاریسٹ ڈپارٹمنٹ کی ہے۔ یہ confusion اس لئے ہے کہ فاریسٹ ڈپارٹمنٹ نے اس زمانہ میں جو notify کیا تھا، ان میں سے کچھ کا final notification ہوا جبکہ دیگر کچھ حد تک notify ہو کر رکے ہوئے ہیں۔ اس کے بعد کچھ notify ہوتے ہوتے ویسے ہی رکے ہوئے ہیں۔ اس کے بعد سپریم کورٹ نے ایک ججمنٹ دیا جبکہ اس طرح کے کچھ کیسس سپریم کورٹ میں گئے تو سپریم کورٹ کی مکمل بنچ نے ساری ریاستوں کے کیسوں کو جمع کر کے ایک ایسا notification جاری کر دیا کہ جو بھی notification کی کارروائی شروع ہوئی ہے، treat this as notified and that has became the law of the land.

ہم جانتے ہیں کہ سپریم کورٹ پر ہمارا کوئی اختیار نہیں ہے۔ سپریم کورٹ کے ججمنٹ کے مطابق ایک عجیب طرح کا کام چل رہا ہے۔ لیکن اکبر صاحب! ایک بار ضرور ہے کہ ان چیزوں میں جب تک confusion رہے گا، کافی جھگڑے ہوتے رہیں گے، unnecessary litigation ہوتا رہے گا، لوگوں کا نقصان ہوتا رہے گا اور clarity نہیں رہے گی۔ اس کا ہمیں کوئی حل نکالنا ہوگا۔ میری آپ سے گزارش ہے کہ میں تلنگانہ کا جو مکمل سروے propose کر رہا ہوں، اگر وہ ایک مرتبہ ہو جائے تو کافی چیزیں بشمول اوقافی جائیدادوں، مندروں کی زمینات، سرکاری زمینات اور عوام کی زمینات کا بھی تحفظ ہو سکتا ہے۔ اگر کسی نے غریبوں کی زمینات پر ناجائز قبضہ کر لیا ہو تو ان غریبوں کے ساتھ بھی انصاف ہو سکتا ہے۔ ایک مکمل سروے ہماری کافی مدد کر سکتا ہے۔ کورونا کی وجہ سے وہ کام رکا ہوا ہے لیکن میں آپ کو یقین دلاتا ہوں کہ جلد سے جلد اس کارروائی کو شروع کیا جائے گا۔ تو میں سمجھتا ہوں کہ اس سے کافی چیزیں حل ہو جائیں گی۔ شکریہ۔

3.30 ము. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):–** సార్ క్లారిఫికేషన్. పర్యావరణ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరిత నిధి కోసం వారు చేస్తున్నటువంటి ప్రయత్నంలో భాగంగా సభలో ఉన్నటువంటి రాజకీయ పార్టీల అభిప్రాయాలన్నీ, అలాగే నెలలో వారి జీతాల్లోనుంచి కొంత కాంట్రిబ్యూషన్‌ని సభా నాయకులు, ముఖ్యమంత్రిగారు అడిగినటువంటి సందర్భంలో రాష్ట్రంలో ఉన్నటువంటి ఇతర అధికార యంత్రాంగం అంతా కూడా ముందుకు వచ్చి ఈ పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న ప్రయత్నంలో కాంగ్రెస్ శాసనసభా పక్షం నుంచి ముఖ్యమంత్రిగారు అడిగిన మీదట మేము కూడా కొన్ని విషయాలను మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాము. అధ్యక్షా, తప్పనిసరిగా ఈ రాష్ట్రం మనది, మనందరిది. ఆనాడు యుపిఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ గారు ఈ రాష్ట్ర ప్రజలు బాగుండాలని ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఆలోచనతో ఇచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా కట్టుబడి ఉంటుంది. చెట్లు పెంచాలి, అడవులు పెరగాలి. ఇది కాంగ్రెస్ పార్టీకి అనాదిగా ఉన్నటువంటి

నినాదం. ఆనాడు సంజయ్ గాంధీ గారు 70వ దశకంలో అయన తీసుకున్నటువంటి ఫార్ములాలో ప్రధానంగా చెట్లు పెట్టే కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ పక్షాన దీనిని ప్రోత్సహించినటువంటి విధానాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– సార్, ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడీ క్లారిఫికేషన్ ఇచ్చారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– సార్, నేను కాంగ్రెస్ శాసనసభా పక్షం నుంచి మీ ద్వారా వారికి ఒక రిక్వెస్టు చేస్తున్నాను. ఎస్, చెట్లు పెరగాల్సిందే, పర్యావరణ పరిరక్షణ కాపాడాల్సిందే. ఇది పెద్ద ఎత్తున ముందుకు పోవాల్సిందే. దానికి కూడా కాంగ్రెస్ పార్టీ తప్పనిసరిగా ముందు ఉంటుంది. కాకపోతే పర్యావరణ పరిరక్షణలో భాగంగా దాని పేరు మీద అమాయకులైన గిరిజన భూములను కానీ. .

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– సార్, ఇదే విషయాన్ని రెండు సార్లు చెప్పారు, మళ్ళీ అదే రిపీట్ చేస్తున్నారు. సమయాన్ని ఇష్టం వచ్చినట్లు తీసుకుంటాము అంటే ఎట్లా సార్.

మిస్టర్ స్పీకర్:– భట్టి గారూ, మీరు మీ సభ్యుల చేత మాట్లాడించారు. అవకాశం ఇచ్చాను. ప్లీజ్, కంక్లూడ్ చేయండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– సభాపతిగారూ, మా సభ్యులు మాట్లాడింది సబ్జెక్టు మీద, షార్టు డిస్కషన్ మీద. నేను ముఖ్యమంత్రిగారు చేసిన తీర్మానానికి స్పందిస్తూ, ఫ్లోర్ లీడరుగా మీ ద్వారా వారికి చెబుతున్నాను. మేము కూడా చెట్లు పెరగాలని, పర్యావరణ పరిరక్షణ జరగాలని కోరుకుంటున్నాము. కోరుకునే వారు ప్రతిపాదించిన దానికి మిగతా రాష్ట్రాలలో ఉన్నటువంటి ఉద్యోగ సంఘాలు కానీ, మిగతా వాళ్ళు కానీ కాంట్రిబ్యూట్ చేయడానికి మాకు కూడా అభ్యంతరం లేదు. కాంగ్రెస్ శాసనసభా పక్షం నుంచి ఈ రాష్ట్రంలో చెట్లు పెరగాలి, పర్యావరణ పరిరక్షణ జరగాలి అని కోరుకుంటున్నాము. దానికి మేము కూడా కాంట్రిబ్యూట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. కాకపోతే దానిపేరు మీద ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అమాయక గిరిజనుల భూములు ఆరు లక్షల నుంచి ఏడు లక్షల ఎకరాల దాకా ఉన్నాయని చెప్పారు. దాని మీద ఈ సభ త్వరగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించి వాళ్ళకి పట్టాలు ఇచ్చే కార్యక్రమం చేద్దాం అని చెప్పి మా సభ్యులు అడిగారు. త్వరితగతిన ఆ తీర్మానాన్ని ఈ సభలో ప్రవేశ పెట్టాలని కోరుతున్నాము. దానితోపాటూ మా వీరయ్య గారు చెప్పినటువంటి అంశం. భద్రాచలం పక్కన ఉన్నటువంటి ఐదు గ్రామాలు. .

మిస్టర్ స్పీకర్:– భట్టి గారూ ఎన్ని సార్లు చెపుతారు..

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– ఆ ఐదు గ్రామాలకి సంబంధించి కూడా గతంలో ఈ సభ తీర్మానం చేసి పంపించింది సార్. ఆ గ్రామాలకు సంబంధించి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడాము అని చెపుతున్నారు, ఆ ప్రభుత్వం స్పందించకపోతే అవసరమైతే ఈ రాష్ట్రం నుంచి మరొక్కసారి డెలిగేట్స్‌ని పంపించి వారు ఒప్పుకుంటారో లేదో తెలిసిన తరువాత వారు ఒప్పుకోకపోతే అవసరమైతే మనమే కేంద్రప్రభుత్వానికి శాసనసభ తీర్మానం పంపిద్దాము అని చెప్పి నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను. ముగించే ముందు నేను చెప్పేది ఎమిటంటే గతంలో దళితులకు ఇచ్చినటువంటి అస్సైన్డ్ భూములను హరితహారం పేరుమీద తీసుకోకండి. దయచేసి తీసుకోకండి అని మీ ద్వారా వారిని కోరుతున్నాను. ఎందుకంటే నా నియోజకవర్గంలో కూడా ఒక సంఘటన జరిగింది. వారైనా రక్షిస్తారనే ఉద్దేశ్యంతోనే నేను వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఉదాహరణకు . . . .

جناب ٹی۔ راجا سنگھ (JANAB T.RAJA SINGH): اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ کہ آپ نے مجھے ہریتا ہارم کے موضوع پر بات کرنے کا موقع دیا ہے۔ جیسے ہمارے اسلاف کہا کرتے تھے کہ جل ہی جیون ہے، اور وہ جل جھاڑ سے آئے گا۔ آج سی ایم صاحب نے ریاست تلنگانہ میں ہریتا ہارم کے لئے جو فیصلہ لیا ہے، گرین فنڈ کا جو اعلان کیا گیا ہے اور سبھی عوامی نمائندوں بشمول اعلیٰ عہدیداروں کو اس میں تعاون کرنے کے لئے کہا ہے، بی جے پی اس کی مکمل تائید کرتی ہے۔ سی ایم صاحب نے جو فیصلہ لیا ہے، اس کے لئے ہم سی ایم صاحب کا شکریہ ادا کرتے ہیں کیونکہ یہ فیصلہ نہ صرف ہمارے فائدہ کیلئے ہے بلکہ آنے والے مستقبل کے لئے بھی ہے۔ آج

اگر ہم اپنے ماحول پر دھیان نہیں دیں گے اور اس پر غور وفکر نہیں کریں گے تو آنے والے وقت میں کوئی یہ نہ کہہ سکے گا کہ ایک زمانہ پہلے یہاں پر کوئی درخت بھی تھے۔ یہ صرف کتابوں میں دیکھنے اور پڑھنے کو ملے گا۔ سی ایم صاحب نے سب ہی کو اس میں جوڑا ہے۔ ہماری جانب سے دی جانے والی مختصر رقم کی کوئی حیثیت نہیں ہے، لیکن مستقبل میں ہر شخص یہی سوچے گا کہ یہ درخت جو بڑا ہو رہا ہے، اس میں میرا بھی contribution ہے، ان لوگوں میں اس طرح کی ایک اچھی سوچ آئے گی۔ ہم اس کی پوری تائید کرتے ہیں اور سی ایم صاحب سے یہ گزارش کرنا چاہتے ہیں کہ جو گاؤں اور جو تانڈے ہیں، وہاں پر تو اچھی طرح سے یہ کام ہوگا۔ وہاں پر ہم اچھی طرح پودے لگا کر ان کی پرورش کر سکتے ہیں لیکن ہمیں شہروں پر بھی دھیان دینے کی ضرورت ہے۔ آج شہروں کی کیا حالت ہے؟ جہاں جہاں درخت تھے، ان کو کاٹ دیا جا رہا ہے، بڑی بڑی عمارتیں بنائی جا رہی ہیں اور ناجائز تعمیرات ہو رہے ہیں۔ جس سی ایم صاحب کی اتنی اچھی سوچ ہے کہ میرا پورا تلنگانہ ہرا بھرا ہو تو اس میں شہروں کو نہیں چھوڑا جانا چاہئے، یہ میں آپ کے ذریعہ سی ایم صاحب سے گزارش کرنا چاہتا ہوں۔ ہم بی جے پی کی جانب سے اس کی مکمل تائید کرتے ہیں۔

శ్రీ కె.చంద్రశేఖర రావు:– అధ్యక్షా, సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్కగారు, నా ప్రతిపాదనలు గౌరవించి వారు కూడా శాసనసభాపక్షం తరఫున ముందుకు వచ్చినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మళ్లీ ఒకసారి వారికి నేను మనవి చేస్తున్నాను. మేము ఒక పాలసీగా తీసుకున్నాము. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత అనివార్యంగా మనం కొన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టుకోవల్సిన అవసరం ఏర్పడింది. గతంలో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు విస్మరించబడినవి ఏవైతే ఉన్నాయో వాటిని టేకప్ చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఉదాహరణకు వంద ఎకరాలు దళితులకు భూములు అసైండ్ ల్యాండ్స్ అయినా పట్టాల్యాండ్స్ అయినా ఇచ్చామనుకుందాము. అక్కడ వాళ్లకు నీళ్లుపోవాలన్నా కూడా భూములగుండానే కాలువ పోతుంటుంది. అలాంటి పరిస్థితులలో అనివార్యంగా కొద్దోగొప్పో తీసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది తప్ప భారీగా పెద్దమొత్తంలో తీసుకోరు. గతంలో ఈ విషయం నా దృష్టికి తెచ్చారు. మేము దళితబంధు విషయంలో చర్చిస్తున్న సందర్భంలో కూడా వారు ఈ విషయం నా దృష్టికి తెచ్చారు. పల్లె ప్రకృతి వనాల కోసం మరొకదానికోసం వారి భూములను తీసుకునిపోకండని చెప్పారు. వాళ్లకు ఇచ్చిందే కొద్ది భూమి ఆ కొద్ది భూమిని దీనిపేరిట దానిపేరిట లాగేసుకోవడం కరెక్టుకాదని చెప్పాము.

3.40 మ. రెండవ పాయింట్ ఏమిటంటే నేను వారికి మరల అష్యూరెన్సు ఇస్తున్నాను. ఈ మెస్సేజ్ వారి ద్వారా ఈ సభ ద్వారా ప్రజలకు కూడా పోవాలి. అసైన్డ్ భూములను ప్రజల వద్దనుండి తీసుకోవద్దని మేము బ్రాడ్‌గా చెబుతూనే ఉన్నాము. If at all, అనివార్య పరిస్థితుల్లో తీసుకోవలసిన అవసరం వస్తే, ఇతరులకు ఏ విధంగానైతే నష్ట పరిహారం ఇస్తున్నారో, వారికి కూడా అదే విధంగా ఇవ్వాలని చెప్పాము. They deserve equal compensation. పట్టా భూమి ఉన్నవాడు భూమిని కోల్పోతే ఎంత నష్ట పరిహారం ఇస్తారో, వారికి కూడా అదే విధంగా ఇవ్వమని చెబుతున్నాము. స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. చీఫ్ సెక్రటరీగారు కూడా ఆదేశాలు ఇచ్చారు. It is under implementation. అలా కాకుండా ఏదన్నా స్పెసిఫిక్ ఇష్యూ వారి దృష్టికి వచ్చినట్లయితే తప్పకుండా దాన్ని అడ్రస్ చేద్దాం. I am with you. That is beyond doubt.

اس کے بعد راجا سنگھ صاحب سے صبح فون پر میری بات ہوئی تھی۔ میں بہت بہت شکریہ ادا کرتا ہوں ہمارے بی جے پی کے فلور لیڈر صاحب کا جنہوں نے میری تجویز کی مکمل تائید کی اور اپنی پارٹی کی جانب سے contribute کرنے کا اعلان کیا۔ It will go a long way. یہ بہت اچھی بات ہے اور ایک اچھے کام کی تائید ہے۔

دوسری بات انہوں نے جو کہی ہے، اس کو ہم ضرور دھیان میں رکھیں گے۔ یہاں شہر حیدرآباد میں بھی کافی کوشش ہو رہی ہے۔ ٹارگٹ سے بڑھ کر یہاں پر پودے لگائے گئے ہیں۔ راجا سنگھ صاحب جہاں سے آتے ہیں وہ ایک بہت ہی dense علاقہ ہے۔ میں متعلقہ عہدیداروں کو بھی ہدایت دیتا ہوں کہ اس علاقہ کا خاص طور پر معائنہ کریں۔ جتنا بھی موقع ہوگا، وہاں پر بھی پودے لگانے اور ان کی پرورش کرنے کی پوری کوشش ہم اپنی طرف سے کریں گے۔ شکریہ۔

MR.SPEAKER:- Short discussion on Haritha Haram is over. Now, we will take up Government Bills. I request the Minister for Legislative Affairs on behalf of the Chief Minister to move the motion for leave to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2021.

THE TELANGANA GOODS AND SERVICES TAX (AMENDMENT) Bill, 2021:

SRI VEMULA PRASHANTH REDDY:- (Hon'ble Minister for Legislative Affairs Deputizing the Hon'ble Chief Minister): Speaker Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2021."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Goods and Services Tax (Amendment) Bill, 2021."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

THE TELANGANA STATE PREVENTION OF TOUTING AND MALPRACTICES AGAINST TOURISTS AND TRAVELLERS BILLS, 2021:

MR.SPEAKER:- I request the Minister for Home to move the motion for leave to introduce the Telangana State Prevention of Touting and Malpractices against Tourists and Travellers Bill, 2021.

SRI MAHMOOD ALI MOHAMMED:- (Hon'ble Minister for Home, Prisons and Fire Services): Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana State Prevention of Touting and Malpractices against Tourists and Travellers Bill, 2021."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana State Prevention of Touting and Malpractices against Tourists and Travellers Bill, 2021."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

THE TELANGANA HOUSING BOARD (AMENDMENT) BILL, 2021 (L.A. BILL NO.5 OF 2021)

SRI VEMULA PRASHANT REDDY: Speaker Sir, I beg to move:

"That the Telangana Housing Board (Amendment) Bill, 2021 be taken into consideration"

MR. SPEAKER:- Motion moved. Now, I request the Minister to explain the aims and objectives and salient features of the Bill.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ): – అధ్యక్షా, ఈ బిల్లుకి సంబంధించి ఇదివరకే తెలంగాణ హౌజింగ్ బోర్డ్ యాక్ట్‌లో కొన్ని సవరణలను ఆర్డినెన్స్ ద్వారా గవర్నర్‌గారు జారీ చేశారు. దీనిని మంత్రివర్గం కూడా ఆమోదించింది. ఇప్పుడు యాక్ట్‌లో సవరణలను ఈ సభ ఆమోదం కొరకు ఈ బిల్లుని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. A.P. Housing Boardగా ఉన్న దానిని తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత Telangana Housing Boardగా పేరు మార్చుకుని, A.P. Housing Board Actను Telangana Housing Board Actగా మార్చుకోవడం కూడా జరిగింది. అయితే ఆ నాడు హౌజింగ్ బోర్డు ఏర్పాటు వెనుక ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే ప్రభుత్వం నుండి, ప్రభుత్వ భూములను తీసుకుని, పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారికి ఇళ్లను సరసమైన ధరలకు, అంటే మార్కెట్ ధరల కంటే తక్కువలో, actual costలో, ప్రాఫిట్స్ అవి చూసుకోకుండా, ఆ భూమిలో ప్రజలకు ఇళ్లను సమకూర్చడం, ఇండ్ల స్థలాలను సమకూర్చడం వంటి welfare activities చేయడం ఈ హౌజింగ్ బోర్డు యొక్క ముఖ్య ఉద్దేశంగా పేర్కొన్నారు.

అయితే ఇప్పుడున్న Telangana Housing Board Act లో Housing Board అనేది ప్రభుత్వంలో ఒక భాగం అని, అది ప్రభుత్వ ఆర్మ్‌గా పనిచేయాలని ఎక్కడా క్లియర్‌గా లేదు. కాబట్టి కొన్ని టెక్నికల్ ఇష్యూస్ ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వమే హౌజింగ్ బోర్డుకి భూములు ఇస్తుంది కాబట్టి, ప్రభుత్వం తరఫున ఇది వెల్ఫేర్ యాక్టివిటీస్ చేస్తుంది కాబట్టి

ఇది ప్రభుత్వంలో ఒక విభాగం అని, ప్రభుత్వం ఆర్మ్ అని సవరణ తీసుకువస్తున్నది.

అలాగే existing Actలో ముగ్గురు సభ్యులను నియమించుకోవచ్చు, ఒకరు ఆంధ్రా నుండి, ఒకరు రాయలసీమ నుండి, ఒకరు తెలంగాణ నుండి అని ఉన్నది. ఇప్పుడది రిలవెంట్ కాదు కాబట్టి తెలంగాణ నుండి ముగ్గురిని నియమించుకోవచ్చు అని సవరణ తీసుకువస్తున్నాము.

అలాగే existing Actలో అప్పుడు హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ అని ఉంది. ఇప్పుడు ఆ పేరు మీద, అంటే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదు కాబట్టి ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని సవరణలు తీసుకువస్తున్నాము. అలాగే ఈ existing Actలో ఆస్తులు అన్నీ కూడా హౌజింగ్ బోర్డువే అని ఉంది. హౌజింగ్ బోర్డు ప్రభుత్వం తరఫున పనిచేస్తున్నది కాబట్టి ప్రాపర్టీస్ అన్నీ on behalf of the State అని ఈ సవరణను ప్రతిపాదిస్తున్నాము. అలాగే "definition of States" గురించి ప్రతిపాదిస్తున్నాము. 1.6.2014 వరకు ఆంధ్ర ప్రదేశ్ అని, 2.6.2014 నుండి తెలంగాణ అని మరొక సవరణ కూడా ప్రతిపాదిస్తున్నాము. ఈ సవరణలన్నీ కూడా స్టేట్ ఇంట్రెస్ట్ కోసమే చేస్తున్నాము కాబట్టి గౌరవ సభ్యులందరూ కూడా, కట్ మోషన్స్ కూడా ఏమీ రాలేదు, వచ్చి ఉంటే విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, అందరూ కూడా దీనిని ఏకగ్రీవంగా, ఏ మాత్రం క్లారిఫికేషన్సుకి అవకాశం లేకుండా ఈ బిల్లుకి ఆమోదం తెలుపవలసిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్ బాబు:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు తెలంగాణ హౌజింగ్ బోర్డు మార్పిడి, బ్యాంకుకి సంబంధించిన లావాదేవీల సవరణల విషయంలో చేసిన ప్రతిపాదనలకి మేము పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తూ, ఒక్కటే సూచన చేయదలచుకున్నాను. హౌజింగ్ శాఖ విషయానికి వస్తే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన రాజీవ్ స్వగృహ కాలనీలో చాలా ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. ముఖ్యంగా సిటీలో నాగోల్ ప్రాంతంలో దాదాపు రెండు వేల రాజీవ్ స్వగృహ ఇండ్లు ఎవ్వరికీ కేటాయింపు చేయకుండా ఉండిపోయాయి. వాటి విషయంలో ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకుని పేదలకు ఇళ్లు కల్పించే కార్యక్రమంతో పాటు, మధ్యతరగతి మరియు లోయర్ మిడిల్ క్లాసు ప్రజలకు ఉపయోగపడే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టించాలని హౌజింగ్ సొసైటీని ఏర్పాటు చేసి, వేలాది ఎకరాల భూమిని సేకరించింది. ఈ రోజు హౌజింగ్ సొసైటీలు non-functionalగా ఉన్నాయి. వాటి క్రింద భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ భూముల రక్షణకు సంబంధించిన చర్యలను వెంటనే చేపట్టి, ఈ ప్రభుత్వం సంకల్పించిన రెండు బెడ్‌రూంల ఇండ్లకు సంబంధించి అందరికి రెండు బెడ్ రూంల ఇండ్లను కట్టించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! ابھی جو بل منسٹر صاحب نے پیش کیا ہے، ہماری پارٹی کی جانب سے ہم اس کی بھرپور تائید کرتے ہیں۔ مگر دو چار clarifications ہیں جو آپ کے ذریعہ ہمیں منسٹر صاحب سے پوچھنا ہے۔ پہلی چیز یہ ہے کہ اس بل کے لانے کا مقصد کیا ہے؟ ہاؤزنگ بورڈ اگر کوئی جائیداد فروخت کر رہا ہے، تو کیا اس کو انکم ٹیکس کی نوٹس آ رہی ہے؟ اس کی بھی وضاحت کی جانی چاہئے۔ اس مقصد کے لئے اگر ہمیں اس بل کو متعارف کرنا ضروری ہے تو بے شک یہ بہت اچھی بات ہے۔ یہ کرنا بھی چاہئے۔ بالکل کرنا چاہئے۔ ہماری پارٹی اس کی مکمل تائید کرتی ہے۔

دوسری چیز یہ ہے کہ فرض کیجئے کہ اگر ہاؤزنگ بورڈ کی کوئی زمین ہو، جیسا کہ میرے حلقہ میں ہاؤزنگ بورڈ کی ایک زمین ہے، جس کو میں نے ڈبل بیڈروم فلاٹس کیلئے propose کیا تھا، مگر وہ زمین اس مقصد کے لئے نہیں دی گئی۔ تو میں نے ہاؤزنگ بورڈ سے گزارش کی کہ وہی زمین اقلیتی اقامتی اسکولس و کالجس کیلئے دی جائے۔ اگر اس زمین کو اس مقصد کے لئے دے دیا جائے تو بہت ہی اچھی بات ہوگی۔ جی او میں بھی مذکور ہے کہ اقلیتوں کو 10% حصہ دیا جائے، لیکن آج تک اس پر عمل آوری نہیں کی گئی۔ تو میری آپ کے ذریعہ منسٹر صاحب سے خواہش ہے کہ اس پر ضرور عمل کیا جانا چاہئے۔ یہی ہماری پارٹی کی جانب سے ہم جاننا چاہتے ہیں۔ میں امید کرتا ہوں کہ منسٹر صاحب ان clarifications کی وضاحت کریں گے۔ بہت بہت شکریہ۔

3.50 మ. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క:-** అధ్యక్షా, హౌసింగ్ శాఖ మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లు ఉద్దేశాలను నేను కూడా చదివాను. వారు చెప్పిన ఉద్దేశాల్లో ఇబ్బందేమీ లేదు. కాకపోతే మిగతా మిత్రులు మాట్లాడినట్లు, ఆనాటి ఉమ్మడి

ప్రభుత్వాలు పెట్టిన హౌసింగ్ బోర్డు ప్రధాన ఉద్దేశమేమంటే, పేద, మధ్య తరగతి కుటుంబాలకు అఫోర్డబుల్ హౌసింగ్ ఇవ్వాలనే ఆలోచనతో ఏర్పాటు చేసిందే ఈ హౌసింగ్ బోర్డు. హైదరాబాదు నగరం చుట్టూ ఎక్కడ చూసినా, కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు, సనత్‌నగర్, సంజీవ్‌రెడ్డినగర్, బర్కత్‌పుర, పంజాగుట్ట హౌసింగ్ కాలనీలన్నీ హౌసింగ్ బోర్డువాళ్లు కట్టి, అఫోర్డబుల్‌గా పేదలకు అందించారు. మనం రాష్ట్రం ఏర్పాటు చేసుకుని ఏడున్నర సంవత్సరాలు అవుతుంది. ఇప్పటి వరకు హౌసింగ్‌బోర్డు ద్వారా ఒక్కటైనా అఫోర్డబుల్ హౌసింగ్ కట్టామా? మధ్య తరగతి పేద కుటుంబాలకు ఏమైనా అఫోర్డబుల్ ప్రైస్‌తో ఇళ్లు ఇచ్చామా? భవిష్యత్తులో హౌసింగ్ బోర్డు ద్వారా మీరు ఏమైనా చేయబోతున్నారా, చేస్తే ఏయే ప్రాంతాల్లో చేయబోతున్నారు, ఎన్ని వందల, వేల ఇళ్లు నిర్మించబోతున్నారనేది దయచేసి ఒక్కసారి ఆలోచన చేసి తమరి ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తే మంచిది.

గత ప్రభుత్వాలన్నీ భూసేకరణ చేసి అఫోర్డబుల్ హౌసింగ్ కట్టడం కోసం ల్యాండ్ మ్యాప్ తయారు చేసి హౌసింగ్ బోర్డుకు ఇచ్చారు. ఆ హౌసింగ్ బోర్డుకు దాఖలు చేసిన భూమిని వేలం వేసి అమ్మే కార్యక్రమం చేస్తే, మనం ఏ ఉద్దేశంతో భూమిని వాళ్లకు కేటాయించామో ఆ purpose will get defeated. నేను తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. బిల్లును సవరించుకుంటూ, హౌసింగ్‌బోర్డు కోసం ఇచ్చిన భూమిని అఫోర్డబుల్ హౌసింగ్ కోసమే దానిని వాడతాము. అమ్మకాలు చేయమని మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. రఘునందన్‌రావు:- అధ్యక్షా, హౌసింగ్‌బోర్డు స్థాపించిన రోజు పేద ప్రజలకు ఇళ్ల అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన బిల్లులో మంత్రిగారు ప్రతిపాదించిన సవరణను స్వాగతిస్తూ, ఒకట్రెండు సూచనలు చేయదలచుకున్నాను.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత హౌసింగ్ బోర్డులను మూసేసి, గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ పథకాన్ని ప్రారంభించింది. ఇంతకు ముందు ప్రారంభించిన ప్రాజెక్టులను ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులుగా కంటిన్యూ చేస్తూనే, గత సంవత్సర కాలం నుండి అలొకేట్ అయి టెండర్లు రాకుండా, పని ప్రారంభించకుండా ప్రతి నియోజకవర్గంలో దాదాపు 15 నియోజకవర్గాల్లో వెయ్యి నుండి పదిహేను వందల ఇళ్ల నిర్మాణాలు వేర్వేరు కారణాల వలన ఆగిపోయాయి. సభ్యులు భట్టి విక్రమార్కగారు అభ్యంతరం చెప్పినట్లు దళితులకు ఇచ్చిన భూములను లాక్కుంటున్నారనో, ఇతరత్రా కారణాల వల్లనో ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయి. గతంలో రాష్ట్రప్రభుత్వం భూములు సేకరించి ఇండ్లు కట్టించి పేదలకు ఇచ్చి రాష్ట్రప్రభుత్వం హౌసింగ్ కాలనీలను ఏర్పాటు చేసింది. ఇప్పుడు పెరిగిన భారము, రేటును దృష్టిలో పెట్టుకుని ఇండ్లు కట్టించే పరిస్థితి లేకపోతే, తెలంగాణ హౌసింగ్‌బోర్డుగా కొత్తగా నామకరణం చేసిన వెంటనే మంత్రిగారు ముందు చూపుగా జాగ్రత్తలు తీసుకుని రాష్ట్రంలో ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు కట్టించే అవకాశాలు ఉన్నాయా, లేవా అనే విషయం పక్కన పెడితే, కనీసం ఒక కుటుంబానికి 150 నుండి 200 గజాల స్థలం ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే పక్క రాష్ట్రం 40లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు దిన పత్రికలలో చూశాము. తెలంగాణ రాష్ట్రం గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలెవరైతే ఇళ్లు కట్టుకోలేకపోతున్నారో, ప్రతి చిన్న పనికి పాఠశాలల కోసం, కళాశాలల కోసం మండల స్థాయికి మైగ్రేట్ అవుతున్నారు. అందుకని హౌసింగ్‌బోర్డు పరిధిని పట్టణాల నుండి మండల కేంద్రాలకు విస్తరించి భూములు సేకరించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు నిర్మించుకోవడానికి స్థలం లేని పేద ప్రజలకు సుమారు 40లక్షల ప్లాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించాలని ఈ బిల్లులో తీసుకొస్తున్న సవరణలలో ఒక చిన్న సూచనను భారతీయ జనతా పార్టీ పక్షాన స్వీకరించాల్సిందిగా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANA GUTTA):- Hon'ble Speaker Sir, my colleague Jaffar Hussain saheb has raised a very important question. Adding on to that question, I would like to know from the Hon'ble Minister as to what are the open land

parcels available with the Housing Board department in the entire state? What projects will be taken up on this open lands? Is there any proposal for taking it in the Housing? As far as the information I have, right now two bed room houses are being constructed by the other Corporation and not by the Housing Board. Is there any proposal that the construction of two bedroom houses will be taken up by the Housing Board and what are the open lands available in Hyderabad and Ranga Reddy district? Kindly give the details of those lands also.

اور جو لوگ زمینات فروخت کر رہے ہیں ان کو انکم ٹیکس کی نوٹس آ رہی ہے، جیسا حالیہ عرصہ میں ایک زمین فروخت کی گئی، بیچتے ہی آئی ٹی ڈپارٹمنٹ نے کہا کہ آپ نے زمین بیچی ہے، یہ زمین حکومت کی نہیں ہے، ہاؤزنگ بورڈ کی ہے، اس میں ٹیکس دینا پڑتا۔ کیا اسی مقصد کے لئے اس بل کو لایا گیا ہے؟ یہ سوال میں آپ سے پوچھنا چاہ رہا ہوں، منسٹر صاحب اس کا واضح طور پر جواب دیں۔ یہ میں آپ کے ذریعہ منسٹر صاحب سے درخواست کرتا ہوں۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లులో సవరణలకు అన్ని పక్షాల నాయకులు సమర్థించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే విధంగా వారు కొన్ని క్లారిఫికేషన్లు అడిగారు. శ్రీధర్‌బాబు గారు రాజీవ్ స్వగృహ విషయం గురించి చెప్పారు. నిజమే రాజీవ్ స్వగృహ గురించి మాట్లాడాలంటే, దాని గురించి చాలా లోతులు ఉన్నాయి. అది చాలా పెద్ద డిస్కషన్. ఎవరి హయాంలో ఏం జరిగింది, ఏ విధంగా జరిగింది అనేది పక్కన పెడితే, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో రాజీవ్ స్వగృహ విషయంలో ప్రభుత్వం తొందరలోనే ఒక మంచి నిర్ణయం తీసుకుని ముందుకు వెళతామని తమరి ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

సభ్యులు జాఫర్ హుస్సేన్‌గారు వారి నియోజకవర్గంలో హౌసింగ్‌బోర్డు ల్యాండ్ ఉంది. డబుల్ బెడ్ రూమ్ పథకానికి గానీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలకు గానీ ఇవ్వమన్నారు. తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది. ఈ రెండు కూడా మంచి కారణాలకే కాబట్టి, హౌసింగ్‌బోర్డు ల్యాండ్ అయినా అది ప్రజల భూమే, ప్రజల అవసరాలకే ఉపయోగిస్తాము. తప్పకుండా వారు చెప్పిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుంది. అక్బర్‌గారు, జాఫర్‌గారు కలిపి

اقلیتوں کے لئے 10% تحفظات پر سختی سے عمل کیا جائے گا۔ ایسا کچھ بھی نہیں ہے۔ In situ کا جو ہے، وہ ان لوگوں کو دیا گیا ہے۔ اس اسکیم میں اربن اور رورل میں اقلیتوں کے لئے 10% تحفظات پر ہم عمل آوری کروائیں گے۔ The said G.O. shall be implemented. تو جعفر صاحب کے ساتھ اکبر صاحب بھی اس میں جڑے ہوئے ہیں۔ Open land parcels کہاں کہاں موجود ہیں، ضرور ہم اس کی فہرست آپ کو بھیج دیں گے۔

4.00 సా. మీకు కూడా పంపిస్తాను. హౌసింగ్ బోర్డు నుంచి డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మిస్తారా అని అడిగారు. హౌసింగ్ బోర్డు నుంచి డబుల్ బెడ్ రూమ్ హౌస్‌లు నిర్మించడం లేదు. ప్రభుత్వం ద్వారా నిర్మించడం జరుగుతుంది. డబుల్ బెడ్ రూమ్ స్కీమ్ అనేది సపరేట్ స్కీమ్ కాబట్టి దానికి సపరేట్ వింగ్ పెట్టడం జరిగింది. ఆ ప్రకారమే పూర్తి చేస్తాము. అదేవిధంగా ఇన్‌కమ్‌ట్యాక్స్ విషయం గురించి అడిగారు. ఇండ్లు ఆక్షన్ చేయడమే కాదు ఇండ్లు అమ్మకం చేసిన తర్వాత వచ్చిన ఆదాయం మీద కూడా ట్యాక్స్ అడుగుతున్నారు. ఈ విధంగా అనేక విషయాలలో ఇన్‌కమ్‌ట్యాక్స్ అడుగుతున్నారు. ఇది ప్రభుత్వ వసూలు చేస్తున్నందున వచ్చిన ఆదాయం మళ్లీ ప్రజలకే ఖర్చు పెట్టడం జరుగుతుంది కాబట్టి ఇది ప్రభుత్వ విభాగంగా తీసుకుంటే బాగుంటుందని నిపుణులు సలహా ఇచ్చారు. అందుకోసమే ఈ సవరణను ప్రతిపాదిస్తున్నాము. భట్టిగారు కూడా కొన్ని ప్రశ్నలు అడిగారు. ఈ ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను కడుతున్నది కాబట్టి ప్రస్తుతానికి హౌసింగ్ బోర్డు ద్వారా affordable house scheme చేయడానికి ఎటువంటి ప్రతిపాదన లేదు. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకం వందశాతం సబ్సిడీతో చేస్తున్నాము. Affordable house అయితే మేము మళ్లీ వాళ్లదగ్గర డబ్బులు తీసుకోవాలి కాబట్టి ప్రస్తుతం ఆ ప్రతిపాదన లేదు. రఘునందన్‌రావుగారు కూడా కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. ఒకే రోజు అందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వడం కుదరదు. ప్రతి సంవత్సరం కొన్ని నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ఎన్ని నిర్మాణాలు

చేపట్టాలని నిర్ణయం తీసుకున్నా అన్నీ డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లే కట్టాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన చేశారు. ఇండ్ల స్థలాలు ఇవ్వండని రఘునందన్‌గారు అన్నారు. ఆ ప్రతిపాదన ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుందని తమరి ద్వారా వారికి మనవి చేస్తున్నాను. సభ్యులందరి క్లారిఫికేషన్స్ సవివరంగా, సవినయంగా అందరికి చెప్పినందు వల్ల ఈ బిల్లును పాస్ చేయాలని గౌరవసభ్యులందరికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER:- Discussion on the consideration of the Government Bill is over. Now, the question is **:**

"That the Telangana Housing Board (Amendment) Bill, 2021 be taken into consideration"

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 to 8, Clause 1, Enacting Formula and Long Title

MR.SPEAKER:- There are no amendments to Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Housing to move the Motion for passing of the Bill.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR HOUSING):- Speaker Sir, I beg to move:

"That the Telangana Housing Board (Amendment) Bill, 2021 be passed".

MR.SPEAKER:- Motion moved. The question is

"That the Telangana Housing Board (Amendment) Bill, 2021 be passed".

(PAUSE)

The Motion was carried and the Bill was passed

L.A.BILL No.6 of 2021

Sri Konda Laxman Telangana State Horticultural University (Amendment) Bill, 2021:

MR.SPEAKER:- I request the Minister for Agriculture to move the Motion for taking into consideration of Sri Konda Laxman Telangana State Horticultural University (Amendment) Bill, 2021.

SRI SINGIREDDY NIRANJAN REDDY (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION AND MARKETING):- Speaker Sir, I beg to move:

"That Sri Konda Laxman Telangana State Horticultural University (Amendment) Bill, 2021 be taken into consideration".

MR.SPEAKER:- Motion moved. I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, ఇది ప్రధానమైన చట్టానికి సవరణ మాత్రమే. ఇదివరకే ఆర్డినెన్స్ ఇష్యూ అయి ఉన్నందున దానికి సంపూర్ణ చట్ట రూపం ఇచ్చి సభ ఆమోదం కోసం ఈ బిల్లును ప్రతిపాదించడం జరిగింది. ఉద్యాన మరియు అటవీ సంబంధిత రంగాలలో విద్యాకార్యక్రమాలన్నీ కూడా అవి పరిశోధనలు మొదలగు విద్యా భోదనలన్నీ కూడా మెరుగుపరచి మరింత విస్తృతపరచాలని అందుకుగానూ డిప్లమాలో, గ్రాడ్యుయేషన్‌లో, పి.జి.లో అనువైన కోర్సులను ప్రవేశపెట్టేందుకు వీలుగా చట్టసవరణ చేయడం జరిగింది. ఆ చట్ట సవరణ కోసం ఈ బిల్లును ప్రతిపాదిస్తున్నాము. ఈ బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా ప్రార్థిస్తున్నాను. ఈ బిల్లును ఎందుకు తెచ్చారనే సంశయం వస్తుంది అది కూడా వివరిస్తాను. గతంలో తెలంగాణ రాష్ట్రంలో ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసర్చ్

సెంటర్ లేదు. అది వచ్చిన తర్వాత దాని అఫిలియేషన్ ఏదో ఒక విశ్వవిద్యాలయానికి ఇవ్వాలి. ఆ అఫిలియేషన్‌ను ఈ ఉద్యాన విశ్వవిద్యాలయానికి ఇవ్వాలంటే దానికి చట్టసవరణ జరగాలి. ఇది చిన్న అంశం ఇందులో ఎటువంటి కాంప్లికేషన్లు లేవు. వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టంలో ప్రైవేటు డిగ్రీ వ్యవసాయ కళాశాలలు కానీ, పాలిటెక్నిక్ కళాశాలలు నిర్వహించుకోవడానికి అనుమతులు తీసుకోవడానికి చట్టంలో ప్రొవిజన్ ఉన్నది. భట్టిగారూ.. వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన చట్టంలో ప్రైవేటు పాలిటెక్నిక్స్ కానీ, ప్రైవేటు కళాశాలలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నది. అదే ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టంలో ఆ ప్రొవిజన్ లేదు కాబట్టి ఆ ప్రొవిజన్ ఉండాలని చాలా మంది ఔత్సాహికులు కోరడం జరిగింది. వాళ్లకు వెసులుబాటు కల్పించడం కోసం చట్ట సవరణ చేయడం కోసం ప్రతిపాదించడం జరిగింది.

శ్రీ డి. శ్రీధర్ బాబు (మంథని):– అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్‌కు సంబంధించి అభ్యంతరాలు లేవు కానీ, కొండాలక్ష్మణ్ బాపూజీగారి హార్టీకల్చర్ విశ్వవిద్యాలయానికి సంబంధించి అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు, పి.జి.కోర్సులకు సంబంధించి, టీచింగ్, నాన్–టీచింగ్ కోర్సులకు సంబంధించి దాదాపు రూ.277కోట్లు ప్రతి సంవత్సరం అవసరమవుతుంది. కానీ, 2021–22 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌లో కేవలం రూ.10కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. మిమ్మల్ని నేను మాట్లాడటానికి సమయం ఎందుకు అడిగానంటే గతంలో మీరు వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు మీరు కూడా చాలా కృషిచేశారు. ఉద్యానవనానికి సంబంధించిన ప్రతిపాదనను మనం ప్రోత్సహించాలి. వ్యవసాయానికి సంబంధించి ఆయిల్ పామ్‌ను పెద్దఎత్తున ఎంకరేజ్ చేద్దామని ఆలోచన చేస్తున్నారని ప్రభుత్వం చెబుతున్నది. మండల లెవల్ హార్టీకల్చర్ ఆఫీసర్లను దాదాపు 500 మందిని తొలగింపుచేయడం జరిగింది. ఇటీవల లాక్‌డౌన్‌లో 150మందిని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగింపుచేయడం జరిగింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని హార్టీకల్చర్ ఆఫీసర్లు కూడా చాలా ముఖ్యమైనవారు. హార్టీకల్చర్‌ను అభివృద్ధి చేయాలన్నా సంబంధిత సిబ్బందిని మీరు ఎంపికచేసుకునే కార్యక్రమం చేయాలి. గౌరవ ముఖ్యమంత్రిగారు హార్టీకల్చర్ హబ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు కాబట్టి ఇచ్చిన బడ్జెట్ అలకేషన్ సరిపోదు. కొండా లక్ష్మణ్ బాపూజీ విశ్వవిద్యాలయం రోడ్డు నుంచిమేము నిత్యం అదే రోడ్డు మీద నుంచి పోతుంటాము. లక్ష్మణ్ బాపూజీ విశ్వవిద్యాలయ సిబ్బంది పోస్టులను వెంటనే మంజూరు చేయాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

4.10 సా. **శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి** :– అధ్యక్షా, ఉద్యాన పంటలు, ఉద్యాన పరిశోధనలను విస్తృతపరచాలనేదే ప్రధాన ఉద్దేశ్యం. ఆ ఉద్దేశంతోనే మనకు కొండా లక్ష్మణ్ బాపూజీ విశ్వవిద్యాలయం ఏర్పడింది. దానికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా తమరు ఆ శాఖను నిర్వహించిన సమయంలోనే డెవలప్ చేయడం జరిగింది. ఆ తదుపరి ఇటీవల కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారు దానిని ప్రారంభించారు. అందులో అవసరమైన సాంకేతిక, బోధనా పరమైన సిబ్బంది, బోధనేతర సిబ్బందికి సంబంధించి ఇప్పుడు ఆ విశ్వవిద్యాలయం నడవడానికి అవసరమైన మోతాదులో ఉంది. ఇంకా అవసరమైనవి ఏమైనా ఉంటే, అటువంటి ప్రతిపాదనలు విశ్వవిద్యాలయం నుంచి వస్తాయి. తప్పకుండా ప్రభుత్వం పరిశీలించి దాని మీద ఒక నిర్ణయం తీసుకుంటుంది.

గౌరవ సభ్యులు శ్రీ శ్రీధర్‌బాబు గారు మెన్షన్ చేసింది, ఉద్యావన శాఖలో గతంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేసిన వారందరి సర్వీసెస్ విత్‌డ్రా చేశారు, మరి వారి భవితవ్యం ఏమిటనే మాట అడిగారు. ఇవ్వాళ ఉద్యాన సాగు పెంచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది కాబట్టి వారి యొక్క ఆవశ్యకత కూడా ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వం వాళ్ల సర్వీసెస్‌ని టోటల్‌గా ఏమీ విత్‌డ్రా చేయలేదు. ప్రస్తుతం ఆ ప్రాజెక్ట్ ఆన్‌గోయింగ్‌లో లేదు. కాబట్టి మళ్లీ ఆ ప్రాజెక్టును టేకప్ చేసి, వాళ్ల సర్వీసెస్‌ని తీసుకోవాలనే తలంపుతో ప్రభుత్వం ఉంది. తప్పకుండా వాళ్ల సర్వీసెస్‌ని తీసుకునే ఉద్దేశ్యంతో మేము ఉన్నాం.

MR. SPEAKER:- Discussion on the consideration of the Government Bill is over. Now, the question is **:**

"That Sri Konda Laxman Telangana State Horticultural University (Amendment) Bill, 2021 be taken into consideration".

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 to 10, Clause 1, Enacting Formula and Long Title:

MR.SPEAKER:- There are no amendments to Clauses 2 to 10, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 10, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 to 10, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Agriculture to move the Motion for passing of the Bill.

SRI SINGIREDDY NIRANJAN REDDY (MINISTER FOR AGRICULTURE, CO-OPERATION AND MARKETING): Speaker Sir, I beg to move:

"That Sri Konda Laxman Telangana State Horticultural University (Amendment) Bill, 2021 be passed".

MR.SPEAKER:- Motion moved. The question is

"That Sri Konda Laxman Telangana State Horticultural University (Amendment) Bill, 2021 be passed".

(PAUSE)

The Motion was carried and the Bill was passed

L.A.BILL NO. 7 OF 2021

The National Academy of Legal Studies and Research University (Amendment), Bill, 2021:

MR.SPEAKER:- I request the Minister for Law to move the Motion for taking into consideration the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2021.

SRI A.INDRAKARAN REDDY (MINISTER FOR LAW):- Sir, I beg to move:

"That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2021 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. I request the Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- అధ్యక్షా, న్యాయ శాస్త్ర అధ్యయానికి మరియు పరిశోధనల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని నిశ్చయించి, నల్సార్ చట్ట ప్రకారం, 1998వ సంవత్సరంలో ఇక్కడ నల్సార్ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైనటువంటి బెంగళూరు జాతీయ న్యాయ కళాశాల మాదిరిగానే హైదరాబాద్‌లో నల్సార్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ఈ విశ్వవిద్యాలయానికి గౌరవనీయులైన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఛాన్స్‌లర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ అకాడమి ప్రస్తుతం ఎల్ఎల్‌బి ఆనర్స్, ఎల్ఎల్ఎం ఆనర్స్ కోర్సులను బోధిస్తున్నది. న్యాయ శాస్త్రంలో పరిశోధనలు చేయడమే కాకుండా సలహాలు మరియు శిక్షణను ఇస్తుంది.

1998 సంవత్సరం తదనంతరం అవసరానికి అనుగుణంగా నల్సార్ చట్టంలో కొన్ని మార్పులు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్న తర్వాత ఈ చట్టాన్ని అడాప్ట్ చేసుకున్నాం. ఈ చట్టంలోని సెక్షన్ 5 (ఎ) ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్థానిక విద్యార్థులకు 20 శాతం సీట్లను కేటాయిస్తున్నాం. అంతేగాకుండా ఎస్సీ, ఎస్టీ, బిసి,

దివ్యాంగులు మరియు మహిళలకు రిజర్వేషన్ వర్తింపజేస్తున్నాం. అదే విధంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ప్రత్యేక హైకోర్టులను ఏర్పాటు చేసినందున 1998 నల్సార్ చట్టంలో ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పేరును తెలంగాణ హైకోర్టుగా మార్చాల్సిన అవసరముంది.

గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు గారు మన తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్థానిక విద్యార్థులకు, అదే విధంగా వెనుకబడిన కులాల విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో రిజర్వేషన్ విధానం ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించారు. స్థానిక విద్యార్థులకు ప్రస్తుతమున్న 20 శాతం కోటాను 25 శాతానికి పెంచడంతోపాటు సీట్లలో బిసి, ఓబిసి విద్యార్థులకు కూడా రిజర్వేషన్లు వర్తింపజేసే విధంగా ఈ చట్టంలోని నిబంధనను సవరించాలని నిర్ణయించడమైనది. ఈ చట్ట సవరణ వల్ల తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్థానిక విద్యార్థులకు మరియు బిసి, ఓ-బిసి విద్యార్థులకు లబ్ది చేకూరుతుంది కాబట్టి ఈ చట్ట సవరణ బిల్లును ఆమోదించవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! میں میری پارٹی کی جانب سے اس بل کی تائید کرتا ہوں لیکن ایک clarification منسٹر صاحب سے پوچھنا چاہ رہا ہوں کہ آپ اس میں 20-25% تک جارہے ہیں تو مسلم تحفظات بھی اس میں شامل ہیں یا نہیں؟ میں یہ پوچھنا چاہ رہا ہوں کہ مسلمانوں کو بھی یہ ملے گا یا نہیں؟ آپ صاف طور سے اس کی وضاحت کیجئے۔ ہوتا یہ ہے کہ مسلمان ہر جگہ پر محروم ہوتا ہے۔ تو میں امید کرتا ہوں کہ آج منسٹر صاحب اس بات کا clarification دیں گے کہ کیا مسلمانوں کو بھی total seats پر اس میں موقع دیا جائے گا یا نہیں۔

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి :- బిసి-ఇలో 4 శాతం రిజర్వేషన్ ఉన్నదని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER:- Discussion on the consideration of the Government Bill is over. Now, the question is **:**

"That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2021 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSES 2 to 6, Clause 1, Enacting Formula and Long Title

MR.SPEAKER:- There are no amendments to Clauses 2 to 6 Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:- Now, I request the Minister for Science & Technology, Law & Endowments to move the Motion for passing of the Bill.

SRI A.INDRAKARAN REDDY (MINISTER FOR LAW):- Sir, I beg to move:

"That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2021 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is

"That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2021 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed

L.A.BILL NO. 8 OF 2021

The Telangana Panchayat Raj Amendment Bill 2021:

MR.SPEAKER:- I request the Minister for Panchayat Raj to move the Motion for taking into consideration the Telangana Panchayat Raj (Amendment), Bill, 2021.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT & RWS : Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2021 be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. Now, the Minister will explain the aims and objects and salient features of the Bill.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు (పాలకుర్తి): – అధ్యక్షా, ముఖ్యంగా ఈ బిల్లు ఉద్దేశాలు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లోని 5వ తెలంగాణ చట్టంలో కొత్త గ్రామాల ఏర్పాటును, ఏదైనా గ్రామం యొక్క స్థానిక ప్రాంతాలను విస్తరించుటకు లేదా తగ్గించుటకు, ఏదైనా గ్రామం పేరు లేదా హద్దులను మార్చే ప్రయోజనం కొరకు షెడ్యూల్ 8ని సవరించే ప్రక్రియ మొదలైనది. 3వ సెక్షన్‌లోని సబ్ సెక్షన్ 2, 3 మరియు 4 పేర్కొనబడింది. ఈ నిబంధనల ప్రకారం సదరు ప్రయోజనాలకై ముసాయిదా నోటిఫికేషన్ శాసన ఉభయ సభల సమక్షంలో ఉంచవలెను. మరియు దాని ఆమోదం తర్వాతనే నోటిఫికేషన్ జారీ చేయబడును. ఈ ప్రక్రియ చాలా విస్తృతమైనది మరియు కాలయాపనతో కూడుకున్నది.

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 యొక్క 8వ షెడ్యూల్ సవరించుటకు అనుసరించినటువంటి విస్తృతమైన మరియు కాలయాపనతో కూడుకున్న ఈ ప్రక్రియను తగ్గించుటకు గాను తగిన విధానం శాసనం చేయుట ద్వారా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 యొక్క 8వ షెడ్యూల్ సవరించాలని ప్రభుత్వం నిర్ణయించడమైనది. తదనుగుణంగా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లోని 5వ తెలంగాణ చట్టం యొక్క 3వ సెక్షన్, సబ్‌సెక్షన్ 2 నుంచి సబ్‌సెక్షన్ 3 మరియు సబ్ సెక్షన్ 4 వదిలివేయుట. మరియు చట్టం యొక్క సెక్షన్ 4 మరియు 5 లను తగు విధంగా సవరించాలని నిర్ణయించడమైనది. అయితే ఇంకను తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లో ఎన్నికల ఖర్చు పద్దును శాఖలు నమోదు చేయడంలో విఫలమైతే అర్హత కోల్పోయే 23వ సెక్షన్‌ను సవరించాలని ప్రతిపాదించబడినది.

4.20 సా. ఈ సెక్షన్‌లో వ్యక్తి అను పదం వార్డు సభ్యుడు, సర్పంచ్, మండల ప్రజా పరిషత్తు సభ్యుడు, నియోజకవర్గ సభ్యుడు, జిల్లా ప్రజాపరిషత్తు సభ్యుడు పదవులకు పోటి చేయు అభ్యర్థులను సూచిస్తున్నది. వ్యక్తి అనే పదానికి బదులుగా సర్పంచ్, మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక నియోజకవర్గ సభ్యుడు, జిల్లా ప్రజా పరిషత్తు సభ్యుడు పదవులకు పోటీ చేయు అభ్యర్థులు అను పదాలను ఉంచాలని నిర్ణయించడమైనది. ఈ బిల్లు ఆ నిర్ణయాన్ని అమలు పరచుటకు ఉద్దేశించనైనది. అసెంబ్లీ సమావేశాలు కంటిన్యూగా జరిగితేనే ఈ బిల్లు పాస్ అయ్యేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా గ్రామ సరిహద్దులు మార్పు గురించి గ్రామ పంచాయతీలు ఏర్పాటు మొదలైనవి నోటిఫికేషన్ శాసన సభలో ఉంటుంది కాబట్టి, ఈ ముప్పైరోజులు సమావేశాలు జరిగితేనే తప్ప ఈ యాక్ట్ మార్పు చేర్పులు చేయాలంటే వీలుపడదు కాబట్టి, ముఖ్యంగా వార్డు మెంబర్లకు ఇబ్బందులు వస్తున్నాయి. సుమారు 32వేల మంది వార్డు మెంబర్లకి ఈరోజు నోటిసులు వచ్చాయి. వారు ఖర్చులు చూపించాలంటే మొత్తం రద్దు చేయాలి. కావున చట్ట సవరణ కొరకు బిల్లును సభ ముందుకు ఉంచడమైనది.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, on behalf of my Party, I would like to raise one objection in this Bill, which I think everybody will agree and I hope that if that one point is dropped, it will do a very big service to all of us. I would just read it from the Statement of Objects and Reasons:

"In the Telangana Panchayat Raj Act, 2018 (Telangana Act No.5 of 2018), the process to amend the Schedule VIII for the purposes of formation of new village, increase or diminish the local area of any village, alter the boundary or name of any village etc.,"

Sir, for the purposes of formation of new village, we don't have any objection. Increase or diminish the local area of any village, I do not have any objection Sir. Alter the boundary, we do not have any objection Sir. But now the objectionable part is that which says, "the name of any village etc."

مطلب یہ ہے کہ آج گاؤں کا جو نام ہے اس نام کو بھی ختم کر دیا جا سکتا ہے۔ صاحب! آپ boundaries بڑھائیے یا کم کیجئے، ہمیں کوئی اعتراض نہیں ہے۔ آپ جو کرنا چاہتے ہیں کیجئے، لیکن گاؤں کا برسوں پرانا جو نام ہے، اس نام کو بھی ہم اس بل کے پاس ہونے کے بعد تبدیل کر دیں گے، اس کے لئے میرا شدید احتجاج ہے کیونکہ یہ بات صحیح نہیں ہے۔ اس میں کچھ بھی ہونے دیجئے، ایک نام سے ایک گاؤں سو یا دو سو برس سے چل رہا ہے، آپ اس نام کو قائم رکھئے۔

Through you, I would like to make a request that a new name can be given for the new boundaries and new areas and the old name will remain and that name will not be deleted. This is only my submission. This is my objection.

میں امید کرتا ہوں کہ آپ میرے اعتراض کو سمجھیں گے۔ آپ نام کو باقی رکھئے۔ اگر ایسا ہو جائے گا تو حیدرآباد کا نام بھی چلا جائے گا، نظام آباد کا نام بھی چلا جائے گا، کاماریڈی کا نام بھی چلا جائے گا، کریم نگر کا نام بھی چلا جائے گا اور کوئی بھی نام چلا جائے گا۔ تو میں اس پر شدید احتجاج کر رہا ہوں۔ میں امید کرتا ہوں کہ secular ٹی آر ایس حکومت ناموں کے تحفظ کے میرے اس مطالبہ پر سنجیدگی سے غور کرتے ہوئے اس چیز کو یہاں سے delete کرے گی۔

శ్రీ ఎం. రఘునందన్ రావు:- అధ్యక్ష, తెలంగాణ ఉద్యమం తీవ్రంగా కొనసాగుతున్నప్పుడు మెదక్ జిల్లాలో ఒక గ్రామ పంచాయతీ తెలంగాణపురం ఉండేది. కాలక్రమేణా తెలంగాణపురం ఊరుపేరు కాస్తా తెల్లాపూర్‌గా మారింది. 2009వ సంవత్సరంలో నేను ఆ జిల్లా పార్టీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు ప్రస్తుతం శాసన మండలిలో సభ్యురాలు, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు వచ్చినప్పుడు ఆ గ్రామ పంచాయితీ పేరు మార్చాలని ఉద్యమ సమయంలో ప్రతిపాదించడం జరిగింది. ఉద్యమం బాగ జరుగుతున్నప్పుడు తెలంగాణపురం ఊరుపేరును కాలక్రమేణా దానిని వక్రీకరించి తెల్లాపూర్‌గా పుస్తకాలలో రాశారు దానిని తిరిగి మార్చాలని చెప్పడం జరిగింది. గౌరవ మంత్రిగారు ప్రతిపాదించిన ప్రతిపాదనలో చరిత్రలో ఉన్న పేర్లను, అదేవిధంగా సంగారెడ్డి పక్కన ఈశ్వరాపురం విలేజ్ ను కాలక్రమేణా ఇస్మాయిల్‌ఖాన్‌పేటగా మార్చారు. ఈ విధంగా చరిత్రను వక్రీకరిస్తూ, చరిత్రలో ఉన్న పేర్లను నోరు తిరగకనో, పలకరాకనో మార్చడం జరిగింది. కాబట్టి గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఇచ్చినప్పుడు సంబంధిత జిల్లా డిపివోగారు మంత్రిగారికి పంపడం వల్ల లెంథీ ప్రాసెస్ అవుతుంది కాబట్టి ఆ ప్రాసెస్‌ను కట్‌షాట్ చేసి చరిత్రలో ఉన్న పేర్లను తిరిగి పునరుద్ధరించాలనే వారి ప్రతిపాధనను మేము స్వాగతిస్తున్నాము.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్ష, గౌరవ మంత్రిగారు ప్రతిపాదించిన ఈ బిల్లులో వారు చెప్పినట్లుగా కొత్త గ్రామాల ఫార్మేషన్‌లో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. "the process to amend the Schedule VIII for the purposes of formation of new village, increase or diminish the local area of any village, alter the boundary…" అంత వరకు ఓకే సార్, "…name of any village etc.," అనేది కొంత objectionable. కొత్త గ్రామం ఏర్పడితే, కొత్త గ్రామానికి మీకు ఇష్టం వచ్చిన పేరు పెట్టే కార్యక్రమం చేయవచ్చు కానీ, కొన్ని సంవత్సరాలుగా వాడుకలో ఉన్న గ్రామాల పేర్లు మార్చాలనే ఆలోచన చేసినప్పుడు, కచ్చితంగా ప్రశాంతంగా ఉన్న తెలంగాణ వాతావరణం రకరకాల సమస్యలకి దారి తీయవచ్చు కాబట్టి ఆ ఒక్క దానిని తొలగించి బిల్లు పాస్ చేసుకోవచ్చని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామాల పేర్లు మార్చాల్సిన అవసరం లేదు. అనాదిగా వస్తున్నాయి. సడెన్‌గా పేర్లు మార్చడానికి అమెండ్‌మెంట్ చేసుకుని కొత్త బిల్లు తీసుకురావాల్సిన అవసరం లేదని మేము భావిస్తున్నాం. దయచేసి దానిని పరిగణనలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాం.

శ్రీ యర్రబెల్లి దయాకర్ రావు:- అధ్యక్ష, పేర్లు ఎలా మారుస్తామంటే గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి తీసుకువస్తేనే పేర్లు మారుస్తాం. దాదాపు 32వేల మంది వార్డు సభ్యులు లెక్కలు చూపకపోవడం వల్ల వారందరిని తొలగించే పరిస్థితి ఉంది. వారిలో అన్ని పార్టీలవారున్నారు. ముప్పైరోజులు అసెంబ్లీ సమావేశాలు జరిగితేనే ఆ బిల్లు పాస్ అవుతుంది. దానిని సవరణ చేయమని కోరాము.

(Sri Akbaruddin Owaisi raised objection without mike stating that earlier the proposal for change of name of any village has to be approved by the House but after the amendment, the Government may change the name of any village without placing it before the august House)

శ్రీ యర్రబెల్లి దయాకర్ రావు:– అధ్యక్ష, మరలా సభ ముందుకు వస్తుంది.

SRI AKBARUDDIN OWAISI:- (without mike) It is not mentioned here in the Act Sir. As a Legislative Affairs Minister, you can intervene and tell us on the mike that the same would be placed before the House for approval so that it will go on record.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :– అధ్యక్షా, గౌరవ సభ్యుల సందేహం ఏమంటే గ్రామం పంచాయతీ తీర్మానం చేసిన తరువాత ఇంతకు ముందు ఉన్న చట్టం ప్రకారం హౌజ్‌లోకి రావాలి. ఇక్కడ అమోదం పొందాలి. ఇప్పుడు కూడా తీర్మానం తరువాత హౌజ్‌లోకి వస్తుంది. కానీ ఇంతకు ముందు యాక్టులో ఏముందంటే ముప్పైరోజులు సభలో ఉండాలని ఉంది. సపోజ్ హౌజ్ పదిహేను రోజులు జరిగితే మళ్లీ ఇంకో సెషన్‌కి పోతుంది. మరలా ఇంకో వారం రోజులు సభ జరిగితే మరలా ఇంకో సెషన్‌కి పోతుంది. ఈ విధంగా ఆలస్యం అవుతుందని, ఈ ఒక్క అమెండ్‌మెంట్‌ను సభ ముందుకు తీసుకువచ్చాము.

SRI AKBARUDDIN OWAISI:- What I am trying to explain is that with this amendment yes for sure it will come here. But within three months or 30 days time period...

اگر اس میں clear نہ ہو تو ---

automatically it is understood that it is passed. Earlier what it was....

اس سے پہلے وہ ہاؤز میں آتا تھا اور ہاؤز میں آنے کے بعد ہاؤز سے approve ہو کر جاتا تھا۔ اب اس amendment کے بعد یہ ہوگا کہ اسے ہاؤز کو اگر بھیج دیا جائے اور ہاؤز کی sitting نہ ہو تو وہ ختم ہو جائے گا۔

discussion, without a debate, without an objection, it would be deemed as passed.

SRI VEMULA PRASHANTH REDDY:- No...

SRI AKBARUDDIN OWAISI:- (Without mike) If I am wrong, kindly correct me and I want the Hon'ble Legislative Affairs Minister to come on record and give a clarification on this.

4.30 సా. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:–** చట్టం ప్రకారం గ్రామ పంచాయతీలో రెజల్యూషన్ పాసైన తర్వాత అది హౌస్‌కి రావాలి, ఇక్కడ పాస్ కావాలి. ఇప్పుడు కూడా ఆ రెజల్యూషన్ తర్వాత హౌస్‌లోకి వస్తుంది. కానీ యాక్టులో ఏముందంటే, ముప్పై రోజులు సెషన్ జరగాలని ఉంది. ఉదాహరణకు సభ పదిహేను రోజులు నడిచిందనుకుంటే, అప్పుడు అది ఇంకొక సెషన్‌కి పోతుంది. ఇలా డిలే అవుతుందనే ఉద్దేశంతో ...

SRI AKBARUDDIN OWAISI:- (Without mike) If I am wrong, kindly correct me and I want the Hon'ble Legislative Affairs Minister to come on record and give a clarification on this.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:– I am going on record. రెజల్యూషన్ హౌస్‌లోకి వచ్చిన తర్వాత దాన్ని ఇక్కడ పాస్ చేసుకుంటాం, గ్రామ పేరు మార్పిడిని ఆమోదిస్తాం. కానీ సమస్యల్లా ఏమంటే.. 30 రోజుల టైము పీరియడ్ ఏదైతే ఉందో దాని వల్ల డిలే జరుగుతుంది. ఉదాహరణకు సభ పది రోజులే జరిగితే ఆ అంశం మరొక సెషన్‌కి పోతుంది, టైము డిలే అవుతుంది కాబట్టి అలా జరగకుండా ఒకసారి హౌస్‌కి వస్తే పాస్ చేయడానికి అమెండ్‌మెంటు తీసుకొస్తున్నాం. గ్రామ సభ రెజల్యూషన్ అసెంబ్లీకి వచ్చిన తర్వాత దాని మీద చర్చ జరిగిన తర్వాతే అది పాస్ అవుతుంది. చర్చ లేకుండా పాసయ్యే అవకాశం లేదు. To that extent, I am assuring you as a Legislative Affairs Minister. It was already there in the principal Act. గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తే ఆ గ్రామ పంచాయతీ పేరు మార్చుకోవచ్చని ముందు చట్టంలోనే ఉంది. ఇప్పుడు చట్టంలోనూ ఉంది. ఇప్పుడు

సవరణ ఏమంటే, 30 రోజుల టైమ్ పీరియడ్‌ను తీసేస్తున్నాం. అసెంబ్లీలో చర్చ జరిగిన తర్వాతే పేరు మార్పిడి మీద నిర్ణయం జరుగుతుంది. I am assuring you.

SRI AKBARUDDIN OWAISI:- Hon'ble Speaker Sir, I thank the Hon'ble Legislative Affairs Minister for giving me a complete clarification for my question. But, at the same time, initially also I have demanded that change of name may be dropped was my request. So, again I want to make a request to kindly consider the change of name should be deleted from that and let the names be there if you are expanding a village, area is increasing, let a new name come. But please do not kill the old name. It is my request to you Sir.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు:- మినిస్టర్‌గారు చాలా క్లియర్‌గా చెప్పారు. నేను కూడా చాలా క్లియర్‌గా చెప్పాను. పేరు మార్పిడి అనేది ఇప్పుడు కొత్తగా ఏమీ తీసుకురావడం లేదు. గ్రామ సభలో సభ్యులంతా కూర్చొని నిర్ణయించిన తర్వాత, ఏకగ్రీవంగా తీర్మానం చేసిన తర్వాత అసెంబ్లీకి వస్తుందన్నది గత చట్టంలోనే ఉంది. 30 రోజుల టైమ్ పీరియడ్ అంటే ఇబ్బందిగా ఉంటుందని, దాన్ని మార్చాలన్నదే సవరణ ఉద్దేశం. అదే విధంగా 32వేల మంది వార్డ్ మెంబర్స్‌కి సంబంధించిన విషయం కూడా ఉంది. చిన్న చిన్న లెక్కలు చెప్పాలంటే ఇబ్బందిగా ఉంటుంది. అందరూ ఈ విషయాన్ని అర్థం చేసుకున్నట్లున్నారు. దయచేసి ఈ తెలంగాణ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు, 2021ను ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

جناب اکبرالدین اویسی (JANAB AKBARUDDIN OWAISI): صاحب! میری پارٹی کی جانب سے جو تجویز رکھی تھی، اس کو میں نے پیش کیا ہے، لیکن حکومت کی جانب سے میرے مطالبہ پر کہ نام کو نہیں بدلنا چاہئے، اس پر عمل نہیں کیا گیا ہے تو میں اپنی پارٹی کی جانب سے اس بل کی نہ صرف مخالفت کرتا ہوں، بلکہ اس بل پر میں احتجاج کرتا ہوں۔

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ, పేరు మార్పిడి అంశం గత చట్టంలోనే ఉందన్నారు. గ్రామ సభ తీర్మానం చేసి అసెంబ్లీకి పంపితే, ఇక్కడ సెషన్ 30 రోజులుండాలి, దాన్ని మారుస్తున్నామని చెప్పారు. అదే సమస్యగా చెబుతున్నారు. ఇక్కడ 30 రోజులు సెషన్ ఉంటే సమస్య ఏమిటో చెప్పండి.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- 30 రోజుల టైమ్ పీరియడ్ వల్ల ఇబ్బంది వస్తుంది. సపోజ్ సెషన్ పది రోజులు జరిగిందనుకోండి, అది మళ్లీ వచ్చే సెషన్‌కి పోతుంది. అప్పుడు కూడా సెషన్ 15 రోజులు నడిస్తే, మరొక సెషన్‌కి పోతుంది. దాని వల్ల ప్రభుత్వానికి టైమ్ డిలే అవుతుందనే భావనతో ఈ సవరణ తీసుకొచ్చి సభ ఆమోదం కోసం పెట్టాం.

MR. SPEAKER:- The question is:

"The Telangana Panchayat Raj (Amendment) Bill, 2021 (L.A. Bill No.8 of 2021) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

CLAUSES 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:

MR. SPEAKER:- There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The motion was adopted and the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Panchayat Raj to move the Motion for passing the Bill.

SRI ERRABELLI DAYAKAR RAO (MINISTER FOR PANCHAYAT RAJ):- I beg to move:

"That the Telangana Panchayat Raj

(Amendment) Bill, 2021 (L.A. Bill No.8 of 2021) be passed."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Panchayat Raj (Amendment) Bill, 2021 (L.A. Bill No.8 of 2021) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR. SPEAKER:- Now, the House is adjourned to meet again at 10.00 A.M. on Monday, the 4th day of October, 2021.

(Then the House was adjourned at 4.39 P.M., to meet again at 10.00 a.m., on Monday, the 4th October, 2021.)

"PUBLISHED UNDER RULE 347 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA LEGISLATIVE ASSEMBLY AND PRINTED AT ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD."